అయోధ్యాకాండము

.5922
SAT

C 2

AOUA10UB131

అయోధ్యాకాండము

అభిషేకఖండము

శ్రీ పరిణతత్రిచతుర్లో

క్షీపుణ్యాకార! బహుమఖిస్వాకారా!
గ్లోపాండుజటూభారా!
జోపనిషదసంవిదనితరాత్మాకారా!

గీ. అంత ముక్తినేల యవనిపాలుఁడు చంద్ర
మౌళి నృపతి వినిన లీలఁగాను
విశ్వనాథ! నీకు వినిపించెద నయోధ్య
విశ్వనాథవంశవిభుఁడ నేను

గీ. గోళకాంతిచ్ఛటల్ పెఱగోళములకుఁ
బయనముంజేయ నబ్దముల్ పట్టునట్లు
రాచదేవిడీలందు వార్తలును జేరఁ
ప్రభువు ప్రభువును మధ్య నబ్దములు పట్టు

ఉ. రామున కాత్మలో నొక విరాగము కల్గినమాట యా విరా
గామితతీవ్రతల్ చెడి తనంతన శాంతివహించు పిమ్మటన్
దా ముదితోనికిన్ దశరథక్షితిజాని కెఱుంగనయ్యెఁబో
బ్రబోమిన భీతియున్ దరతరై మనుజేశుఁడు దండడించుచున్

గీ. బ్రహ్మచారి సుతుండు విరాగియైన
జనకుఁ డూహించు సుతు గృహస్థునిఁ బొసర్పఁ
దా గృహస్థుండె సుతుఁడు విరాగియైనఁ
దండ్రి వ్యవహార మతనిని దాల్పఁజేయు.

క. అని లోకతంత్ర మెంచుమ
నసఘుమతిని యీనరాజ్యమందున నభిషి
క్తునిఁజేయ రామచంద్రుని
మనమున స్మరియించినంత మానవపతియుక్

గీ. తాదృశోత్సవములకు సుతద్వయంబు
భరతశత్రుఘ్నులను బిల్వఁబంప లేకు
నాకరితోఁ జెప్ప లే దెంత చకితుఁడయ్యె
నంత తొందరపడుచు ధరాధినేత

వ. ఆ సమయంబున సన్నంబైన రాజకార్యాగతులయినకోసల సీవృత
సర్వసగస్థ రాజకార్యదక్షులును సాకేతంబున నునికిఁ బ్రధాన
సామంతనృపులును వారును మంత్రిపురోహితులును గూడిన
మహాపరిషత్తునఁ దత్పరిషత్కార్యనిర్వహణానంతరంబున

గీ. క్ష్మావిభుఁడు సింహపీఠిపైఁ గదలకున్న
సభ యవిజ్ఞాతహేతువై సంభ్రమించె
నుదుటిపై రెండు మూఁడైన ముడుకఁ జెమట్ల
ముత్తెములు తోఁచ నిట్లనె భూమినేత

మ. తనకున్ గుండలహేమనూతనహరిద్రాకాంతి కర్ణాంతకే
శనిపీతోగనముజ్జరాసితనిశేషాక్రాంతి డీలోవెఁడున్
తనకున్ షష్టిసహస్రవర్షధరణీతాత్పర్యచింతాచిరం
తనరేఖన్ బతయాళుతాలు చలితత్వాకల్పర్యయం బేఁచెడున్

గీ. భూమిభారంబు రాముని బుజములంమఁ
జేర్చి విశ్రాంతిఁ బొంద వాంఛింతు నేను
రాముఁడు సుబాహుతాటకాపాణిహర్త
రాముఁడు వశిష్ఠపదసమారాధకుండు.

మ. అనయంబున్ బిశితాశి యిందియవశుండై రాజు బంగారు నే
లను నాగేళ్లఁ ద్వచంబు గాక గునపాలన్ గీకసంబంటఁ గ్రు
మ్మినుసాధూత్తముఁడున్ జితేంద్రియుఁడు రాముండీ ధరాభార మా
తని బాహాయుగమధ్యసీమ నభినీతంబైన మన్నింపదే? ౧౫

గీ. ధ [illegible]నస్యధిష్ఠితధర్మనావఁ
[illegible] రామచంద్రుండు చుక్కాని బిగువు
మహాధర్మనౌకాగ్రమందు మూఁడు
గములైనను చుక్కాని బిగువు చెడఁకు

చ. అతనికి యీవారాజ్యపద మానిచి యొయ్యిగిలంగ నెంతు స
మ్మతియగునొక్కొ మీకును సమంజసమై కనిపించు నాకు నా
మతిహితములో తలంపఁకుడు మధ్యులు మీరలు క్లిశ్యమానప
ద్ధతియగు నర్థమందుఁ జరితవ్యము మధ్యులనాక్య మెంతయున్

మ. అనినంతన్ సభలోపలన్ గదలికై యంతంత వాచాలతా
ఘనమై దుందుభిమేఘనిస్వనములై తొన్నిభృత్సభాసౌధ మొ
క్కనిమేషంబున లేచిపోవునటులన్ గన్పించి తీరాబ్ధి పొం
గిన చాయం దగె సర్వపారిషదదృక్కేళీప్రమోదార్ద్రిత

గీ. సభను గల పెద్ద లందఱు సంప్రతించి
వృద్ధబ్రాహ్మణక్షత్రియవీరు లొక్క
కొంతమంది ధరాపతి చెంతఁజేరి
సుప్రసన్నాననములతో శోభతేరి

శా. నీ మాటాడినసవ్వడుల్ తరఁగలై నీరేజబంధ్వంశమా
లామార్గంబులు పుల్కరించినవి మాలాబద్ధసానందబా
ష్పామందచ్ఛవిఁ గందళించినవి సర్వాస్మద్భృశాశ్వీణులుక
రాముం డింతకు మున్నె కావలయు మా రాజన్న భావంబునన్

క. వేలాదియేండ్లు లోభూ
పాలా ! పాలించి మివుల బడలితి వేలా?
హేలామాధవ రాఘవ
బాలార్కప్రతిముఁ జేయు బాలనృపాలుక

వ. అనిన దశరథుండు నిభృతవదనుండై సూచ్యగ్రంబులైన చూపులతో

క. నే నన్నా నని యందురో
కానీ రాముండు మీకుఁ గడుఁ గూర్చునో? వాఁ
డైన నృపభావయోగ్య
స్థానం బగు సంచు మీరు చర్చించితిరో? 10

వ. అనిన బ్రాహ్మణు లిట్లనిరి

గీ. లవము కాదయ్య కాదు మాలాశతాంగ !
లవమునుంగాదు దృష్టి హేలాకురంగ !
మా యనిన యెల్లమాట్లు మా యెడంద
లాంచికొన్నవి యరితమిస్రాసతంగ !

గీ. ఇతర దుష్టారినృపులపై నెత్తిపోయి
యనుజుడును దా నయోధ్యకు నరుగుదెంచి
రామచంద్రుండు ప్రేమతో క్షేమ మరయుఁ
బేరుపేరున మఱి పిల్ల పిల్ల వరుస

శా. నానావేదశిఖారహస్యమయనిష్ణాతుండు శ్రీరాముఁడో
నానాస్వాదుసుధావచస్సమయనిష్ణాతుండు శ్రీరాముఁడో
తా నై రాముఁ డజాంబరీషరఘుమాంధాత్రాది రాజన్య తే
జోనిర్ణేతనృపాలభానమతిసంశుద్ధి డవిద్ధాత్మ్యుఁడున్

వ. అనిన క్షత్రియు లిట్లనిరి

మ. చదు రేఁగన్ దితిజాపి నొడ్డగెడవై చన్నన్ సురశ్రీ, పదం
బొదుగన్ దానొకఁడే సపాటముగఁజేయున్ రామచంద్రుండు పా
యదు శ్రీరాముని నేత్రయుగ్మమున ధైర్యశ్రీ మహోరేఖ పా
యదు శ్రీరాముని బాహాయుగ్మమున శౌర్యశ్రీ మహోరేఖయున్

ఉ. చివ్వకునెత్తి జో దెవఁడు చేడ్వడఁ డీసునఁ గాలుదువ్వి తా
నెవ్వఁడొకాని గాధికొడు కిచ్చిన యంపఁటవెల్లిమున్నఁడా
మవ్వపుఁ జేతిలావరికుమారుఁడు రాముఁడు నీతిబుద్ధికిన్
వివ్వరిముల్లు తా నమలినీకృతిఁ దార్చెడు యౌవరాజ్యమున్

వ. అంతఁ గోశాగారనిర్వాహకు లయిన వైశ్యోత్తము లిట్లనిరి

గీ. నేలనీటిమార్గంబుల నేలునట్టి
బహుళవాణిజ్యబహుసభాపతులు సఖులు
రామచంద్రున కతఁడు వార్తానయార్థ
శాస్త్రధిషణాపయోరాశిచంద్రరేఖ

ఉ. చిట్టిరఘూద్వహుండు దయచేసిన చిక్కని యొక్కమాట తా
కట్టుగ నీ మహాఖిలజగద్వనిజుల్ తమహేమరత్నముల్
బుట్టలుదట్టులన్ గొలిచిపోయుమరే వెనుదీయకుండగా
గుట్టలుగాగ రాఘవుడు కూరిమి తేఁ డగునంచుఁ బట్టదే?

వ. అనిన రాజమహోద్యోగులై వయఃపాండిత్యవృద్ధులైన యుత్తము
శూద్రు లిట్లనిరి

గీ. అలుగఁ డలుగు నేమొ యతఁడె యాత్మ నెఱుంగు
నఱుమునఁ డఱుమొ నేమొ యెఱుఁగు నతఁడె
యతనిమాట మోము నమితపరిసన్నముల్
రాజు రాముఁడైన రాజు రాజు

మ. పదిరెండేడ్లగునాఁటి బాణ మసురీప్రాణంబు ఘోణంబుగాఁ
జదియన్ దూసెనఁటే మహానటమహాచాపం బరూపంబుగాఁ
జదురుల్ చూచెనఁటే త్రిలోక పదవీసామ్రాజ్య మర్పించున
టిదికా దీ యొక కోసలంబులకు తేఁడే యింత యూహించుటో!

వ. అనినంతఁ బట్టరాని యూహాద్ధాహోజయరావంబుల నడుమ
సుయజ్ఞుండు లేచి

మ. కడఁకన్ రాజయి తాను గోసలపుఁ జెక్కన్, చాఁచినన్ జాలదే
గుడుసై గుప్పిలి పెచ్చునిల్పఁడుము డక్కుంగాక ముల్లోక మా
వడికాఁ డేమియొసర్చు నాతని పరిభావం బెందు సాకేతముఁ
విడి యూరీకృతదోఃపరాక్రమరసావిర్భూతి యేపారునో!

మ. జన్నంబుల్ పొసరించునో గుణమణిస్తానంబు కానోపునో
మిన్నుల్ముట్టిన బ్రహ్మవేత్త యగునో మేలెంచి పాలించునో
యన్నన్ సర్వము సిద్ధ మాతనిదెసఁ బ్రారంభముల్ దోఃప్రభా
సన్నక్లిష్టము లన్యదుర్లభములఁ సాధింపనే కావలెఁ

వ. అనిన నెల్లరు సెబా సని రంత

ఉ. భూపతి కంటికోసలను బొల్చిన చిన్నరి మోదబాష్పబిం
దూపరిదృశ్యమానకలితోజ్జ్వలరత్నమణిప్రదీపికా

శ్రీ, పరిదీప్తమై వెలువరించెను భూపతిగుండెలోని ర
త్నాపణవద్దగద్దగితమైన మహోత్సవకాంతి యెల్లయు

గీ. పారిషదహృత్పయోరాశి పరమశయ్య
సుఖశయానునకును మధుసూదనునకు
ద్రుతకృతాంజలికోశమాతుండు రాజు
నుడిగిపోయెం బ్రత్యర్చానవోక్తి లేక

గీ. జయనినాదఘోష చనుచున్న సభతోడ
దూరవీథియందుం దోచుదాక
వ్రాలి మఱల మాటరాలేదు పులకిత
ప్రమదవివశుండై రాజు నోట

వ. అంత శ్రీ వశిష్ఠులు తత్తదధికార్యవలోకనంబుగా నిట్లనిరి. రేపాడి రామయ్యకు యీవరాజ్యంపుఁబున్నెంపునీరాడియుత్సవంబుగావున సువర్ణరత్నబలౌషధులు శుక్లమాల్యలాజమధుసర్పిస్సులు, పట్టు సీరలు, రథసర్వాయుధచతురంగబలంబులుకట్టాయితంబుసేయుఁడు, పల్లనిగుర్తులుగల యేనుఁగు, తెల్లని చమరితోఁకయు, వెల్లని పడ గయుఁ జల్లని గొడుగును నెట్టిగా మెఱుఁగు తెచ్చిన వంద బంగారు కుండలును బైడికొమ్మల యెద్దును సనఖదంష్ట్రివాలంబైన పులి తోలును నగ్నిగృహంబున రేపాడి సమకూర్పఁజను

గీ. కపురఁపు మ్రుగ్గు మంచిగంధఁపుఁగలాపి
ప్రసవమాలాతోరణప్రచయములును
వాసనావధు లగురుధూపములు వింట
వింట ముంగిట నెసఁగవలయు

శా. సర్వబ్రాహ్మణయాయజూక పరిషత్సంతర్పణప్రక్రియా
సర్వాన్నాదికపాకయత్నఘణితుల్ శాసింప నంతఃపురం
బుర్వీశుండు సుమంతుఁతోఁజని సుమంత్రోహాత్త దృక్పక్ష్మలాం
తార్వాచీనకళానుమానకలితస్వాకూతి నీ రీతిగన్

చ. పొలుపునఁ బల్కెఁ దమ్మిపువుచుట్టపువంగసపింబిదివ్యయ
బిలుచుచునుంటినంచుఁ జని వెంబడిఁ దెమ్మ ప్రజాప్రియంబు నేఁ

దెలివెద నీవ కొంచు నరుదెమ్మ్ము సుఖాసుఖసర్వవైఖరిక
జలజహితాన్వయంబునకు సాక్షివి నీవకదా యుగాదిగ

క. ఒక తెలియని కనుబొమకద
లికతోడ సుమంత్రుఁడున్ జలించెను బిత్రా
జ్ఞకు వచ్చె రాముఁడును సూ
ర్యకరాహూతికిని వార్షుకాభ్రమువోలెన్

సీ. మరకత వైదూర్య మాణిక్య నీలచ్ఛ
టా పిచే బర్హి బర్హాభచూడు
సహజ నిశ్చల మనస్సంచారధీరతా
ప్రతిభచే శ్రీగజరాజగమను
స్వాంతర్నిలీనబ్రహ్మజ్ఞానకీర్తిచే
నిశ్చలసౌదామనీదృశాక్షు
మందవీచీపరిస్పందానిలాధ్వరం
జన బలాకాగరుత్సదృశచేలు

వర్షలక్ష్మీసమాసన్నవటుఁడైన
ప్రౌఢపర్జన్యదేవుఁ డభ్రంబు వదలి
నడచి వచ్చెడు చందాన నయనపర్వ
మోదమును గాంచెఁ బతి మేడమీఁది నుండి

. శీఘ్రమ రథావతరణంబు చేసి సాంజ
లియు సుమంత్రుండు నొత్తిగిలి మునురాఁగ
మేడనెక్కి రాముఁడు ప్రణమిల్లుదాఁక
పుత్త్రుఁగాంచిన తొలిసాక్ష్య పోదు పతికి

సీ. చిటికెనవ్రేలితో శివుని విల్విఱిచిన
ఘోరబాహుని నెత్తికోను నగునె
యనుభూతదనుజమర్దన కాలవికటత్వ
మీతని బుగ్గ ముద్దిడఁగ నగునె
కోసలరాజ్య సింహాసనాధ్యసన త
ర్కితుఁ దొడ నితని నెక్కింప నగునె

తన కాలిచెప్పు రాముని కాల సరిపోవు
వయసులోఁ గొఁగిలింపంగఁ దగునె

రామచంద్రుని వయసు కారణముగాఁగ
నవనిపతి పొంగులగు ప్రేమ వ్యర్థమైన
నతఁడు పూనిన యంజలి నంజలించి
యతని యంజలిలో ముద్దులాడె నృపతి

వ. అంత నాసీనుఁడై తండ్రినంక సాకూతమ్ముగఁ గాంచు రామ చంద్రునితో సుమంత్రుండు, "ఆర్య! ప్రకృతిజనంబులు మిమ్ము యౌవరాజ్యమందభిలషించి"రని వచియింపఁగా దశరథుం డిట్లనియె

క. భయసహితుఁ డగును భూపతి
నయేతరప్రకటవర్తనమునఁ జిటిలు మృ
ణ్మయపాత్ర కాల్పుతగ్గిన
నయశాస్త్రము గీసినట్లు నడువఁగవలయున్

గీ. గ్రామ్య పశువులఁ బొలిమేరఁ గాచి చంపు
పులుల మందిడి యాటవికులు వధించు
నట్లులు ప్రజాపకారపర్యాప్తుఁడైన
క్షితిపతికి బిట్టుసిలుఁగు తెచ్చెదరు ప్రజలు

గీ. క్షితిపతియు మహావ్యసని పుచ్చి నుసి రాలు
దూల మట్లులు తొలుత మంత్రులును నిలువఁ
బెట్టినను బోటిగా నిల్చి తుట్టతుదకుఁ
గుప్పకూలంగఁ జను వింటికప్పువోలె

గీ. పాళముగఁ బాకమారిన పాత్రివోలెఁ
గహనసంచారియైన వ్యాఘ్రంబువోలె
జేవ తఱుగని దూలంబు తేవ నీవు
నయపరాక్రమస్థైర్యరత్నాకరమవు

వ. పట్టమహిషి కౌసల్యాగర్భమవు నీవు యౌవరాజ్యపదవీ యోగ్యుఁడ వైతి వన

ఉ. తా నిటునంటిమాట వసుధాసతినోట వినిర్గమించు వే
ళానిరతప్రతీక్షు యెద లాగిన రాముని మిత్రముల్ ప్రమో
దానిలధూతు లై నటుల నంతనఁ గోసలరాజపుత్రికా
శ్రీనిలయంబునం జని వచించి రచించి రనంత శోభలన్

శా. కౌసల్యాగృహసీమలంకున నలంకారంబు లానందరే
ఖాసంపాదితహాస్యలాస్యరచనాకాంతాకృతిప్రస్ఫుర
ద్దాసీదాసజనంబులున్ బహుళగోదానాదికస్వీకృతి
వ్యాసక్తద్విజమంత్రవర్ణనినదప్రారంభముల్ సెల్లెడిన్

క. రాముఁడు తండ్రిని వీడ్కొని
శ్రీమంతములౌ స్వగేహసీమలఁ జేరన్
రాముని పోయినప్రోన జ
నామోఘశీఘ్రయజయనాదము లేచెన్

ఆ. భూమిపతియు తేపు పుష్యయోగంబునఁ
గొడుకు సింహపీఠిఁ గూరుచుండు
నని వినిశ్చయించి యాత్మఁ దేలికపడి
బరుపుతీరినట్లు ప్రశ్వసించి

వ. అంత రాజాంతర్గృహంబు సేరి పునఃపునారామదర్శనాకాంక్షియై
రాముని మఱలఁ గొనిరమ్మని పరిచారకుం బంచిన

శా. శంకించెన్ మది రాముఁడున్ గడియయున్ జన్నించి కాలేదు పో
యింకన్ వెంటనె యేల రమ్మనియె భూమీశుండు నా, లెంక, నీ
నాంకాకారుని నిన్నుఁ జూచుటకె దేవా! యన్న మీమాంసలన్
సుంకుల్ తేరిన రాఘవుండు పదమంచున్ వెంటనే పోవఁగన్

ఉ. లేచి తనూభవున్ గవుఁగిలించి నృపాలకుఁ డిన్నినాళ్లుగా
వేఁచిన రాజ్యలక్ష్మి యెదవెఱ నినుఁబొందుట తేపు పుష్యయో
గోచితపుణ్యలగ్నమున నొందుము నేఁడుపవాస ముండి ని
ష్టాచటులత్వ మీర్ష్యఁ గడంగు హృషీకములన్ నియంతవై

వ. నీవు యజ్ఞమవు నీవు బ్రహ్మమవు నీవు తపస్సు వనఁ దండ్రియొక్క

సంప్రతికకర్మాభిముఖమైన మనస్సుం గాంచి రామచంద్రుండు
కళ వళంపడిన దశరథుండు

గీ. నీ వయసుకల్మి నేను సిందింతు నోయి
నేడు ని న్నెత్తికొంచు ముద్దాడలేక
నీ వయసుకల్మి నేను నందింతు నేడు
నీవు కోసలరాజ్యమ్ము నిర్వహింప

శా. నేనుంజేసితి జన్నముల్ ధరణిఁ బండింపించితిక్ ధర్మముల్
నేనుంజేసితి సత్క్రియాతతి సురాసీకంబు కార్యంబులుక్
నేనుం దాల్చితి బిట్టుగా నటితిఁ దండ్రీ! యోయికాకుత్స్థ! కా
గా నేఁ డీ తల తెల్లనై నది శరత్కాశప్రతీకాశమై

ఉ. ఊరుపు తీసికో ననువు నొప్పని యీ ధరణీభరంబు నీ
సారభుజాస్థలంబునఁ బ్రసన్నతఁ దాల్పుము శ్రీయుచిరాకృతిక్ సవదరింపుము చల్లనివాన శౌర్యరే
ఖారయనిర్జితాసురనికాయ! ప్రశాంతధరిత్రి నేలవే!

చ. తులితశమాన్వితుండు భరతుండును దా నల మేనమామ లిం
డ్లులఁజనె దోపుదాఁటినఁ గడుఁగొనుభలగ్నము లే దరిష్టముల్
బలముగఁ జెప్పుమండిరిని వత్సలమంతయు రాజసంక్రియం
బులు మొదలిడ్డె శీఘ్రముగఁ బూనుమురాజ్యము మాఁకు చెప్పుడుఁ

ఆ. చిట్టితల్లితోడ సీతమ్మతోడ నీ
వాచరింపు తీవ్రమైన వ్రతము
ముగురుతల్లులకును మ్రొక్కి యాశీర్వాద
ములను బొందు మయ్య ముద్దుతండ్రి!

చ. కలితమహత్వమా బొమిడికంబు శిరస్సున వెల్లవీవనల్
వలపల దాపలఁ నృపతిభావము మోహనమూరి తాల్చిన
ట్లు లలితుఁజూచి నిఁ గనులలో నమృతంబులు పోసికొందురా
తెల తెలవారినఁ బుషులదీవన లన్నియు సార్థకంబుగా

వ. పోయి నిష్పాపరుండవు కమ్మని పంచిన రాముండు కౌసల్యాగృహం
బులు సేరి

శా. తల్లిన్ బ్రకటించి నిల్చి లక్ష్మణసుమిత్రాజానకుల్ భక్తిదా
ప్లల్లీలాకృతులై మనోజ్ఞ సరిచర్యాతంద్రులై యొప్పుగన్
దల్లిన్ రంగనివాసిపాదజలజాతధ్యానసంలగ్నదృ
గ్ప్లల్లిన్ విఘ్న సమూహపాటనమతిన్ గండ్లారగాఁ గాంచుచున్

క. అమ్మా! యనుటయు సాష్టాం
గమ్మగఁ! బ్రణమిల్లుటయును గౌసల్య దృగ
ధ్వమ్ములఁ గంగనివాసియుఁ
గ్రమ్మిన కొదు కొక్కరొకరుగాఁ గననగుటన్

గీ. యూగపద్వ్యసమాచారమైన నామె
నిష్ఠ నిలిచెకో చెవరనో నేరదయ్యె
రాముఁ డభినవజలధరశ్యాముఁ డెమర
స్వామి నిల్చినయట్లు సాక్షాత్కరించె

శా. అమ్మా! నాకును జేపు భూమిపతి తానై యూవరాజ్యాభిషే
కమ్మొంచాడెను నెల్లయున్ బ్రకృతివర్గంబున్ దదంగీకృతిన్
సమ్మోదంబును జూపె జానకియు నిష్ఠాదీప్తి మానవ్రతా
ద్యమ్మున్ సద్వ్రతపాళి నేలవలె నీవై యామెఁ జేయింపుమా!

మ. అనినన్ గోసలరాజకన్య దరహాసాందోళితాకారయై
చనఁగా మైథిలి యామెనంకఁ దిలకించన్ రాముఁ డానందల
జ్జను బొందెన్ దను గాంచ సీత, మఱి లజ్జానందమున్ బొందెఁ ద
జ్జనఁగా రాముఁడు సీత, తల్లులకుఁ జిర్నవ్వుల్ పిసాళింపఁగన్

ఆ. అత్తగారి చీరయంచును బూని ల
జ్జాసతాస్యయైన జనకదుహితఁ
జేరదీసి రాణి చిన్నారికొడుకుతో
నోయి రామ! యోయి యోయి బిడ్డ!

చ. ఇఱునదినాలుగేండ్లుగ నిదెప్పు డిదెప్పు డటంచుఁ గన్నులం
దెఱచి ప్రతీక్ష చేయుదుగదే. జగదేకధనుష్కలానిధీ!
విఱిచిన వెండికొండదొరవింటిని వింటినిగాని చూడలే
దఱుతపహింప ధాత్రిఁ గనులారగఁ జూతునురా కుమారకా! 2౫

చ. ఎడపఁగరాద యూర్మిళకు నీతని నిన్ననునుండి వీఁడు నీ
కుడిబుజమైన లక్ష్మణునకుఁ దెలి నీ తలపాగనీడకై
విడుగవరానిదౌ గొడుగుబెత్తముగా ధర యేలికొండు ద
వ్వుడికిన మేము నీవు గొడుగూనిన చల్లదనాసఁ దేఁగఁక

క. అన రాముఁడు లక్ష్మణుఁ జే
కొని కౌఁగిలిగాఁగ నెదుటకొని "లచ్చి" రా
జని రాముఁడైన యెడ రా
జని లక్ష్మణుఁ డేలకాఁడురా యని యొత్తెక

వ. అమ్మఱునాడు దశరథార్తిత్రుఁడై వశిష్ఠమునిలోపలిహజారమ్మునకుఁ
దాఁక రథమ్మునపై వచ్చి రామునిచే స్వయమ్మునగా నవతరింపించికొని
యుపవాసాదివ్రతమ్మునుపదేశించి చనినంత

ఉ. శ్రీరఘురామచంద్రు గృహసీమ సుయజ్ఞుఁడు నాది మిత్రబృం
దారభమాణహాస్యమధురాలపనంబులు నాగతోత్సవా
రారభమాణనూత్నమృదుయత్నములుఁ గలనాదగీతికా
వారము వారవారము రువారపు నవ్వులతోఁ జెలంగఁగఁ

సీ. ఒక్కరొక్కరుగ రాజోద్యోగు లరుదెంచి
రమణీయనూత్నగౌరవము నెఱపఁ
నాత్మీయులౌ సఖు లభిమతాభరణముల్
రామచంద్రున కిష్టరచనసేయఁ
దీయకుండఁగ నొక్కటేయైన వార్తలు
పితృమాతృగేహసంతతులు పంప
మరియాదలను నహమహమికాకృతములఁ
బరిచారికలు ప్రియంపడి మెలంగ

నానిశాత్యయంబు నాదినాత్యయమును
మోదరేఖ కలనినాదరేఖ
యగురుఖండచందనామోదరేఖయు
గృహములందు నేకరేఖ యయ్యె

అ ఖి ష.

సై. ఎప్పుడు తెలవారునే యంచు నంతలోం
దగపడలేము సుందరులు మున్న
అంత కత్తెప్పనూయకసోవ్రుటను బాధ
లేకసోవ్రుట చూడలేము మున్న
అంత తే జాము జామై నిమేషము నిమే
షమైన యొరయిక చనదు మున్న
అంత యుత్సనరేఖదగు రాత్రికాలర్ధు
రిదారణము పుట్టలేదు మున్న
ఆ మహోనిశేగల నినాదాభిరామ
మైన సాకేతపురమురాజ్యగమ కళి ని
నాదసుధురసంకేతవనాంతరమ్మ
వీధివోలెం బ్రతీక్షాబ్ధివేల యయ్యె

వ. అంత నుపవాసి రాముండు ప్రాణాయామ మొనర్చిన ప్రాణాయామ శేష
రాత్రంబున

క. కాలమయమైన ప్రాణం
బాలో బ్రహ్మమయమైన ప్రాణము తానై
కాలము బ్రహ్మను దివిష
జ్జాలోపరిదృష్టి రామచంద్రుని మెదలో

ఉ. దేవతలై రమాహుదవతీవ్రతతీసుధుకృత్కుమారకా!
దైవతలోకకార్యచరితవ్రత! నిత్యదశావతారధా
రావిదితాఖిలో త్తమపురాణకథాకమనీయమూర్తి! దే
వావలికంటకాపనయనా! యని పిల్చినయట్లు తోచినన్

ఉ. ఆరని యచ్చమైన తెలివై చని, లోన వినర్తమానుడై
శ్రీరఘురామమూర్తి తనచేతమునందున దక్రవివ్రమా
కారునిగా రచించి సురకాండము లోచనపుండరీకమా
లారుచిరచ్ఛవిగని విలాసహరింబలె నైనయట్లుగా

ఉ. స్వామికి జిష్ణుడుండదు ప్రసన్నత కల్గదు నిర్వికారస
త్తామహనీయవార్ధిని దానవసింహము పంక్తికంధరుం

డే మయిపోయె మా మనవు లేమయిపోయె భవత్ప్రతిజ్ఞ తా
నే మయిపోయెఁగోసలనరేశ్వరు యజ్ఞ హవిస్సనూహృతిక్

ఉ. పలికరుఁధరావలయ మేలుట యిష్టమయేని వేలయేం
డేలఁగవచ్చు నేడు జగ మేలఁగనచ్చును ధర్మకాష్ఠపై
వాలిన దాసవేశు నొక వాలికతూపునఁ గూలనేసి యా
పై లసమానధాత్రిసతిపాననగర్భముతోఁ సుఖింపుమా!

ఉ. ఆడిన పైనతోక్తి ప్రభునాత్మకు బందుగు లేగుదెంచి యూ
టాడిసయట్లుగా నయి సమాధియు విశ్లథమై యెడందలో
గాడి యొనర్చినట్లు లిరుకక్షులుగా నిట రాజ్యవాంఛయుఁ
వాడిన కోర్కిగా నటుల భావము రెండుగఁ జీలి తోఁచినఁ

శా. సీతాప్రేమము పై మరల్చికొనియెఁ జేతంబు దచ్చేత మా
నీతంబై చను రాజ్యకాంక్షకును బూనెఁ బోని బ్రహ్మత్వ మా
ద్యోతంబె వెనువెంటరా నడుము నేదో వేఱ యొక్కండు తా
పై తోఁతెంచిన దేవతావిషయమై యంతంతఁ దూగాడుచో

ఉ. ఆ యసరాత్రిముఁ రఘువరాన్వయదీపము మెల్ల లేచి కై
కేయిగృహంబులఁ జనియెఁ గేకయరాజతనూజ మోదరే
భాయతి శోభవిష్యదధిక ప్రియపుత్రినవాభిషేకవా
ర్తాయుతభావనానుగతయై తన మేడకు ముందె యొప్పుగాఁ

క. అమ్మో గన్నొని రాముం
డమ్మా యని పిలువఁ గేకయాధిపసుత "రా
అమ్మా" యని తోడ్తోనఁ ద
తమ్మా భయమందెఁ ద్రస్తతస్థలనసతిఁ

చ. చెలుపగ యీవరాజ్య మభిషేక మిదేమిటి కీపుప్రొద్దునఁ
వెలువడి నీవు సద్వ్రతము వీటనుబుచ్చి యిదేమి రాక? లో
కులు నను నాడిపోసెదరు కుట్టని సద్వ్రతభంగకారిణిం
బలె మఱి యేమి ముంచుకొనివచ్చిన దీ నడిరాత్రివేళలో

గీ. అనిన రాముండు తల్లి! సమాధి నిలువ
దాయె నే నేమి చేయుదు నమ్మ యనుచు ౯౩

ఆ పుమొదలుగ బదవాగ్రజేంద్ర
మట్లు కదలంగ వీలులే దనుకొనెదను

ఉ. అమ్మ ! సమాధిలో నిటులమందున వేల్పులువచ్చి నన్ను రా
జ్యమ్మును జేయవద్ది నినయట్లయి తోచిన నేమి తోచ కే
నిమ్మెయి వచ్చితిఁ నిజ మదేమిరొ నానునుగూడ నట్లె రా
జ్యమ్మునయందుఁ గోర్కి యనునట్టిది గుండియఁబట్టి లేదునుఁ

మ. అనినఁ గైకయి యప్పు డట్లయగు ఆ సంకస్థయో జానకిం
గని సింహాసనసీమ వేఱొకగతిఁ గన్పించుఁ బొమ్మన్న రా
మని నేత్రంబుల నొక్కతీవ్రకళతో ము న్నీప్సి నువ్వెత్తు నే
ర్పిన కోదండకళావిచిత్రగమన శ్రీ యేమగుం జెప్పవే!

చ. కనలున నమ్మలఁ బోవిడికంబున బొమ్మలు చెక్కఁగొందునా?
నను నతిసేయవచ్చిన జనంబుల వ్యూహములఁ బగ్గలింతునా?
యనినను కేకయాత్మసుత యబ్రము పొందినయట్లు చూచి నీ
ధనువునసన్న చిక్కన సుతారము లెందునకో పచింపునాఁ

వ. శ్రీరామచంద్రుండు, తల్లీ! అది కాదమ్మా!

గీ. నేను రాజ్యమ్మునేయుట నిక్కువముగ
లేదు వేల్పుల కిష్టమ్ము లేదనంగ
రామచంద్రుని తీక్ష్ణనేత్రములు చూచి
తాను గైకేయి సౌధములోని కేగ

సీ. ఉయ్యేల లూచిన ట్లుదితంబులైన నా
నావాద్యఘోషసంతతులు నిగుడఁ
బూలదండలు వ్రేలుపోలిక భూషాంబర
స్థగితాకృతులు పౌరతతులు నడుమ
కుంకుమపోసిన ట్లంకోజ్జ్వలశశాంక
లలితాననల మొత్తములు సెలంగ
నమృతంబు వాఱిన టూసారితాసారి
తానంద రేఖామహాస్ను వెలుఁగఁ

బ్రొద్దు కెంజాయ తొలికొండ నద్దినంత
విస్ఫుటీకృతసాకేతవీథులందు
సరదములు గుఱ్ఱములు నేను లైన కాల్వ
తూము వదలినరీతిగా దోచినంత

మ. సడివగరు వునందు సైతము నిగంతస్వేదధారాళమౌ
నొడలన మాగెడునట్టి మంథర వసంతోపాంతకాలంబునన్
జడియై చెన్నొట చల్లనై యనిలముల్ సాగించు నప్రొద్దుటన్
సుడియన సౌధముపైకి నారుబయలంచుంబోయి తాగాంచుచున్

మ. దళముల్ కట్టిన పౌరసంతతు లయోధ్యావీథులం జెట్టిచీ
మలబారుల్ బలె గుమ్మలై చని వియన్మధ్యంబునన దిఙ్ముఖం
బుల బేడెతిన సగ్నవాద్యనినదంబుల్ మిన్ను గీపెట్టుటం
బలెగాగ గన్నులు బైరులెక్కి చెవులన భగ్నంబులై పోల్చినన

చ. తన జనిహేతువై చనిన దైత్యగుణం బది పొంగి రామచం
ద్రుని యభిషేకమంచని యెఱుంగకయే సహజక్రుధామతిన
జని పరిచారికాసమితి సంగతి కన్గొని కర్ణవీథిం దా
దాకిన యభిషేకవార్త భుజగీవిష మెక్కినయట్లు లెక్కినన

చ. కమరినయట్లులె నుదుట కన్నులఁ బాపలు తావు తప్పి ము
చ్చెమటలుపోసి సూర్ఛఁగొని సీత్కృతి లేచి రయమ్మునాఁగఁ గై
కమ గదికేగి నీలితెగవిప్పి సుఖాసుఖనిద్రసోవుఁ గై
కమఁ గని కొంపమున్గిచను కైవడి పాదవిఘట్టయానయై

. చని యామె మొగముమోఁది ముసుఁగుదీసి యామె యరదెఱి
చిన కనులలోఁ జూచుచు

న. అపుడె దౌర్భాగ్య మాకారమైనదాన!
నీకు నిద్దుర యెటుపట్టునే దరిద్రు
రాల! యొకవంక నింటిచూరంటుకొనిన
సాగసుగాఁ జలిక్రాఁగెడుఁబగిది తోఁప

క. మిన్నొక పెడపెడ చీలుచు
కొన్నది యాయేమి గుబులుకొన్న సవంబో

నిన్నను లే దభిషేకపు
సన్నాయు నే మంత దొంగచాటుతనంబో !

గ. పిల్లవానిని భరతుఁ బంపించినాఁడు
మేనమామల యిండ్లకుఁ దా నెఱుంగు
మన్నుదిన్న పామ వటంచు నిన్ను రాజు
ఇంక భయ మేటికో? దాచు టేలో యింక?

ఘ. తనకుం గన్నులు విప్పుకో ల్పడవటే, తా వచ్చి పెద్దమ్మ నె
తినిఁగూర్చున్నది యేమొ కావలయు, ధాత్రీజాని రాముండె య
య్యెనయేనీ తినఁగూడులేదుజుమి నాకేకాదు నీకుఁ బుగా
తనవైరంబులు సర్వముఁ సవతి పంతా ల్వాతఁల్ తీసెఁడుఁ

క. అనుచున్న దాదిమాటలు
వినీవినక యర్ధనిద్ర వెడలి ప్రమోదా
నన కైకయి యభిషేకం
బున కంగీకార మంచుఁ బూనెనె చెపుమా!

చ. చెడుకల వచ్చె నాకు నభిషేకము వద్దనినట్లు రాముఁ డి
ప్పుడు తెలిసెఁ సమస్తశుభమూర్తికి రామున కేమిలోపమే?
నడు నడు! సర్వభూషణసనాథతనూనతనూతనాకృతిఁ
నడినడిఁ బోయి బాలునిశుభంబుఁ గనుల్ తెరదీయఁ జూచెదఁ

వ. అనిన వేగిటువడ్డ పసరంబుపగిది కుంచుకపోయిన మంథర తెప్పిఱి,

గి. గిడసపారుమనిసి వడికాఁడు నీపతి
వెలఁదికంటె దూదిపింజె నయము
రాచకొలువుచేటు రాక వేళావేళ
మేది యెటొ సుంత యెఱుగ వేటు?

క. నీవంతు కల్లబొల్లి వృ
థావాక్యము లర్థమెల్లఁ దనవంతై ధా
త్రీవిభుని పెద్దభార్య సు
ఖావధి యగు రాజు చేసినట్టి గరగర

చ. మొగమున లేఁతనవ్వులును మూఁతలు వెట్టిన గుండెఁ ద్రాఁచుపా
ము కరణినైన రామునిఁడును భూపతి యూఁచు సమ సజంతుమ
సకములఁ గాలువెట్టిన వృథాకుపితుం డగు పుత్రు తోడుగా
సకి! పరిచారికాధమవిషాదమహార్ణవ మెటు లీఁదెదో!

వ. అనిన నర్థతిరస్కృతిమందహాస యైన కైకేయి

శా. రాజే పాము నిజంబుగా భరతుఁడో రాముండో యెవ్వఁడో! వి
భ్రాజచ్చాపకలావిలాసనిధియూ రాముండె రాజౌట మేల్
రాజై నీభరతుండు నాభరతుఁడుఁ రాదీయునో స్వర్గముల్
రాజై రాముఁడు నంపవాదర సముద్రాంభస్సు లింకించెఁడుఁ

క. ప్రియమైనమాట చెప్పితి
రయమున నీ నగను గొమ్మ్ రావే యనినఁ
భయకోపవివశ మంథర
"యయో యయో" యనుచు నేడ్వ నారంభించెఁ

గీ. అంతఁ గైకయిచేత నున్నట్టి భూష
పెఱికికొని దూరముగఁ బాఱవేసి విసరి
యేడ్వవలసిన వేళలో నిట్లు నవ్వ
దాని నిగ్గంటి నీ సముద్రాలనడుమ

గీ. సవతి శత్రువైన సవతిపుత్త్రుం డేమి
యూనె తెలివికలుగుదాన! చెపుమ
నృపుఁడు గద్దెపైని నిలువఁద్రొక్కికొనంగ
నేమి యేమి చేయు నెట్లు చెప్ప?

మ. ఒకదాయాదియె నిప్పుతోఁ సమము పై నూహించుమా! నీ కుమా
రకుఁ డాసన్నతగల్గు వారసుఁడు, నా రాముం డసృక్సర్వబిం
దుకవై శ్వానరుఁ డింకఁ దోడుకలఁ డా తో డుగ్రధన్వుండు పా
యక సౌమిత్రి తదీదృశంబులు త్వదూహాప్రాంతభద్రంబులుఁ

వ. అని మఱల నేడ్చుచున్న మంథరయెడఁ బ్రసన్నయై కైకేయి,

శా. ఓసీ! యోసి! యిదేమి దుఃఖమె విచిత్రోదంతవాచాల! స
ర్వాసుప్రాంగణముగ్ధదీపిక కదే యాబిడ్డ శ్రీరాముఁ డా

శాసంపాదకుఁ డెల్ల జీవులకు దీక్షాధర్మపారంపరీ
వ్యాసంగుం డతఁ డొండురాజయిన నెగ్గా? నీకునుఁ నాకునుఁ

క. భరతుఁడు రాజై నాకును
నొరిగించెఁ దేమి రాముఁ డొరిగించని దే
మి, రమాసగ్వస్వాస్యుఁడు
నరో తముని రాముఁజూచినం జాలుఁగదే!

ఉ. మాండవికన్న జానకియె మన్ననసేయును నన్ను, బిడ్డ రా
నుండును డల్లికంటె ననుఁ బూజలుపట్టును దానిమాట యు
ట్టుండఁగనిమ్ము, రాముఁ డొకయోగి మఱేఁ దితిజోగ్రవారిమా
రాండుఁడు దానికై తనువుఁదాల్చె రహస్యమునుమ్ము మంథరా!

మ. అనిఁ మంథర యోగియైనయెడ నేలా రాజ్యవాంఛల్? మహా
దనుజోగ్రాంబుపతంగుఁ డైనను నయోధ్యావీథులం దుండిలో
దనుజుల్? రాముని చేతఁ జంపఁబడఁగాఁ; దావచ్చి తాఁ బైకి న
వ్వినమాత్రాన భ్రమింతు వేమిటికొ హృద్వీథీసుధావాహినుల్

మ. పరమార్థంబును జూడఁజాలరు మతిభ్రాంతుల్ సమాయాతభీ
కరదుఃఖాంబుధివీచితాడితమతిఁ గానంగలే వేది యే
కరణిఁ దేలునో; వేలయేండ్లుగనుఁ నై కౌసల్యతో నైన నీ
విరసం బూరక తేలిపోవు నఁట యో విజ్ఞానవారాన్నిధీ!

చ. భరణియు రాముసంపు ననుదారత దారతఁ గాంచెనేని నీ
భరతుఁడు ధాత్రి సేనకుఁడు; ధారణినాథుఁడు జ్యేష్ఠపుత్రునిఁ
ధరణికి రాజుఁజేయునుగదా! పెఱపుత్రులు యోగ్యతాగుణా
భరణులు నైనఁ జనువు పంచిన దోషపథప్రతారితుల్

చ. కడువడి నీకనుంగె యగుఁగాక నిజంబుగ రాముఁ డక్కటా
కడుపునఁబడ్డ బిడ్డ యవ్వఁగా భరతుం; డవమానవారిధిం
బడియెడు వానికైన నొకపాటిప్రయత్నము సేయవచ్చు; నీ
తడబడుబుద్ధి నీకుఁగల ధైర్యము నాకును లేదె కైకయీ!

మ. చని నీవై పరిచర్యసేయుదువు కౌసల్యామహారాజ్ఞికిఁ
చని నన్నుఁ బరిచర్యసేయుమనెదో? చానై నఁజత్తుఁ దుదిఁ

నినుఁ జేసేతను బెంచినందును ఫలాసీకంబు సిద్ధించె, నా
యన రాజై చనఁ దొత్తుకింద బడితొత్తై యొత్తు లే నొత్తఁగ॥

క. ఎక్కడ భరతుఁడు ప్రజలకు
మిక్కిలిప్రియుఁ డౌనో యంచు మేదినిపతి యే
యొక్కపరి పట్టుమని తా
నిక్కడ నీకొడుకు నిలువనీయఁ డయోధ్య॥

క. నల్లని వన్నియ నీళ్లులు
తెల్లనియవి పాలటంచుఁ దెలిసినదానా!
అల్లతొలినాటినుండియుఁ
జెల్లించిన రాజనీతి చివరి కెఱుఁగవో?

ఉ. ఆతఁడు రామభద్రుఁడు మహాశమవార్థికదా! ప్రజాద్వితా
భూతము గౌరవంబు తన ముద్దులతమ్మునికోసమై ధురా
నీతి సహించియుండు, ధరణీపతి యెవ్వఁడుగాని వానికిఁ
మాతిని గట్టునో వలసపుచ్చునో రాముఁడు చేయఁ డాగతిఁ॥

గీ. కలసిమెలసియున్నఁ, గైదోడు వాదోడు
కలిగియున్న సొత్తు కలియకున్నఁ
బైమెఱుంగు వలపు పచరించు లోకంబు
దానికైన నిచట దారిలేదు.

గీ. తోవకడ్డమైన తులసిమొక్కైనను
బెల్లగించు నటవె పృథ్వీజనము
పడగలెత్తి పైకి వచ్చు సర్పంబును
రాముఁ డొకఁడె ప్రేమఁ బాముపాఁడు

సీ. ఈసేగి సౌమిత్రి కేల లేదన్న చీ
మును నెత్తి చచ్చినవనిత తల్లి
ఆ తల్లికొడుకు తా నంటఁ గ్రాఁగెను రాము
నట రాజ్యకాంక్ష లే దా కతాన
నగు భీతియును లేద యీ సర్వమయినట్టి
భయమును సిద్ధించె భరతునంద

పట్టమ్ములేనట్టి భరతునకును బాణి
ములు డక్కవలె నన్నఁ బోయి వనము
లందు నివసింప మేలు రామాధిసత్య
మైన నేల సోసడ్డిన మ్మహితతతికిఁ
జుట్టుపట్టులఁ బెఱుమొక్క నెట్టనీకు
సార మాకటుకొను నారికేరవిటపి

శా. ఇన్నాళ్లుఁ గడుఁజిక్కనైన యడవిఁ హేలాత్వరాలంఘనా
సన్నకిష్కుమహీజశాఖలసడిఁ సాధ్యంబుకాకుండఁ బో
పు న్నిపుత్త్రుఁడు సింహభీతికి దిగ్గసంబుఁ బోలె నిర్వ్యూఢమా
మన్నుంబీడున నేమిచేసెదవో కుంభక్షోదనాదాభ్రఁ

వ. అనిన దీర్ఘోపన్యాసంబునకుఁ బ్రతివాదశూన్యయైన కైకేయి సవ్వ
యిట్లనియె.

శా. నవనీతంబునకంటె మెత్తసయి సంధ్యాచంద్రరేఖాసము
ద్భవచాందీస్రుకుమారమా నెడపరీపాకంబు శ్రీరామచం
ద్రవిలాసామృతమూర్తి వానియెడ మాత్సర్యంబు వాటించు నీ
చివురాకుఁ మెదువైన గుండియకు నాశీర్వాదమే మంథరా!

వ. అని నిరాదరశ్రీమసూచిగా శయ్యాగతయైన కైకయిం దీక్ష్ణం
బుగాఁ జూచి యొక్కపెట్టున శోకావేగంబున బిదిలె చీరయంచు
చించి సన్నవియురి పోసికొనుచున్న మంథర యూథార్థ్యంబుఁజూచి
మనస్సహజదౌర్బల్యవశంవదయయి కైకేయి యూమెను వారించి,

క. నిజమా యనినను మంథర
నిజమే యనె, నొల్లకే? యనిన నీపయినొల్లఁ
గిజిగాడు గూడులేనిది
రజనిఁ బెనుగూబపజ్జ రాజై చనునా?

గీ. అనినఁ గైకేయి సూచీద్యశాంత, యోసి
యోసి మంథర! యూహించి యూదిచెప్పుము!
అసలు నాయది మొండిప ట్టంతనటకు
నీమ్రుచ్చుకొనిపోకువే నన్ను నూడ్చుపొంచె ౧౪౦

రథోద్ధతము—

ఏ నా పూనినటు లేచి కైకయ్య, దాదిఁ జంపుటకొ తాను చా ననో
యేదిచేయుటకు నింతలేక శో, భాదరిద్రి మగు వాఁడవైఖరిఁ
శా. ఈ యెల్లఁ ధర నా కుమారకుఁడు తా నేలుంజుమీ రాఘవా!
కొన్నాయెొ ష విడి నీవుపొమ్మన, శిరఃకల్పాగమాలాకృతిఁ
నాయాజ్ఞంగొని రాముఁ డేగుఁజుమి కాంతారమ్మ్ను, ధాత్రీసుఁ డే
లా యంగీకృతిఁజూపు నొ, నెసము వాలాయంబు గల్పించెదఁ

వ. అనిన మంథర నీకిష్టమేని యుపాయమ్మె లేదా యనఁ గైక యగ్ని
జ్వాలవలె నాకిష్టమని యెవరు చెప్పిరి? యుపాయమ్ము చెప్పు మన
మంథర సగముసగమైన ప్రాతికూల్యానుకూల్యములు స్ఫురించి
యిట్లనియె.

ఉ. శంబుఁ డన్నరాకుసుఁ డసాహ్యుఁడు దక్షిణవీథి వైజయం
తంబను పట్టణంబున నితాంతపరాక్రమరేఖ నొప్పు స్వ
ర్గంబునఁ గన్నకుట్టి, సురకాండము వాని నెమర్పఁబోవ నా
లంబన మేగి యెలరు నిలాపతులుఁ రణ మాచరింపఁగాఁ

చ. పవలు గణాన గాయపడి పట్టని నిద్దుగ పట్టియున్న భూ
ధవులను రాత్రిరాత్రియె వ్రితంబుగ దీ ర్ఘసుషుప్తిఁబుచ్చుచుఁ
దివిజులగుండెదినిర్వయలు దిగ్గన నార్పుచు దైత్యసైన్య మా
హవపథమెల్ల గ్రక్కదలునట్లు విజృంభణ చేయువేళలఁ

శా. వింటం జిక్కని మగ్గముల్ గను ధనుర్విద్యానిధానంబు నిఁ
వెంటంగైకొని యేగెఁబో దశరథోర్వీనేత దైత్యావలిఁ
గెంటఁ యుదధరిత్రి దైత్యవిశిఖాకీర్ణాంగుఁడై మూర్ఛయుం
గంటఁ బెన్నిటి సొమ్మసిల్లుటకు దుఃఖంబంది నీ వంతటఁ

గీ. సారథికిఁ జేతగాని కౌశల మెసంగ
రథము మఱలించుకొంచు దూరమ్ముపోవ
దేరుకొని తోఁడుమెలపునఁ దేరు కొంచుఁ
జన్న నీ విక్రమమునకు సంతసించి

చ. అరదము నేర్పుమైఁ దివిచినందుల కొక్కఁడు, నా యసువ్రజం
బురువడి నివ్వినందులకు నొక్కఁడు, రెండు వరంబులిత్తు స ర్వ

త్వరముగ గోరుకొమ్మనిన, దానికి నిప్పుడుకాదు భీతిమం
థరముగువేళలో నడుగుదాన పటించు వచించియుంటివే!

క. ఇది నీవు చెప్పినదియే
యది జాపకముంచుకొంటి నవసరమగు నం
చితంబై నది భీతియు
నదీనహంసీమనోజ యానా ! నీకున్

చ. అగదము నేర్పుమై దివిచినంములకే ధరయెల్ల నేలగా
భరతుని రాజుజేయవలెఁ, బాణములన్ నిలఁబెట్టినందుకున్
బొరిఁ బదుమూఁడువగ ములు పోనలె రాముఁడు వన్యసీమలన్
దిరుగుమ దైత్యసంహాననదీక్షును, నీ వనినావుగా యనన్

గీ. బిరుసు గాలిపడగ పెడగాఁగఁ దాఁచిన
బుస్సు మన్న తాఁచుపొలతివోలె
నైక రామమూర్తి కఠినరాక్షస కీట
రాజిఁ గాలికింద రాచు నన్న,

ఉ. అంతటి కోప మేమిటికి? నా కనియేకద చెప్పుచుంటి నే
నెంతలుదైత్యులో మఱియు నెంతయొ రాముఁడు నాకునేల? నా
చింత, కుమారుఁడో భరతుసేనముమాత్రము నిన్నుఁబట్టి నా
కింతయుఁగూడునుం దొరకదేమొ యటన్న భయంబు మాత్రమే

శా. నీ నా మేలునుగోరి చెప్పెదను గానీ నీకుఁ గష్టంబు లే
దేనిఁ నాకునులేదు పో యిదియుఁ బోనిమ్మన్న గీష్మర్వర
ణ్యానీదావవిధూతధూమశకలోద్యద్భ్రాంతిమత్కాకికే
కానిర్వాదసుదీర్ఘహాసపృథు రేఖాభిన్నగండాగ్రమై

ఉ. ఆగకు మాగ నా నడుమ నాగకు మిట్టి వరద్వయంబు తా
నేగతి నీయనొప్పు ధరణీశుఁడు చెప్పనిటన్నఁ గుబ్జ, నీ
వాగము సేయఁగావలయు నాడినమాటను బెత్త తిప్పిపో
రే గద రాఘవుల్ . కుపితపేయసి యొత్తిడిచేయ నందులో

చ. అపగతభూషవై యపహతాఖిలలేపనవై నిరస్తసు
భ్రిపటవ లోచనాంగణపరాభవదంజనవైన విన్ను ని ౧౫౬

స్త్రీపను సుఖారియె సతము ప్రాణములక్ గొలవోయుచున్న ధా
తిపు డసురాజితోనయినఁ దీర్చును నీవరణీయ మెంతయేఁ

చ. విఱుగనికామమా ముసలిపెన్మిటి సాగెఁడు వానపాము పె
న్నెఱగున బిట్టుగా పడుచుపెండ్లము సాచినపట్టు సాఁగు నా
తెఱవ పరారియైన నిలుతెచ్చును జచ్చినఁగాక యామె క
న్నెఱికముఁ బోయి యట్లు వగణీయము తీర్చక యుండఁగల్గునే?

గీ. అనిసఁ గైకేయి కోపగృహంబు నన్ను
జేరు మనెదవో యనిన హర్షీయసి యగు
దాది వెలగల దుస్తులు దాల్చినట్టి
బిచ్చగానికి బిచ్చమ్ము పెట్ట రెవరు.

క. బెదరించిన బతిమాలిన
విదలించుచు మాటుపేసి వెలయించినఁ ద
ప్పదనుచు ననిపించినఁ ద
న్నును రభిలషితముల భూమిపులునుక భళా

ఉ. చచ్చుటకైన సిద్ధపడు సాహసముం బచరింపకున్న చో
మెచ్చరు రాజు లూగకయ మేలిమిపూఁతల మాటలాడినన్
మెచ్చరు ప్రాణదక్షుమయి మిత్తికిఁడెచ్చినఁగాని దేవతల్
మెచ్చరు భూమినాలకులు మెచ్చరు కోర్కెలు తీర్చువేళకున్

ఉ. గట్టిగఁజూచి మంథరను గైకయి యట్లనెఁ బొట్టిదానికిఁ
బుట్టెడు బుద్ధులన్న నుడి పోలును నీమతివై భవంబు నీ
పట్టినపట్టు నీతివిభవంబును లోకరహస్యవేత్తృసా
మాన్యతవంబు చెల్లునుసుమా! యొకనీకె తలంచిచూచినన్

క. ఒక పడక మ్రొత్తితివా
యొకకొలికికిఁ దేనుగలన యుర్వి సకలమున్
వికృతుఁడు విధాత నినుఁ గు
జకచేసిన దానికే విచారము సుమ్మా!

చ. క్షితికిని నెల్ల నీ తెలివికిఁ సితచామర మొక్కఁడెల్లి యో
డతుకులులేని వుండవలె, నంతటిదానవు మెచ్చవచ్చు నీ ౧౬.౭

మతివిభవమ్మ్ర నీ సొగసు మంథరమైన వివేకహేతుతా
న్వితవయి మంథరాఖ్యను గణించితి వూరక నీకు వచ్చెనా?

క. మా మంథర నెవరో మటి
యేమో యేమో యటందు రేమియెఱిగి యో?
యీమె యటు వికూపి యటవె
వామనియటె కన్నులున్న వా? వారలకున్

సీ. మేఘమ్మ్రచీల్చిన మెఱుపుతీవియకదా
మంథరాగమ్యసీమంతరేఖ
జంటకొండలమధ్య సాగునిర్ఝరికదా
తత్కుచమధ్యముక్తాసరంబు
జంభారిమదకుంభికుంభస్థలమ్మ్రకా
దాని పీవరము నితంబసీమ
సెలయేఱుచుట్టి వచ్చిన పాటిలంక కా
సవ కాంచివృతజఘనస్థలంబు
అవునె దాది! నీదె చెవితమ్మ్ర చేమంతి
యడబాస నీది యనిసెపూవు
పడుచుఁదనము పట్టపగలైన నీ యెడల్
తెలియ లేకుగాక పలువమూక

క. ఏకాదశగంధర్వగ
ణాకీర్ణముకాని విషమహాసాగరవీ
చీకలితావ ర ము సుమి
శ్రీకాగము నీము బొడుచిఱు బావి బళీ!

వ. అని యొక్కపెట్టునఁ గ్రోధమూర్తియై

క. నీ వడిగినయది చేసెద
నీ వించుక నామనెదుట నిలువకు మింక
నా విధము నేన యెఱుఁగను
నీవో నేనో చను మరణింపకమున్న

వ. అనిన భయభీతయైన మంథర కైకేయీనేత్రిపథమునుండి చల్లగా
జారిన

శా. లీనాంతర్వ్యథ మందుఁ దిన్నపులివోలెఁ గైక లోలోన లో
లోనఁ దా గుదుసుల్గు నొందుచు మనోలోభంబొ, ధాత్రీనచో
దానక్లేశమొ, తోఁచరానిది యెదో దైవత్యమా పేరణ
గ్లానిఁ గన్నులు చింతనిప్పుగఁ దనూకంపంబు సంధిల్లఁగఁ

వ. గోదోహనకాలమ్మ్ము శిలాప్రతిమవలెనై హతాద్వికృతహాసమ్ము నేసి

ఉ. మా పనులెల్లనుం జెడుసుమా ! రఘునాయక ! యబ్ధిమేఖలా
వ్యాప్తబుద్ధివైన నని యూడిరఁ టా సుర, లంతె కావాలెఁ
గోపన నన్నఁగాని కయికోఁడఁకు తోఁ డటులైనఁ గాని యే
లా పతి జ్యోతిషాంపతికులంబున మాటను వీటిఁబుచ్చెదుఁ

శా. ఓహో! కైకయి! నీ ప్రయోగము విధివ్యూహప్రభేదక్రియా
బాహాటంబగుఁబో సుధాంతసులునై పాలింతుపో నీ మతి
వ్యాహారంబులు రామభద్రుని వనీపర్యంతముం జూచికా
నీ ! హా! హా! పినతల్లి కైకయి మటిఁక నిద్రించ దే నాటికిఁ

చ. అని పరివేగతోఁ బ్రపగతమైన విభూషణవస్త్రపాళిగాఁ
జనిచని కోపగేహమున సన్నని కొమ్మ్మణివెల్గురేక లా
రినయెడ బూదిరంగు వివరించిన దుప్పటిగప్పి వాలుసం
జను బొదమాటు నాడుపులిచాడ్పున నిశ్శ్వాసనోగ్రమూర్తియై

మ. తన యానందసహాస్రమార్గములలోఁ దానైయధిష్ఠాత్రియై
చను గైకేయికిఁగాని చెప్పనియెడఁ సంపూర్ణతంగాంచనే
రని పుత్రాభినవాభిషేకమధువార్తం జెప్పఁగా రాజు తీ
రనిచోఁ దీరికచేసికొంచుఁ జనె నారాద్వేగయానంబునఁ

ఉ. కన్నులు చూడలేవు తుట్టికాలము పాయసదానవేళఁ బ
ర్వాన్నమునఁ బ్రజాపతి మహాపురుషుండయి చొచ్చెనేమొ! లే
కున్నను నాదు నాయన, రఘూత్తముఁ డీదృశదివ్యకాంతిసం
పన్నత యెట్లుకల్గు ? రఘువంశము పండిన దిన్నినాళ్లకుఁ
తనతో నేను వచించు రామునికథల్ తా నాచు నాతోడఁ జె
ప్పిన వెన్నెన్ని కథల్ కుమారకుని పృథ్వీపాలనంగూర్చి నూ
తనకాకుత్థ్సునియుత్సవంబున వినోదంబుల్ మఱేమేమి చె
ప్పునో క్రొత్తల్ పినతల్లి పుత్ర ప్రణయాంభోరాశి కైకేయి తా

ఉ. పొంగులుగాఁగ నిట్లు తలపోయుచు ధారణినేత కైక యి
ల్లుంగిట సర్వశోభనవిభూతియు లేమిని గాంచి పోక్కుచున్
బంగరుచెప్పుకాలు తొలిదాఁగమునేహళిఁ గొట్టుకొన్నచో
ముంగలఁ దూలి రా జగుభమున మొయిలేదిన వాన నెంచుచున్

ఉ. మాలిమియైన బాలశిఖి మన్నన సేయదు వచ్చి సాధువా
చాలము మత్తుమందెవరు చల్లిరొ ! పంజరబద్ధశారికా
జాలము మూఁగవోయినది చాన యొకర్తుక లేదు ముంగిటం
బోలిన రాజు తా నగుట పోయెనో? రామగతప్రశస్తిచే

క. పదిపిలుపులు పిలిచిన పై
మదవతి యొకదాసి నఁగోఁచి మానవసతిచే
నదలింపించుకొని కుధా
సదన కుధాసదనవసతి సన్నఁగఁజెప్పన్

గీ. చెప్పుమడములు కొట్టుకో సీలమండ
లదటునడ నేగి వృద్ధభరాధినేత
వెలుఁగులోనుండి నచ్చి కన్పింపరాక
తరుణిదరిఁజేరి చీఁకటిఁ దడుముకొంచు

మ. తరుణీపీనమృదూరుభాగమున హస్తంబుంచి వేఱొ క్కచే
శిరమున స్పర్శనచేసి యోసి మదిరాక్షీ ! వారిముగ్ధికా
స్మరణంబైసను లేని వాన యిది యే చోద్యంబు ? నీ నాహృదం
తరచందాత్మృతవర్తి రామని శుభోద్యన్మంజులోషస్సున్

ఉ. నా ప్రియురాలు నాయెదకు నచ్చిన నెచ్చెలి యిన్ని యేండ్లు తా
విప్రియమం చెఱుంగకయ వేడుకనా నిది వచ్చి వచ్చి రా
మప్రణుతాభిషేకసుకుమారపువేకువఁ గోప మూనెనా?
కప్రపుతెల్లనన్ నలుపుఁగానని యచ్చపుఁగాంతి యుండదో?

ఉ. సుందరి ! నాకునై యెదురుచూచుచు నుండుదు రెల్లమంత్రి లే
నిందు నిమేషమున్ నిలుచు టింతయు నొప్పదు కారణంబు నే
వింతు వచింపవే ! వినుము ప్రేయసి ! నీ వని కోప మూనిన
వందురి కోపగేహమును బట్టుటయున్ వలెనా ! సుధాననా ! ౧౮౫

క. నీ కేదివలయునో యని
యాకున వాసిన నృపాజ్ఞయై చెల్లుఁగదా !
యీ కోపము కోపగృహా
మ్నాకులపాటయ్యె హిమగతాంభోజాక్షీ !

వ. అనినఁ గై కేయి ముసుఁ గెడలించి లేచి దూరముగా నిలుచుండినఁ జీఁకటి కలవాటుపడిన రాజు శోకాకృతియైన ముద్దుబిల్లాలింగాంచి కళవళంపడి

మ. ఉవిదా ! కోపము నందియుంటి వని నే నూహించితింగాని యిం తవుశోకంబు వహించితం చెఱుఁగ నేలా యింత దుఃఖంబునాఁ జివురుంగన్నులఁ దెచ్చికోలగు కుధాక్షేపంబుగాఁ గైక, భూ థవ ! కోపంబును శోకమం చనెద వద్దా ! వంచనపరిక్రియల్

చ. ఇషువుల నొడ్డుచుఁ నిలిపి యేటికిఁ గోటికి లాగు వాజులఁ గృషిమెయి మూర్ఛితుఁ నిను భరించినదానికి వైజయంతపుఁ విషనుమహాహావక్షితిని వేడక యిచ్చి వరద్వయంబు పొ రుష మిదిగాక యిప్పటికి రూపముఁదాల్పు వహో ! వరంబులుఁ

ఉ. వాసిన చూరుతోఁ జిఱుగవాకుముమాత్రము కల్గియున్న కో పాలయనుందుఁగూడ భవదంగుపసారము తగ్గకున్న యో వేలుప! నీ కులానఁ బృథివీపతి యొక్కఁడు మాటయిచ్చెనా వ్రాలవలెఁనుమీ తనువు వాక్కులపూ ర్తి ఘటిల్లునంతకుఁ

క. నా యెదకుఁ నచ్చిన చెలి,
నా యసువులలోని యసువు, నా నీ భేదం
బే యెఱుఁగని తాదాత్మ్య
శ్రీ ! యాహా ! యేమి పలుకరించెడి మెలపో !

వ. అనిన భూపతి,

ఉ. మాటలలోపలంగల చమత్క్రియ యుండఁగనిమ్మ నీవ యా మాటను నెప్పుడెచ్చితివి? మాన్పితి నెప్పుడు నేనుగాని? నీ మాటివి క్రొత్తకల్పనల మాఁగిన నాలుక కాక, కోరు మే పాటివొ నీదుకోరికలు ! ప్రాఁతఋణం బిపుడైన నీఁగెదఁ గాని

మ. అనినం గైకయి శోకకోసములు పెల్లై యేడ్వ భూమీశుఁడున్
వనితా! చిత్తగకత్తె వోదు విదిగో! వాంఛింపు మే నిత్తు న
న్నను గంపంబును బొంది కైక ధరణీంద్రా! యిత్తు నన్నంత చు
ల్ల-నగా దిచ్చుట యన్న,భూమిపతియున్ గన్నుల్ సెరల్ కెంపులై

ఉ. ఏ పసికూన మాకులము నేలెడు చిన్నరివెల్గు రాముఁ డా
పాపనిమోఁద నొట్టిడెడుఁ బ్రీతవరంబులు నాదు ప్రాణకే
ళీపరమావధిం జనిన గండరకత్తెరలైన నిచ్చెదన్
గోపన కైక రాఘవులకోవకు మచ్చను దెప్పకుండఁగన్

శా. ఆమాటల్ వినుచున్ లతాంగి భయభీతాత్మల్ విదారించి, యో
హో మార్తాండముఖాఖిలామరచమూ! యో భూతసంతానమా!
మీ ఎగా సాకిరిభావముల్ గనుఁడు! భూమీనేత యీదృక్ప్రతి
జ్ఞామోహావిలపారవశ్యకలితాజ్ఞావశ్యుఁడై పల్కెడున్

క. తనబిడ్డ మీఁద నొట్టిడు
కొనినాఁడ నటంచె యెఱుఁగు భూనిపతి, తనం
తన రామమూరి భోగీ
జనులయెదల దివ్వెయనుట జనునె యెఱుంగన్

శా. కౌసల్యాసుతుఁడైన రాము న షేకం బాపి యాతండు వ
న్యాసీమన్ బసమూఁడువత్సరము లుండన్ బంపఁగా నొక్కఁడున్
భూన్యాసర్వంబును నా సుతుండు భరతుం బాపించు టొక్కండు నా
యాసల్ రెండివి తత్ప్రమాణముగఁ బాల్యంబుల్ ధరాపాలుచే

చ. పృథివికి సర్వ మగ్నియగు వేలుపు సూర్యుఁడు, సూర్యమండలీ
పృథుతరకుక్షిసంస్థమగు వేలుపు రాముఁడు, వీరు సాక్షు లీ
పృథివిపతిప్రణీతమగు బిట్టు ప్రతిజ్ఞకు సర్వభావసా
రథి యగు బాలమానవుఁడు రాముఁడు వానిన నిల్చి నిల్వెడున్

ఉ. పచ్చనిచెట్టుపేఁ బిడుగుపడ్డవిధంబునఁ గుప్పకూలి రా
జచ్చెరువున్ భయంబు హృదయంబునయం దసమప్రచారవా
యూచ్చలదుగ్రతాడనరయోదతి నొప్పఁగ మేధ, దృష్టి, మ
త్యుచ్చమనీషలున్ స్మృతిక్రతుల్ వశజూతులులేక పాయియై గగ

మ. ఒక విక్వ్యత్తు సిరాపథంబుల ననుస్యూతంబుగా నేగిన
ట్లకటా! యదెయ్యో! యిదేమి యన్న నుడు లాస్యంబంను సజ్ఞాతవా
చకముల్ పుట్టగ దవ్వుగా విగతసంజ్ఞం బొల్చి పై గొంతకొం
తకుగాఁ దెప్పిటి తాఁ గనంబడినయంతం గైక, భీతాత్ముఁడై

గీ. ఓసి పులి! నన్ను భక్షింపు మొప్పు మింక
పైనఁ బసివాఁడు రాముని పిక్కి బొ మ్మ
టంచుఁ జేతులు చాచి తా నడ్డముగను
నిలచినట్లుగ నిలచి చంచలశిరోధి

చ. అవునవు కాదుకాదు పులి వౌదనుకొంటి, నెవరో యీడుదా
నవు, మఱి యేలొకో నిలచినా విట? నేనును గోసలేశ్వరుం
డవుదును, నీ వహో తెలియనైనది కైకవు, నేమియయ్యె నీ
పవలున నెల్ల జ్ఞాపకమువచ్చిన దే మనినావు చెప్పుమా!

చ. ఇది నిజమాడితో హృదయ మేమొ యొయ్యొఁగఁగ నాడితో మఱిఁ
హృదయ మెయ్యొఁగ నాడుటకు నింతటి ఘోరపుమాట నెన్నరా
దిది రివువంటి క్రూరపుఁగటుత్వపుభావమె రాదు, వచ్చి యీ
డెద నెన, నెన్న రంత ప్రకటింతురొ, యంత తలంపకుండినన్

చ. మొగిన దినంగఁ జంపుటకు మున్నబసికుంచెలొకోడ నాడిన
ట్లుగ నృకి బాలు రాముని గడుంగడు దగ్గరదీసి యెన్నియో
వగలను బోయినావు? వెయివంకలఁ జంపఁగ వీల్లులేవో నీ
వ్రగ మును వాని నీ భయదపుం బ్రతికారముకొస మాగితో?

మ. సనతుల్ లోకమునందు లేరటవె! యీచాయన్ బ్రతీకారకై
తవగతుల్సులు గాని యుండరు, కిరాతంబైన యీ యాహా యీ
తెవు లే తోఁపవను బుద్ధి నీకును నిపాదీ! పాముఁ బాల్పోసి పెం
చువిధానన్ నినుఁబ్రోదిచేసితి నయో! శుద్ధాని వేకంబునన్

క. వర మిచ్చిన ప్రభువగు శం
కరు నెతిని చేయిపెట్టుకరణిని నాచే
వరముఁగొని హరీ! హరి! నా
వరమున న న్నణఁగద్రొక్కు పాతాళమునన్ 205

చ. తెలియను జూడఁజూడఁగ నెదే నొక రాక్షసమైన భావపుం
బలమునఁగాక యీ పగిది నచ్చి యనాగ్నవమా ప్రసూనముం
బలెఁ బోలివోనియంగముల ప్రోఁపియు వాడని యంద మేగతిఁ
బొందుచును నీకు? నేను గమనింపగఁజాలక మోసపోయితిఁ

ఉ. ఏమెడ నేర్పుగల్గుటయు నెంతయు నేర్పునకుఁ ఫలంబు రాఁ
దీయుటయుఁ గ్రమ సజగతిఁ మఱిమాడ బహుసలంబులఁ
బాయకయుఁ దు, నా ఫలముపట్ల నసాధువు, సాధువేఁట దై
వేయుల కాదితేయులకుఁ దెచ్చిన భేద మిదేకదా! కనఁ

ఉ. అంత త్వరాకృతాకృతఫణాగతమై చను శక్తి తాధురా
క్రాంతియు వేగచాలన మిరమ్మదసన్నిభముఁ సుదీర్ఘ్ముదే
హాంతవిలాసరేఖయు నిరంతరచిక్కణమూర్తిను త్రాఁ
చంతటి యందమైనదగు ప్రాణియు నుండునటే జగంబునఁ

చ. కను చెదరంగ రజ్జువునుగాంచి భుజంగమటంచు భ్రాంతి పొం
దను దగుఁగాని, యెవ్వఁడును నావలెఁ బామునుగాంచి త్రాడటం
చనుకొనఁడద్ది భ్రాంతియయి యంతట నింతట వీడు, నిద్ధర
మ్మని యసివాటుకాటుకొనిప్రాణములఁ నిలుచుఁ యమాకృతిఁ

ఉ. దానివిసంబు పాప మది దష్టునిమాత్రమె యంటు, నీ విషం
బైనను జిత్తమెల్లయగు నన్యాయముఁ బెనవెట్టిచుట్టుఁ, గా
లానతమత్వరాకృతమహోగ్రమహాగశిఫావిధాభుజం
గీ! నినుఁగాని ప్రాణగతకేవలనాకముగా భజించితిఁ

వ. అని మఱియు నిట్లనియె

చ. అలయక నీవు వింటిచదువందలి సూక్ష్మములుఁ రహస్యముల్
మెలఁకువలుఁ స్వహస్తముగ నేర్తి పేరిమిఁ దల్లికంటె నీ
వలనునఁ బ్రేమయుఁ జనవు వానికి మిక్కిలి, రే బవల్ నినుం
దలచుచు నున్కి వానిపని, దాని ప్రతిక్రియ యింతసేయుటో?

ఉ. లీలకు వేవినైనఁ గదలించినఁ జాలును వాని విద్దెలుఁ
శీలముఁగూర్చి చెప్పినది చెప్పక చెప్పుము రింత పల్కినం
జాలును రత్నముల్ మణులు సన్నని ముత్తెము, లట్టిబిడ్డపై
నీలుపురాల! యెంతపగ యెత్తితి మెత్తనికత్తి వోలికఁ

ఉ. తామరపూవుబంచువగు దైవముఁ దొట్టి మదన్వయంబునఁ
రామునివంటి యందమగు రానిసువే యుదయింపఁ డంచు నా
గీమునఁ బున్నెముఁ గృతయుగీనులు చెప్పెద రల్ల బ్రాహ్మణుల్
ధీమహిత్రుల్ వశిష్ఠమునిదేవత, లేమివరంబు కోరితే!

క. తరుణి! మన సాంచక హృదం
తరాంతరమునంచు దాగినది యొక్క విధి
స్మరణము నీ వరణీయము
మరణం బిది నాది నీవు మఱినెంచెదవో!

ఉ. రాముఁడు నాకు స్నానమగు రాముఁడు నాకు జపంబు ధ్యానముఁ
రాముఁడె యెల్ల నాబ్రమకు రాముఁడు నన్నును గన్నతండ్రి యీ
రామునినా నిమేష మవురా! మనఁజాలను కాదనేనియుఁ
రాముని వీడి యీ యఖిలరాజ్యముఁగైకొనరాదె కైకయీ!

ఉ. రామునియున్కిచే భరతురాజ్యపుభద్రత తక్కువంచువా!
రాముఁడు నేను నీ యఖిలరాజ్యపరిజల్ పరిక్షతుల్ మహర్షులుఁ
రామున కీ ధరావలయరాజ్యముపై నధికార మేమియుఁ
లేమికిఁ బూటయిచ్చెదము లేమ! యనుగ్రహ మింత చూపవే

చ. అరుదగు నెంత వింటిచదువైనను జిమ్మను గంద్రకోన నో
టరితనమంచు సాయసమునా! పడి నా చురదృష్ట మేమనఁ
దిరుగనిమాటయేఁ గులముఁ ద్రిప్పులువెట్టును కాదయేని నీ
వరమున నన్నఁగూడఁ గలుపందగదా! వనవాస మేగఁగఁ

గీ. వెలఁది! హృది నెత్రువాకలు వెనుకనడక
నడచుచున్నట్లు తోఁచుచున్నది విచిత్ర
మైన యొక చెడ్డ యనుభూతి యైన పూర్వ
మనుభూతము భయము నాయందుఁదోఁచు

క. నా యైమప్రాణములలో
రాయిడి నెక్కువగుపాళ్లు రామునిలోనం
బోయి ప్రవేశించినయవి
యీ యలుపపుఁబాళ్లు నిలువవే రాము వినా! ౩౭౧

వ. తొలియిట్లాకుల వంశకర్తములు నాతో నేటికిన్ నిల్చెనో
యిల సర్వంబును వీడిపోవ్రుటకుఁ గానీ దేహ మున్నన్ని నా
ళ్ళులు ధాత్రీపరిచర్యరూపమయి నాలో నిల్చె రాజత్వ మా
వలఁ బోనైనను గాక రామని వనీవాసంబుపర్యంతమున్

న. అని మఱియు నిట్లనియె

ఉ. శ్రీమతి తాను బట్టనుహాపీపదమందియు దాసివోలికన్
దా మసలున్ సమస్తపు నిదాసపుఁబ్రో వల రామచంద్రిగ
ర్భామృతపీచి కోసలనృపాత్మజ నెంతయొనర్చినాఁడ నీ
పై మయలూని యామె పతిభక్తియు నాదు విరక్తియున్ దగెన్

ఉ. వాలికచూపులుక బసిడివాఁగుగనుండిన నున్నపీను పై
తోలును దెచ్చికోలయిన తోరపుసిగ్గును బైని వేమివా
చాలతఁగాంచి మోహావివశంబగు లోకము, కాని యచ్చమా
శీలము గుండెలోపలివిశేషమె యక్కఱలేదు దానికిక

ఉ. అల్లకుమాఱు రామువఁగని యామెయుఁ బొపము నా నిరాదరం
బెల్లయు విస్మరించినది యిప్పటికిక దుది ధైర్య మద్దియుక
జెల్లెను నీ కృపాగుణవిశేషము నామె యొకర్తు కాదు మే
మెల్లర మిట్లె దానిరుచి యేమెయొ యెఱింగినవారమైతిమే!

చ. పొలతుక! జీవులందుఁ దొలి మూఁడుయుగంబుల భావనాబలం
బలమి గుణానురూపమగు నాకృతి రాకసపారభేదముల్
తెలియు నసామ్యసామ్యగతి, ధిక్కృతకాలికధర్మభావనక
గలి సుకుమారరూపమును గల్గును రాకసబుద్ధికల్గియుక

ఉ. క్షుద్రమయైన బుద్ధి పొడసూపు నుపద్రవ మందెడుక దశా
చ్ఛిద్రమునందుఁబోలె బహుజీవులకుక యుగసంధులందు సో
పద్రవమాచుఁ దేతయును త్వాపరముక గలియంగఁబోయెడుక
భద్రత లేదు కాలమున భామ! యభద్రత నీవుగాఁ జనక

వ. అని మఱియు

శా. పూవ్రుండోలల నిన్ను నూచితిగదే పూబోడి! పున్నాగవా
టీవీటీమధవాసనావిశేషహృట్టీకన నిరుంచేసి మ
ధ్యేవారూసములై యనన్యజవధూస్నేరావదాతంబులౌ
బూవ్రుల్ నీ కభిషేక మార్చితికదే పుష్పంధయాంతాలకా!

చ. పొలసముదక్కి రక్కసులపొరులలోఁ దెఱుగంట్ల వీటిగ
డ్డల సురగంగయొడ్డుల గుడారములక మనుకెల్ల నీదుమె
స్సులకయికాదటే? యొఱుపుసొందిన నా బ్రిదుకెల్ల నీవు నీ
వలసను నాకుబాకఱకునాదర రాచిన రాపు కాదటే?

ఉ. నీవును నేనుమాత్రిమయి నిల్చిన ప్రేమపుదీవయోవరుల్
పూవులవాడు సూపవు నభోగతదీపికలైన వెల్లుల
గేవల మూహలెల్లఁ బులకించిన యా వల పెంచియైన నా
యీవిధిలేని ప్రార్థన సహింపగరాదటవే కృపామతీ!

ఉ. వంచనబల్మి నీవగుచుఁ బట్టినపట్టును నింతదాఁక నె
గ్గించితి నన్ను నింతయుడికించితి చాలును మంచిత్రోవ పా
లించుమ యింకఁ బట్టు సడలించుము కోసలభూప్రజాసవో
దంచితవాంఛతీర, తెగుదాఁక బిగింపకువే దురాగ్రహా!

చ. కొడుకనఁ దల్లి తండ్రులనఁ గూఁతురునా మఱి తోడఁబుట్టునా
విడువక జీవితాంతమును బెట్టినబంధము, కామహేతువోఁ
బడతి నిమేషకాలకృతబంధమ యెప్పటి కడ్డె క్రొత్తయై
యుడిగియపోవునో యనుట కున్మఖమై సిలుచున్ విచిత్రమై

వ. మఱియు రాజు కోసోద్దీపితుఁడై

మ. తొలిధర్మంబది మున్నె పావుచెడె నాతో నరహానిం గనుం
జఁ జాతాపునివంశపున్ సహజమా సత్యవ్రితంబేన్ దుదిం
గలడై పోవునుగాక దుష్టనరయుగ్మం బీయనేయీయ నా
వల నేమా నగుఁగాక రామున్యధకుం బ్రాఁతే మృషాగ్నిచ్ఛటల్

శా. ఏతాదృగ్వరయాచనాకుటిలబుద్ధీ ! నిన్నుఁ బట్టించి శి
క్షాతీవ్రోజ్వలమైన మార్గములలో శాసింతు ధర్మచ్యుతిన్
ద్రేతాంతంబున నాఁగెదన్ దశరథోర్వీనేత నే నెవ్వరన్
జేతంబున్నదొ? చండశాసనత వచ్చెన్ నా యభిఖ్యంబడిన్ 932

ఉ. సూనరి గొఱియ బలియఁజూచినకైవడి తొల్లి పోరిలో
బ్రాణమునిల్పి నేడిపుడు రామువనీగమనవ్యథామతిఁ
బ్రాణము తీయఁజూ చెదవు పట్టి వధింపఁగ నేను గొఱియం
గాను భవద్విరాశేయనికాయనిబర్హ్ణ మాచరించెదఁ

ఉ. ఇంటికిఁ బెద్దయైన కొడు కేలెడుదానికి నే విళంబునఁ
వెంట జనించువాఁడు పృథివీసతి కాఁగలఁ డెవ్వ రైననుఁ
వింటకుఁ గంటకుఁ దగవు వేఁడఁగ వల్దఁ చె? యిట్టికోర్కి నీ
వంటిది కోరఁగావలయు వట్టిన సిగ్గు త్యజించు జీవమై

క. ఏకొంచెమైన న్యాయపు
టాకారము గోచరించనట్టివరంబా,
యీ కోరుట? నిర్లజ్జా
ప్రాకృతరాజ్యమున కీవు పట్టమహిషివై

వ. మరియు రాజు పరమదైన్యంబున

చ. విడువకు రాముపైనిగల ప్రేముడి మూఁడవసారికూడ నీ
కడుపునఁ బుట్టెదఁ భరతుకంటెను రాముఁడు మేఁదుకావుటఁ
జెడుటయుఁ గల్లునే పదియుఁ జెప్పితి వందయుఁ జెప్పి తీవ వాఁ
డొడయఁడు కాఁగ భూమిప్రజ యుత్సవకోటికి నెక్కుఁ ఫక్కఁ కల్

క. ఇవి చేతులు కావే యో
పవిభూతవచోదురంత! బతిమాలెద నిం
తవుదాఁకఁ బెంచితివి యిం
తవుదాఁక ఘటింపకే వరానన! రామఁ

చ. కొడుకులకోసమై దిగులుకొంటి మొగంబును వాచి కంటి నీ
కొడుకును గాంచితిఁ ముప్పురకుఁగడుఁ బెద్దను, ద్రెంచి కాని యీ
ముడి విడఁదీయరానిదిగఁ బొందితి రామునిలో నసుప్రజం
బిడి, యిడియించకే ప్రజలు యెల్లయుఁ బ్రార్థనగాఁగ వేఁడెదఁ

చ. రఘుకుల మెల్లయుఁ దరతరంబులఁ గొల్వఁగ నిన్ను దేవతా
పఘునవిధాశిలాప్రతిమ భాసిలఁజేయుదుసుమ్ము దేవళం
బఘటితపూర్వమం దునిచి "యమ్మ" యటంచును నిన్నుఁ బిల్తునే
లఘుతమమైన యీరఘుకులంబు దయారసబుద్ధిఁ గాంచవే

మ. మును శృంగారరసంబుదోషము పదాంభోజంబులఁ దాఁకినాఁ
డను గాఁబోలు నఘంబు తత్సకల మీఁడంబో శిరోజాతవే
ష్టసమూహాఖిల కేతనంబుగ నమస్కారంబుఁ గావించెదఁ
గనుఁగోవే దయ రాముఁ గానలకుఁ గాఁగానీకువే కైకయీ!

వ. తుదకు నిస్సహాయుఁడై రా జిట్లనియె

ఉ. భ్రాంశువు లెంతయుఁ భరతుభావము లాతనిబుద్ధి కే యప
భ్రంశపుఁగార్యముల్ పనికిరావు నెఱుంగుదు నేను వాని నీ
యంశమునందు నీ తలచినట్లు తలంపఁడు వానిపేరునఁ
వంశపునచ్చ దెచ్చెదవు వ్యర్థమెయౌఁజుమి యింతయత్నముల్

క. ఒక వేళ రాముఁడగు జా
నకినైనం గాంచి యి ట్లనందగదే యే
కొకిబికిమేనిది చెప్పెనే?
యకటా! ని న్నిట్టివరము లడుగు మటంచుఁ

గీ. ఆడదానికిఁ గలుగు ధనాశ యెంతో
యవని మగవాని కుండుఁ గీర్త్యాశ యంత
ఆదరించునో భరతుఁ డీ యమ్మగారు
ప్రేమ నార్జించిపెట్టిన పృథ్వియెల్ల

క. మొదలఁ దనకున్న రాజ్యము
వదలుకొనం బటువె, నడుమవచ్చినదానిం
బదనుగల యెదఁగలానికి
వదలుకొనుట గోటిమీఁదిపనిగదవె చెలీ!

ఉ. నీ తొలినాటి రాముపయి నించిన మక్కువ యాస పెంపఁ బ్రౌ
ణాతురుఁడైనవాఁ డడుగనైన సమస్తవిధాల నడ్డిఁకఁ
రాతిని పన్నిపోయిన కిరాతికి నుచ్చునఁ జిక్కి ప్రొద్దుటఁ
భీతిని బ్రార్థనాకులను బెట్టిన కృష్ణమృగంబుకైవడిఁ

వ. అని సమాసన్నవిలయవేళాతీవ్రనిశ్వసనంబునమూర్ఛితుండువలెనై ను

గీ. పతినచోభిముఖీనమా పడఁతియాత్మ
నిమిసనిమిసంబునను నేమో నిలువరించె
డొ్మ్నతలేంద్రుఁడు దుఃఖవాచాఁడైన
దరుణి కైకేయి దుఃఖని స్తబ్ధయయ్యె

ఉ. అంత మృదుచ్ఛటల్ సునిశితాతపముల్ సెరలాడెఁ బల్లవ
ప్రాంతతటీచకచ్ఛితరాగములుఁ గృతతాపగోపనా
త్యంతమనోహరంబులు లతాంతనితాంత రమద్వసంతసా
మంతశకుంతకూజితసమంతతఁ బ్రభమితానిలాధ్వమై

సీ. గంగాజలాపూర్ణ కనకకుంభంబులు
సాగరాగతపద్మరాగమణులు
ధగధగలాడి, నూతనసమానీతపీ
తాంబరంబులు హేమదామములును
దళతళలాడి, గంధాగురుదధిఘృతం
బులుఁ బౌరజనమనోంబుజము లంత్ర
దుకతుకలాడి, యూహుంబగంబగు భద్ర
పీఠంబు వెలవెలై వెచ్చగిల్లి
వెచ్చపేలాలు పూవులవిస్ఫు ముడుత
లంది తెల్లన చిఱుశ్యామలత వహించి
యభినవానీత రామభద్రాభిషేక
కలితసంభారములు నెండఁ గాగిసోవ

చ. అటు మధుమాసవృక్షశిఖరాగ్రకిసాలయబంధ మూడ్చి తా
మిటు రఘుదేవ్రభద్రభుజ మొక్కెడు భాగ్యము దూరమైనఁ ద్రో
క్కుటపడుచుఁ బ్రశస్తసుమకన్యలు వాలికయెండ లింత తా
కుటమును నోర్వలేక తలకుంగొని వాడుచు వత్త లయ్యెడుఁ

ఉ. తేరునఁగట్టి విల్చినవి తెల్ల వినాలుగుగుఱ్ఱముల్ సితాం
భోరుహకాంతియై పొలుచుఁ బుంగవముఁ నిలుపోపలేక మా
లూరశలాభమంజరితలోచనకోణములందుఁ జూచుచుఁ
సూరెల గిట్టలుం దిగిన చోటులు మారిచి మార్చి నిల్చెడుఁ శిల

ఉ. పంజరమందు నూతననిబద్ధము తా నలుకోఅసింహ మే
యంజకురావిచే ముఖము నానిచి పంజగధాత్రి దారుణ్ర
నెంజిలి ఘూర్ణిలంగ రవనిర్భరవేణిక లూగి కొచ్చినన్
మంజరితాతపంబులు కుమారిలి కోసలు చిట్టిపాయెడున్

చ. ఉదయమె మావటీడు ప్రియమొప్పగ దమ్మలపాకుకట్టలం
బొదిగిన నల్ల మందిడినఁ బొందినమత్తు కర్పూర జాతిన్
గదలిక తోట్రుపాటగుచు గంధగజేంద్రము మందఘీంకృతిన్
బదరుచు నెండచే నమపుసట్లగరానివిధాన నిల్చెడున్

చ. ఇతరములెల్ల గుమ్మలగు నెండల కోడిననైనన్ దిర
స్కృతిఁ బచరించి నిల్చినవి రెండు, వినూతనమృష్టకాంస్యని
ర్మితనిజయష్టికాంతి నెదిరించి విడల్చు ధనుస్సు, సన్నదో
వతిపొరవోని యుల్లి పొగవాదర వెల్లునఁ జీల్చు గత్తియున్

గీ. క్షోణినాథు నెమురుచూచు వశిష్ఠాది
లాది గడియ, పైని నర్ధఘటిక,
లిప్త పిదపఁ, జివర లేనికాలంబున
నెమురుచూచిచూచి బెదరునొంది

ఉ. అంత సుమంత్రునింగని మహర్షి వశిష్ఠులు మీరు పోయి భూ
కాంతుని మేలుకొల్పికొని కైకొనిరండని ప్రొద్దుచూపినన్
మంతిరియున్ బదస్సలనమార్గముఁ ద్రొక్కుచుఁ బిన్నరాణి గు
ద్ధాంతగృహప్రతానమునవిూపరసాలములందుఁ జొచ్చుచున్

చ. కృతయుగమాది రాఘవుల కేవలమంత్రియు నృద్ధమూర్తియున్
హితతముఁడైనవానికిని హెగడిక తెల్లు డారియాయఁగా
క్షితిపతి ప్రేమపుంబొలఁతి కేళిగృహంబునఁ జూచి యందు ని
ర్గతుఁడయి కోపగేహమున రాజును గాంచె నపేతచేతనున్

శా. కైకేయీమతిచాతురీకలిత సంగారక్రియాకల్పనా
నేకానేహఘదాత్తచేతసునిఁ ధ్వీశుం బ్రబోధింపఁగా
నై కేకేయియు సంతయయ్యుఁ దనమాటందుం దిరస్కారమున్
జేకోదంచు నెటింగి పేనిని బ్రశంసించెఁ మనోజ్ఞంబుగఁ బిఁకన్

చ. అజసుత! నీయుపజ్ఞ మొకఁడొచ్చు నవగ్రహరాజిచారముల్
ప్రజల సమస్తమౌ బ్రబుకుబాటలలో సరిచేసి యష్టది
గ్గజములు నాదిశేషుఁడు నొకండును నీవును సర్వమైన స
ద్మజభవసృష్టికిఁ బదిరథంబులు సట్టిసయట్లు సొల్చెదుఁ
చ. అజసుత! సృష్టి చేయనలెనన్న తలం పుదయించు వేళ స
గజముగు బుద్ధిపూర్వకముగాఁ బెరుమాయను గ్రమ్మనిచ్చి వా
రిజపుటగర్భమాళి నికురించెడు క్షీరసయోధిశాయి య
క్కజమగునీతి నీయెడలఁ గన్పడెడున్ దినరాజదీధితీ!
చ. అజతనయా! నయా తధిపణా! కపణాతినిశాతశీనినీ!
గజనిచరాన్వవాయభిమరప్రతిమానభుజార్గళా! నినుఁ
స్వజనమునోజ్జ వేలుపులసంగడికాఁడును దోడు వాసకు
గిజురగుసామితోడఁ బులకించినసోలికగాఁగఁ జెప్పెదఁ
చ. అజధరణీశ్వరప్రియతమాత్మజ! నీవయి యెన్నిపున్నెముల్
రజన యొనర్చితో యవియ రాజిలి దున్ని ననుంటిగడ్డలో
బ్రజకును బాలవెల్లిపసిపాప కనంబడు, భూసురాళియుఁ
ద్రిజగతిఁ బొల్చు తెల్వి గుఁతించు ప్రసంబగు రావిపుల్లలో
ఉ. ఇంకుమతీరసావతరణైకసవిత్రకళాకృతీ! నినుం
బొంచిన సూర్యతేజములుపొంచెఁ దదంతరవర్తమాధపుం
డింపును నందు నెందుఁ జరియించెడుఁ గోసలసర్వధాత్రిసం
ప్రందన! జన్నపుంబొగలు కట్టిన నిల్లనిమేను దోపఁగఁ
వ. అనిన నిందుమతీశబ్దశ్రవణమందమందసంజాతసంజ్ఞాసఖుండు రాజు
సుమంత్రు కెలనుగాంచి "యీమాటలతోఁ ననున్ను జంపివేయుచుంటి"
వన, మంత్రి యాకంఠదుఃఖభారుండై యచటినుండి తొలఁగి నిలచి
రాజుతోఁ నేమనుటకుఁ దోపకుండినఁ గై కేయికన్న లెత్తక సుమంత్రు
నితోఁ నిట్లనియె.
ఆ. పార్థివుండు రామపట్టాభిషేక చిం
తానిరంతరవ్రతాసతాంతి
హృదయుఁ డయ్యె నీవు నేగి శ్రీరాముని
గొంచురము పనియుఁ గొంతకలదు ౩౭౩

క. అనిన సుమంత్రుఁడు తనలో
నన సంగిగమగు రాజనందినివాక్యం
బునఁ దన కనుకూలాస్థం
బును ఘటియించుకొని వేగమునఁ జనుదేరెఁ-

ఆ. అరుగుచున్న మంత్రి యాత్మలో మఱుల భూ
పాలువద్ది కేగవలయు నన్న
యూహ తోడఁతోడ నూగాడుచుండఁగా
నంతిపురము వెలికి నరుగుదెంచి

వ. అచట నానాదేశాధీశులయిన సార్వభౌములును మహారాజులును రామాభిషేకదిదృక్షాప్రియులు కనిపించి యదుగో సుమంత్రుఁ డాయనను గనుగొంద మన్న మాటలతో వచ్చి

క. మే మందఱమును వచ్చితి
మీమమ్మును మీదుఁజేసి కెఱుకపరుపగా
నేమీ ! యెవ్వరు లేరిట
భూమీశ్వరుఁ డెచట? నీవు పోయి తెలుపుమా !

చ. అనిన సుమంత్రుఁ డేను నృపునాజ్ఞను రామునిఁ గొంచుఁదేర గా
జనియెద మీరలందఱును సత్పురుషుల్ రఘువంశమైత్రినా
రినిధులు రాముపక్షమునఁ బృథ్వీను హాంద్రునిపక్షమున్ మిమున్
దనర నిరామయం బడిగెదఁ ధరణీశుఁడు నిద్దె వచ్చెడున్

క. అని మఱుల లోనికిం జని
జననాథునిఁగాంచి నీతిశాస్త్రప్రజ్ఞా
ధుని ! సర్వలోకరక్షా
ఖని ! పూర్వైక్ష్వాకువంశగగనద్యుమణీ !

ఉ. నీ రచియించు నీతిఁ గల నేరుపునఁ జగమెల్ల సాగెడిఁ
భూరమణా ! యనఁ ధరణిపుండును దైన్యపయోధి, యోయిమం
త్రీ ! రఘువంశబాలశశినిం గొనిరమ్మను నీమెమాట యే
లా రుచియించ దక్కటి! నృపాజ్ఞ మఱేటికిఁ జేయువో యనఁ బి ర్ఛ

గీ. మంత్రి తలతోఁ గృతప్రణామముగ సాఁగి
కైకయిలు వీడి రాజమార్గమునఁ బోవ
రాజమార్గమ్ము రత్నతోరణవిరాజ
మానమార్గమ్ము శోభాసమమ్ము పొలిచె

క. రామాభిషేకగాథా
గ్రామమ్ములు చెప్పులు సోకఁగా మంత్రి కనెఁ
శ్రీమత్త గనకాచల
సామీప్యముఁ గన్న రామసద్మము నెదుటఁ

సి. ఇనుసతల్పులగుమ్మమును దాఁటి వచ్చెడు
వారికొ నరుగులు నంద దాఁటి
కస్తురినీళ్లుల కలయంపితావుల
ముత్యాలతోరణమ్ములను దాఁటి
నీటిబెగ్గురులయు నెమళుల కూఁతల
తోడి ముందటిప్రూవుతోఁట దాఁటి
దోయిలించినచేతఁ ద్రోవ యిచ్చిన గుమ్మ
ములనున్న బంటులమూఁక దాఁటి

మూటకట్టినయటు వంగిపోయి నడమ
నట్టి మఱుగుజ్జు హెగ్గళ పట్టు దాఁటి
రాముని ప్రియోపనాహ్వ ముద్దామమదగ
జమ్ము శత్రుంజయమ్ముకొట్టమ్ము దాటి

వ. శ్రీరామచంద్రపట్టాభిషేకప్రియకథాప్రాసంగికులయిన యనేకపౌర
జానపదసమూహమ్ములఁ గడచి యంతిపురము సమీపించి యప్ర
మత్తులు నానాయుధధారులును గాపాయధారులయిన వేత్ర
పాణులును దనరాకకు వేఁచి చేతులు జోడించి దారియీయఁగా.

క. తనరాక రామచంద్రున
కును దెలియంబంచి సవిధకూటము తేరం
బనిచిన గుమ్మము కాఁపుక
వెనుజని రాఘవులమంత్రి ప్రీతాత్ముండై అరర

సీ. ఎడమప్రక్కను నిల్చి పుడమికానుపు వీచు
నెమ్మోవీననగాలి నెఱులు దూల
నీమమ్మొచే నైన కోమలతనుకార్శ్య
మందమౌ మొగమున కందమీయ
వనవరాహమునెత్తురునుబోనిదియుఁ దావి
బుగులుకొల్పెడు మేనిపూఁత యొప్ప
మేలిముప్పటితోడి మేలిమిబంగరు
సెజ్జపై నందమ్మొచిందువాని
రామచంద్రునిఁ గాంచి తాఁ బ్రొంజలించి
సుఖము నడిగించుకొని కూరుచుండి మంతి
యయ్య! రఘురామచంద్ర! మీాయయ్య నిన్నుఁ
జూడ వాంఛించెడిని గైకతోడ నుండి

చ. అనినను రామచంద్రునయనాంతరతారకలందు వింతయై
చనుఁ జలసంబు చిర్మొఱుపుచాలిక మబ్బులవెన్క నాడెనో
యన నొక లిప్త కన్న కడునల్పపుఁగాలమునందు నాడి, సీ
తను గని తండ్రి రమ్మనియెఁ దల్లియు నున్నది వత్తుసంచనన్!

క. అని చనియెడి శ్రీరాముని
గొనకొని ధాత్రీతనూజ గున్మముదాఁకం
జని యట నిలచిన శ్రీరా
మునిఁ గనులం గాంచు చచ్చముగ నిట్లనియెన్

ఉ. మీా యలచిన్ననాటఁబడి మీాకునుమీాకును బ్రేమ యత్త కై
కేయికి మీాకు, రాఘవులు కేవలపుత్త్రులు కైకయత్తకున్
న్యాయమె పిన్నయత్త భవనంబుననుండియ మిమ్మొఁ బిల్చుటల్
పోయి మఱిన్గొ రండు శుభముల్ బరువెత్తు బుజాలుపొంగఁగన్

గీ. శచిమగఁడు తూర్పుదిక్కున, జముఁడు దక్షి
ణమునఁ బడమర వరుణుఁడు, నవనిథులకు
నొడయఁడు కుబేరదేవుండు నుత్తరమున
శ్రీరఘూత్తమ! నిన్ను రక్షింత్త్రిగాక

క. ఐనది కానిది యగు
వ్వైన ముఖాంచలముతోడ నవనీజాతా
పాణిస్పర్శపరామ
ర్శానూనుఁడు రామచంద్రుఁ డచ్చటు కదలెఁ

ఉ. ద్వారమునందు లక్ష్మణుఁ డుదారకృతాంజలి, రమ్యమధ్యమ
ద్వారమునందు సన్నిహితులై చను సన్నిహితుల్ సఖాళి, చ
నేరగ వెంట, నర్థుల గణించి ప్రసంగముచేసి వారితో,
శ్రీరథ మెక్కెఁ బావకపరీతశిఖారుణ కేతనాంశుప్ర

సీ. పొదరూపునాలుకలు పొలిచిన దీప్తగ్ని
యాహవనీయాభ మరద మెక్కె
మనుజులలోఁ బులిమాద్రి నొప్పెడు రాజు
పులితోలునాసనమ్మునఁ జెలంగె
హరిమణిత స్తంభ బాహారమ్యుఁడగు సామి
రథరాజ స్తంభరాజిఁ బట్టె
కడువిశాలమ్మ్ము మేఘస్వానమును మణి
హేమకాంతము రథమెక్కె స్వామి
మిలమిలలఁ గన్నులను మిఱుమిట్లు గొలుపు
తరణివర్చసమగు నరదమ్ము నెక్కె
నేనుపిల్లలవలెఁ బరువెత్తె నంత
రాజు కాలోన్మపుటెత్తఁగిన వాజిచయము

ష్మాహారము

పర్జన్యాకృతి యరదంబెక్కెఁ మేఘపటలి యాగుబ్బె
గర్జించెఁ బృథునినదాభీలామోఘగతి ననఁ జక్ర
స్ఫూర్జన్నాడము లొలసెఁ దా సౌమిత్రి సురియతో వింటఁ
ధూర్జాగ్రన్నయనము లొప్పఁ నిల్చుండె దొరకు వెర్రిబొక్కఁ

చంద్రరేఖ.

శ్రీరామచంద్రరక్షశ్శిక్షాకథారాజి యెల్లఁ
సారామృతాభగీతాసంతానసంతానసూన
స్ఫారోక్తి వందిబృందవ్యాఖ్యాతమై చాపహస్తుల్
శూరాళి మార్గమెల్లఁ జోదిళ్ళ సేవించుచుండఁ ౨౯౮

మధ్యాక్కర.

సౌధాగ్రిభాగస్థసతులు శారదచంద్రాభవదను
సాధుమూర్తిని రాము గాంచి సంతోషజలరాసు లగుచు
నీ ధీరు హరిమణిఖండభృత్కారు నెంచి కౌసల్య
బాధలన్నియు నిక్లై వెక్కసట్లగా బ్రిమదంబు గాంచు

మధ్యాక్కర.

జనకభూమీనాథుదుహితృసకలసాగ్రిజన్మసంపదలు
కనులకు వెన్నెలవ త్తిగా నైన కౌసల్యబిడ్డ
తనువుగా నింద్రనీలమణి తనుకారు తలతలల్ గాగ
దనరారెఁ గోసలసర్వధరరాజధానీవీథులను

మధ్యాక్కర.

ఈ కోసలావనిప్రిజలు నెన్నెన్ని యెన్నెన్ని నోము
లీ కాలమున కొగ్గునట్లు నెన్నడు నెప్పుటఁ జేసి
రోకదా! యీ రామమూర్తి యుర్వికి నొడయఁ డౌచుండె
నే కార్యము ఫలంబు పొందు నెప్పుడో యెవ్వరి కెఱుక?

మధ్యాక్కర.

అనుచు నానందాస్య లగుచు నాడెడు నంగనో క్తులును
వినిపించకయు నేదో సుంత వినిపించి ప్రియముగా వించు
చని పురీనికటంబు రామచంద్రింపు చక్కఁగా నగురు
పునుగు కస్తురి కమ్మతావి బుగులుగాఁ బొలుచు వీథులను

మధ్యాక్కర.

నానాజనాకీర్ణమైన నగరకంఠంబునం దోర
ణానేకముక్తాస్ఫటికనవాంశులమాపణంబులను
గానవో మరకతరత్నఘటితసంఘంబుల దీప్తి
యానంద మందిచ్చుచుండఁ బ్రాణమూలాంగణంబందు

మధ్యాక్కర.

అనుభవశాలులు వృద్ధు లరుదెంచి యయ్య! శ్రీరామ!
మనువంశపతులు మీతండ్రి మఱి తాత మఱి తాతతాత
చనినట్టి చక్కనితోవ జనుమయ్య చక్కనిసామి
యని నమస్కృతి దీవనలును నాడి తా రంతంతఁ బోవ ౩౦౦

మధ్యాక్కర.

ఏకెలంకునను జూచినను నీప్రక్క నీప్రక్క సఖులె
సాకుఁ జల్లగను శ్రీరామచంద్రుండు సకలభూపజులుఁ
బాకారివలె నన్నయట్టి పలుకులే ప్రబలమై తోఁచె
మూఁకలందున నెమ్మదిగనె పొఁజొచ్చె మ్రొల్లనై రథము

చంద్రకేళి

శ్రీరామచంద్రుఁ గంచుక శ్రేయోఽనధిం బొంచినట్లుల్
దూరంబుచూచి యట్లే నూఁగాదుచుండఁ బ్రజాళుల్
శ్రీరాముఁ గాంచలేక సీమాంతమం దున్న వారల్
వారెంతో యాత్మనిందావ్యాపారనిగ్నుల్ తొచుక

ఝంఝామారుతము.

వేఁడెత్రోవను జనఁగా జూపైనంచు వెడలి శ్రీరాముం
డా తావుల్ బడి ప్రజ దారీయక దగ్గరయినత్రోవం బో
నై తేనింగనఁ గనియెక మేఘానీకహారిణ మాసన్నత్యం
బేఱుంబోలిన మణికాంతి శ్రీ కంట నెసఁగ మిర్మిట్లై

చ. వెలిఁగెడు రాజసౌభముఁ బ్రవేశమునంది మహోధనుస్సులక
బలిసినయట్టి రక్షకు లభంగురగు పి వెలుంగు మూఁడుక
క్ష్యాలును పదాతిరక్షణఁ గృతాంతగృహంబులువోని రెండుక
క్ష్యాలును గమించి రాఘుప్రుఁడు నంతిపురంబును జొచ్చె నంతటక

క. తొడితొడిఁ దనుబడి రాకయ
పెడపెడఁ జనుచున్న నదుపుపెట్టుఁగ నుట్లుం
బొడిచిన మృతిఁగను బిడ్డం
బడి దుఃఖాకారమైన వనశేలలివలెక

క. రాహుత్రు శతుర్బాణా
వ్యాహతుఁడై కాళ్లకిందఁ బడిన విరాళిక
మోహరము పొలము తొలఁగక
యూహతదృశమైన యుత్తమాశ్వముఁ బోలెక 30క.

క. ముక్కుఁ జెవులుం జేతులుఁ
జెక్కఁబడి యందమెల్ల చెడి దేనళపుం
బ్రక్కకు నొరిగి శిలాత్వము
దక్కఁ మిగులనట్టి దేవతాప్రతిమ వలెఁ

గీ. ఱనికిగలుగుఁ దండ్రిఁ గనుచు నిర్వాణుఁడై
పాదములను జేతఁబట్టి తాఁకు
సుఖముపొంది యెడఁదసుడి బిగపట్టుక
మొగిడి కైకపాదములకు మ్రొక్కెఁ

శా. నీయాజ్ఞ నంబడి వచ్చినాఁడ నని తండ్రింగాంచి ప్రత్యుత్థర
చ్ఛాయాడూరముగాఁగ నున్న పితృనాస్యంబుం గనుంగొంఁ గై
కేయిం జూచి, యిదేమి తండ్రి మఱి నాకేలంది నన్నంతసం
స్థాయిం జేయఁడు జుత్తుముద్దుగొనఁ డాశ్చర్యంబు వాటిల్లెఁగా

శా. అమ్మా! నేఁ గనిపించినఁ మఱియుఁ జా లానందధీపారవ
శ్యమ్మొం బొంది గవుంగిలించుకొని ముద్దాడంగనౌ తండ్రి యే
లమ్మా! పాదములందు నాకరముతాఁకైకూడఁ గన్నెత్తి పా
దమ్ముల్ పులకలఁజూచుకోఁడు,కత మింతం గాంచ నొక్కింతయున్

చ. తెలియక యేమిచేసితినొ తెచ్చిన యెల్లయు తండ్రిపేర్మికున్
బొలమగు రాజు కన్ను లిటు పుచ్చఁడు నాయెడ దోస మేదియేఁ
గలిగిన నేనురాకమునుగా మఱి నీకును జెప్పియుండుఁ దం
డ్రిలకును నెంతకోప మగునో ననుఁ నింతఁగఁ జూడకుండఁగన్

మ. ఒకయేదో బెడిదంపుదోస మని నే నూహింతు, లేకున్న తే
నికిఁ దానింతటి దైన్యముం గలుగునే నిక్కంబుగాఁ దల్లి! యిం
తకు నేఁ జాలుదునా? ధరాపతికి నేతాదృక్రుధాహేతుపా
తక మే నేమి పొనర్చియుంటను జింతాదుర్గమం బయ్యెడిన్

గీ. తండ్రి ముఖనిర్గతము మధుధారఁ జొక్కు
నీలభృంగమ్మ నేను దల్లీ! లవము ల
వంగపుమ్రొగ్గయంతటి పలుకు నైన
వినఁగరాదట్టె? తీవ్రమే యనుము నేను

మ. తనయానంబడి యగ్నిలో దుముకనే? తానింత "ఊఁ" యన్నచో
వనధిం దూఁకనె? యేమిచేయ నని చెప్పన్ వచ్చు, నాతండ్రి నా
కును బ్రత్యక్షమురారి, యే విషపృదాకుస్నేన్న గండాంతరా
స్థిని నిద్రింపుమటన్న బోయి నటి నిద్రింపన? వచింపంగదే

మ. అని కైకేయి మొగంబువంక గని యాస్యంబందు నా రాణి పా
టున విప్పుల్ కనుజేటలన్ జెలిగినట్లుల్ చూడ "నేనమ్మ" నీ
కును నాపై సది యంత నచ్చెనటవే కోపమ్ము! నేనై సొన
ర్చిన దోసమ్మది మీదు దంపతులకుం జెప్పంగదే నాపుడున్

శా. ఆకంఠమ్ముగ వచ్చు దుఃఖమును గోపావేశమున్ నేత్రరే
ఖాకోణమ్మున యత్నమై యదిమి చిక్కంబట్టి దంతద్వయా
స్తోకాఘట్టనఁ జేసి క్రోఁబెదవి నెత్రుంజిమ్మ నల్లంతసే
పాఁకంబట్టిన పొంగునన వెనుకపాటావేళ నీ రీతిగన

క. అవునో యీ రాఘవుఁడ! పి
తృవాక్యపరిపాలనంబు దెప్పగమై పా
ల్యవిధిం గొప్పరమా వ్రత
మవినయులకుఁ జేతఁగావిదగుబ్రతమునుమీ!

క. అది నీవ్రచేయఁగలవా?
మొదలిడి పట్టాభిషేకమునకును యువరా
ట్పదమునకు సిద్ధపడితివి,
మది నాలోచించి బదులు మాట్లాడు మనన

చ. దశరథపుత్రు నేత్రములఁ దారక లీరిక లెత్తినట్లుగన
బ్రశమితమై యెదో స్మరణభావము కొట్టినయట్లు తోఁచి నీ
దశ పులకించి యిట్లనియెఁ దల్లి! యహల్యకు గౌతమూరిదే
వి శమితలాలసాహృదయవీథికి నీకును నాత్మ మొక్కఁడా?

క. నీ చెప్పినదవ్రతమును
బ్రాచీనోత్తమమహర్షిభార్య లహల్యల్
మోచాఫలమధురిమగను
వాచాలలు చెప్పిరమ్మ! పరమహితముగన 310

మ. తొలుతఁ జ్ఞాపకమున్నదో మఱియు లేదో నీకు, నే సీతఁ బెం
డిలిమై యింటికి నమ్మచో రథములఁ నే నన్నగోఁ జెప్పి య
ల్లలఁ దోలించితి నామెగమ్మన సహాల్యాదేవతాపర్ణశా
లల, కానాటి గురూపదేశవిధి యేలా విస్మృతిం గాంచెదన

గీ. నైక కన్నులు చిన్నవిగాఁగ జేసి
చిన్ని నూములు గ్రుచ్చిన చెలువు గాఁగ
నల్ల రాఘవు హృదయంబు యొగపద్య
ముకుళవికసనకారియఁబోల్కి గాంచి

చ. మును పల నాకు 'రెండువరముల్ దయచేసెను నీను తండ్రి, దా
నను నొకదాన నీవ్రునయినఁ బనునాలుగువత్సరంబు లే
గనువలె వెంబడిం జటిని కానకు, 'రెండవదానఁజేసి నా
తనుభవుఁ డిప్పుడే సకలధాత్రికి నివలె రాజు కానలెఁ

శా. రామా ! యిన్నిదినాలు:దాఁచితినిరా రక్షోవిషంబై సప
త్నీమాత్సర్యము నేఁడు బ్రద్దలయి సండెఁ గండ్రోనఁ ధను
ర్ధ్వీనుతాఘనివి నీవు నొంటరివి నీ సేనంబు క్షిప్తంబె యో
నో మాటిచ్చిన మీకు రాఘవులు పోరో సత్యవాక్పాలనఁ

శా. రక్షోజాతిని నామయూనసదశాపాచిర్యముం బోదు వృ
దక్షోణీపతి నీమతండ్రికిని జేతఁకామముం జావ దా
రా ! క్షోణిభరతరవారణావతరణపాచీనలీలాకృతీ !
దక్షుం డొక్కఁడ వీవు భూమిపతిద త్తంబౌ వరవ్యక్తికిఁ

క. అడిగిన దేమో యడిగితి
బుడుతఁడ ! మునుమాఁచి తిట్టిపోయుఁడు తండ్రిం
బడి నీవును దటిమితఁజిను
యడిగించినతండ్రి యిట్టులైనాఁడుగదా !

శా. నాకుఁ నీకృతమైన యే యపకృతిఁ నాకోర్కి యిట్లౌ నటం
చాకారించెద వేమొ? చెప్పితినిగాదా నేను రక్షస్సు నం
తే కా దెంతయుఁ గోసలాధిపసుతాహీచ్ఛక్షేత్రకుద్దాలన
పాకామ్యాకృతి నీవెఱుంగవు ననుఁ, రాజో యెఱుంగుఁ ననుఁ

క. మామువ్వురు రాణులకును
స్వామీ! పుత్త్రికులు మీరు జన్మింతు రటం
చేమో యెఱుఁగుదు నెప్పుడో
యీ మంచియనేహ మెంచి యిట్లులు సేయఁ

శా. ఆయెంబో, ననుఁ బెంచినట్టిదికదా యీ రండ, కాండీరుఁ డో
దో యాష్టికుఁడ వౌదొ, యమ్మలను ముద్దాయంగ వెన్దాయన
ధ్యాయాధ్యాయము చాపశిక్షణకళఁ జై తక్క లాడించినా
వే యీ మంథర, యీరకే చనునటోయీ చిన్ని కార్యంబులేఁ

మ. అనుచుం జేయు పరిసంగవాహినిబడిఁ బ్రారంభదుఃఖంబు తో
పని యుద్విగ్నగళస్వనం బెసఁగ సంబంధించుఁ దల్లిఁ గనుం
గొనలఁ దెల్విని నవ్వునఁ రఘుకులాకూపారజై వాత్మకుం
డును గన్గొంచును నిట్లు చెప్పె మృదుపాండుప్రౌఢగండాగ్రజై

ఉ. నీ యుపకారముఁ మఱువనే మఱి యో జననీ! యెవండుగా
నీ యొకసత్కృతిఁ సలుప నీవగు దింకొక రాదు రెవ్వరో
చేయకయే సహాయపడి చేయఁగరాదును దత్ఫలంబు రాఁ
జేయఁగరాదు లోకమున సేమము తా్వదృశులందు నిల్చెడుఁ

మ. జననీ! యేమహనీయులైన నుపదేశం బిచ్చినఁ దానిభా
వసయుఁ భావనగాఁగ నిల్చిన ఫలంబా! దేవతామూర్తి ని
న్ననుబోలెం జనుదెంచి యీచరణమందుం జొన్పకున్నఁ నినుఁ
నిను మన్నింతు నహల్యకన్నను హిమానీసత్కృపారాశిగఁ

ఉ. ఏ వరయుగ్మ మీ వడిగి తే వరయుగ్మము రా జొసంగె నే
నా వరయుగ్మపాలనకృతార్థజనుష్కుఁడ నైతినేని నా
యీ వరపాలనా తనుకృతాఖిలదివ్యత యందుఁ దల్లి! (శ్రీ)
దేవత నీవు, న న్ననుమతింము నీదు పదార్చకుండుగా

చ. వసుధయు దీనివెంటఁబడి వచ్చెడుఁ జొక్కులు తన్పు లింతయుఁ
ముసరవు నా మనస్సునను బున్నెపుకర్జ మొకండు సేయు నూ
హాసారిది నా యెడంద మఱి యీఁచినయట్టుల నివ్వి యీఁచ నీ
రస మది నీకునిచ్చిన వరంబున బుట్టిన సేగి కాదువే 33౪

మ. తనునాళంబుల సూర్యతేజములసంతానంబు నాయందుఁ బో
లెను నా తమ్మునియందునుం గలవ తల్లీ! నేను మాతండ్రిమా
టను బాలింతు నతండు మత్పితృకిరీటం బందుఁ బాలించు నో
క్కనికిఁ రెండవ్రుతోవ లొక్కపరి యేగఁ వీలటే చెప్పుమా!

క. నీ వడిగినయది మఱియును
భూవిభుఁ డిచ్చినది యిపుడు భూపతి మౌనం
బే వెలయించెడు నిజ మని
నా వరపాలనమె మిగిలినది కాదటవే!

ఉ. ఇంకొకతల్లియైనయెడ నేనును గానకుఁ బోవ్రుటొక్కఁ డా
వంకన కోరియుండు, బరివాగె యెఱింగినబుద్ధి చూఁట నా
తంకములేక నేల తొలిదారిని నేల్బడి సాగుఁజెంచి భూ
పాంకము తమ్మునందు నెఱపాఱఁగ గోరితి, నీతివార్ధీ!

చ. కడఁకను వెంటనే జటినిగావ్రుట కోరుట కొంత వేళకుం
బొడమెడు సందియంబులను బుట్టక త్రుంచుట మేలుసేసిన
గడువడి నిట్టు ముందువెనుకల్ పరిశీలనచేసి చేయఁగా
నొడికమ కల్గి చేయవలె నుగ్గముకట్టినయట్లు భద్రమై

చ. కొడుకునకుఁ శుభం బలముకోసము కోసలులాడబిడ్డ యె
క్కుడుప్రతముల్ పొనర్చి ననుకొందును, పిచ్చిదిసుమ్మ్మి, తల్లికిఁ
బడిఁ జని యెల్ల దేవతలవాంఛలకుఁ వ్యతిరేకమంచు నే
నొడఁబడఁజేసి పోవవలయుఁగద యంత కనుజ్ఞ యీయవే!

మ. అభిషేకార్థగృహీతపావనజలవ్యాకీర్ణ కేశాంతుఁడై
శుభమూర్తిఁ జనుదెంతునం చెమరుచూపుఁ దాను వైదేహీయా
శుభముల్ వందలకంటె నిద్ది శుభమంచుఁ నచ్చఁగాఁ జెప్పి వీ
తభయం జేసి చనంగనాఁ గదవె! యేతత్కాల మౌర్వంగదే!

ఉ. ఏదియు మాటయుఁ బలుకు నేది శిలాకృతి రామకైక యీ
వాదము నంతయుఁ వినెడువాఁడును దా వినినట్టివాఁడుగాఁ
గాదని యూనటంచు ననఁ గాని విచిత్రదశావిపత్తి లో
నూదిన తండ్రికిఁ రఘుకులో త్తముఁ డంత బ్రదక్షిణించుమఁ 3రం

ఉ. కైకకునుం బ్రదక్షిణముగాఁ జన నాయమ మానకోపరే
ఖాకృతి నిశ్చలాకృతియునై రఘుబాలుప్రదక్షిణంబునఁ
గోకచెఱంగు రాఘవునకుఁ గొసతాఁకెడునట్లు వీచి కో
పాకరమానసాంతరహృదంతరమందలి ప్రేమఁ జూపఁగన్

గీ. అంత రాముఁడు మందహాసాననార
విందసుందరదర్శనావిష్కృతాంత
రుదితతీవ్రవ్రితాచరణోహుఁ డమ్మ !
పూర్ణముగ దయయుంచుము పోయినత్తు

మ. అని యానందముచేత లక్ష్మణునితో నాడఁ సుమంత్రుఁ వచిం
పను వారింగని వారిమోమములు కుధాభావంబుచే నెఱ్ఱనై
యునికిం బలుకకపోవఁగాఁ దొడఁగె సంమోహప్రపంచాతిన
ర్తనుఁడై రాముఁడు లక్ష్మణుండు వెనుకఁ రాఁ గోపియై చాపియై

శా. రాముండుం జనుచుండఁగా ధరణిభృత్ప్రాసాదజాలంబులఁ
వామానేకనితాంతశోకమయరావంబుల్ వినఁ వచ్చె (శ్రీ)
రాముండుఁ దనతండ్రికిఁ గలుగు భార్యల్ వేలనుఁ దల్లిఁ దా
నేమాదిం గను నట్లె గాంచుటను వా రెంతేని శోకింపఁగన్

గీ. రాముఁడును దల్లియంతిపురంబుఁ జేరి
తొలికవాటంబునఁ ముసలియుఁ బూజ్యఁ
డైన ప్రతిహారి లేవఁగానైన లేక
లేవఁబోయినవాని శాలీనవదను

మ. కని తాతా ! మఱి నీవు లేవవలెనా ? కాకుత్థ్సునిం జిన్నినా
టనుగోలెఁ దనయంకసీమ ననుపీటంజేసి కూర్చుండఁజే
సిన నీవ్రఁ బళి! యంచు నాపి దయచేసెఁ లోనికిఁ దోడఁదో
డన తత్రత్యు లనేకసేవకులు వెంటఁ గౌరవం బూనఁగా

వ. వేదసంపన్నులు వృద్ధులుఁ బ్రాజ్ఞు లభిసత్కృతులయిన బ్రాహ్మణులను
ద్వితీయకక్ష్యయందును ద్వారరక్షణతత్పరులైన ముదుసలియువ్వలను
బాలికలను సేమంబడుగఁబడినవారిని దృతీయకక్ష్యయందును గాంచి
తల్లి యున్న చోటికిఁబోయి నిశాజాగరర క్తనేత్రును బ్రాతర్విష్ణుపూజా

వ్రతధారిణిని వ్రతపరాయణతాసంతోషవదనారవిందను హుతాశన
జ్వాలాహవిర్భావయంత్రిం దల్లి నిదధ్యక్షుతఘృతమోదకలాజమాల్య
పాయసకృసరసమిత్పూర్ణకు ంభాదిసర్వహవిస్సంభారమధ్యస్థితమహా
లక్ష్మీదేవతాసదృశాకృతిని గాంచి నమస్కరించిన నామె

ఉ. ఆఁచినప్రేమ రాఘవుని యాస్యమువంకన తెప్పవేయకఁ
జూచి మఱంత లేచి ప్రియసూనునిఁ గౌఁగిటికాఁచి జుత్తు మూఁ
జూచి శరీరముఁ నిమురుచొప్పునఁ చేతులు సాఁచి కన్నులం
దోఁచిన చెమ్మతోఁ బ్రియసుతుఁ గనులందునఁ జూచి యిట్లనెఁ

ఉ. నా పసితండ్రి! పూర్వమున నా పొనరించిన సద్వ్రతాళికిఁ
రూపమ! పూర్వరాఘవులు రూపితధర్మ్మలు దిగ్గి గంతర
వ్యాపితకీర్తు లైన ఋషు లందిన తొల్లిటి ధర్మ్మకీర్తులుం
జేపడుఁ గాక నీకు రఘుసింహమ! నీవు కులానురూపమై

గీ. అన్న మాటకుఁ బిసరు వెన్కాఁడనట్టి
నీవు జనకుని దర్శింపఁబోదుగాక
ఆయనయు నిన్ను యౌవరాజ్యంబునందుఁ
గృతవచస్కుఁడు సమభిషేకింపఁగలఁడు

శా. ప్రొద్దెక్కుంజుమి యంతవేళకును బాబూ! సుంత యీ రత్నపుం
గద్దెఁ వెన్నును వాల్చి రంగపతికై ఏకగ్యంబు నీ యోరెపు
మ్మొద్దఁ, నీవము దోసమంటదుసుమీ! మూఁజూచి పోవయ్య, నా
యొద్దఁ గొంచెము సేపు శాంతముగఁ గూర్చున్నట్లుగా నయ్యెడిఁ

చ. తనవదనంబునందుఁ బినతల్లి యుఁ గోరినకోర్కి దైన్యముం
జొనసమ, మందహాసనవసుందరమంథర కాంతి చెక్కులం
దున విడిపోదు నిచ్చలు కనుంగొనుతల్లికి నె ట్లెఱుంగనౌ
కనుకవి పుత్త్రుఁడుఁ సెలఫ్రఁ గైకొన వచ్చె నటంచు నామెకుఁ

శా. అంతఁ రాముఁడు తల్లి యీ నెఱపు రాజ్యశ్రీమహోదంతపుఁ
సంతోసంబును గాంచి భీతిని మనస్సంక్షన్నవైరాగ్యవి
క్రాంతుల్ కొంతకుఁగొంత యొత్తిగిలఁగాఁ గన్మూసి యీదైన్యవ్య
త్తాంతంబుఁ మును లోన నెంచమికిఁ జింతాక్రాంతి యల్లంతగాఁ

శా. అమ్మా! యింకను నీవు పూర్వపువిధంబై పలుకఁజున్నావు రా
జ్యమ్మున్కఁ లేదును రాజదర్శనములే దత్యంతశోషింబుగాఁ
బొమ్మా! వే పనునాలుగేడులు వనంబుం జేరి యుండంగ రా
జ్యమ్మిం దా భరతుండు నేలు ననుఁ రాజాజ్ఞఁ విసంగాంచమిఁక

క. నీవద్ద సెలవుఁగై కొని
పోవలె నని వచ్చినాఁడ భూసుత్రహరు నా
జ్ఞావైఖరి జా గోపము
నీ వింతకు ధైర్యమెల్ల నిలుపఁగవలయుఁ

మ. తనకుం జేరువగాఁగ నుల్లధరణిఁ దా మేయుచున్నట్టి బి
డ్డను ద్రాగ్లంఘనవిక్యదుజ్వలపటిష్ఠంబై యే వ్యాఘ్రియో
కనుచుండంగను వేసికొంచుఁ జనఁగాఁ గాళ్లూదఁగా లేకపో
యిన లేటింబలె నామె తేల్చుఁ గనుదోయిం గుప్పకూలంబడెఁ

క. వైరాగ్యనిష్ఠుఁ డయ్యును
(శ్రీ)రాముఁడు మాతృదేవి యీతి నొఁగుటచే
వే రాపు పొంది తల్లి ని
గారాపుంబిడ్డవోలెఁ గఁగిటఁ బూనెఁ

శి. ఎతి పరికఁనున్న మె తని సెజ్జపైఁ
జేర్చి యమ్మ! యింత సేగి యేల
పడె దటంచు నామె పాదాంబుజమ్ములు
మాను బాహుయుగము నొత్తుచుండు

న. అంత రామాంకమ్మున సేదదేరి విరంగులీయకము నల్పకంకణశాలీన
మైన హస్తద్వయమున కొడుకు మేను బుణుకుచుఁ గౌసల్యయిట్లనియె

గీ. బుడుతఁడా! నీవ్రు కడుపునఁ బడకయున్న
నే సుఖంపడియుందు నోయీ కుమార!
కష్టమైనను గాని సుఖాశ లేని
కష్టమైనను నిజము సుఖంబె యగును

ఉ. సంతును లేని చానకును సంతును లేదను టొక్కదుఃఖమే
సంతును గల్గు చానకును జక్కని నీయటునంటి బిడ్డయున్
గంతునినంటివాఁడును జగత్త్రయపాలన మొంచె తోఁడునున్
మంతిరి కాఁగలట్టిఁడు కుమారుఁడు కల్గిన వేయిదుఃఖముల్

గీ. భర్తరాజ్య మ్మది స్వరాజ్యపదవి కొడుకు
రాజ్య మది పరరాజ్య మ్మ బ్ధియుఁ గలదు
అకట ! మొదటిది విపరీతమయ్యె నాకు
రెండవది యిట్లుగా విపరీతమయ్యె

సీ. ఆయన వచ్చి తా నడుగఁగా దత్తత
యీయమంచనుట యదేటిపాడి?
ఆ రీతిగా నీవు నప్పగాకైనను
ననుఁ గష్టముల నాదుకొనఁగలేదు
నలుసంత బిడ్డ వున్నావు నీ తరమున
నైన సుఖంపడ నగునటంచుఁ
గట్టిన యీనట్టి గాలిమేడలు నేఁడు
గాలిమేడలుగాఁగఁ దేలిపోయె

నాది యేకాకిబ్ధిదుకయ్యె నాయనా ! యొ
కొక్కజీవికి నిద్ది యొక్కబ్ధిదుకు
సీతఁ గొనివచ్చునప్పుడు చెప్పినావు
జ్ఞాపకం బున్నదిర సమజ్ఞానిధాన !

చ. విరిగినపాలకన్న సులువే యయిపోతిని మున్ను, నీవుగా
దొర వగుదన్న క్రొంబెరిమతో నొకతూఁకమువచ్చె, దానికిఁ
విరుగుడు పుట్టె నీవిటుల వెళ్ళిన రేపటఁ దోఁటకూరలోఁ
బురుగును దుల్పినట్లు దులుపుల్ పడనా ! మతిభావనాయతీ !

క. ఈ రాజుకోట మునుపే
పారాగత మంచు లేదు బాలక ! నాకుఁ
నా రాముఁ డంచు లేఁడో
బొరా! కౌసల్య యున్న దని యున్నదియా?

గీ. పడగ పగ పాము చుట్ట మా పడతి కంచు
నదియు సంతోషపడితి మున్నదియు నేడు
మొదటిఁ గాంచిన కాయతో ముసిణి ముసిణి
గాఁగఁ బెలియంగనచ్చినకరణి తోఁచె

ఉ. అక్కట నీ వియోగభగమంచును నేగతి నోర్చుదాన? నీ
చిక్కనమేన నోము లెవిచేసిన నిఁక మఱువంగవచ్చు? నీ
దిక్కును నేను నా జమునిదేశమునందును భాగమౌదునో?
యెక్కడివాఁ డ చెప్పితివి యీ యసుఖాబ్ధియైన తల్లికిఁ

శా. నీ వున్నప్పుడె దిక్కు లేదుగద తండ్రి! నాకు నీ వెచ్చటో
యే వైదేశికుఁడై చరించెదవో? ఆ యే వేళనో! పాణముల్
పో వీ మొండికి నస్వ డీ జనములుం బూజింతురా నన్ను? నీ
యీ వేశం బొకఁడే విచిత్రమగునయ్యా! భావనాసంయమీ!

క. అని దీనకసోతింబలె
ననరుచు నున్నట్టి సాధుఁ బట్టపురాణిం
గని యింతయు బిగ్గంబ
ట్టిన కోపాగ్నికలును బ్రికటీకృతి పొందఁ

క. సామిత్రి యందుకొని యీ
ర్ష్యా! మానవనాథునాజ్ఞ యగ్రజుఁ డిటుల్
తా మన్నించుట నాకును
నేమో యిష్టమ్ముకాద యెంత తలఁచినఁ

శా. మాకంటెఁ మఱి పెద్దవాఁడయిన రామస్వామి యెట్లైనను
శ్లాఘ్యాకాంతుండ ది కాకతప్పదు, ప్రశస్యంబైన యీ శీలమో!
యీ కోదండమహోగ్రశిక్షణమె! నాయందౌనో? శత్రుఘ్నుసం
దో? కా దా భరతుండు మాత్రము కలాఁడో? కాశ్యపీరక్షకై

క. తనతల్లి యందు జనమున
కనితరమగు వలపు గలుగు టధికపుగుణమో?
మనుజేశుఁ డన్నఁ దేజ
స్సనాథుడును శీలి యగుట చనదే ప్రజకుఁ

క. ఒక యూఁటదానిమాటకు
వికృతుండై రాజు వింతవింతలు సేయ
చకితులయి యెల్లసైజలును
నొక యేమియుఁ జేయ కూరకుందురె ధాత్రిన్

శా. నాకున్ రాముఁడె దేవుఁ డాయన వనాంతం బేగ నేఁ జూడలే
నీ కోదండవినిర్గతాశుగములన్ హింసింతు నెవ్వండు కా
నీ కాదన్నను, గోసలావనిఁ గలం డెవ్వండు గాధేయశి
క్షాకౌశలంకషశస్త్రసంచలనుపజ్ఞన్ దట్టుకోఁజాలఁగన్

శా. దక్షత్వంబున గుంపుగుంపులయి యీ ధాత్రిపైజల్ కైకయీ
పక్షంబూనిన నొక్కయమ్మ విడలింపంజాలు నీ మూఁకలన్
కక్షన్ రా జెదురైనఁ దండ్రి యనువాక్యం బింతయున్ లేము లో
కక్షోభంబయినన్ సరే సకలశిక్షాతీవ్రితం బొల్చెదన్

చ. అనయము పండిపోయె మనయంచును వారికిలేదు, వారి యం
దున మనకేల చెప్పు; భరతుండును దమ్ముఁడుకాఁడు నీకు నా
కును మఱికా దదేదియొ నిగూఢముగాఁగను నిన్నినాళ్లు లో
నను గుమిలించుకొన్న కరణంబులు నేటికి వెల్లఁబెట్టఁగా

చ. కడకును నేటి వేళకును గాట్టికిఁ గాళ్లులు చాచువేళ నీ
యెడయఁడు కామరాక్షసికి నూరక యిట్టుల లొంగిపోయి యీ
పుడమివెలంది మాళిసయిఁ బూజలుకల్గిన రత్నమండనం
బొడిచినఁ జూచుచుండి యెవఁ డూరకయుండును జూపహస్తుఁడై

క. ఒకకొలికికిఁ దెచ్చెద నీ
సకలావని సాధుసరణిఁ జననేరని తం
డ్రికిఁ దండ్రితనము లేదును
వికృతులయెడ బంధుతావివేచన మేలో?

ఉ. కండలుసేసి కాకులకు గద్దలకున్ బడవైతు నీపుజా
తండము నడ్డమెచనిన ధారణినాథుని వారిమంత్రిలన్
గొండొక యూరకుండు, కయికొన్న ధనుస్సకలాగమాస్త్రభే
రుండతఁ జల్చి చించి పెనుపోవులుపెట్టెద శత్రుసంహతిన్ 3౮౦

మ. అను సౌమిత్రివచస్సులక్ వినుచు నాశాంకూరదీప్తాస్యయై
యనెఁ గౌసల్యయు, లక్ష్మణుం డనిన వృత్తాంతంబు విన్నాపుగా,
మనమం దిష్టముగాఁగ నున్నయెడ నామాదిం బొనర్పంగదే
ననుఁ గైకేయికి నప్పగించి చను టెన్న న్నీకునుం బాడియే?

మ. రహి ధర్మిష్ఠుఁడవైన, ధర్మము నొనగ్పం గోర్కియుం గల్లనే
బహిరుగ్రిల్ రిపురాజికిక్ వదలిపోనక్ న్యాయమా తల్లినిక్
వహాకల్పంబగు నీబుజంబు నిడిపోనక్ ధాత్రి యే రీతి సం
దహానోదగ్రశుచావిదీన యగు నేతద్రీతి నాకుం దగున్క్

మ. సారిదిక్ గాశ్యపుఁడన్న వాఁడు తొలి శుశ్రూషించి తల్లిక్ గృహాం
తరసీమం జనె దేవలోకములు, మంతవ్యంబగున్క ధర్మ మే
కరణిక్ నీజనకుండు నీ కగునొ! నిక్కం బాగతిక్ నేనునున్క
బరమంబై చను శ్రద్ధఁ దల్లి పలుకుల్ పాలింపనా నేకదా!

క. నీ వరిగిన నే బ్రిదుకను
నీ వరుగుట యనుమతింప నేను ధరిత్రీ
సేవాజననీశుశ్రూ
షావేశము తెచ్చికొనుమురా! రఘుతిలకా!

క. అన రాముం డిట్లనిన్నెక్
జననీ! నేఁ దండ్రిమాట జవదాటఁగ నో
పను గైకదోస మేమియుఁ
గనిపింపద యిందు ధరణికాంతునిమాటక్

చ. పుడమిని బావుకొన్నటుల భోగములన్నియుఁ బొందఁజూచుటల్
జడులగు కామచారులకు సాజము ధర్మ మెవండుగాని కో
రెడుఁ గడు నల్పసౌఖ్యవిధురీకృతచిత్తుఁడు, కండువానిఁ చొ
ప్పుడుఁ బితృవాక్యపాలనశుభంబును గోవధ మైనఁ జేయఁడే!

మ. మనపూర్వుల్ సగరాత్మజాతు లఖిలక్ష్మాఁ ద్రివ్వి భూమిస్థజం
తునికాయంబును గోట్లు లక్షలు మృతిన్ డొంకక్ విహారంబు చే
సినదెల్లక్ బితృవాక్యపాలనభుజాక్షేపంబె ధర్మోత్తరం
బని చెప్పక్ గలదే తదీయకృతి నూహాక్షేత్రపారమ్యముక్ 3౮౭

మ. ఒక యే యూరును బేరులేనివగు ద్వైతో ద్రేకముల్ మాన్పి శూ
రకదంబంబునయందు శూరుఁ డను పేరక్ నేను జెల్లక్ గృసా
ప్రకటీభూతమనస్కుఁ డేలె! ననునంబా! జామదగ్న్యుండు నా
యకనుక్ రేణుకఁ దల్లిఁ జంపెఁగదవే, యా తండ్రియానం బడిక్

గీ. ఇది పురాదేవసములై న ఋషులచేతఁ
జేయఁబడినది నే నటె చేయువాఁడ
నిది సనాతనధర్మంబ యిద్ది చేయఁ
దరతరమ్ముల కిద్ది యాదర్శకంబు

వ. అని సౌమిత్రిం గాంచి యిట్లనియె

క. నాయెడ నీకుం గలిగిన
పేర్మోభావంబు నవధి పెట్టినయది సం
స్థాయధురావహము సదా
జేయము నీశౌర్యరేఖ క్షితి నెండైనన్

శా. నాతల్లిం గొఅమాటలాడి కడుదైన్యం బందఁగాఁ జేసి తే
నీతిం గైకొని గాధిసూతికృత మానీతిన్ ద్వదేకాశ్రియం
బా? తీర్థంకరుఁడైన మౌని మును నా కందిచ్చె, నీ కిచ్చితిన్
జేతోమర్మముగాఁగఁ జూడు మదియుం జెల్లింతువా? యిచ్చటన్

మ. ఒకధర్మంబును నాశ్రయించి మటియేదో తల్లియో తండ్రియో
చకితుండై చను బ్రాహ్మణుండొ పలుకన్ జాపక్రియాదక్షుఁ డూ
రకపోఁ డీ మువురందు నెవ్వరు సధర్మప్రక్రియం బల్కరే
నొక యెవ్వండును జేయ మిందలి రహస్యోదారతం జూడుమీ!

ఉ. ఇంపగు నీమహత్త్వమును నెంచి వృథా జననీశుచాస్థితిం
బెంపకుమంచుఁ దల్లిఁగని పెద్దయు దుఃఖము మాని నన్నుఁ బం
పింపవె నాకు దీవనలు పెట్టవె? యీ పదునాలుగేండ్ల కే
కొంపలు ముంచెనా! తిరిగి కోసల మేగెద నింతలోపలన్

శా. సౌమిత్రింబడి నీవుచేసిన వచస్సంతాన మింతైన నీ
నీమంబున్ మతిశుద్ధియున్ సకలరాజ్ఞీత్వంబు మోగించునా?
ఆమోదింపుము మాటకుఁ దిరుగుమా టందీకు మీ ధర్మ ము
ద్దామం బచ్చసనాతనంబు శుభసంధాదీప్తి మాపాదికృతా! 3౬౫

మ. అని సౌమిత్రిని గాంచి యొక్కరుఁడు బాహాశౌర్యదీపుండయే
వనధుల్ నాల్గిట సంపనిప్పు లుగలింపఁ జూచుటే ధర్మమా?
తనశక్తిఁ గుదియించి ధర్మకలనాతాత్పర్యమార్గంబునం
దుననే పోవ్రట దేవతాపథము వేర్తోవల్ సురారాతికా

మ. తనకుం జియ్యయుఁబట్టి క్రూరమృగయూథం బమ్మ నాన్నించు నే
రని దీ మానవలోక మా పగిదివారా? ధర్మమున్నట్టి చి
క్కని యా చక్కనివస్తు వెచ్చటనో స్వర్గంబందునా కల్గు, నీ
కును నాకున్ మది సాధువైన యెడలన్ గూలంకషం బిచ్చటఁ

క. పలుమంది బాహుబలశా
లులు కల్గిన యింత మనుజలోకంబున వి
హ్వలులై బలహీనజనం
బుల విఱుచుక తినుటలేదె ముగ్ధవిచారా!

ఉ. ఏ జనకుండునుఁ బుసలియేఁ జనసత్వము లారియుండు వీ
రో జవసత్వముల్ కలిగియుందురు పుత్త్రులు యౌవనోదయ
శ్రీజయశాలులై, పితలు చేతికి గుప్పెడు కారు తెంచినఁ
గాఁజరలట్లు వీఁకలెదరుకాదె మఱేటికిఁ జేయ రాగతిఁ

ఉ. తల్లియుఁ దండ్రితమ్ములును ధారణినాథుఁడు నన్నదెల్ల నీ
యుల్లములోపలఁ గలుగు నూహలు భావసమాశ్రితంబు లీ
యెల్లయు ధర్మ మిద్ది యెవఁడేనియుఁ బాలన సేయు మానవుం
డల్లతఁ డొక్కఁడుఁ, బెఱజనావళి హావళి తెచ్చు రక్కసుల్

శా. ఈ సర్వంబగుధాత్రి పాశవతనూహేలాప్రకాశాకృతిఁ
భాసించుం బయి కంతె నిక్కువముగా భావస్థితంబెల్ల నీ
యాసల్ కోపము లాది భావములు కట్టా! తుత్పిపాసల్ ద్వయం
బే సర్వంబగు దైహికంబు కనుమా! యీ ధర్మ మేపాటిదో

ఉ. ఒక్కఁడు కామినీవశత నొక్కొకదోస మొకండు రాజ్యపుఁ
మక్కువ నొక్కకల్మషము మానవుఁ డొక్కొకఁ డొక్కచెట్టకుం
జిక్కును ధర్మ మిప్పగిది సేగిఁబడుఁ దనయొక్కయిష్టమే
నిక్కమ యన్నవారిబడి నెత్తురు లేఱులు పాఱె ధాత్రిపై శం

మ. కికురింపంబడె దొక్కభావమున నీ కీ లెంచుమీ, సర్వభా
వకటాహంబును ధర్మ మూదుకొన డైవారక, మఱుద్దాన వా
రక నీ చేయు సమస్తకార్యములు ధర్మప్రక్రియాదూరభా
వకముల్ గాఁదగదయ్య నెయ్యమున నావంక విడంబింపఁగా

మ. అని తల్లింగని తల్లి! యింకయిన నీ యాజ్ఞామోదంబు చూ
పను బాలించవె యన్న నామెయు దురాపంబైన శోకంబు త
గ్గనిదై యెన్నియునైనఁ జప్పి మవియుం గా వేను నీపోకయం
దనుమోదంబును జూపఁజాలఁ జనవద్దయ్యా! వనీవీధికిన్

శా. తల్లిన్ బెబ్బులి వేసికొంచుఁ జనఁగాఁ దా లేడిపిల్లైన నో
పిల్లండా! నినుఁబోలె నిర్దయముగా వీడంగఁబో డేమి ధ
ర్మోల్లాసంబులు పల్కఁ దట్లయిన నీయూరంపు నాయక్కజుల్
చెల్లెల్ నేనును వత్తు నీ చను వనీసీమల్ ప్రవేశింపఁగన్

చ. నను గయికొంచుఁబొమ్మ్ని వని నా బరు వెంతటి దౌను నీకు, నే
ర్చినదగు గాధిసూనుఁడు రచించిన యస్త్రకళావిలాసముల్
జననికిఁగూడ రక్షణము సల్పఁగఁజాలనిదా! భుజింపఁగా
నొనరిన కందమూలముల నొక్కఁడు ముక్కయు నాకుఁ జాలునే!

చ. జనములు నుల్కలం దఱిమ సామజముల్ తొలిదారి పూనిన
ట్లనయము నూత్నశోకప్రళయంబును బొందిన తల్లిఁ గాఁగిటం
గొని రఘునాథుఁ డమ్మ! యిదిగో! యిది శోకము కూడదంచు ల
క్ష్మణునిపెసం గనుంగొనుచుఁ గన్నుల ధైర్యము చిమ్ముచుండగన్

క. నీ భక్తిపరాక్రమములు
నా భాగ్యపదంబు లెఱుఁగనా? తల్లి యెటుల్
శోభించెదు నీ వట్లులు
శోభపడుచు నన్ను నేల సురిగించెదవో?

చ. ముసలి గురుండు రాజు పిత పుట్టినకోపమె మోదమో యెదో
మసలినభావమైన తనమాటను జేయుమసంగఁ బుత్రుఁడై
నసనసపోవువాఁడు మనినన్ మనకున్నను నొక్కఁడేసుమీ
కుసులు జవించు ధర్మ మనుకొన్నపథం బొకఁ డాశ్రయించినన్

గీ. జనకునాన నేను జవదాటఁగా లేను
భర్త యొకఁడె సతికిఁ బరమగతియు
భూమిభర్త ప్రాణములతోడ నుండఁగాఁ
దల్లి నామవెంటఁ దరలు కొట్లు?

క. నీ కన్నులయెమటున యి
టే కాంతారమున కేగి యేతెంచెదనే
నాకుఁ ధర్మాచరణ
పాకటఫల మబ్బ నేమి ప్రతిబంధకమో!

మ. తొలిధర్మమ్మును జేయనెంచఁడును బుత్రుం డొన్వఁడుంగాని యా
తొలిధర్మమ్మును చేయఁబూనుకొనఁగాఁ దూలింతు రే తల్లిత
ములు రాజ్యం బొక కారణంబుఁగొని యీపున్నెంబు వెన్నోయఁగాఁ
దలఁపఁ జూచుచుఁజూచుచుఁ మఱి మహాధర్మంబు భ్రమ్గింతునో

చ. అని బలవంత మొస్నఁదలయట్టుల చూపకచూపినట్లు చే
సిన తనచేఁతయుం దెడము సేయక తల్లిఁ బ్రదక్షిణించి ల
క్ష్మణునకు నప్పగించి చనఁగాఁ దనతల్లి వి నెంచి యంత ల
క్ష్మణుఁ గనినంత నాతఁడు భుజంగమనిశ్వసనోగ్రమూర్తియై

గీ. ఉన్నఁ గాంచి నవ్వుచున్న మోమునఁ జేరి
చిబుకముంచుఁ జిన్ని చేత నిమిరి
బుజముమీఁదఁ బ్రేమ పొంగారఁ జేవైచి
దగ్గరకును లాగి బిగ్గనొత్తి

ఉ. ఎవ్వనికోసమై జగమునెల్లను భస్మముసేయ నెంచెదో
యెవ్వఁడు నీ యెడందకును నెత్తగు ప్రేమపొలంబొ వాఁడు నే
నివ్వసుధాతలంబు వరియింప నటన్నను వేనికోసమై
చివ్వకుఁ జొత్తువోయి రఘుసింహమ! సింహము వట్టికోపియా?

శా. అన్యాయ్యంబు తమింపు మెంతయిన ధైర్యం బూనఁగానే పరె
సన్యాసం బెద నూనువానికయి యీ సంత్రాస మేలా? శుచా
ధైర్యం బంచిన తల్లి నేను విడి యో తమ్ముండ! నీవ్రక విడ
శూన్యంబై చనునేని నాదరపు తచ్ఛోకంబు దుర్దాంతమా రఁగ

ఉ. ఈవును నిట్లు లున్నవటి కీమెను బట్టుకొనంగరాదు నీ
పై వెస నెల్ల యాస నిడి వచ్చిన నన్నును నిట్లుచేసెదో
నీవు నెఱుంగు దింతయిన నే ససఁ దంత్రియుఁ దల్లులందు శో
కావృతిఁ జూడఁజాలనుగదా! యొకలేశము చూడఁజాలనే

మ. అట నీవుంటివి తండ్రిదై నస్థితి యెట్లయున్న దా రీతి సం
కటమం దుండిన తండ్రియా మనకుఁ గాఁగా శత్రు వామాట యు
త్కటమే, కైక వధింతు నందువో? సముద్యత్తాటకోన్మాథ మి
ప్పటికిఁ నీ యెద నొవ్వుపోదుగద యెప్పాటం బొన ర్తా పనిఁ

చ. సరి పినతల్లి నాయెడల శత్రివటన్న నెవండు నమ్మ్ రా
తిరి చని యామెతోఁ బలికితిఁ ననుఁ నాయము చూచినట్లు భా
సురలగుఁ దల్లులం దెవరుఁ జూతురు? నేననఁ జచ్చిపోవునే
సరిసరి యామె, యీ విలయసంగతి కాయసు యెట్లు హేతువో?

శా. నీకంటెన్ మఱి రెండు మెల్పులు ధనుర్విద్యైత్యతాధిక్యమున్
నా కున్నన్ బినతల్లి కైకయికదన్నా! చేసె, నీ శౌర్యమున్
నీకోపమ్మును, నీవు నా కగుటయున్ నేరంగనే పోవదా?
యాకై కేయియు, నిట్లుచేసిన ద దేలా! యింత విజ్ఞాత్రివై

శి. ఇద్ది యెవ్వరు చేయలే దెవరు చేసి
రందు దైవమ్ముచేసెఁ గృతాంతుఁ డన్న
నెంతటి బలీయుఁడో మహాబుషులుకూడ
నతనికిని లొంగిపోయిరటన్నఁ జూడు

శా. నీవుఁ నేనును బోవ బిడ్డలముగా నిల్చుండు నాతల్లి, యా
దేవిఁ గౌరవ మాభిజాత్యమును నీదృగ్విద్యసంపత్తిదే
భావంబందున నిట్టియూహ కలుగఁ బ్రారబ్ధ మీరీతి దా
దైవంబే సకలంబునందున సమర్థంబౌఁగదా చూచినఁ

ఉ. ఊహకు నందనట్టిదియు యుర్విని దైవమటందు మింత సం
దేహము నన్నుఁగూర్చియును నిక్కపుఁదల్లినిఁగూర్చి యేటికిం
బోహళమందు దైవ మను మొక్కలమై చను శక్తిగాక, తా
నై హవణించు దైవమున కడ్డము నీవును నేన? చెప్పుమా! శ.౩3

గీ. సౌఖ్యమును సేగి లాభనష్టములు భయము
క్రోధము భవంబు నభవము కూరమైన
దైవకగ్న లకస్మాత్కృతంబులును న
మూహితంబులు దైవంబునుగ్కృతులు

ఉ. ఇందలి యీ రహస్య మిది యేను నెఱుంగుదు లోన నంచుచే
సందియ మింత పొందదు నిజంబుగ నాయెద, నీవు నావలెఁ
జిందఁగజేసి నొవ్వ్న నభిషేకముఖంబగు మూహ మాను నా
యంచనఁగల్గు వేగిమ కిది యప్పనసేయుము గొప్పకాన్కగా

క. రాఁబోయెడు సంపద యె
ట్లేఁ బోయిన దానికోస మెవ్వం డంధుం
డో బధిరుఁడో దిగులువడుఁ
రాఁబోకున్నను హృదంతగములో లేదే

మ. ఇది నా నిశ్చయ మింకఁ దల్లియును నీవే దండ్రియుఁ హోత్రుతా
పదముం బొందము, దైవ మెంతయుఁ గ్రుధాపర్యంతసమాగ్టిల్లు నీ
విది మన్నింపుము నాదునిశ్చయము నాయీ యాహవరాజ్యశ్రీ దుఃఖ
ఖద మేలా తలపోసి దానినె సశంకావృత్తిఁ బోకారుటల్

క. తల్లిం గను శోకమ్గిను
వల్లింబలెఁ బెనచుకొంచుఁ బడియెడు నీ వా
వేల్లితముగఁ దేగ్చక నా
యుల్లమ్మ్గిను విలువ దడుగు నొక్కం డిడఁగా

ఉ. బోనున నున్న మేఁతకయిపోయి తదాకృతివాగురాపరి
జ్ఞానభయంబు నడ్డుకొని శౌర్యముచూపఁగ వీలుకానమిన్
లోనన ఘూర్ణిలంబడుచు లోఁగిన బెబ్బులివోలె లక్ష్మ్గణుం
డానతమైన మోమునఁ దదగ్రిజువాక్యము లాలకించుచున్

శా. కన్నుల్ నిప్పులు చెర్వ నీకరణి నకాకణింపఁ డెవ్వండు నీ
కన్నన్ వేఱొకఁడైనవాఁడు, గతశంకాస్థానముఁ గల్పనా
సన్నద్ధంబగు బుద్ధి ధర్మ్గికలనాసంధానముం జేయుచుఁ
దన్నా వేశముగొన్న యూహలను సందర్భించి వాక్రుచ్చుచుఁ

క. ఆ నీ చెప్పెడు దైవము
నేను నచించెద నశ్వ మిది యని, యకటా
లేని పొలంబున నూరక
పూనించెద వేల దైవమును బట్టుదలన్

గీ. కమలనాభపుఁజ్జులకంటె మెత
నైన ధర్మోపఫలు నీకునైనఁ దెలియు
నట్లు చేయుఁగవలె నని యట్లుచేసి
రట్టివారికి శంకయటంచుఁ గలదె?

శా. ఈపన్నాగము మున్నె పన్ని యిపుడే యెంతేనియుం గ్రొత్తగాఁ
జూపింపఁ దొరకొందు రెల్లరకు నీ శుద్ధాంతరంగంబు ని
ర్లేపంబంచు నెఱుంగనైనవియె, యాలింపంచుఁ బాలింపటుం
చా పాపంబుల తేనికించ్చూరదు, నీ కా ముంద రే పట్టుకఁ

గీ. ధర్మ మని సాకుఁగొంచు నధర్మకామ
వశుల వాక్యంబుపాలింపువంకఁబోదు
నాకును బరమాసహ్య మీ సాకులఁబడి
యభినయించెదుఁ గైతనవ్యాపృతు లస

గీ. ఎవ్వఁడో చేతఁగాని వాఁ డెవఁడో దైవ
మంచు ముడివెట్టుకొని జప మాచరించు,
శౌర్యవీర్యుఁడు ముసలమ్మసరణి జపము
పేసఁ డా వ్యర్థదైవమ్ము హీనపఱచు

మ. అతినై రాశ్యముచే నపౌరుషమతివ్యాభూతి దైవాభిసం
హతులౌ వారికి నేఁడుగా నిజము నే నాదేశ మిత్తుఁ నిరా
కృతి నా దైవము వింటికొస్పున విదారింతుఁ జనోఘుంబు లో
హతమౌదైవముఁ జూచి తా మెఱుఁగఁగానోఁ బౌరుషంబెట్టిదో

శా. మున్నై నక్రోకులు ముగ్గఁబండి వనికిం బోనైరి రా జెప్పుడో
నిన్నుంబంపఁగఁ జూచు నాతలఁపుఁ బండింపింతు నా పౌరుషం
బెన్నఁ దైవము నొక్కగాటఁ జనగా నేర్తుఁ ద్రిలోకీసమా
నన్నంబైన విపత్తు ముంపు విడిలింపఁ జాలుదుఁ జూడుమీరఁ 3 ౭

వ. అని రామచంద్రుని వదనంబు జూచి నొచ్చుకొని

గీ. అన్న! నాకును లేదు రాజ్యాశ యన్న
నేర! యెవ్వాడు నగునొకో వీరభోజి
కాశికుం డిచ్చినది చాపకళ త్రిలోకి
నాచఁగలిగినయది చేత నమరియుండ

శా. ఏలంజూడుము రాజ్యసాగరము న న్నేలయ్య బేలన్నట్లె? నే
వేలారూపమునంది నిల్చెదను నీ విస్ఫారకారుణ్యరే
ఖాలబ్ధంబగు గాంధిజాగతధనుఃకళ్యాణపాండిత్యముఁ
నే లోభంపడెదఁ త్వదగ్రమయి పండింపంగఁ బ్రేమాకృతీ!

మ. అనినఁ రాముఁడు లక్ష్మణుం గవుఁగిటం బ్రాలంబబాహుద్వయిం
గొని నాతమ్ముఁడ! నీవునుం జనకుఁ గైకో! సత్యవాగ్భంగభీ
రునిఁ దాఁ జేతికి నందినట్టి కొడుకుం బోలింతకాఁడేని వృ
ద్ధునకుం దండ్రికి వాఁడు పుత్రుఁడును బుత్రుండా! కృతాంతుండగున్

వ. అనినఁ గౌసల్య రాముఁడెట్లు నడవికిఁ బోవువాఁడే యని నిశ్చయించి
యిట్లు దుఃఖించె

గీ. లక్ష్మ కగి చూపులాగున సుర సుర
లాడిపోవు నాదు నంతరమున
తరములేని సిరికిఁదానకంబగు తండ్రి
యుంఛవృత్తి పూని యుండు నెట్లు

శా. నో రెట్లాడెను బుద్ధి యెట్లుపొడమెఁ నూర్లైన కళ్యాణముల్
తా రాముం డొనగూర్చె నీకులములఁ ధాత్రీశు లన్నఁ గృపా
పారావారులు శక్తిహీనులపయిఁ బర్వఁ దదుద్యత్కృపా
ప్రారంభంబులు వార్ధియుం జవిటిపట్టింబట్టి పాఱుంగదా!

మ. క్షితిపై నెవ్వనివల్ల భీతియొ పరివాసింపంగఁ బంపింతు రా
యతనిఁ శూరుని రాజనీతికి నపేతాచారుఁ గూరకిరియా
న్వితు, నాబిడ్డ నిరంతశాంతమతి, వానిం బంపఁగా నేల? యీ
క్షితియెల్లం దమ రొక్కరే తినఁగనీ! కేలొడ్డఁడే యింతయున్

సీ. ఓయి కూనా! కౌసలేయ! యీ యగ్ని యే
లా కుములుచు నుండెరా కుమార!
నీ వింక గనిపింప రావన్న గాలితో
సాగు దుఃఖపుటూహాసమిధతోడ
నురలు బాష్పము లన్న హుతమైన యాహుతి
తో విచారోగ్రధూమావిలముగ
నూర్పు కైకొనుటయు నుజ్జనంబును సేయ
నిక యీ చుంట నాయెడఁద నెల్ల

వ్యాధికై వెజ్జు వేయు లేపనము బిగిసి
పట్టుకొన్నట్లు జివ్వున బాధవట్లు
నోయి! నా రామచంద్ర! నీ వా యటవికి
నిట్లు చను, యమపురికి నే నిట్లు చనుదు

వ. అని భరింపరాని దుఃఖమగ్నయైన తల్లిని శ్రీరామచంద్రుండు కౌగిలించుకొని కన్నీరు తుడిచి యోదార్చి

ఖా. అమ్మా! నీవును నేను నిద్దఱము గోత్రాధీశు వృద్ధుం బతిఁ
సమ్మోహావిలచేతనుఁ వదలి దిక్సాంయాత్రికత్వంబు మా
సామ్మన్నఁ, బినతల్లి మాటలబడిఁ జున్నాత్ముఁడౌ రాజు జీ
వమ్ముల్ వాయును వారి కాదరువు నిల్వఁ నీవో నేనో వలెఁ

ఆ. ఆపిఁ బాలభర్మ నుంగనకును భర్త
సకలదైవతములసంపుటమ్మ
కొడుకుచచ్చెనేనిఁ బడి తల్లి చచ్చునా?
భర్త చచ్చెనేని బడిన జచ్చు

ఉ. ఆ పతి ప్రేమయుం గలఁడు నయ్యది లేఁదును సర్వజీవితా
శాపరిణామమూర్తిఁ బతి సాధ్వి యెవరుఁ బడిపోవు సూ
ర్యోపతితంబులై వెలయు నన్యసుఖంబులు లౌకికంబులై
త్రోపుడువట్టు ధార్మికపుతోరివల నుండెనయేఁ బరార్థముల్ రసిఁ

ఆ. నీవు నిలువవలయు, నీవు శుశ్రూషింప
వలయు, భ ర్తకంకెఁ బరములేదు
ఇది సనాతనమ్మ్ము నింతికి ధర్మమ్మ్ము
సడలరాదు నాకు శాసనమ్మ్ము

వ. అనుచున్న ప్రియగంభీరుఁడు మృదుశాసనుండగు కొడుకుం గాంచి
తల్లి ల్లియిట్లనియె

గీ. కొడుక ! నీతండ్రికిఁ భయంపడితి మున్ను
నీకు భయపడుచుంటిని నేఁడుగాని
మదికి నిష్టమ్ము్మ లేని యొప్పుదల నీకు
నొసఁగుచుంటిని బోయిరావోయి తండ్రి!

శా. రాముం డంత వచించె నీవిధమునఁ రాజాజ్ఞ నీ కేమి నా
కేమిా, యెవ్వరికైన దాఁటనగునో? యేమంత చేదా? యసుల్
సౌమిత్రింబలెఁ జాపశిక్షణకళాచాతుర్యముం బూనుచో
భూమీశుండని లేదు, లేవును సతీపుత్రాదిసంబంధముల్

ఉ. ఈ పదునాలుగేండ్లు వని కేగి పితృప్రియ మూని వచ్చి నే
నాపయి నీమమాట కెదురాడను నిక్కముగాఁగ నన్న, ఁో
నాపఁగరాక దుఃఖమును నాపగవోలె బహిష్కృతంబుగా
నో పసితండ్రి! కొంచుఁజనవోయి వనంబుల నన్ను సైతమున్

వ. అసి పెద్దపెట్టునఁ బగులఁబడిన తల్లిం గాంచి

శా. అమ్మా! అమ్మ! యిదెల్ల మోహముగదమ్మా! చూడనుం జూడ దే
హమ్మున్క దేహము నంత దగ్గరివటమ్మా! మోహముం ధర్మమున్
గొమ్మా! తొ ల్లటి దెంత బోలొ తుదిదో కొమ్మంతయూ జన రా
జ్యమ్మున్క వీడఁగ నేమి విప్లవము సంప్రా ప్తిం చె నీ నేలకున్

చ. సవతులలోన నవ్వట చాలమిపుట్టుట యందువేనియున్
సవతులలోపలన్ ధరణినాథునిసట్టపుదేవి వౌట మా
నవు గద నీవు నే వనమునం జనినంతన తోఁపరాని యె
గ్గవు నెదియో యనఁ భరతుఁ డంత యధర్మపురాజు పొల్చునా?

గీ. తల్లియు సుమిత్ర యెంత శాంతాత్మ యౌనొ
కొడుకు లక్ష్మణుఁ డంతటి కోపశాలి
తల్లి కైకయి యెంత సంతప్తమతియొ
భరతుఁ డంతటి శాంతస్వభావరాశి

క. నా మేలు గూర్చి వ్రతములు
నోములు పొనరింపు మింటనుఁ దేవత లా
నోములఫలములు వనిలో
నా మనసలినయవసరంబునఁ బొసగింపఁ

మ. పతిశుశ్రూషయు మత్ప్రియాచరణముఁ బాలించు నీయూహలో
నితరంబుఁ జొర దింతలోన వని కిట్లే పోయి నే నచ్చెదఁ
వ్రతధారిఁ మృతియంటుకోదును ద్రయీవాక్యార్థసామర్థ్యమా
నితమైనఁ యముఁడెట్టిఁడో నియమ మంతే, రెండు నొక్కండగుఁ

వ. అనినఁ గౌసల్య యిట్లనియె

క. ఓ రామ! నీము బుద్ధిని
వారింపను రాదటంచుఁ బొవనజలముఁ
దేరం బనిచి స్పృశించి ద
యారాశి రచించె మంగళాశీర్వితతుల్

గీ. వెడలి శీఘ్రమ్ముగా రమ్ము వీరసింహా!
యే మహాధర్మపాలన కింత వశుఁడ
వీవొ యా మహాధర్మరక్షావిభూతి
నీము నియమమ్ము ధృతి నంటి నిలుచుఁగాక

మధ్యాక్కర.

చని యే మహర్షుల యజ్ఞశాలల సవినయంబుగఁ
వినమచ్చిరుండవై సతులువెళ్లుదో వీరావతార!
వినతు లయ్యవి యే మహాస్వప్రియములై వెడలు నా మహసు
లనయంబు రక్షించుఁగాత మా త్తధర్మాశావ! నిన్ను రక్షం

ప ధ్యాక్కఅలు.

అనపరాధ్దసృష్తుక్కఁ డౌదువయ్య రామయ్య మాయయ్య
మని గాధిసూతి యిచ్చినవి ముగ్ధాస్త్రములో సర్వవేళ
లను మొక్కవోనట్టి స్ఫురణ లక్ష్యవేధాదీప్రము లయి
యనితరాభేద్యంబు లగుచు సతినక్కయూఁగాక నీను

పితృమాతృగురూప సత్యపృష్తయుఁ బేర్చి నీ సేయు
వ్రతములఫలము నీవెంటఁబడి కాఁచివచ్చునుగాక
సతము నీ నిశ్చినచోటఁ జరియించు జంతుసతంగ
వితతులు నీ నిల్చు నీళ్ళు వీసరవెట్టవుగాక !

వేదములో సర్వదేవతలు వేళలు వేదాంగములును
ఆదిమహర్షులు తపము లైదగునట్టి భూతములు
నీదెసలందున నిశ్చి నీదారి నిర్విఘ్నముగను
బ్రోదిసేసెదరుగాత పరిభూషితామోఘోచ్ఛధర్మ!

రక్షఃపిశాచసంతతులు క్రవ్యాదరాట్ర్పజంతువ్రులు
పక్షివృశ్చికసర్పదంష్ట్రి పలలాదబహుస త్వాపటలి
దీక్షితుం డైనట్టి నీకు దెస నైనఁ దోరిచూడంగ
దక్షుమల్ గాకపోవ్రతను దశరథతనయ ! శ్రీరామ!

వ. అని మఱియు ననేకాసేకాశీస్సు లిచ్చి బ్రాహ్మణులచేత శ్రీరామ
చంద్రుగమనము శివాధ్వమ్ముగా వేల్చి హవిశ్శేషమ్ము కొడుకుచేతఁ
దినిపించి బ్రాహ్మణులకు దక్షిణ లిచ్చి యట్లనియె

కం. వృత్రమృధావీధి సుత్రామునడిదంబు
లో నంత తీక్ష్ణత దేనివలన
సమ్మృతాహరణవేళ నా సుపర్ణునియొక్క
లో నంత తీవ్రత దేనివలన
మువ్విక్రమమ్ములు సోవ్ర వామనదేవు
ధృతి నంత విస్మృతి దేనివలన
విధుసుధోత్పాదనవేళ నాత్రిత్య సం
క్షి నంత విజయమ్ము దేనివలన

వరలెనో మాతృదేవిదీవనను దానిఁ
గొనుమురా తండ్రి! ఋతువులు వసధిచయము
ద్వీపములు వేదములు లోకవితతు లెల్ల
నో మహాభాహు! నీకు శుభోల్బణములు

ఖం డా ం త ము

గీ. ఇద్ది యభిషేకమయ్యా! అహీనభూష!
హీనదోష! ముక్తాలమహీనపోష!
సంస్కృతాంధ్రసారస్వతసరసతావి
శేషశేముషీ భేరరసస్విన్న భాష.

చ. నిఁ మదిలోన నెంచుతఱి నేనొక యోగిని నివు నామన
స్సునఁ జొరరాని వేళఁ బురసూదన! నన్ను మించి పాలసుం
డని ధరనుండఁబోవఁ డకటా వికటంబుగ నెత్తికూలవే
సినగతిఁజేయఁగా వలదు చిత్తము దేవరచిత్త మాపయిఁ

వసంతతిలక ము:

పాకారభూతఫణి! పాలితపారికాంక్షి!
నీవారభుక్స్రమితసిరజబాలజూర్ణి
ఆవర్తితాఘఘృణి! యాప్లుతలోక కాంక్షి!
శ్రీవేదవాక్ఫలనివృత్తిమనోవితీర్ణి!

★

పఠ్స్థానఖండము

క. శ్రీ హైమభూమిభృత్క
న్యాహేలాశారదికవనాంతరహేళీ !
నీహారకిరణమౌళీ
సేహానిరావరణశేముషీరించోళీ !

సీ. తలపై గిరీటరత్నములకు మాఱుగా
దళ్లి యుంచిన యంకతలవర్జింబు
మొగముపై గస్తూరిబొట్టుకు మాఱుగా
నా తల్లి యిడిన విభూతిరేఖ
బాహుపులను బాజుబందులు బదులుగా
దూలుచుండిన వ్రతతోరణంబు
నలికంబు నప్రధృష్యత్వంబు బదులుగా
శాంతసౌలభ్యపరిపన్నతయును

దోషపరిహార్యచరులు తోషక వెల్లని
గొఱుగులేక భర్త గున్నసుందు
నుటక పైని పొరగ నున్న పైన్యంబున
నునికిజూచి చూచి జనకతనయ

చ. తెరలుచుకొన్న దిగ్భ్రమయు దీరగ బకాలున నవ్వి రాఘవా !
యురవడి నాయెదఁ మొదటినుండియు నీ యనుమాన మట్లులే
జరిగిన దట్లులే జరిగె సంగతపెట్టినయట్టి హేతుతా
స్ఫురణము మాత్ర మే నెఱిగజూచెద, దాని ననుగ్రహింపవే!

గీ. అనిన పైన్యపుంబొర దాని యంత సదియ
యరుగబొట్టును నువ్వుగిం జంతి నవ్వి
మఱిల మొగమున బిగువు క్రమ్మంగ స్వామి
యేమి యనుమాన మది, యది యెట్లు జరిగె?

క. ఆమాత్రిపు టనుమానము
నే మాత్రిము నాకుఁ జెప్ప వేలా యనినఁ
స్వామీ! మీతో నన్నియుఁ
బ్రేమాదికములె యటంచు వైదేహి కడుఁ

చ. భయపడి పల్కి రాఘవునిపాదములందు నమస్కరింపఁగా
నయమున గామచంద్రుఁడు మనంబునఁ బుట్టిన ప్రేమచేత వి
స్మయసడియుందు రేరయినచానలు సీవును దక్క నేటి కే
మయినది నాకుఁ బట్ట మనుసట్టిది చూచితివా! వధూమణీ!

ఉ. తా నొకనాడు పిన్నపినతల్లి వరంబులు కోరె రెండు, భూ
జానియు వాని నప్పుడు నొసంగఁడు నామెయుఁ బుచ్చుకోదు తా
నే నయి యీవరాజ్యపద మెక్కెడువేళకు రెండు కోరికల్
కానకు నేను బోవలయుఁ గావలె నా భరతుండు రాజుగా

చ. అది యిటులయ్యె నం చనఁగ నామె యెదే ననవచ్చినట్లుగా
మెదలిచి సన్నక్రీఁబెడవి మే లిది నాకును నేలయంచుఁ దా
మెదలకయున్న రాముఁడు నివారితనేత్రుఁడు చెప్పవచ్చిన
ట్టిదియును జెప్పు మేనును ఘటింపను వీలగునేమొ చూచెదఁ

చ. అని బలవంతపెట్టఁగ ధరాత్మజ, కోపమునచ్చు బోకు నై
నను వచియించు నట్టిదయినఁ మతి యేమియు లేదటన్న, నుం
డె నయిన లేదటంచు, ప్రకటింపుము, కోపమురాదు నా కటం
చని సవిసార్లు కోర్కిపడినట్లుగ నాడిన వెంట నాడినఁ

శా. ఈ యన్యాయము నింతచేసినను భూమీశుండు మీ రేల యి
ట్లే యున్నారలు లక్ష్మణుండయిననుఁ లేఁడా! భవచ్ఛాసకి
ష్టా యోగ్యంబుగ నెల్లధాత్రి గెలువంగా లేరొ? యూహింపలే
దా యీరీతిగ? నెట్లు లోర్వఁగలరో! యాశ్చర్య మేపారెడిఁ

ఉ. జానకి యిట్లులన్న రఘుచంద్రుఁడు కోపము దెచ్చుకొంచు నే
నైనను బిన్నతల్లి నిటులాడు మటంచును జెప్పినట్లు, తా
నైనను దల్లి యో యడిగినట్లును నీదగు నూహయా? యనఁ
జానకి "చాలు నిట్టివి నిజంబుగఁ బెట్టకు స్వామి నాపయిఁ

ఉ. కోపముగాదు చెప్పు మన గొండొక చెప్పితి మాట చొప్పునన్
గోపము చూపరా దడవికోనల నిల్చుట యెన్ని యేం డ్లనన్
దీపరిణాదసూ రి సుడతీమణియాస్యమువంక జూచి త
న్నీ! పసునాలుగేం డ్లనిన నిల్చిరి దంపతు లట్లె చూచుచున్

ఉ. అట్టులె చూచిచూచి యొకయంతకు నిద్దఱు నట్లె నవ్వుచున్
గట్టివ మీతలంపు లనఁగా జనకాత్మజ, రామచంద్రుఁడున్
గట్టివ నీతలంపు లిదిగాని నిజంబుగ నేనుసేయ లే
దొట్టని తల్లి వద్ద సెలవొంది యిదే చనుదెంచుచుంటినే

శా. నీతోనైతము చెప్పిపోవుటకుఁగానీ వచ్చితి న్నాగ నా
నాతోఁ జెప్పగనేల? నే నెవ్వరితో నాస్వామి! చెప్పక వలెన్
మీతల్లింగని మీరు చెప్పితిరి స్వామీ! నాకు లే దా భయం
బే తీర్థంబులు నే వనంబులునుగా వెందేని నాతల్లియే!

క. అన రాముఁడు చీ! చీ! నీ
చనుదెంచుట కొప్పుకోను జానకి! నీ విం
దున నిలువుము నీవును వ
చ్చినఁ దల్లినిఁ జూచువారిఁ జెప్పు మెపరినో?

క. నావచ్చువఱకు జననీ
సేవాపరతంత్రి వగుము చెలువా! నా మా
టీ వుండి సేవసేయ, న
సేవాదోషంబు నన్నుఁ జేరదుసుమ్వో!

ఉ. నాసతి విప్రియోగదహనంబునఁ బైకిని గందరాని నీ
యాసనుగాంచి తల్లియును నాసవహించును కైక యీవరా
భ్యాసము నెంచి కోపపద మందకు నాదెసఁ గోర్కి నేరిదా
దోసము వారిదే యెవరిదోషఫలంబును వారిదే సుమీ!

ఉ. జానకి వాడికంటఁ బతిచాయను గన్నొని తల్లి సేనకై
నేనును నిల్వఁగావలయునే? ననుఁజూచిన నోర్వపోందునా?
కానకు మీరుపోవుట నికామముగా స్మృతి తెచ్చుచుందునా?
యే నిను వీడ దుఃఖమున నిద్దఱు ప్రమ్గుట, యిప్పు డొక్కరే! ౧౮

శా. తల్లిం గూర్చి భయం బడేటికి సుమిత్రాదేవియుండంగ, సౌ
ఖ్యాల్లాసంబును దుఃఖదీనతయు లేకున్నట్టి యాదేవి మా
తల్లిక్ బూర్వము నాదుకొన్నది, భవత్సాంతారవాసంబునం
దెల్లక్ దానయి యాదుకోఁగలదు నే నేలా తదారాధనక్

గీ. పతి పరివాసగతుండైనఁ బడతి యొక్క
నీతిఁ బుట్టింటియుండైన నిలువవచ్చు
రామ! ప్రోషితపతికి గౌరవము లేదు

శా. ఈవృత్తాంత మదెప్పుడో తెలిసి తా నేమౌనో మాతండ్రి, నే
నే వారింటికిఁబోయి నాముఖముగానే యెల్ల వాక్రుత్తునా?
నీ వెచ్చోటికి బోదు వా పొలమునం దేఁ బోదు, వైదేహియుఁ
నీవెంటంబడిరాక నీకు బరువా? నిర్వ్యాఘ్రకాఖేయకా!

మ. అన రాముండును ధర్మ మెద్ది యది చేయంగావలెఁ దండ్రిఁ ద
ల్లిని దుఃఖావిలసాగరోన్నతపృషల్లీనత్వముం బొందకుం
డను నిచ్చోటన విల్చి సేవమెయి నుండఁ ధర్మ్మ వింకెద్దియై
నను నా బుద్ధికి నీకు నిప్పటికిఁ గాంతా! ధర్మ మన్వింపదే

వ. అనిన జానకీదేవి యిట్లనియె

గీ. ఆదికాలధర్మ మంగనకును భర్త
సకలదైవతములసంపుటమ్ము
పడతి పరులవెన్నుబడి నగ్నిఁజొరదు వి
శుద్ధి భర్తనుబడిఁ జొచ్చినట్లు

మ. తన వేదంబులుపండియున్నమతిచేతఁ దొల్లి సావిత్రి భ
ర్తను వెన్నాడి పరేతరాజును బ్రుగర్హస్తోమసంప్రీతుఁ జే
సిన యా పాలితభర్తృసంవ్రతము నా చిత్తంబునఁ హాతియుం
డెను శ్రీరాఘవ! నే వనంబులకునేఁ నీవెంటనే వచ్చెదఁ

చ. అనినను నవ్వి రాముఁడు మహావనవీథిఁ బరేతరాజు న
న్ననుఁ గొనిపోవరావలయుఁ జనకాత్మజకూడ ననున్ఁ బ్రో
వనువలె నన్ను, సీత రఘుబంధునిఁ జూచిన చూపువాడిమిఁ
జనకతనూజఁ గాఁగలికిఁ జాచి రఘూద్వహుఁ డోర్పుపుచ్చుచుఁ

శా. ఈమాత్రంబున కింత కోపపడ నీ వేలాగు కాంతారవీ
థీమార్గంబుల నాదుమాటలకు నాధింబొందెదో యన్న నో
స్వామీ! దండధరుండు నిన్నుఁ గొనిపోవ రానెరావద్దు సా
మీ! మాయామతి యేఁడొ నన్నె కొనిపోనీ, వాఁడొ! యిం కెవ్వఁడో

వ. అనిన శ్రీరామచంద్రుండు

శా. కోపంబేచుఁ దుషారరుఙ్మృదుకలాకోటీరుచేఁ గాలుఁ డే
యాపత్తింగనెనో మృకండుసుతుప్రాణాకర్షణప్రక్రియ
నా ప్రాణంబగు నట్టి నీదెస నెలంతా! యీతఁ డా నెవ్వఁడే
నో పద్మానన! యంతకంకెఁ బరిరెట్లొందుఁ మహాపత్తులన్

ఉ. నా విని నవ్వి జానకియు నాప్రభు! మీ రట నేనిటఁ సరే
యే విలయంబొ నాకయిన నిచ్చట నచ్చట మీకెయింగఁగా
నే విధిఁ గూడు నన్నఁ బ్రభు వీ ప్రతివాక్యసమర్థతాతతో
ష్ణావుకచాతురీప్రతిభ లచ్చట సాగవు వే మహాటవిఁ

మధ్యాక్కఱలు.

వన మన్న బహుదోష మతివ! వనవాసవాంఛ యుజ్జనము
పొనరింపు, దుఃఖము వనము పొలతి! యింపులు సుఖంబులును
తనర వచ్చట నెల్ల కొండదరులు బ్రద్దలగునె యొక్క
వనరాజు మృగరాజు నటవ, వల దోసి! వైదేహి! వలదు

నదులెల్ల క్రూరదంష్ట్రాసనాథగంధగ్రాహసమితి
చెదరి నీళ్లులు సుళ్ళుసుళ్ళు చేరఁగాఁ జిత్తంబు కలఁచు
పదమెత్తి యింకొకపదము పరిసరించుఁ బర్యంత మున్నె.
పద పద! కొత్తయాపదలె, వల దోసి వైదేహి వలదు

కంఠగతప్రాణు లగుచుఁ గాంతారగమనంబుసేఁత
కుంఠితసర్వశక్తులయి కుటిలోగ్రకుంజరయూథ
కంఠీరవవ్యాఘ్రు మయిన కానఁ బోఁగావలె శవర
వం ఠీవినెగ్గదే యడవి, వలదోసి వైదోహి! వలదు 33

మధ్యాక్కఱలు.

పండిరాలినయాకు లేరి ప్రక్కగాఁ బఱచిన సెజ్జ
పండు కాయ లభించు వీలుపడకున్నఁ బస్తుండు తిండి
గండుగాలులు బిట్టుకొట్ట గప్పుకోఁ గైదోయి ద్వీపటి
పండినపాపమే యడవి, వలదోసి వై దేహి! వలదు

తలనూనెలకు మజ్జిపాలు తనువునఁ దాల్చు వల్వలకు
వెలిచెట్లు బెరడులు నిశల వెలుఁగురు వెల్లతారకలు
కలఁమనానల నిల్చు నెలవు గండునృకీముల మొదళ్ళు
వలసపోయెడునేల యడవి, వలదోసి వై దేహి! వలదు

చల్లగా నున్నదంచును బ్రశస్తకాసారనిమ్నగల
మెల్లమా నొడ్డుల నిదురపోదుమా భుజగరాజులును
మెల్లగా వచ్చి యానుకొని మెత్తగా మెత్త నిద్రించు
వల్లగా దీ వొత్తిగిలఁగ వలదోసి వై దేహి ! వలదు

ఎచటఁజూచినన్నైనఁ బాములే యింతవృశ్చికములును
ఎచటఁజూచినన్నైన దైత్యులే పైని బుఱ్ఱౌదిజంతు
లెచటఁబోయిన దారి తోఁచ దెచటఁబోయిన కాలు ముండ్లు
పచరించకే యిట్టికోర్కి, వలదోసి వై దేహి ! వలదు

క. ఈ కష్టంబులలోపా
టో కాంతా! దేవతలు తదూహలు నగ్గల్
నీ కాంతారాగతి త
న్వీ! కైకకు మూఁడువరము లిచ్చినయట్లౌ

వ. అని పౌరపుణ్యమున వారితయైన జానకి

ఉ. ఈ వనముల్ వసీనివనస్థనేచ్ఛలు నందలికష్టసంతతుల్
కావవి నాకుఁ గ్రొత్తలు పకామతపస్కులు మౌనివర్యు లే
తే వివిపింపఁగా వలపు పెచ్చగ విన్నవె మున్న జ్ఞానకో
భావహమైన మత్పితృసభాగతు లాంతరసంవిదున్నతుల్ ౨౦

Acc No. 10351

శా. అక్కాంతారము నీవు చెప్పిన విధంబైయున్న నో రామ! నీ
వొక్కండుంజని యందునున్కిని నే నొప్పం బ్రభూ! నేను నీ
ప్రక్కన్ మేలుకనియుందు నీవు సుఖనిద్రం గాంచు మే తిండియుం
జిక్కంబోడను మఱు నాపుతోడఁపై జేస్సంగనో శీఘ్రముక్

ఉ. అయ్యెడలంచుఁ గంటకితమై చను ద్రోనలఁ గాళ్ళక్రింద నా
పయ్యెద నొడ్డెనఁ బెడగనచ్చిన ముండ్లును గ్రుచ్చుకొన్న నే
కయ్యలఁ గాలుజారినను గన్నుల వెచ్చనినీళ్ళు నద్ది నీ
తొయ్యలి బాధఁదీర్చు నడతూఁకువ సాగునుగాదె రాఘవా!

గీ. వానలోనఁ జనుమ వల్లభ! గొడుగును
వదలిపోవ్రునట్టివానిగీతి
నడవియంచుఁ బోన నక్కటా! వాంఛింతు
తల్లి పిదపఁ దల్లిఁ దరుణి వడలి

ఉ. ఓప్రభు! యెందుఁగాని వినియుంటిమె క్రూరములై నసత్త్వముల్
దీప్రము లౌట మౌనిజనవిఘ్నమహాఃపరిప్లుతభానసా
వ్రప్రములైన యే ఋషులపల్లెలనేఁ బుసికల్వఁడైన నీ
శ్రీప్రదమైనతేజమె హరింపు నసగ్గచయంబు లన్నిటిఁ

శా. నాకుఁ మిక్కిలికోర్కి యున్నదియుఁ గాంతారంబు దర్శింప నా
నేకంబుల్ మృగసక్షినృక్షభుజగానేకంబులుఁ దత్సభా
వాకారంబులు మూఢగానగున యీయందంబు గంభీరిమ
ప్రాకామ్యంబులు చూచి చిత్తమున నే భావంబు దీపించునో!

ఏ. జీబులల్లిన వసిసేమలోఁ బులుల సిం
గముల కాలాడలు గాంచినపుడు
కొండలపైనుండి కురిసెడు సెలయేళ్ళ
సోసజల్లులవాఁక చూచినపుడు
అలపైనిగొండకొమ్మ్లలు తెల్లనుబుగ్గలు
క్రమ్మిపొగయెడు వేళఁ గనినపుడు
ఒకపెనుగాలి యుల్కాతతులూగించుచోఁ
గళవళంపడుకానఁ గాంచినపుడు

భీతిపుట్టినవై నను భీతిలోనఁ
బ్రీతి తెలియకయును విడంబించుఁగాదె
యచ్చముగఁ జెడవస్తు వీ యవనిఁ గలదె
మించి సర్వము సుఖదుఃఖమిశ్రితంబె

సీ. కలువపూమోము రాఘున! నీది వాడిన
చల నికరములఁ జాదఁగలను
తమ్మిపూవంటిపాదము నీది నొచ్చినఁ
దరణిబాష్పంబుల విరయఁగలను
సంపెఁగవోని నీ స్వాంతమ్ము గుమిగొంచి
షట్పదదూరంబు సాఁగఁగలను
చేమంతివోని నీ చేతఃప్రసన్నత
శిశిరమంజులత స్పృశింపఁగలను
ఏట మున్నువానిని లేవనె తఁబోవఁ
గాళ్ళకడ్డమ్ము తిరిగి రక్షకునిప్రాణ
ములకుఁ దెచ్చెడి మూఢునిపోల్కి- గాను
తక్కినవి యూహ గానను సంస్థాస్వరూప!

వ. అనిసజానకీప్రార్థనాదైన్యయాథార్థ్యంబు లెడఁదకుఁగొట్టి శ్రీరాముండు

చ. ధరణికుమారి! నీయెడఁద దైన్యము దక్కుము నేను రాజ్యపుం
బరువును దింపుకొంట పితృబద్ధమహార్థము ప్రయ్యకున్కికిఁ
హరుసమురూప! నీవు బరువా? తొలినాఁడు వశిష్ఠశ్రీసదాం
బురుహాసమగ్ని వేదశిఖ ముట్టిననాఁడును బర్వ లేవుసూ

ఉ. నీ విట నున్న నాకును వసిచరణంబున విన్నఁగూర్చి యే
దో విలయంపుశంకయును దోడ మనోగతబాధ తప్పుఁ
నీ వరుదేర మార్గమున నీ పడుబాధకు బాధతప్పుఁ
ధీవిధి రెండుబాధలను దేనిని నఁ గ్రహియింపు మందువే?

గీ. అనిన మైథిలి మొగటిది యైన నగును
రెండవది బాధకాదు దూరీకృతాఘు!
నిన్ను వెన్నాడి చను నాకు నెవ్వగ యని
కలిగినంగద! బాధయుఁ గలుగు నీకు ౧౫

సీ. చిఱుగాలిసోరధూళి చెమ్మటజిగి నద్ది
యందమా మైపూఁత ననుసరించు
తైలసంస్కృతిరహితమ్ములు ముంగురు
లభ్యంజనానంతరాగ్ధిములగు
పచ్చికబయళులఁ బండియుండుట రత్న
కంబళాసీనతాకాంతి తెమ్మ
నటనీయుఁగాసిగ మానుట నారికే
ళాంబువుల్ ప్రాపిసయట్లు సొలుచు
ప్రభు! భవత్సన్నిధానసంభావనాని
రంతపులకితదేహకు రామ! నాకు
నాకలియు దప్పి తోఁచునా! యన్యబాధ
లింకఁ బ్రాణులకుఁ ధర నేమి కలవు?

క. వనుఁ గొనిపోకుండిన నీ
వనిస్థలమునుండి తిరిగివచ్చినవేళఁ
జనకసుతారము వెదకుచుఁ
జనెదవు కౌబేరమగు దిశావీథులలోఁ

మ. అని బాష్పప్రళయోద్రదృష్టి యయి సద్యఃపాణినిర్వాసనా
జనితాశంకము గాఁగ నున్న ధరణీజాతం గవుంగింటఁ బూ
నిన శ్రీరాముఁడు జానకీసయనకాంతిఁ సద్యఉద్భూతవ
లనమా పాణినితాంతశక్తిఁ దొణుకఁ గాంచెఁ ద్విధాభాస్రుఁడై

శా. ఓసీ! ఓసీ! లతాంగి! నాదు కొనప్రేలుద్వాహవేళఁ గృతా
భ్యాసస్పర్శగఁ బూనువేళకునె నాపాణంబు నీప్రాణముల్
సీసంబై రొకసోఁతగాఁ గరఁగెఁబో ఛేదింపఁ డంకంబు లే
దే సీతా! త్రిదివంబుకూడ వెలలేదే! నాకు నీ వున్నచో

శా. ఈకాంతారము లేలపోయెదనె తన్వీ! కష్టమట్లంగ ని
న్నాకుంబిందెను దండ్రివాట మృషయా నన్నట్టి భీ చేతనే
గా కెచ్చోటను ధర్మనిష్ఠుఁడను నే నావంత ధర్మచ్యుతిం
గైకోఁడాలను సీతతోఁ నడవిదాఁకంబోదు ధర్మార్థమై 46

---

1. ఉద్రిమ్ము - అడవిపిల్లి.

క. అస్వాధీనము లైన మ
హో! స్వాధీనుండు తండ్రి యుజ్జగమున వే
డో స్వాపతవ్యభిచరణధు
రాస్వచ్ఛుఁడు వ్యర్థచారి ప్రారంభించున్

గీ. తండ్రిమాట యారాధించు తనయునకును
నల త్రిలోకీగతంబు భయంబు లేమ
దానమానయజ్ఞ క్ష్మాలు దక్షిణలును
బితృసమారాధనకు బోల్కిఁబెట్టలేరు

గీ. వెలఁది! మాతాపితృపరాయణులకు స్వర్గ
లోకగోలోకములు బ్రహ్మలోకమైనఁ
గృచ్ఛ్రములు గావుసూవె తప్పెరులవెంటఁ
దల్లి తండ్రులవెంట సాధ్యము త్రిలోకి

శా. నీకష్టంబులకైన నొప్పుకొనెదఁ నీరంధ్రకాంతారవీ
థీ[1]కైడర్యవిశాలపత్రముల నిద్రింపంగ నిద్రింపనా
గా కిచ్ఛోటన నేను జన్న త్రుటిలోగాఁ బ్రాణనిష్క్రాసనో
గ్రీకారంబున నున్న నిన్ను విడువంగాఁ జాలనే మత్ప్రియా!

శా. నావెంటన్ జనకాత్మజాత కలదో, నారాచమార్గంబునన్
నావింటం దగు పూఁడువహ్నులును గాంతారవ్యధాక్లేశముల్
పూవుందాకులు నాకు, భూమితనయాపున్నాగపుష్పాభదై
ష్ణ్యావృత్తిం గను నేత్రకాంతి వెలుఁగుం గన్పించు నా తోవలో

వ. అని పలుకుచున్న ప్రాణసతికౌగిలింత మెల్ల సడలించుకొనిజానకీదేవి
ప్రస్థానానుకూల సర్వధనవిచయదానక్రియాప్రవర్తమాన యయ్యె

ఉ. అంతనుమున్న దీనుఁడయి యచ్చటఁ జేరిన లక్ష్మణుండు సీ
మంతిని సీతకూడ వననుండలి సొయెడురీతిఁ గాంచి యా
కాంతనితాంతదుఃఖపుభరంబున మార్పిడి యూనుకాదు నా
నింతయు నేరరాక యెద యెంతయు బర్వను తేలికై చనన్ 63

---

[1] కైడర్యము = చేకుచెట్టు.

ఉ. అన్నకు దోయిలించి ప్రభువా! ననుసైత మనుగ్రహింపు మీ
వెన్నున వత్తు మీ నిదుర వేళల మేల్కొను వేళలందునన్
గన్నుల వత్తు లుంచుకొని కాంచెద జూచెద సర్వసౌఖ్యముల్
నన్నును గొంచుఁజన్న రఘునందన! మీకును గాసియుండదున్

ఆ. పరమభక్తు లయినవారల యెడఁదలో
నమరులకును భద్రమైనయట్లు
నెడఁదతోడ దేహమెల్ల నాయది మీ య
ధీన మధికభద్రతానిధాన!

శా. అన్నా! పొత్తులలోనఁగూడఁ బసిపాపై యుండునపైనన్ను
నిన్నుంబాసి మఱొక్కచో నిదుర పోనేపోన టా నన్ను నీ
నిన్నుం బాయఁగఁజేయకే మసృణచాంద్రీవాహినీసత్కృపా
సన్నద్ధాంశుమనోజ్ఞ నేత్రియుగళా! సద్భక్తృభావోన్నతా!

మ. అనయంబున్ బెదతల్లిపోల్కికినికాదా జానకీదేవి వం
తునకున్ నిన్బడిరాఁగ నేమి పరితిపత్తుల్ చెప్పెదన్ నీకు నై
నను గొంబో నొకతల్లిగర్భమునన్నైసం బుట్టలేదోయి నూ
తనధర్మాచరణప్రవర్తక! సుమిత్రాపుత్రప్రాణాధికా!

క. మీముందు నడచుచున్నను
నేమూల ననర్థచయము లింతయు ముట్టం
గా మిమ్ము వెఱచు శిక్షా
సామగ్రిన్ సేవచేతుఁ జాపాంతమునన్

మ. పరితిషేధోక్తుల కున్మఖత్వమును సంపాదింపకే హేతుసం
గతియేదో యొకయిష్టకల్పనము ప్రేక్షా[1]చాతురీవశ్య మా
నతులౌ మాదృశభక్తకపాలనము చింతాదూర ముద్యోగసం
గతిగాఢాగతమౌ నిమేషకృతి మేఘశ్యామలాంగచ్ఛవీ!

శా. తల్లిం గోసలరాజపుత్రిక సుమిత్రాదేవి రక్షింపనుం
జెల్లున్ నా కన, వేయిమందిదగు గాసిం దీర్చి రక్షింప భా ౭౦

---

1 ప్రేక్షా=బుద్ధి

స్వర్ల్లోకాకృతు లామెలిద్దఱు సహసగ్గిసంభూతసం
పల్లోకాకృతు లామెలిద్దఱు, వసంబా కాదు సాకేతముఁ

ఉ. అమ్మలు బెగ్గిలఁ భరతుఁ డంతయధర్మపురాజ! నీకునా
నమ్మకమేమొ యున్నయది నాకును నాభరతుండు విపరీతి
పమ్మగఁ జేసెనేఁ దిరిగివచ్చిననాటికి నమ్మలేదునుం
దమ్ముఁడులేఁడు సాయకపథమ్ముల మృత్యువు తొండవించెదుఁ

క. పరిత్యక్తము బంధుత యం
పరిత్యక్తము స్నిగ్ధమైనభావమ్ము వనీ
గత్యనుమతి బలవ తర
మత్యుత్తమమైత్రిభావనాంభోరాశీ!

ఉ. అతఱి గాధిసూతిదయ యాపగయై ప్రవహించువేళ నే
మెత్తని యూహతోడివకు నిమి త్తముచేసితో యస్త్రదాన మా
మెత్తనియూహ కిప్పుడు నిమి త్తము సేయుము నాదురాక, లో
కోత్తరధర్మమార్గచరణోజ్జ్వలదీపరిపూతభావనా!

వ. అనిన శ్రీరామచంద్రుండు తమ్మునిఁ బేమగన్నులతోఁ గవుఁగి
లించుకొని

గీ. అమ్మతోఁజెప్పి నీభార్య ననుమతింపఁ
జేసి రావోయి సౌమిత్రి, సీతవోలె
నూర్మిళయు వత్తు నన్న నే నొప్పికోను
పురము పురమెల్లఁ గదలిపోవుదుమె కుట్టి!

వ. జనకమునిమహాయజ్ఞంబున వరుణద త్తంబులు రౌద్రదర్శనంబులు
ధనుస్సులును నభేద్యకవచంబులును నక్షయతూణీరంబునుహారాన్ను
పిడులుగలవియు సూర్యవిమలములు ఖడ్గములును రెండు
రెండు గొనిరమ్మ, నీకోస మిండె యుండెద నన, లక్ష్మణుం డిదిగో
వచ్చితి ననిపోయి యామె యంతఃపురంబునఁ దల్లిఁగానక కౌసల్య
యిండ్లకుఁ బోయిరని పరిచారికలు చెప్పవిని సంశయించి కౌసల్య
గృహంబులకు మెల్లన నేగి యచ్చటఁ దల్లులకు నమస్కరించి
నిల్చుండినఁ గౌసల్య యిట్లనియె

క. ఏమోయీ! నాయన మీ
రామునిబడి నీవు నటవిరాజ్యము పోవం
గా మము వీడఁ దలంచితె?
నీ మోమది క్రొత్తపోల్కి నెగడెడుఁ గుట్టా!

క. మ మ్మేమి చేసిపోదురు
తమ్ముఁడు నన్నయును నొక్కదారిమనస్సుల్
మిమ్ముక మాకడుపులఁ బడఁ
బమ్మిన బమ్మకు నెఱుంగఁబడవలె నెల్లక

చ. అనిన సుమిత్ర యిట్లనియె నక్కడ రాముని కాన కేగుటల్
తనవరయుగ్మమం దొకఁడు తా పొనరించిన కైక దానిలో
నన మఱి మూఁడు కోరినది నాకొడు కింకొకరుండు సీత మూఁ
డనునది, రాజనీతినిశితాదృతి యాయమకుఁ స్వభావమే

చ. ఇతఁడును రామభద్రుఁడును నెప్పుడు నిద్దఱుకారు, వారిలో
నితఁ డిటనున్న రాముఁడును నిచ్చటనున్నటులే, వరంబు ని
ర్గతఫల మెట్టులౌ నితఁడు రామునియంతటిచాపశీలి యా
సతి నినుఁబోలె నేవిషయచర్చయు మాలినదా? నిజంబుగఁ

క. కడుకొని యిద్దఱు మిద్దఱఁ
గడుపునఁ గనువఱకె వీరు కానకు బిడ్డల్
కొడుకా! చనిరావోయీ!
యుడుగు మనుట యెట్లు నీవు నుడుగుట యెట్లుల్

వ. కౌసల్యాదేవి శ్రీరామభద్రున కెన్ని మంగళాశీస్సులు చేసె నాని
నన్నింట నీవును సీతయు భాగస్వాము లన్నఁ గౌసల్య,

ఆ. సీతకూడఁ జనునె సీత బ్రహ్మజ్ఞాని
జనకరాజుపుత్రి సర్వమృదువు
నామెయెడలు నోర్చునా యింతకష్టమ్ము
చెట్ట యెంత నేను జేసినానో?

వ. అని మూర్ఛాగతయై సుమిత్ర శుశ్రూషింప మేల్కని యిట్లనియె

ఆ. సీత వచ్చు ననుచుఁ జెప్పలేదే నాకు
రాఘవుండుకూడ రాచనిసువె;
గూఢరాజకార్యగోపనంబులఁ దల్లు
లైన ధరణిపతుల కకట! వెలియె

క. అన లక్ష్మణుండు తల్లీ!
నినుఁ జూడఁగ వచ్చువఱకు నిజముగ రామ్మాజా
తను గాంచలేద యాయన
జనకజ యాపైని రామచంద్రుని నడిగెఁ

క. అటము న్నేమైనదొ నే
నటకుం జనినప్పు డామె యాసన్నమృతి
స్ఫుటమూర్తియగుట యాయమ
యటవీగతి కొప్పికొనుట యన్నయు జరిగెఁ

వ. అనినఁ గౌసల్యా శోకాలాపసమ్మిశ్రితవధూప్రశంసాముఖి యయినఁ
దటి వేచి లక్ష్మణుం డిద్దఱుతల్లుల చరణాభివందన మాచరించి
సెలవుఁ గైకొనిపోవువేళ సుమిత్రా

గీ. సుతునివంకను నొకచూపు జూచెఁ గొడుకు
తల్లిచూపును నెడఁద భద్రమ్మొపఱుప
నొక్కయనుమతి యొకదైన్య మొక పరిశంస
సున్నితంబుగఁ దోఁచె నాచూపునందు

వ. అంత సౌమిత్రి యూర్మిళాభవనంబుల కేగి

చ. తన యసృగధ్వముల్ పరిచితంబులు పావనముల్ వ్యపేతకా
మనములు సంచితేంద్రియసమాజములౌ నొక సాధువాహినీ
వినమిత్తమైన సంచలనవీచికలం జన నూర్మిళాగృహం
బునఁ దనభర్తృభావమును బొందియుఁ బొందకయుండె నచ్చటన్

ఉ. ఊర్మిళయున్నచోటు నొకయుగ్మలి చెప్పఁగ లక్ష్మణుండు నా
భర్మగృహంబుఁ జేరి యట భార్య నిమీలితనేత్రయై మృగీ
చర్మమునందు నున్కిఁగని చానయు వెంటనె కన్నువిచ్చి హా
ర్మిపవిత్రనేతి యయి యుత్సవభావము గోచరింపఁగా

ఉ. లేచి సమర్ఘ్యపాద్యవిమలీకృతవారి శిరోగ్రవీధికన్
రాచి సమీపధాత్రిని గరంబులు మోడ్చి గృహీతభక్తిచే
ఖాచరమాకృతిన్ నిలువఁగాఁ బతి యిట్లనె నోసి యోగినీ!
యాచితభారమైనయది యంతయు నైనది యెంతచెప్పితో

క. నాకమ్మ వరము కోరెను
శ్రీకాంతుఁడు వనములందుఁ జేరనె కోరెన్
భూకాంతాసుతయును దా
నై కాంతారము పోవనై యూసించెన్

శా. నేనుం బోప్రుమనుంటినే యడవికిన్ నీ విట్లు లా నన్నదే
చానా! యక్షరశేషలాకృతిఁ గనెన్ సౌమిత్రి కాంతారపీ
ఠీనై స్త్రీంశకతాస్వరూప మిఁక నాదేశింపు, నేనింక ల
క్ష్మీనారాయణసేవ యేపగిదిగాఁ జేయంగ నా నూర్మిళా!

గీ. చెలువ యూర్మిళ మఱల నాసీనయయ్యె
మఱిలఁ జొచ్చెను బూర్ణసమాధిలోనఁ
గూరుచున్నట్టి సౌమిత్రి కూరుచుండి
యున్నట్లుయండియే తన యొడలు మఱచె

మ. ఉరకన్ జ్ఞానపథంబులన్ దిరిగె నేనో నూత్ననిర్మాణవై
ఖరిఁ గాంతారమునంచు లక్ష్మణుఁడు రాకాజ్యోత్స్నలో నూరకే
తిరుగన్ వెంటనురా బలాతిబల లాదేశించు గాధేయస
త్కరుణామూర్తులు క్షుత్పిపాసలను నిద్రాదేవి శాసించుచున్

క. ఆ దేవత లిద్దఱు ని
ద్రాదేవిని గికురువెట్టి తదధీశ్వరుఁడౌ
నే దీ ప్రమూ రినో యవ
సాదించిరి తోడియస్త్రశక్తులబలిమిన్

ఆ. అంత నొడలు తెలిసె నాతని కూర్మిళ
కనులు తెఱచె నామె ననియె భ ర్త
మొదలు తెలిసెఁగాని తుది నెఱుంగ ననంగ
నోయి స్వామి యంచు నూర్మిళయును

ఉ. యోగిజనౌఘసంసదుదితోజ్జ్వలసత్ప్రథమావతార! నీ
యీ గురుసత్కృపాకలిత నేనొక చెప్పెదుదాసనా యనన్
సాగిన పిన్ననవ్వులపిసాళితనంబున లక్ష్మణుండు నే
నేగెద నంచు లేచె హరిణేక్షణ భర్తృసదంబు ముట్టుచున్

క. నీ విచ్చిన సత్కరుణా
శ్రీవైభవ మెప్పు నీదుచిత్తమునండే
నే వెలయుచుంను నిత్యము
భావస్థిర విప్రయోగపద్ధతిఁ గనునే?

ఉ. లేనయు భర్తయున్ గవుఁగిలించి రొకళ్ళ నొకళ్ళు బాహులన్
శ్రీమృదుదేహవల్లులు స్పృశించిరి నవ్వులు నవ్వి రచ్చముల్
కామన లేద యున్నదియుఁగానలెఁ జత్రిము కన్మయోగులౌ
నే మహితాత్మ లా ప్రభువు లీ గతి నంటియు నంట రన్నటుల్

వ. అంత

సీ. ఆయసవల్లిమాలానోన్యసంక్లిష్ట
ఘటనాపటిష్ఠమౌఁ గవచ మెప్ప
లేలిహానాననాలీఢజిహ్వామహా
ఘోరసబాణతూణీర మెప్ప
పార్శ్వబంధితమృత్యుబద్ధభ్రుకుటితీక్ష్ణ
చండోగ్రచంద్రహాసంబు మెఱయ
పీనోన్నతాంసాగ్రపీఠికాగాఢోప
రిష్వక్తకోదండరీతి యెసఁగ
చేత వేఱు యొకొక్కఁ కౌక్షేయకంబు
కవచకోదండ తూణీరకములు వెలయ
నొక్కఁగుట్టిము నెక్కిఁ యింకొక్కఁదాని
కళ్మెమును బూని తెచ్చెడుఁ గరణి వచ్చి

క. సౌమిత్రి యన్నవదినెల
ప్రేమామృతమధురదృష్టివీచీతోలా
సామోదమూ రి తత్పద
తామరసంబులకు ప్రొక్కి దయ వీక్షింపన్ ౧౦౫

గీ. రాముఁ డిట్లనె నా ధనరత్నములును
సంపదయు బ్రాహ్మణుల దానసంచయంబు
సేయ బహ్వాశ్రీతుల కీయఁ జి త్తమందుఁ
దలఁచుచుంటిని వనికి వెలలకమున్న్న

క. మన నే స్తమ్మ్న సుయజ్ఞుఁడు
మునిలో కేశ్వరు వశిష్ఠపుత్రుం డార్యం
మను బ్రాహ్మణో త్తముఁడు వేఁ
జని యాతనిఁ దోడి తెమ్మ్న సద్భక్తి మెయిన్

ఉ. అనిన లక్ష్మ్ణుండు చని యగ్నిహోత్రాగ్ర
హాంబునందుఁ గని సుయజ్ఞ మ్రొక్కి
యో యిసఖుఁడ! యన్నయును బిల్చుచున్నాఁడు
నెట్టు లున్న విన్ను నట్టు లరుగ

క. విన్నా వా! లేదో తన
యన్నను నీ యనుఁగునే స్త మరిగెదరు వనీ
సన్నద్ధు లగుచు నిను ర
మ్మన్నా రప్పగించి యఖిలము చనఁగా

వ. అనిన నజ్ఞాతవృత్తాంతు నాశ్చర్యశబలితవదను ననుగమితు సుయజ్ఞ
మధ్యమార్గంబున నెఱింగించుకొంచు వచ్చిన

గీ. అతని మొగమున నూత్నశోకాంబుపూర్ణ
మైత్రిభాండమ్మ్న పగిలెడు మాదిగాఁగ
నున్న రాముఁడు మందహాసోర్మికలను
బరువు వారించి భాండమ్మ్న భద్రపఱిచె

క. నీతోఁ జదివితి మజేయును
నీతో నాడితిని నీకు నాకును దేహా
తీత మ్మైక్యము నావియు
నీతవి సంపదలు నిన్నఁ జెందుట వలయున్

వ. అని నిరుద్ధబాష్పక్లిశ్యమానకాతివదనునందు సుయజ్ఞునందు ౧౧౩

సీ. హారాంగదములు కేయూరము లూర్మికల్
మెల్లన మిత్రుని మేనఁ బెట్టి
సీతయొడ్డాణంబు చేతి వేళ్ళులమధ్య
దూర్చి యియ్యది నీము తొయ్యలికని
పరిభోగసాక్షి యీ పర్యంక మిద్ది యీ
స్నానకేళి మిద్ది యీ స్తరణపీఠ
మివి బహురత్నసంభనములు నీ సర
మ్మని చూపి యీతని కప్పగించి

రాముఁ డిట్లనియె సుయజ్ఞుఁడా! మదీయ
మైన శత్రుంజయమ్ము మహాగజమ్ము
మఱి సహస్రగజంబులు మామకీన
ములకు నీ వధికారి వీ పూటనుండి

గీ. అనఁ బెగుల్చుక యేదో మాటాడఁబోవ
సఖున కెడ మీయకుండ లక్ష్మణునిఁగాంచి
నీ వగస్త్యుని గొశికు నెమ్మఁ దెమ్మ
తనపురంబున బ్రాహ్మణోత్తములు వారు

చ. అనిన మొయిళ్ళపైఁ జనినయట్లుగ లక్ష్మణుఁ డేగి తెచ్చె వా
రిని రఘురామమూర్తి యురరీకృతభక్తిని వారి కిచ్చినఁ
మణులును గోసహస్రపుసమాజము బంగరు వెండి యంతయుఁ
జనుచును బ్రాహ్మణుల్ కడువిషణ్ణులు దీవన లెన్నో యిచ్చినఁ

వ. శ్రీరామచంద్రుఁ డంతఁ గౌసల్యాదేవి కాశీర్వక్త్ర తితిరీయాచా
ర్యునకుఁ దనయరదంబును గుఱ్ఱంబులును గౌశేయాంబరంబులును
చిత్రరథాఖ్యుఁడైన తనసూతునకు వృద్ధునకు రత్నాంబరమ్ములును
గఠకాలాపులయిన దండమాణవకులకు వేయియావులును నామంద
లోనిపెయ్యలును గాక వారు నిత్యస్వాధ్యాయశీలురని యనలసులని
మహాపురుషసమ్మతు లని వేయిగరిసెలధాన్యంబును రెండువందల
గి తలనుగూడ నిచ్చి దక్షిణగా వేయియావులు మఱియు నిచ్చి
కౌసల్యాదేవి నాశ్రయించియున్న మేఖలులయినవటువులకుఁగౌసల్య

యిష్టమువచ్చినట్లు బ్రాహ్మణుల కిమ్మన్న సౌమిత్రి యేగి పెదతల్లి
చేత నిప్పించువేళ నామె యిట్లనియె

గీ. వాని పట్టాభిషేకవేళానితాంత
దానసంతోషచలితహా సంబు బమలు
వాని కాంతారగమనవేళానితాంత
దానగత దుఃఖచలితహా స్తంబు నాది.

వ. అంత శ్రీరామచంద్రుండు

సీ. తనవంకఁగాంచి యెత్తిన కన్నుదోయి వం
చుచుఁ దప్పుచేసిన చొప్పుగాఁగ
కన్నీరుతుడుచుకోఁగా సిగ్గు పొందుచు
నమితదోషముచేసినట్లుగాఁగ
వెలికివచ్చెడు నేడ్పు బిగ్గఁబట్టుచు సమా
జమున నాగరకుల చాడ్పుగాఁగ
నిలువఁజాలక యట్లె నేలఁ గూలంబడు
చఖిలసంధులు వ్రస్సినట్లుగాఁగ

నెంతో బలవంతపెట్టి గ్రహింపఁజేసి
నట్టికాన్కలు గొని సేవకాళి యేడ్వ
రాఘవుఁడు వారితోడ ధైర్యంపుమాట
లాడి యిట్లనె శాసించునట్లుగాఁగ

శా. ఈ నా గేహము నేను వచ్చినటి కిట్లే యుండఁగా నాన యే
రేనిఁ దా రిట నేపనిం జరుపరా దిచ్చోటనుఁ లక్ష్మణ
స్థానంబందున నంచు నంతఁ గని కోశాధ్యక్షుఁ డెప్పించుచుఁ
నానాదివ్యపురాసు లిచ్చె ధరణీనాకాలయశ్రేణికిఁ

క. ముసలులకుఁ బాలురకుఁ
గొసరికొసరి విఱుఁగఁదొక్కికొనున ట్టిచ్చెఁ
వెసవెస నా ధనరాసులు
మసలినచోఁ జాల వెన్నిమాసములైన (1)౨౨

వ. ఆ సమయంబున

ఆ. త్రిజటుఁ డన్నయట్టి ద్విజుఁ డొక్కఁడుం డాకు
పచ్చనేనివాఁడు బడుగుముసలి
తన కరానఁ గట్టి త్రవ్వుకోలయుఁబూని
యుఱక నెపుడు తిరుగుచుండువాఁడు

ఆ. ఉంఛవృత్తివాఁడు నొక్కఁడు తనభార్య
కడకువచ్చి పిల్లగాండ్రిఁజూపి
పదుచు లేమిచేత వంగిపోయినయది
భర్తతోడ నిట్లు పలికె వనిత

క. నామాటను విని కట్టి న
దేమూలనొ పాఱవేసి యేగు మయోధ్యా
రాముఁడు నలువురు చెప్పెద
రామలకం బట దరిద్రిహస్తాగ్రిమునఁ

క. అనఁ జినుఁగులదుప్పటి య
ల్లనఁ దనువున నిట్లు నట్లు లాగికొనుచు వా
రిని వీరి నడిగి కోసల
మున యోధ్యయు రాఘవుగృహమును బ్రాపించెఁ

క. భృగువో యంగిరసుండో
మొగమునఁ గడ్యాలను దాఁటిపోవఁగ నెవ్వం
డెగచఁడును బ్రతీహారియు
చిగురుకవాటమునఁ జూచెఁ జింతితరాముఁ

క. కని నీవేనా రాముఁడ
వనదను బహుపుత్రికుండ నయ్యా! యుంఛం
బునఁ బిలల బ్రుతారదు
ననుఁదోలెను నాదుభార్య ననుఁ నీ కడకుఁ

క. ననుఁ గాంచు మనఁగ రామున
కును నవ్వె యెల్లధనము గోవ్రులు దానం
బును బొందె మున్న యొక మిగి
లిన దావులమంద, మందలించెద వినుమా! ౧౩౦

క. తోలుకచన నీ వొకఁడవు
జాలెదవేఁ దోలికొంచుఁ జను మన్న ద్విజుం
డాల నిటు నట్లు పోవుచుఁ
దూలించెదు వానివెంటఁ దూలుచుఁ బడుచున్

సీ. చినిగిన దోవతి సిగ్గెడలింపఁగాఁ
దొకొంచుఁ జెంగులు దోపికొంచు
తలకుఁజుట్టిన చీలికలువాలికలగుడ్డ
జాఱఁగాఁ జంకలో సర్దుకొంచు
త్రవ్వుఁగోలయుఁ గట్టి ధరణి జాఱిపడంగ
నవి వంగి తీసికో నాగికొంచు
మెడక్రిందఁబోసిన వెడఁగుచెమ్మట డొంగి
విడినకుచ్చెలతోడఁ దుడిచికొంచు

గీ. హాళికులఁదియు నెల్ల పాణాలతోడ
వెలుచుకొంచును జనిచని వెక్కసపడి
యుస్సురని రోఁజుచును సరయువునయొడ్డు
చేరి యటఁ జాఱిపోవఁగాఁ జేతికట్టి

గీ. విడివడిన మంద యొకదారి వెడలకుండఁ
దోఁకలెత్తుచుఁ బరువులెత్తునవి కొన్ని
యాలవెనుకలు మూఁజూచునవియుఁగొన్ని
కుమ్మికొనుచు నొండొండు నేగునవి కొన్ని

గీ. అంతఁ గట్టిలేక యదలింపనుఁ లేక
గొడ్డుతోలికెఁడందుఁ గుతిలపడుచు
తొడుకు కాళ్ళకిందఁబడి నల్గిపోయెడు
ముసలిఁజూచి రామమూర్తి కరుణ

వ. పశువులఁ దదాశ్రమంబునకుఁ దోలించి యిట్లనియె

గీ. కోపమా యిట్లుచేసె నీ కుట్టరాచ
వాఁడటంచుఁ బరాచిక మాడినాడ
నంతియే కిమియింపుమయ్యా ! త్వదీయ
తేజము దురాసదంబును దెలియుకొఱకు

క. ఒకవేయియాల నీవొక
కొకిబికికట్టిగొని తోలికొంటివిగానీ
నికరముగ మందపాలకు
లొకయేబదినుంది బ్రాహ్మణోత్తమ వింటే!

గీ. వయస మనుములుఁ దాతలు పడుచువాండ్రి
ములలులును నవ్వులాటలు మసల వెట్లు
గోపపడకుము నీషేది కోరె దింక
నేది యడిగిన నిజముగా నిత్తు నన్న

క. తనవెనుకనె వచ్చిన యం
గనతోఁ దిరిజటుండు రాముఁ గాంచి సహాస్రిం
బును గోవులు చాలును నా
కని దీవన లొక్క వేయిగాఁ గురిపించెన్

మధ్యాక్కర.
అంత నతర్పితుం డొక్కఁ డక్కడ నగుపింపఁబోడు
చింతాదరిద్రుండు ధనము చేరలఁజేర్చి దోసిళ్ళ
నంతులుగా నిల్లుచేర్చి బడలనివాఁడును లేఁడు
కాంతారగమనవేళాప్రికామరాఘవదానబుద్ధి

వ. అంత నొకవేళకు శ్రీజానకి రాముని తోఁ నిట్లనియె

క. తనపాలిపుడమి కిసుర్రై
వనమేగెదు రాచబిడ్డ బహుహాస్యరస
మ్మున కింతఁగ వశుఁడే నా
తనికంటెను మంచివాఁడు ధరణీఁ గలుగునే?

ఆ. అపుడు భూమిజాత యన్నదమ్ముల యిద్ద
రియు ధనుస్సులకును బ్రేమఁ బసుపు
పూసి కుంకుమమున బొట్టిడి పూవులు
మాలలుగను గ్రుచ్చి వేర్లవేసె

శా. సాధుప్రీజిత యా సలక్ష్మణధరాజాతుండు శ్రీరాముఁడుఁ
సాధారణ్యము తోఁచు వేసములతో సాకేతహేలాపురీ ౧౨౬

వీధీమార్గమునందుఁ దండ్రిఁగని యూవేదించి పోవంగఁ దా
నైధర్మాచరణప్రవర్తకుఁడు మందాకూతి నేతేరఁగన్

మ. కుసుమాలంకృత రామలక్ష్మణ ధనుఃకోటీనిరాఘాట రూ
పసమున్మేషత సాధువేషములు తోఁపన్ బారభావంబులం
దెసఁగెన్ మానికులంబుపై నరుగునో యేమో మరుండంచుఁ దో
డెసలారన్ రతియున్ వసంతుఁడని యూహింపంగఁ బ్రేమాబ్ధులై

శా. నానాపూర్వజనుర్మహత్వములు పండన్ నేటికౌ రాజసం
స్థానాంతఃపురవీథికాంతరమహాసౌధాంతరాంతస్థలు
ద్రాణీమూర్తి ధరాత్మజాతయును నేత్రద్వంద్వసంప్రీతిగాఁ
గానంగాఁబడెఁ బూర్వసుస్థసుకృతాకారంబు మేలొక్కటుల్

ఆ. గొడుగులేక కాలినడక వచ్చెడువాని
పడతితోడ నడచి వచ్చువాని
చిన్నితమ్ముచేత సేవింపఁబడువాని
నూరుచూచె మేడ లొడ్డువిఱుగ

శా. ఓసీ! నీ వెపుడేని వింటివటవే యుర్విన్ మఱేతండ్రియే
నీ సర్వోజ్జ్వలసద్గుణాంబుధి సుతున్ సీరంధ్రకాంతారసం
వాసార్థంబని పంపఁగా మఱియు నో వామా! సుతుండన్న నో
సీ! సాధ్వీ! సుతుఁడా? త్రివిష్టపఫలాశిప్రాజ్యరూపంబుకా!

క. అకూరుఁడు సుశ్రుతి సా
త్యకిరోహిణుఁడు దమియు శమియును శీలియు నీ
వక్రత్వ మెట్లు పట్టెనొ
చక్రిభ్రమణంబు సర్వసంసారంబున్

ఉ. దక్షుఁడు రామచంద్రుఁడు దయాదారగఁ దా నొకరుండె యీ ప్రజా
వృక్షపుమూలమయ్యె జనులెల్లరు బోదయుఁ బంగ సాధుసం
ఘక్షణమొప్పి కొమ్మలును నూలొకనం దెమ్మలు పూలుపిండెలీ
వృక్షపుఁబాటు చెప్పవలెనే యిక మూలమె తప్పిపోవఁగా నిఁకం

క. మనతోఁటలు దొడ్డను రా
ణినిఁ గేకయపుత్రి నేలనీ! వని మనముం
జనుదము రాముని తోడ మన
మన జానకికంటె సౌకుమార్యములకలమా?

సీ. దూలాలకునుబట్టి వ్రేలాడు గబ్బిలం
బులును గంధర్వాంగనలునుగాఁగ
పండికొక్కులు తివ్వి పాడుచేసినయట్టి
గాదెలు సౌధసంఘములుగాఁగ
పెద్దపక్షులు రాత్రివేళల నేడ్చెడు
నేడ్పులు గానసాహిత్యములుగ
తూఁగాడు సింహశార్దూలాది మృగములు
నాలొకాను నాత్మబంధువులుగాఁగ

గీ. పాడువడిపోవు సాకేతపట్టణంబు
స్వర్గముగఁ దానె యనుభవించంగనిమ్మ
కైకయీదేవి, మనమెల్లఁ గదలిపోవు
దము మహాత్ముఁడు రఘూత్తంసువెంట

గీ. అని యనేకవిధంబుల నాడుచున్న
జనుల మాటలు వినిపించికొనియుఁగొనక
మెల్ల నేగుచు భూమీశు మేడలకును
జేరె శ్రీరాఘవుఁడు నవిక్లిష్టబుద్ధి

చ. మసలు సుమంత్రునింగని సుమంత్రుఁడు రాముఁజూచినంత వే
కసపడి బాష్పముల్ కనులఁగ్రమ్మగ వెక్కెడుసంత వచ్చి చీ
రసెఱగుఁదాపి వెన్దికుగ, రాముఁడు తాత! భవాదృశుండు నీ
రసపడునా? యుగంబులు ధరాచరితంబు నెఱింగినట్టిఁడై

చ. అనిన సుమంత్రుఁడోయి శిశువా! నినుఁదెమ్మని పంప రాజు చే
కొని యభిషేకవార్తకనుగొంటిని నీవని కేగుదోసమం
దున నొక యింత నాకుఁ గలదుఁ ననుఁబంపఁగ నేల? యేల నే
నను జనుదెంచినాఁడనని నొవ్వున నాడిన రామచంద్రుఁడుఁ బిఱి

ఈ. నవ్వి సుమంత్రుచేయిఁగొని నాకును దీనను గానిపింపదే
నొవ్వు సదావసంతసుమనోహరమైన వనంబుఁజేరఁగా
నెవ్వఁడు నేల నొవ్వుపడ? నే నరుదెంచితినంచు తేని వా
క్రువ్వము వెంటనే నెలపుగొందును తండ్రిపదాబ్జసన్నిధిఁ

చ. వెడలి సుమంత్రుఁడుఁ వగపు వీడి ధరాపతిఁజేరి క్రమొక్కి రా
ముఁడు తనవెంట లక్ష్మణుఁడు భూసుతరాఁ జనుదెంచె స్వామి! నీ
యడుగులు క్రమొక్కనచ్చె నన నా పచియించిన వాడిమిం దడం
బడి ధరణీశుఁడంత బరిపాలితదుఃఖము మోము నెత్తుచుఁ

శా. వాగర్థాఖిలచాతురీపదన! రావచ్చుఁ సరే లక్ష్మణుం
డాగోదూర ధరాత్మజాతయును నేలా వచ్చె? రానిమ్ము రా
నీ! గాలంబున నేల గ్రుచ్చెదపు గుండెఁ, రాము రమ్మన్ము, కా
దాఁగంబోలును సర్వ మంతిపురి రమ్మన్మా! సుతుంగాంచఁగఁ

క. ఒక కౌసల్యకె వాఁడు కొ
డుకా! మదంగనలకును గొడుకె యందఱికుఁ
సుకృతంబుగదా యిందఱు
సకియలకుఁ గొడుకు రామచంద్రుఁడు కంటే

క. ధరణీనాథుల భార్యల
సరి మున్నా రేఁబదుండ్రి చానల రాముం
డరిగెడు వనములకును మీ
దరిసెన మిప్పింప ధరణిధవుడుం బిలుచుఁ

క. అని మంత్రి తోడితెచ్చిన
గనుగొలుకులు నప్పటిళ్ళుగా వచ్చిరి వా
రును మంత్రింగని యిప్పుడు
చనుదెమ్మని చెప్పినమనియె జనపతి రాముఁ

వ. అంత సుమంత్రు వెన్నున వచ్చిన రామచంద్రుని గాంచి లిప్తలో

మ. నవచామీకరరత్నభూషణవిహీనంబైన రూపంబు పా
ర్థివచిహ్నంబులుమాళియుఁ మొగమున్ పింబొల్చిసామాన్యమా
నవునింబోలిన రాముఁరూపు కనినంతఁ తేనికిఁ గైకకొ
న్నవరంబందలి సర్వమర్థము సమంతాత్పర్తి భాసించినఁ ౧౬౩

ఆ. రాజు మూర్ఛకొంటె రాముఁడు లక్ష్మణుం
డవనిపతినిఁ జేరి యాదుకొంచు
సేదదేర్చి పాదసేవ చేసెను వేళఁ
గనులఁదెఱచి చేఁడు కాంచి రాము

పంచచామరము.

సబాష్పనేత్రుఁడై కరాన సంస్పృశించుచుఁ సుతుఁ
సబాంధవంబుగా వనంబు సంచరింపనెంచితే?
సుబాహుతాటకాసమీకశూర! శైవచండచా
పబుధ్న పాటనోగ్రపాణి! బంధుజీవలోచనా!

మ. అనినఁ రాముఁడు లేచి నిల్చి పితృపాదాంభోజముల్ తాఁకి న
చ్చిన యచ్చోటి ధరాధినాథునిమహాసీమంతినీమండలిం
గని కైమో డ్పొసరించు మీదు సెలవుంగైకొంచుఁ గాంతార మే
గను వాంఛింతు ననుగ్రహింపుఁడిదె యాజ్ఞాసాధు లాశీస్సులఁ

శా. నాతో నన్ననుబోని లక్ష్మణు స్నుషఁ నావెంటఁబంపింపఁగాఁ
జేతంబందుఁ గృపానుకూలమననశ్రీఁ గాంచ నర్హించెదఁ
తాతా! నావెనువెంట వీరయుఁగఁ గాంతారప్రతీచీనమా
గ్గాతివ్యాధియు నాకుఁదోఁచదు ధనూరాజైన సౌమిత్రితోఁ

వ. అనిన సీతాలక్ష్మణులు రామునందలి కృతజ్ఞతతో రాజునకు రాణు
లకు నమస్కరించిన దశరథుండు రామలక్ష్మణులంగాంచి యిట్లనియె

శా. బహుమాసీంద్రముఖంబులఁ నిను మహాపాపాటవీజ్వాలసం
దహనుండంచును వింటి నన్ను యువతీతాత్పర్యమోహాంధు ని
గ్రహముంజేసి సమస్తధాత్రియు నిజైకైకొండు కోదండస
న్నహనంబందున కోసలం బఖిలమైనన్ మిమ్మ్నటం చోర్చునే?

గీ. క్షితిపతినిఁగూడ దుష్టు శాసింపవచ్చు
నిజము పితనైనఁ గుటిలు దండింపవచ్చు
మున్ను సుకృతి యిప్పుడు మాఱిపోయి యఘము
సేయువానినినైన శాసింపవచ్చు ౧౭౦

శా. ఇంకఁ మీరొ! మహాధనుఃప్రబలసాహిత్యాంబురాసుల్ నిరా
తంకుల్ కౌశికదానయోగ్యులు ననుఁ దండించి యీ ధాత్రి శ
ర్మాంకంబొప్పఁగ నేలుకోఁదగును శౌర్యాంకంబు దీపింప నే
వంకఁ వంకర పుట్టకుండనగు సర్వజ్ఞామహామండలిఁ

వ. అనిన శ్రీరామచంద్రుండు శివ! శివా యని చెవులుమూసికొని,

క. ఓయయ్య ! యేమిపాపము
మీాయెడఁగల దైనఁగాని మేమా మిమ్మిఁక
మాయుఁరె ! శౌసింతుము ! క
ట్టా! యయ్యకుఁ గొడుకు లెంత యైరో వేఁ)మఁ

క. చనక యదోషస్థానం
బున దోషము చూచి యనుఁగుపుత్రుల మనముల్
గొనకయ పల్కెదవును మా
వినయంబు పరీక్ష సేయు విధమా! తండీ)

క. ఈవలసిన వరములు నీ
వీ వాయెను చాలకాల మేగిన దడిగెఁ
నీ వీకతప్ప దీయక
యే వెడఁగో తా నసత్య మీాఁదును తండ్రీ!

క. జనకుఁడు శౌసింపందగుఁ
దనయుల శౌసింపకుండఁ దనయులె చేయం
జనుఁ దండి) మాటఁగాదను
పణిష్టచేతనుఁ డసత్యభాజి యెవండో ?

ఉ. కాదని యొక్క మార్ఖ్యమునఁ గైవిలుబూని నినుంజయింపఁగా
నూఁదిన నిన్నుఁ గెల్వనగునో సురరాజుకుఁ దోడుపోయి వ్యా
పాదితఘోరదానవకబంధనిబంధితదీప్త శౌర్యరే
ఖాదళితారిలోకవిముఖస్ఖలితానతసర్వధై ర్యునిఁ

క. ఏతండ్రి నాకుదైవమొ
బ్రాఁతిగ నాతండ్రిమాటఁ బాలించెదఁ దా
నే తండి)మాట సేతునొ
యీతండి)యె వలటంచు నాడిన నైనఁ ౧౭౩

గీ. అనిన రాజు మూర్ఛనందిన రాణులు
నొక్కపెట్టు సౌధ మొడిగిలఁగ
నాప్రరన్న రాముఁ డవనీపతిని జేరి
సేదదేర్చి తొడను శిరముజేర్చి

వ. తండ్రీ! నీవు ధాత్రిఁ బాలించిన దఱువది వేలయేండ్లు నం దఱువదవ
పాలు వేయి, దానఁ బదవపాలు వంద, వందలో నేఁబనపాలు పసి
నాలుగేండ్లు

చ. ఇది యొకపెద్దకాల మని యేటికి దుఃఖపడంగఁ గానలోఁ
బడియును నాలుగేండ్లు చనివచ్చెదఁ గన్నును మూసి తెర్చునం
య్యెడనున వచ్చి మిమ్మృదుపదార్చన నిత్యుఁడ నౌదు నేను వ
చ్చుదనుకఁ జిన్నతమ్ముఁడును ఱోనిని జక్కనచూచుచుండెడిఁ

శా. పంపంగావలె ధర్మకార్యకృతికై వారింప రాదట్లు వా
రింపఁ వారికి వీరికిఁ దొసఁగు నిర్ణీతంబు ధర్మంబు వా
రింపంజూచిననైనఁ దాన జరుగుఁ బృథ్వీశ! యద్దాన వా
రింపంజూడకయుంట మానవులకుఁ శ్రేయంబుకాదా మఱిఁ

మ. అనినఁ భూపతి దుఃఖభారవివశుండై గద్గదస్వాంతమై
నిను వారింపఁగరాదు పొమ్ము పనికిఁ నీభార్యతోఁ దమ్ములో
నిను నానాఖలదైవతమ్ములు దిశానీరంధ్రతేజఃప్రభా
కణసమ్మర్దముగాగ సర్వపథరక్షాశీలు రౌచుండఁగాఁ

క. ఏతండ్రి నీకు దైవమొ
యేతండ్రి నినుఁ వనాళి కేగు మనియెనో
యే తండ్రి చెప్ప నాగవో
యా తండ్రియె మఱల వలదటంచును జెప్పఁ

వ. అని రాజు మఱల మూర్ఛాగతుండైన

గీ. ఆత్మజాతుని రాము మర్యాదవలన
నర్థసప్రశేతీకృతలైనకోస
లాత్మజాతలు తత్రత్యులైన రాణు
లొక్కపెట్టున రోదించి రొడ్డువిఱుగ

గుఱ

గీ. అవుర! యోాయయ్య రామయ్య! అపుడు నీవు
మాకడుపులందుఁ బుట్టని శోకమయ్యె
మాకడుపులందుఁ బుట్టిన శోకమయ్యె
నిపుడు మటియేమి బిడ్డవోయీ! కుమార!

ఆ. రాజు మూర్ఛపొందె రాణులు మూర్ఛిల్లి
రంత మూర్ఛ పొందె నా సుమంత్రుఁ
డంతిపుర మందెల్ల హాహాక్రుతంబయ్యెఁ
గైక యొకతె హాయికరణి నిల్చె

చ. కడకును నందఱుం దెలివిఁగాంచి సుమంత్రుఁడు పెద్దయూరుపులో
నిడివిగఁ బుచ్చి దంతములు నెట్టన పీడనచేసి కోపపుం
బడలున నూగిపోవుచును బద్ధశితభ్రుకుటిక గళస్వనం
బడరఁగ కైకయిం గని నిరంతరవిశ్లథహాసుఁ డిట్లనెఁ

గీ. నీవు రాజునుగాని వసీనితాంత
వీధులకుఁ బంప నిన్ను శపింప మింత
లజ్జను బతిఘ్ని వగుదు కులఘ్ని వగుదు
వంతె యిదియేమిచేసితి వబ్బురముగ

గీ. ఇందుఁ జచ్చెడువారు లే రెవరుగాని
యిందు సుఖపడువారు లే రెవరుగాని
అవుర! సుకుమారశిల్పినీ! యంబునిధిగ
భీరు నక్షోభ్యఁ బతినెంత వెట్టినావు?

క. నీకొడుకే కానీ భా
త్రీకాంతుఁడు, రామువెంటఁ దెరలుదు మేమున్
నీకును గొడుకునకును గై
కా! కట్టంబెట్టికొమ్ము హస్తా సకలమ్ముల్

క. ధరణి నిను బ్రింగ నోరుం
దెఱువదు బ్రహ్మర్షి వాక్యదీపితశిక్షా
సరణియు ని న్నంటదు నీ
పరమాఘుం బెంత గట్టిపడినదో కైకా!

ఉ. తెచ్చిన వేఁపమొక్కకును దేనియసోయము చేదుమానునా?
యెచ్చటఁబుట్టె నా గుణమె? యెవ్వఁడెఱుంగడు నీదుతల్లి నా
మచ్చరి మూఁడుమూరులను మాకయి పుట్టితి రాఘువాన్వయా
భ్యుచ్చయహేతు కేఁకువవు మూర్తిమదాపదమోఘువైఖరీ!

వ. నీతండ్రి కెవ్వఁడో వరదుండు సర్వభూతరుతజ్ఞానంబు చెప్పె నతం
డొక్కనాఁడు శయ్యాగతుండై నోకపక్షికూఁత విని నవ్వినమీతల్లి
యదియేమియో చెప్పుమని కూర్చుండె; చెప్పినఁ దండ్రికాపద;
చెప్పనిచోఁ జూచుచుంటిమిగదా! నీతీరు; అట్టిది. దాన నీతండ్రి
యామెం బరిత్యజించి కుబేరునివలె సంచరించుచుండె;

క. ఆతల్లి బిడ్డ నంగన!
మాతంబడి పుట్టునంద్రు మహి, భూపతి యే
రీతిఁ దలంచునో చేయుము
భూతల మిది నీదుఁగరుణపొంకొఁ జరించుఁ

ఉ. ఎయ్యదియైన మానవుల కెంతయు నోర్చుట తేలికాఁజుమీ
ప్రియ్యడుగట్టి మానవుల పజ్జఁ జరించుటకంకొఁ బంపకే
యయ్యడవుల్ రఘూత్తముని, నాతనిమాఱుగ రాజుపోవు నా
దయ్యములుఁ నినుంగని కృతజ్ఞులుగా మనుచుందు రెంతయుఁ

గీ. అని సుమంత్రుఁడు సాక్షేపసానుకంప
ముగను బతిమాలఁ గైకేయి మోమునందు
లేదు కదలిక కోపమ్ములేదు వగపు
లేదు వదనవై వర్ణ్యమ్ములేదు సుంత

ఉ. పమ్మిన కోపభారమునఁ బార్థివుఁ డిట్లనె దానినేలుకో
నిమ్మ సమస్తధాత్రియును నెవ్వరులేని దయోధ్య భూప్రజల్
సొమ్ములు వాహనంబులును సొత్తులు కోశము మంత్రు లెల్లయ
శ్వమ్ములు నేనుల్ఁ వనముపట్టుఁడు రామునివెంటఁబోవఁగా

చ. అడవి యయోధ్యయా మఱియు నచ్చటి సంపద లుల్లసిల్లఁగా
గడుకొని రామచంద్రుఁడు సుఖంబులు సర్వమునుండఁగల్గెఁ
విడు విడు క్రూరదానవిని వేడుకొనఁ దయగల్గునే శిలం
బిడిచినఁ బాలుకాఁపునె కృపీటముజాఱునె యోసుమంత్రుఁడా!

మ. చని సాకేతపురంబు సర్వము మదాజ్ఞాబద్ధమై రాముచే
నిను నేబాడుగఁబెట్టెదన్ బురుగుగానీ నిల్వరా దిందు నే
ధనముల్ ధాన్యములెల్ల రాముబడి కాంతారంబుపోవుంజుమీ !

చ. అనినను రామచంద్రుఁడు కృతాంజలియై వర మిట్లు లిత్తురా?
యనయముగాఁగ నిట్లొసఁగ నయ్యనియున్ వరమౌనె! యిట్లుచే
సిన మృషకల్లుగాని వరసిద్ధి జనింపదు తండ్రి! నామృషా
పనయన సర్వయత్నమును వ్యర్థముసేయక నిన్ను వేఁడెదన్

శా. నాకున్ రాజ్యముపైని గోర్కి యిసుమైనన్ లేదు సౌమిత్రియున్
బోకీ జానకియున్ బురాస్రయులై మోమోపఁబుంబెట్టి రం
తేకానీ సకలంబు వీడెదను నే నీ మైథిలంగూడఁ దం
డ్రీ! కాదన్నను నాము, సేవ్య మొకఁడే నిక్కంబు ధర్మంబగున్

శా. ఈధర్మంబునుజేయ సాయపడెఁ దా నెంతో కృపారాశి యీ
సాధుఁ నాపినతల్లిఁ బట్టికొని యీ సాధింపు లీ కోసముల్
బాధల్ వేల్ బెదరింపులున్ నిజము నాప్రాణంబు దుఃఖించెడున్
సాధారణ్యము ధాత్రి యిద్దియు విశేషంబౌనో యీ నాకున్ఁ

క. అని కైకపాదములకున్
బ్రణామ మొనరించి తల్లి! బాధపడకు పు
త్రునికతమున నగుబాధలు
జనని సహింపకయ యేరు సైరింతు రనన్

గీ. ఇంతవఱకును భూపతి యెంతవఱకు
వరము కోరినదో మాటపలుకులేక
యూహాయును లేక శిలవోలె నున్నయట్టి
కైక రానుఁడు కాలాఁకు దాఁక దెలిసి

క. కా లూనిన పులుఁలు మో
గాలంగా రామునెత్తి కౌగిటఁగొని భూ
పాలుం గని యసమంజసుఁ
డోలె వనికి సగరుఁ డల్లె తోలుము రామున్ ౨౦౭

ను. పరివసింపంజను వేళ నేన్గులును గుఱ్ఱంబుల్ ధసంబుల్ పరిజల్
నవలాలుఁ వెనువెంటఁబోవుదురో యన్న రాజు ఛీయంచుఁ గ
న్గొవలఁ నిప్పులుగ్రక్కెఁ సంతట సుమంత్రుండుఁ విచిత్రంబు రా
ఘవుఁడుఁ ద్రొక్కుఁట యామెపులఁ-లొదవఁ గాగింటికింబట్టుటల్

గీ. ఇంతవఱకు మాటాడని దిపుడు మాట
లాడుటయు నందు నిటు మాటాడుటయును
జూచి దిగ్భ్రాంతిఁ గని యర్థసూక్ష్మతావి
వేచనాపరితారితుఁడు "నూ" వెట్టి నిలచె

వ. అంత సిద్ధార్థుఁ డనువాఁడు వృద్ధుఁడు మహామాత్యుఁడు రాజున
కిష్టుఁడు కైకయితో నిట్లనియె

క. అసమంజసుఁ డసమంజసు
డు సగరుఁడుఁ వెడలనడచుఁడుఁ దోసఁగేమీ?
పొసఁగిన వెలఁగల ము తెము
నిసుఁగగు రాముండు చన వనిఁ దోసఁ గదియుఁ

క. రామున కసమంజసునకు
నేమీ! దీటా! యతండు నెల్ల యయోధ్యా
గ్రామిణుల శిశువుల సర
యూమధ్యమునందు ముంచుచుండ నదయుఁడై

అ. పుడమి గోలవెట్టుఁ దొడఁగిన రాజును
వెడల నడచె వాసిఁ బుడమినుండి
పుడమి గోలవెట్టుఁ దొడఁగునో నేఁడును
వెడలనడవ రాముఁ బుడమినుండి

ఉ. కందును లేని జాబిలియుఁగా రఘురాముఁడు నాతఁడుఁ వనిం
జెందుట యేమికారణముచేత! వచింపు, వచించి పంపు నీ
యందునఁ బైనిగల్గు శుభమయ్యది చెప్పుము సర్వభూప్రజా
క్రందన మపరిష్ఠయునుగాక లభించెడి దేమి యాపయిఁ

మ. అన సిద్ధార్థుఁడు, రాజు కైకఁగని నీ వంగీకరింపంగఁబో
వును నీమోమునఁ జెప్పుచున్నయది యో పుణ్యాధ్వదూరస్థజీ

వని! నే రామునితోడఁబోయెదఁ ధరఁ బాలించుకో నీవు నీ
తనయుండుఁ సితతారకావిమలచంద్రుంబైన కాలంబునుఁ

ప. అనిన శ్రీరామచంద్రుఁ డిట్లనియె

క. నిస్సంగునితోడ మరు
ద్భిస్సునితో మృదుపథానవిభవునితోఁ జే
తస్సంతోషమొ రాఁగను
స్వస్థాన్యాఖ్యము లేద వనిఁ బ్రిచారమునందుఁ

గీ. పగువుపోయినంతఁ బలుపుకై యేడ్చిన
పగిది నడవివెంటఁబడి చనుచును
గొడుగులేదు నాకుఁ బడవాలులేఁడని
వగచు బుద్ధిలేనివాఁడు వాఁడు

క. నా కేమియు నక్కటిలే
దాకలములు మేయువాని కన్నియు నేలా?
చేకోను నారచీరలు
నా కిప్పింపుము ద్విషజ్జనప్రియయాగ్నీ !

గీ. వెనుక మందర జాగ్రత్తపెట్టినట్టి
నారచీరలు కేకయధారుణీంద్రి
దుహిత శ్రీరామచంద్రుచేతులకు నిచ్చి
ప్రీతమతివోలె నివ్వి ధరింపు మనియె

క. చీచీ యను తత్రత్యులు
వాచాస్వన మొక్కసారి బాహిరులె రా
కాచాంద్రికక్కణహా
సాచరణము రాము వదనమందున దోఁచెఁ

వ. అంత శ్రీరామలక్ష్మణులు తమ జిల్లునల్వ లూడఁదీసి యా ముదక
గుడ్డలు ధరించిన

గీ. చను కిరాతి పన్ని చన్నట్టి వలఁగాంచి
లేటివోలె బెదరి బోటి సీత
నారచీరఁగాంచి నాథునికోదండ
మానుకొనియె మేను మ్రానుకొనఁగ

చ. అది గని రాజుకన్నులు జలార్ణవమయ్యెను గైక రామునిఁ
వదనమునంకుఁ దీవ్రమగు వైఖరిఁగాంచెను రాముఁడంతటఁ
బెదరుట కాద యీవలువఁ బెట్టుఁ జుఁమంగమి యంచుఁ దానుగాఁ
గదియుచుఁ బట్ట చీరపయిఁ గట్టెను సీతకు నారచీరలఁ

ఉ. సీతను రామచంద్రుఁడును జీర ధరింపఁగఁజేయుచుండఁగాఁ
జేతము సొమ్మసిల్లి నృపుచేడియలందఱుఁ జేతులెత్తి వ
న్యాతిథి! కోడలా! రఘువరాన్వయదీపపుఁదైలవర్తికా!
నూతనభాగ్యవీ! యనుచు నూల్కొన రోదన మాచరింపఁగా

శా. అందొక్కరుక రామచంద్రుఁగని యయ్యా! చిన్ని రామయ్య! మా
యందుఁ నీకును గౌరవంబుగలదే నస్మద్వచఃపాలనం
బందుఁ బూన్పుము బుద్ధి నీచనెడి సత్కార్యధ్వంబు భంగంబులే
దెందుఁ జానకి కానలోఁ దిరుగలే దింతైన నోబాలకా!

శా. నిన్నుంజూడఁగ నోచుకో మదియుఁగానీ! యోయి నీమాఱుగాఁ
గన్నుందమ్ముల నిచ్చఁజూత్రుము స్నుషఁగాంతారముఁగొంచుఁబో
కున్న న్నిన్నును రాజువే నదియులే దొక్కొండు మాకోర్కి తీ
ర్ప న్నాలొకంటయులేద కోడలిని నిల్పుంజూడుమీ యిచ్చటఁ

ఉ. కన్నులకర్వుతీర నినుఁగాంచుఁజెగాని యొకప్పుడైన మా
చిన్నికుమార! యంచు నినుఁజేరఁగబిల్చుఁజె లేద యెప్పుడుఁ
మున్నిపు డీ ప్రయోజనము పుట్టెను నిన్గని మాటలాడెమం
బున్నెముకల్గె దానిఫలముంబతెఁ గోడలి నిండె యుంచుమా!

సీ. ఈతల్లి మెచ్చువైన చేతులుగని వసీ
కిసలయంబులు కాంతి నెసఁగినట్లె
యీ బిడ్డ కన్నుల యెసకమ్ముగని సకో
విమలపద్మమ్ములు విచ్చినట్లె
యీబాల పలుకు రాయఁడిసొంపుగని శుకీ
పరభృతుల్ మధువెల్లఁ బాడినట్లె
యీనాతి తళుకారు మేనుగాంచి నభో
నీతసౌదామినుల్ నిక్కినట్లె

యే వనంబున గౌరవం బెక్కి నీవు
పోవుచుంటివో యా వనంబునకు సిగ్గు
చేటు సీతను గొనియేగఁ జెల్లునోటు
సీతఁగొనిపోకుమోయి యో చిన్నికుట్టి!

వ. అంత వశిష్ఠుండు సీతకుఁ గట్టుచున్న రామునిచేతిలోని చీర లాగి
కొని యిట్లనియె.

క. ధరియించు నారచీరల
నరుంధతి, ధరాత్మజాత కవి కట్టఁగరా
వరయఁ జెఱిసగముగా నీ
దరిద్రితాస్థితి పతివ్రితాలోకములక

వ. అప్పు డరుంధతి యిట్లనియె

ఆ. తూఁక మయిదుమళ్ళ తొమ్మిదిమూరల
నారచీరఁ గట్టినావె సీత
కామె మోయలేద యందు మునియపోవ్వఁ
గాళ్ళ కడ్డముపడి కదలలేదు

ఆ. అనుచుఁ బొంగివచ్చునట్టి దుఃఖము మిగిఁగి
కోప మడరఁ బుడమికూఁతు నడవి
కంపువారలను శపింపఁగా దొరకొని
మఱిల మనసు నెల్ల మార్చికొంచు

గీ. తిరిగి రాముఁడు వచ్చెడువఱకు నేను
మీ గడపఁ ద్రొక్క నని చెప్పి యేగెనంత
నఖిలబుషిలోకమూరనుఁ్యఁడగు వశిష్ఠ
దేవుఁ డిట్లనెఁ గైకేయి తెన్నుఁగాంచి

క. సౌమిత్రికంటె భక్తుఁడు
రామునకుఁ భరతుఁ డతఁడు రాజ్యముఁగొనునే?
మే మెవ్వరమును లేనిది
యీ మహీమెల్లయును నీవ యేలఁదలచితే? ౨౩౬

చ. భరతునిఁగంటి వీ వతని పాలన పెంపక మెల్ల నీ కడ్డ
జరుగుట కిష్ట మింతయును జాలక కేకయరాజు తానుగా
జరిపెను, గంగిగో వతఁడు శాంతుఁడు దాంతుఁడు నగ్రజుం డసో
దరుఁ డని తోఁచిరాజనఁడు ధారణి నీవయి యేలు టొప్పెడున్

శా. బ్రహ్మర్షి త్వముకోరి గాధిజుఁడు సంభాళించుకోలేక తా
జిహ్మత్వంబున బిట్టుకోపమున రాఁజెఱ మత్తునశ్రేణి న
బ్రహ్మణ్యంబుగఁ జంపె నప్పుడును గోపంబేదితిఱ నేఁడు నీ
జిహ్మప్రక్రియఁజూచి కోపమును నా చిత్తంబునం దేఁచునో?

క. అని బిగియఁబట్టికొని మో
మున సర్వారి జగదేకమూర్ధన్యుఁడు పో
యినఁ దోలఁగి రాజు కైకయిఁ
గని యిట్లనె వెల్ల మొగము గంటుపడంగఱ

శా. శ్రీసన్న్యాసిని! శ్రీవశిష్ఠముని మాటే పట్టులేదాయెఁ బో
నీ! సీమంతిని సీత నీవరమునఱ నిల్వంగ నేలా! దయా
శ్రీసామాన్యము కోరెదఱ స్నుషవనీసీమఱ బ్రవేశింప నా
యాసంబౌ నది యొక్కఁడుఱ వదలవే యాయస్తసూర్యాన్వయా!

చ. జనకుఁడు శ్రీవశిష్ఠులును జాన! నిజం బొక యెత్తు నాకు, నా
జనకుఁడువచ్చి నా తనయ జానకిఁ జూపుమటన్న నేమిచే
యకువలె నేను సీత కుసుమాభశరీరయు ముక్కుపచ్చలా
రనిచియు సీత నాయెడల రామునికంటెను భక్తురాలుసూ!

ఉ. ఈ సుకుమారి వల్కలము నిట్లనెకాంచి విమోహితాత్మ యా
యాసముపొందె నీయెడఁ గృపార్థిని జానకి తేపు వృద్ధ స
న్న్యాసినివోలెనై తిరుగు నా వనసీమను రత్నభూషణా
భ్యాసమృదూత్తమీయ జనకాత్మజ యేగునుగాక కానకుఱ

క. నీ కిచ్చిన వరమంచున
నా కోడలు లేద యీమె నారలు కట్టుఱ
నా కిష్టమ్ముగు లే దది
కాక జనకదుహిత నార కట్టును వలదుఱ

క. ఏ యపకృతి చేసినదే
యో యాసురి! నీకుఁ గోడ లుగ్రవనతరు
చ్ఛాయలకుం బఁపించెదు
నీయడిగిన వరమునందు నెగడెనె స్నుషయుఁ

ఉ. నీమొగముం గనుంగొనిన నిక్కము పాపముకల్లు నంచు నిం
దామతి రాజనఁ ధరణినాథునిఁగైకొని రామచంద్రుఁ డో
స్వామి! వృథాక్రుధాసరణి పల్కెదు కైకయి జానకిఁ వనీ
భూమికిఁ బోకతప్ప దని పుచ్చెనొ జానకి తాన కోరెనో!

చ. ఒగిఁ బినతల్లి యగ్గిసుతు నొక్కని కానకుఁ బంపు మన్న దే
నుగఁ జనుచుంటి నీనిజము నూల్కొనఁజేయగఁ బోకతప్పదుఁ
మిగిలిన వీర లిద్దఱును మేమయి వత్తు మటన్న మూఁడురే
ట్లగు నెడబాటుదుఃఖమునయందునఁ దొల్లటిపాలె యామెకుఁ

శా. నీకుఁ మికిలి యిష్టమైనకొడుకే నీ కోడలింగొంచుఁబోఁ
గైకేయీకృతమంచుఁ జెప్ప నగునే కానిమ్ము నేఁబోయెదఁ
నా కాంతారనివాస మెంతపఱు కన్నాళుల్ కృపారాశివై
యా కౌసల్యను నాదుతల్లిఁ గనవయ్యా! సూర్యవంశోత్తమా!

శా. నాపై నాసలనెల్లఁ బెట్టికొని యిన్నాళుల్ మనెన్ దల్లి నే
నో పోవంగను నయ్యెఁ గానకు వియోగోగ్రానలజ్వాల మా
లాపీతాకృతిఁ గాకయుండ బహువేళారక్షఁ గావింపవే
యా పై నే నరుదెంచి నీకరుణ ప్రాణాంతంబు పాలించెదఁ

క. అట్టుఁ గైకేయికిఁ దగిలిన
దిట్టురాజున కైనఁ దగిలె నిద్దఱును శిలా
స్పుటమూర్తులు కాఁగా నం
తట రాముఁడు వారికిం బ్రదక్షిణ మొప్పఁ

ఉ. పోవుము నున్న భూమిపతి మూర్ఛ నెఱింగి సుమంత్రుఁగాంచి తా
నా వసమంచుఁ గాల్నడకయై చనఁజేసి నీ యయోధ్యలోఁ
బోవుకొ తానుగా నడచి భూపతి కాఁగలవాఁడు తాను వీ
డావలిదాఁకనేఁ రథమునంచునఁ గైకొని దించిరాఁగదే ౨౫౦

చ. కొని పనినాలుగేండ్లవఱకుఁ సరిపోయెడి పట్టుచీరలుఁ
మణులును భూషణంబులును మైథిలీకోసముపెట్టి పంపుమా
యనిన సుమంత్రుఁడన్నియుఁ దనంతనతెచ్చి వినీతుఁడౌచు రా
జునకునుదెల్పె రాము వనిఁజొచ్చెడు వేళకు నెల్ల రేడ్వఁగాఁ

శా. కౌసల్యాసతి ముద్దుకోడలి వెసఁ గౌగింటికింబట్టి బా
హాసమ్మార్గన మాచరించి మృదుమూర్ధాఘ్రాణముంజేసి త
ల్లీ! సీతా! నను నీవునుఁ వదలిపోవే! నేను నేకాకినై
నాసీతా! మఱి మీరునచ్చువటికైనఁ బ్రాణముల్ నిల్తునే?

ఉ. లోకమునందుఁ గామినులు లోలుపబుద్ధులు పెన్మిటిఁ వృథా
వ్యాకులపెట్టుచుందురును నవ్వియుఁ గావలె నివ్వి కానలేఁ
నా కనుచుఁ సగౌరవమనంబున భర్తను గాంచలేర! యీ
పోకిళులంకుఁబోకువె యభూపతియూ పతియం దశీలవై

ఉ. భర్త కుబేరుఁడైన వెలభామినికైవడి గౌరవించుచుఁ
భర్త దరిద్రుఁడైనఁ బరభామినికైవడి నీసడించుచుఁ
భూర్తలు భర్తృసౌఖ్యమును ద్రోతురు సుళ్ళగు పెద్దగంగలో
భూర్తవ్రుకాకు రాఘవునితోడిది ఛాయగ సంచరింపవే!

క. నాబిడ్డ సుగుణఖని ధ
ర్మబద్ధజటావిటాలుఁ డంతియకానీ
శ్రీబంధురసాకేత
మ్మాబంధుజ్యేష్ఠుఁ డైన శౌర్యము కలఁడే

సీ. వనిలోన నేరితెచ్చిన కందమూలముల్
చికుమంటలపైనఁ జిముడనీక
దారి నేగెడువేళ ధరణీంద్రుకథలతోఁ
బువ్వానమనసును నొవ్వనీక
చెట్టునీడల బడలెనంది నిల్చిన వీఁచి
పయ్యెదఁ జెమ్మట పట్టనీక
యేదో కావలె నని యెడదను నెఱిపి యె
ప్పుడు వసిదూరముల్ పోవనీక

కాచుకొనవమ్మ భర్తను గాంత! నీవు
తరుణి వని కాక యాతని తల్లి వంచు
సూహ పెంచితివేని నాయుక్తు లెల్ల
నాచరించుట కెల్ల సమర్థ నగుము

ఆ. తల్లి కడుపు చూచుఁ దరుణి వీఁపును జూచు
పురుషుఁడైన నింటి కరుగుదేరఁ
దరుణివోలెఁగాక తల్లిపోలిక నీవు
చాన! యెల్ల వేళ సాఁకుకొనుము

చ. తనకు సుఖంబు లేద యరుదారఁగ సౌఖ్యము లేద భర్తకే
వనితయు గట్టువాయయిన వచ్చెడి దేమిఫలంబు శ్యామలా
ననయయి భూగతాఫలము నల్లిరినోళ్ళఁ బడుక వధూనికా!
సనుఁ గయికోవె దైవత మనం బతి కానను సంచరింపుమా!

వ. అనిన సీత యిట్లనియె

గీ. నీ కొడుకు సాలభూజంబు నేను లతను
నీ కొడుకు హోన్నువీణియ నేను తీఁగ
నీ కొడుకు వార్షకాభ్రంబు నేను మెఱుపు
నీ కొడుకు సూర్యదేవుండు నేను వెలుఁగు

క. అతఁడు కులాలుఁడు మెత్తని
మృతిమృత్తును నే నతండు చివురాకు సమా
హితనైగమిగ్యమును నే
నతండు దైవంబు భక్తురాలను నేనుఁ

చ. పతియు జలంబు నేనును బ్రవాహము రాఘవుఁ డాకసంబు నే
నతమృదుగీతి నిందుఁడగు నాయన నేను హవిస్సు వేదముల్
సుతుఁడు స్వరంబు నేను రఘుశూరుఁడు తా రసమూర్తి స్థాయి నే
నతనికి నాకునైన యవినాస్థితి గుస్థితి పొంద దెప్పుడుఁ

గీ. ఈ శరీరమ్మ్ము లురలి మే మెప్పుడైన
నొక్క ద్రవ్యమ్ముగా నగుటున్న దేమొ
యీ మహాస్థితి నర్థించి యంబ! నీవు
పంపవే సాదుదీవనపాట పాడి

క. ఆ వేళయందుఁ గాస
ల్యా వైదేహి సమార్ద్రిలలితకపోల
వ్యానల్గదాబ్బష్పపుఖీ
ప్రావృట్సంగమము పొల్చెఁ భావన మగుచుఁ

ఉ. కోడలిఁ గాఁగిటంబొదివి కోసలకన్యక యూమెకంఠముఁ
వీడక దుఃఖమొంద రఘువీరుఁడు తల్లినిగాంచి "యమ్మ నీ
వోడకువే ధరాపతి వియోగశుచాపరిదీనుఁ జూచుఁగో
గాడిన గుండెతో ధరణికాంతుఁడు విశ్లథచిత్తుఁ డౌనొకో

శా. అమ్మా! తండ్రిని వేయికన్నులను నీవై చూడఁదున్నఁ నితాం
తమ్మునఁ గైకయి సేవఁగైకొనని యీ ధాత్రీశుఁ డేమానొ ధ
ర్మ మ్మేలా కయికోవు భర్తకును బుత్రప్రేమయే యెక్కువా!
యమ్మా! పుత్త్రునికంటెఁ గోడ లధికంబా! చిత్ర మీ దుఃఖముల్

ఆ. నీవు స్నుషను వదలలేవు నీ స్నుష నిన్ను
వదలుగాని పతిని వదల లేదు
పతియు మిమ్మునదలు వనమును వదలఁడు
నిద్ద ఱొకరి కొక్క రెవ్వ రిందు?

క. అనినట్టి కొడుకుమాటల
కును గోసలరాజకన్య కోడలి విడి సి
ల్చిన రాముఁడు మాతృస్రిద
ఋణంబుచేసి జనకునకుఁ జేసె వినతుఁడై

మ. నులివెచ్చార్చులు పుచ్చుచుఁ నిలుచు మునూ్న రేబవుండ్రైన తో
తలభృద్భార్యలకెల్లఁ గేలొగ్గిచి యో తల్లుల్ మదజ్ఞాతముల్
కలుగఁ వచ్చును నేను చేసినవి నిక్కంబైన దోషమ్ము లా
వలనఁ నన్ను క్షమించి దీవనలఁ బాసంబోలునం చాడినఁ

ఉ. అందఱు గొల్లునున్నను ధరాధిపుడుఁ సుతుఁగాంచి రాఘవా!
యిందుల కేగుదెంచెద వ దెప్పుడొ యప్పుడు తండ్రిఁ గాంచలే
విందన నా వియోగదహనేంధను నా రఘురామమూ ర్తి నా
యందున నింతనిర్ధయుఁడ వయ్యెద వేల నటంచు మ్రొక్కుఁచుఁ

వ. రాముఁడు తల్లులందఱకుఁ బ్రదక్షిణించి సుమిత్రాదేవి హస్తంబు
నెత్తి తన చెక్కిలి నాన్చుకొని

ఉ. అమ్మా! నే నింకెవ్వరి
నమ్మను సాగరగభీర నమ్మెద నిను మా
యమ్మయు ఋణమైనను నీ
సమ్మతి మెడఁబాయకున్క చను భద్రతకై

మ. అని కైకేయిపద్మము లందుకొని నీ వాశీస్సు లీకున్నఁబో
న నట్టన్నక బిసతల్లి మూర్ఛగని లిప్తందేరి పోవోయి నీ
ననముల్ నాకొడు కిందు రాజగును నీ బాహాధనుఃక్రూరమా
గణముల్ చేయు నుపద్రవంబున మహాకాంతారముల్ ఘోసిలుక

గీ. నిరభిమానను నిర్లజ్జ నిర్భయాత్మఁ
జేసితివి నన్ను సర్వసన్యాసినిఁ వ
నిఁ జనుమురా! సవతితల్లి నిఁ ననుఁ శ
పించి సవతితల్లిగనె చూపించినాపు

ఉ. నా యాశీస్సు లవేటికి
నోయీ! రఘురామ నీకు నున్నవి చాలుఁ
నా యాశీస్సులు భరతుని
కై యివి నినుఁబోలె నాతఁ డగుటకు రామా!

వ. అనిన నందఱుఁ జీచీ యనిరి, రాముండు తల్లి చినరిదాఁక రక్షించు
టకు సంతసించె నంతఁ బాదాభివందన మాచరించిన కొడుకుఁ
గాంచి సుమిత్రి యిట్లనియె

మధ్యాక్కఱ.

ఎఱుఁగుము రాము దశరథుఁడే యని యే నని సీత
నెఱుఁగుము వన మయోధ్య యని యెఱిఁగి పోయెదవేని పోమ్మా
కఱదలేటికి నీలమేఘకాంతాపఘనుఁ డైన రాము
మఱువకు సౌదామనీసమశరీర మఱువకు సీత ౨౨౨

సీ. తలపైఁ జిరత్న రత్న సమూహకాంతిచ్ఛ
టాహేమమయ కిరీటమ్ముతోడ
రత్నకంకణసమారాధితహస్తాగ్ర
చలితలీలాసరోజమ్ముతోడ
నూత్నకింకిణి కుంకుణుక్వాణ మేఖలా
కలనాత్త జఘనభాగమ్ముతోడ
శంఖసుందరగళస్థల లంబమాన ము
క్తామణీహారసంతతులతోడ

నిఱుదెస రామలక్ష్మణు లిద ఱొలసి
తుండములువోని ధనువ్రులతోడ నొప్ప
రకి మెయి సుమంత్రానీతరథముమీఁద
జానకీదేవి గజలక్ష్మిసరణిఁ బొలిచె

సీ. త్రయ్యభ్వమున స్వరితానుదాత్తములచే
దీపించెడు నుదాత్తదీధితివలె
సత్వరజోగుణసంసేవితంబైన
లీనతమోగుణలేఖువోలె

నీశాన్య మాగ్నేయ నిఱుదెస బలిసిన
ప్రాచీదిశాకాంతిభరమువోలె
వాదిన్ద్రరాహుదంష్ట్రాగ్రశేషాహిఫ
ణాగ్నిభూషిత వసుంధరయుఁబోలె

హ్యాసిత నారద తుంబురు బుసివిపంచి
కాసమాభిసేవిత సామగానవిద్య
వోలె శ్రీ జానకీదేవి వొలిచె నంత
ప్రభుతమెయి సుమంత్రానీతరథమునీఁద

సీ. సింహమహోక్ష సంసేవ్యమానోభయ
పార్శ్వహిమాలయప్రభుకుమారి
యానంద సత్సనాథానూన సుస్థితి
ప్రథమానచిత్కళా ప్రథమరేఖ

మత్స్యకేతన మధుమాస సేవాస్వీకృ
తిత్రౌఢకళ రతీదేవిమూరి
వీరరౌద్రరససావిష్కార మోదాఢ్య
చరమభాగస్థ యుత్సాహకళిక
బుద్ధ్యహంకార యుగళాత్త మధ్యభాగ
నిహిత మనఇంద్రియంబుస నెగడు తెలివి
రాణమెయి సుమంత్రానీతరథముమీాద
జానకీదేవి సర్వభూషణయుఁ బోలిచె

సీ. కామధేను విషాణక్రమఫాలస్థలీ
మధ్యస్థ మందమా మచ్చ విరిసి
శివజటాకుటి బాలశీతాంశు కొమ్మల
నడిమి సుధారేఖ విడిలఁబాటి
అవసతాంతోర్ధ్వమ్మలగు సూర్యరశ్మ్మల
నడిమి చల్లనితోర్పివ బెడఁగుచూపి
మహితమారములు కర్ణజానములలోని
యోగముదారేఖ సాగుదేఱి

రామలక్ష్మణ సహిత ధరాతనూజ
మూర్తిగా వచ్చినట్లులు పొలుపుగాంచె
రాణమెయి సుమంత్రానీతరథముమీాద
పృథులము సుసుంత్రచోదిత రథముమీాద

వ. కదలిపోవు రథమ్మ వెంటఁబడి తత్రత్యులయిన జను లిట్లనిరి

గీ. రథము మేఘాలపై సుమంత్రా! సుమంత్ర!
తోలుకొని పోకుమోయి పంతాలుపట్టి
పదియు నాల్గేండ్లలో సుంతభాగమైన
నింత నెమ్మదిగాఁ దోలితేనిఁగాదు

సీ. అంతిపురమ్మ్లలో నప్పుడులే దిప్పు
డైనఁ జూతుము కన్నులార సీత
రాజౌట నపుడు చేరఁగరాద యిపుడైన
రామచంద్రుని దగ్గరగ నిలుతుము

ఒగి లక్ష్మణుండు మా యూహాపకారమ్ము
చనుఁ బట్టుకుము పరిష్వంగ మతని
రాజు కాకున్నట్టి రామునకుం జూపు
దుము మాదు నిజమైన విమలభ క్తి
గథము మేఘూలపై సుమంత్రా ! సుమంత్ర !
తోలుకొని పోకుమోయి పంతాలుగాగ
బండిచక్రాల కిందను బడి యసువులు
నడలు పున్నెమునే మాకుఁ బట్టనీవొ?

ఉ. రాముఁడు పోవుచుండె నని రాజును రాణులు లేచి ద్వారపుం
భూమికివచ్చినఁ ధరణిపుండును బుత్త్రినిఁగాంచి తీవని
స్తామతి! తండ్రిమాటకు నసమ్మతి సమ్మతిచూపువాఁడ! యే
లా మృమువయ్యె నీ మనసు లాగునుబో! కఠినంపుత్రోవలఁ

గీ. నన్ను వడలిపోకు నా తండ్రి యని చాచి
బాహుయుగము కూలఁబడియె రాజు
వల దటన్న మూఁడువందల యేఁబది
మంది రాణులయును మనుసు లురల

వ. అంతఁ గౌసల్య

ఉ. ద్వారముదాఁటిపోయిన రథంబును బవ్వనఁబోయి చేరి చ
క్రారము లాచిపట్టుకొని యంబుదదేహ! మ తీవ పోయినఁ
దీగనిబెట్ల నాయెడదఁ దెచ్చిన నెంజలితీర్చువా రహో!
యేఁచె? పుత్త్రికా యనుచు నేర్చిన గుఁడియఁ గుప్పకూలినఁ

గీ. ఏడువందల సైనికు లీఁటు లెత్తి
నిలిచినట్లుల రాణుల నిగుడు హస్త
ముకుళములుపోల్చి యచ్చటిభూమి యెల్ల
బొలిచె వేదనావధి యుద్ధభూమి వోలె

గీ. రామునకు గుండె కరుగదు రాజుఁ గాంచి
రాణులంగాంచి కరుగదు రాముగుండె
తల్లిఁగౌసల్యఁ గనియైనఁ దల్లడిలఁడు
తోలు మరదం బటంచును దొందరించు

ఉ. పోయినఁ జచ్చిపోయెదము పోవఁగనీము రథం బట్టుంచు నా
పోయెడు పౌరులం దొలచిపోవగ రాదు రథంబు రాముఁడున్
దూయఁగ గుంపునఁ రథముతోలుమటంచు వచించు మంత్రియున్
జేయియురాక తోలుటకుఁ జిత్రముఁబోలికఁ బగ్గ మూనుచున్

ఆ. ఉగ్రఝుంఝుచేత నొరగి వెన్కకుముందు
తరలరాని జంటతాళ్లవోలె
వల దటన్న ప్రజల పద మన్న రాముని
వలన నొప్పె మంత్రిబాహాయుగము

వ. అంత రాముండు రథం బవతరించి తల్లిని సేదదేర్చి తండ్రిదగ్గరకుఁ
గొనిపోయి యిరువురకు నమస్కరించి యిట్లనియె.

క. యతియును మృతుఁడును లోకపు
గతివారలు కారు వారికై చింతాసం
గతి యేలఁ గన్నవారికి
యతి నయముకదా సజీవుఁడై యుండుటచే

క. సంసారులు మీరలు ని
స్సంసారుఁడ నేను నేమి సంబంధము ప్ర
ధ్వంసము పొందిన భోగరి
రంసామతితోడ మీకు రామునితోడన్

క. మీ రెవ్వరు నే నెవ రే
వ్వానికి నెవ్వరు విమూఢభావనకాకన్
స్వారాజ్యవిమర్తుఁడో నను
నీ రాజ్యము లోభపెట్టునే యిఁక జనుఁడా!

చ. అని రథ మెక్కినన్ మొగములందున శోకము లొత్తిగిల్లఁ బు
త్రుని దెలివేదునేత్రములతోఁ గనుచున్ నిలుచుండి రెల్లవా
రును రథముఁ సుమంత్రుఁడు నిరూపితధర్ముఁడు తోలుకొంచుఁబో
యెను బురవీథి ధూళి గగనేందిరకున్ దెలిగందపుఁదేగా వి౯౭

చ. తమ కనుచూపుమేర యరదంబును దా కొడుదాఁకఁ జూచి నే
త్రములకుఁ జూపునందని పథం బరదంబునుబట్టి నంతలోఁ
గ్రమమున నందఱుఁ దెలిసి తొ న్మొసతి 'హా! యతి! హా! సుపుత్ర!హా
విమలయశోనిధీ!' యనుచు వెక్కి స్మృతిఁ మఱిచెఁ శుచామణిఁ

ఉ. అందఱు రాజు నాడుకొని యండలివేదికఁ జేర్చి రంత రా
జుం దెలివొంది శోకమునఁ జుట్టునుగల్గిన వారిఁజూచి న
న్నిందుల కేలఁజేర్చితిరి యే నటు వీఁడని ధూళిలోపలఁ
ద్రుందుము రాముఁపోయిన పురంబున నే బ్రికుకఁ నిజంబుగఁ

క. అటువంటి కొడుకు సోఁగా
నిటు రాయివిధాన బ్రదుకు నేనే మనిసిఁ
గటగట! యీ ప్రాణము లెం
తటి తీపో! సిగ్గులేని నాకుం గనుఁడీ!

చ. అనిన సుమిత్రి యీ యశుభ మాడఁగ నేటికి బిడ్డ రాముఁడుఁ
వనమున కేగినఁ దిరిగివచ్చును జేపు భయంబులేదు నా
మనుజవిభుండు నీ వనినమాట నిజంబునుగాదు వాఁడు సో
యిన వనసీమనుండి యతు లెవ్వరు రారు పునఃప్రయాత్రులై

క. వాఁ డెందుకువచ్చును నే
చూఁడించితి వానిగుండె శూలం బగ్గిఁ
వాఁడిమి యిడి నేఁ దండ్రిని
వాఁడు కొడుకు తండ్రిఁ గాంచవచ్చును మఱిలఁ

వ. అంత మఱల మూర్ఛాగతుఁడైన రాజును గౌసల్య కైకేయులు
చెఱియొకవైపు పట్టుకొనఁ గైకేయీస్పర్శచే ఝుంఝూస్పృష్ట
పార్శ్వమైన కోడెత్రాఁచు మలఁగి కసిగాటుకొనినట్లు రాజు చేయి
విదలించి

శా. నన్నుఁ ముట్టకువే నిశాచరవధూ! నా మేను నీ స్పర్శచే
మున్నే రాక్షసమైన దింక నయినఁ ముట్టంగరాఁబోకు మ
గ్గి న్నీ వైచనునో భవత్కరసదాకీర్ణంబు పాపచ్ఛటా
సాన్నిధ్యంబున రాక్షసత్వము హృదచ్ఛ్రోతసుల్ పట్టునో 3౦౪

ఆ. నాకు నీవులేవు నీకు నేనును లేను
నన్ను వదలిపోవె నిన్ను నాగ!
యంచు మాటల మాగ్భనంకు నంతకు రాము
రథము భూళికూడ రాదు కనంగ

ఊ. లూనదృశాంబువుల్ నగరులోనికి రాణులు కొంచుం జన్న భూ
జానిని రథ్యలం జనెడు జానకినాయకు బండితో నయో
ధ్యానగరంపు భూప్రజలు దవ్వుగంబోవుచు దీనవాక్య సం
ధానముగాంగ రొప్పుచుం జనక బయవెట్టెను వాగ్లై చనక

సీ. అధరపర్యంతమ్ము నరుంగుండెంచిన తియ్య
తేనెగిండి కరంబులోన జాఱె
పరమపదంబు సోపానంబు పైమెట్టు
వఱకు నచ్చిన కాయం బాముకఱచె
షడ్రసోపేత భోజనముకై కూర్చున్న
యప్పుడు దుర్వాగ్ యయగుడెంచె
పట్టాభిషేకార్ధ భద్రగజారోహ
వేళ నేనుంగునకుం బిచ్చియెత్తె

మునుపు సాకేతప్రజలుచేసిన యఘంబు
కైకయీదానవీమూర్తి కట్టినచ్చె
మా పయిం బేమచూపితి తేపు మాపు
నభినయ మటోయి స్వామి యటంచుం జనంగ

త. రాముండును నాపజ్జపైం
బేమంబున రథము నిలిపి పియమునం బలికెన్
మీ మీ ప్రేమముకానీ!
నా మంచితనంబులేదు నాయనలారా!

శా. ఏనుఁ రాజునఁగు గుమారుఁడనె యట్లే కైకయీపుత్రుఁడుఁ
దా నెవ్వాఁడునుగాని భూమిపతి శాస్త్రంబుల్ స్మృతుల్ తీర్చుమా
ర్గానంబోవున, యెట్టిఁ జైన బెడమార్గం బేల పట్టుఁ? మఱిఁ
దానై పట్టిన, గొడ్డువోయిరె బుషుల్ దండింపరో పౌరులన్ 30

ఉ. రామునియందు మీకును దిరంబగు మోహము కల్గెనేని నా
ప్రేమము కైకయీసుతు నరిందము సద్గుణవారిరాశి ప్ర
జ్ఞామతివిూఁదఁ జూపుఁడు ప్రజల్ తను నింతఁగఁజూతు రన్నచో
నామృదుబుద్ధి మీ యెడల నట్లె చరించు ద్విధామనోజ్ఞమై

ఉ. అట్టులకాక రాజ యని నట్టి వినిశ్చితబుద్ధి మీకు నా
పట్టునమాత్ర యుండినను బల్కెద శాసన మాచరించెడ
గట్టిగ నెవ్వఁడుఁ భరతుఁ గాదనరాద యయోధ్యలోపల
బట్టిన నావశీతంబు నరపాలుని యాజ్ఞ యు మీకు నాకునున్

చ. అటువదివేల వత్సరము లాపతి చల్ల నియెల్లి వీడ నం
దటు సుఖమంది యాధరణినాథుని యా తుదినాళ్ళలోన నిం
దటు నలుపంపుకారణమున ద్యజియించి కృతఘ్నులౌదురో
చిటుతుక మొక్కకై తరువు ఛేదనచేసినమాడ్కి నక్కటా!

వ. అని వారిం బంపించి మఱల బోవుచుండఁగా వెనుక రథ మ్మాపు
మాపుమన్న పెద్దఘోష వినిపింప వెనుదిరిగి చూడఁగా

సీ. వాజపేయచ్ఛత్ర వైభవంబులతోడ
సార్వభౌములవోలె జనెడువారు
నవరత్నకర్ణకుండలదీధితులతోడ
వేల్పులకైవడి వెడలువారు
సితనిభూతిచ్ఛటాతతిశాలములతోడ
నీలలోహితులునా నెగడువారు
ఊర్జిత శ్వేతయజ్ఞోపవీతములతో
యజ్ఞపూరుషులట్లు లలరువారు

కరగృహీతాగ్నులై శిరఃకంప మొప్ప
వృద్ధభూమీసురులు గుంపు లైనసి వచ్చి
చోసి తురగంబులార! సీతాసమేతు
నమరనుతు రాముఁ గొనిపోకుఁ డంచు వచ్చి

ఉ. రామునిచే నమస్కృతులు రామునిచిట్టునుజేరి లక్ష్మణ
స్వామిని మధ్యనుంచుకొని జానకినిం బతిఁజెంత నిల్పి యో శిఖ

భూమిధరాత్మజాత! వనిఁబోవుచు మమ్మును వీడిపోయెదో
యేమియుఁ జెప్పకుండ మము నేటి కయోధ్యను డించిపోయెదో?

చ. స్మృతివిహితప్రసవనమునిఁజెప్పి ధరాపతిఁ బంపితో పిజా
తతి మము నెట్లు పంచెవవు తండ్రి! దినానిగ లెల్ల మా హవి
ర్గతి వని నమ్మి వేల్చెదము కానలనున్న ఋషిప్రకాండ మూ
జిత మని మా తపస్సులు నరింమట లెల్లను రిత్తయాసోకో!

ఉ. పుట్టకపుట్టినాము రఘుపుంగవ! నీదు నయోధ్యలోన మా
పట్టిన స్రుక్కువంబులకుఁ బట్టిన జిడు తమోఽపహంబుగా
ముట్టెను బ్రహ్మలోకమున మూగము కోసలరాజకన్యకుం
బట్టివి విన్నఁబట్టి నము భక్షులఁ జేయకు మింతలోపలన్

సీ. ఇతరనానాధిదైవతములఁ దొలఁగించి
సామవాక్యోభలఁ జనిన నీవు
అమర నపాంనపాత్రముఖులఁ దోడిపెట్టి
ఋక్చరస్సులఁ బ్రసరించు నీవు
ఆహవనీయజిహ్వాగ్ర భాగంబుల
నఖిలయజ్ఞఫల మైన నీవు
శాంతిపౌష్టికహోమసంపదధ్వంబుల
మతి యధ్వరంబులై మలయు నీవు
అక్క టకట! యాస్మాకీనమైన దగు ను
పాసనాసర్వమునయందుఁ బట్టి నిలిపి
యిపుడు నినుఁబోవనిత్తుమో యేము కూడ
నిన్నుఁబడి వత్తు మో రమాసన్న మూర్తి

వ. అనిన శ్రీరామచంద్రుండు వారికి నమస్కరించి యిట్లనియె

సీ. నే రాచనగరున నిలచి మీ యిండ్లుల
సామవాక్యోభలఁ జనితినేని
నే రాచనగరున నిలచి మీ యిండ్లుల
ఋక్చరస్సులఁ బ్రసరింతు నేని 310

నే రాచనగరున నిలచి మీ యిండ్లుల
నఖిలయజుఃఫల మైతినేని
నే రాచనగరున నిలచి మీ యిండ్లుల
మఱి యధర్వంబులై మలతునేని

రాచనగరున నున్న న న్నాచి మీ యు
పాసనావీథి మీయిండ్లఁ బట్టనైన
వనములందున్న న న్నేలఁ బట్టరాదు
కరుణఁ జూడుఁడు బ్రాహ్మణాగ్రణులు మీరు

క. లోకము గతానుగతికము
నాకుం బ్రియు లంచు మిము వసంబున వెంటం
గైకొనిపోయినఁ జూడుఁడు
సాకేతం బెల్లవచ్చుఁ జన దనవశమే ?

వ. అనిన బ్రాహ్మణు లెల్లరు నొసలు లందలి చెమ్మటలు తుడుచు
కొంచుఁ బోయిరి

మ. రథముంబోదెసె ధరాపరాగపటలీరాజద్వితానంబు తీ
ర్చెఁ ధరిత్రీసతి కూతునల్లునెడఁ బేర్మిన్ నాగ నశ్వంబులున్
బృథుకర్ణంబులు నిక్కి యెట్టివిసెపూల్ వెట్టంగ ధూళిచ్ఛటా
విధమున్ దెచ్చిన నీడలన్ విరిసె నుర్వి న్నాగవల్లీవనుల్

ఆ. మణుల వెనుకఁదోఁచెను రథచక్రధ్వాన
మశ్వహేషలుఁ గశలాడు సడులు
వెనుకనుండి ధూళి విరిసి ముందుకు సాగి
యాగు మంచుఁ జేతు లాచినట్లు

శా. క్రీడామిత్రులు రాజపుత్రకులు సాకేతావనీభార్గవీ
చూడారత్నము లా తత్సైన్యవదనుల్ జూతిపర్ధానపర్థ
శ్వేడామిష్టనచోనిగుంఫనులు వెన్వెంటన్ సమీపించి మా
టాడంజూడక తోడుగా రథములున్ సాకూతిఁ బోసీయఁగన్ 3౫౫

గీ. తనరథ మ్మ్మాఁపె రాముఁడు తారుకూడఁ
దమరథమ్ముల నాపిరి దశరథాగ్ర
సుతుఁడు సరదంబు డిగినఁ జూచి వారు
తమరథమ్ములు డిగ్గి రత్తములు కడఁక

క. ఒకొ్కకొ్కరిఁ గౌగిటఁకొని
చెకుొ్కలఁ జేతులను నిమిరి స్నేహం బనఁగా
నికొ్కరణిది మీవచ్చిన
మకుొ్కవ నా శీలమందు మణిముకుొ్కగదా!

మ. అరయఁ నఁబడి మీరు వచ్చిన నయోధ్యారక్షు సేయంగ నె
వ్వారు కోదండులు? వృద్ధభూమిపతి మీపై నాసతో నుండు నా
ధరణీశుండును, నేను లేక సముదాత్తసౌ్థిశబాహోధురం
ధరులౌ మీరును లేక యిప్పటిస్థితిం దానెంత నుఃఖించునో?

శా. అస్మన్మిత్రులు మీర లుండి రను ధైర్యంబూని నేఁబోయెదఁ
సస్మేరాననుఁ డౌచు, నేటికి భవత్సన్మిత్రి యిట్లై మహా
పస్మారం బయిపోయె నా శపథ మేవారేని నిందింపరా
దో, స్మృత్యుజ్జ్వలధీకు, లేఁ జనుటలో నున్నట్టి సౌఖ్యంబులఁ

ఉ. మీరలు నాకు నిక్కముగ మిత్రులయైన నయోధ్య కేగుఁ డా
ధారముకండు రాజునకుఁ దా భరతుండును మంచివాఁడు నా
పైఁ రహితమ్మెల్లయుఁ భరతుపైనను జూపుఁ డతండు రాముని
ట్లే రహియించు, స్నేహమదియెల్లయుఁ గూడి చరించు లేకదా

క. ఒకొ్కకొ్కనిమి తముచే
నోకొ్కకొ్కరితోడఁ గలిసియుందుము నదియుఁ
మకుొ్కవగాఁ గనిపించును
చకొ్కని గుణములనుగూడ సంధానించుఁ

వ. అని విఱుగఁబలికి వారిని బంపించిన

మ. రథముం బోయె సుమంత్రచాలితకళారావంబు నశ్వంబులుఁ
పృథునేత్రంబులు పత్తికాయలవలెఁ విస్ఫారగా విచ్చి విం
చు ధరాధూళిఖురాగ్రధూననధురాక్షోదంబుగాఁ బోవ వే
పథుమన్మస్తకలగ్ననీడజగరుత్పతాగ్రశంసత్వరఁ 333

చ. జలముల నల్లనౌచుఁ దమసానది వచ్చెను గాంతి రేక లం
చలముల నల్లనౌచును నిశాసతి వచ్చెను వచ్చి వాహినీ
జలముల నుర్వ్వలై మెఱయుఁ జాల్గున జాలక నీలిరంగుగా
మలఁచె బ్రివాహావారి కుసుమంబు లవెల్లను నల్లకల్వలై

మ. తమసాపశ్చిమతీరసంజ్వలితకాంతారమ్ములో నున్న వృ
క్షములుం జీఁకటిముద్దలంబలె వనీసర్వంబు పిండీకృతో
గ్రము దోషాకృతిఁ గానిపించె విహగవ్రాతంబు దాఁకొన్న జన
క్రమ మేపారఁగ స్వాగతమ్ము నెఱిపెఁ రాత్రిస్థవిష్టాంబకుఁ

వ. అంత శ్రీరామచంద్రుండు సీతాలక్ష్మణులం గాంచి యిట్లనియె

ఉ. ఈ నదిమ్రోఁత వించు మది నెంచెద నందఱు నింటిదగ్గరఁ
దీనత దుఃఖరావమునఁ దేలుట యీనిశ యింతనల్లనై
తానుగఁ దండ్రిదైన యెడఁదఁ మది నెంచెద నంతశోకముఁ
బూని సహింపఁగల్గునొకొ భూపతి యాపతితవ్యథామతిఁ

చ. కొలయిడి భక్తిఁజూచు ననుకొందును దా భరతుండు తల్లి తం
డ్రులఁ బ్రియసాంత్వనోక్తుల గడుంగడు నాదుకొనుఁ మనోజ్ఞపే
శలమతి సాధుసంగతుఁడు సద్వ్యతిరిక్తపథానఁ బోఁడు నా
వలనున మిక్కిలిఁ బ్రియుఁడు వాఁడును నావ్రత మాదరించెడుఁ

చ. నిజముగఁ దమ్ముఁడా! మఱియు నీవును నన్నబడి రాకయున్నచో
నజగరసింహదైత్యబహుళావని యీవని నొంటి నేవిడే
హజఁ బరిరక్షసేయుటకు నాదుకొ? నీ నిట నాకు సాయమై
ప్రజయెడ వాఁడు సాయనుయి, రాముఁడు నిక్కముగాఁ గృతార్థుఁడే!

వ. ఈ రాత్రి నేను మంచితీర్థము పుచ్చుకొనిమాత్రము పరుందునని
సుమంత్రుం గాంచి

క. తాతా! శ్రమయిచ్చితి నీ
కేతావునఁ గలదొ రేపు నీ గుఱ్ఱములుఁ
వే తోరహాతు బడలిన
వే తేరుట నీరువెట్టవే దయ ననుచుఁ

గీ. అందమును సాంధ్యకృత్యము లాచరించి
వేగ నశ్వంబులకు నీరువెట్టి మంత్రి
యేటియొడ్డునఁ బెరిగి మోకాటిలోతు
పచ్చికండమన మేపి కప్పుడము కప్పి

చ. చివురులు నాకులేర్చి నునుసెజ్జ ఘటించి సుమిత్రబిడ్డ రా
ఘవునకు సీతకుఁ వినయకంపితహాస్యుఁడు కొంతదూరమం
దవనిని దాను మంత్రియుఁ గరాగ్రధనుష్కుఁడు నుండి యస్మగా
రు వదినె నిద్రపోవఁగ నిరూఢరఘూత్తమభక్తిభావ్యుఁడై

క. ఆ రాత్రి రాత్రియెల్లయు
శ్రీరామునిసద్గుణాలిఁ జెప్పుచు నుండఁ
దూరపాచీముఖసిం
దూరతిలకమైన తరణి తోఁచెఁ దానై

ఆ. పాచి వెలుగురేక వాటినయంతన
మేలుకాంచి తూరుపేలు కాంతి
మొగుడుకనుల రామమూరి కాంచుచుఁ దమ్ము
తోడనుఁ సుమంత్రుతోడ నవియె

సీ. పసపుపచ్చనిరంగు పల్లరేకల చివ
ళ్ళనుఁ దెల్లగన్నెరుపువులు విరిసి
పసపుఁగుంకుమ సాముపాళ్ళుగాఁ జల్లిన
తీరైన బంతిపూనారు వోసి
మొగ్గయై విరియుసొంపునఁ బైని పసరాకు
వాలించు నెఱ్ఱికల్వాలను బూఁచి
యెఱుపు కృష్ణమ్ముగా విఱుగుట వేఱురం
గుల ముద్దసుందారములను జూపి
మల్లి కలును జేమంతులు చల్లినట్లు
మఘవసౌధపరిఘూణసంపత్తి నెఱపెఁ
బ్రాగ్దిశాదేవి పతివీఁది వలపుకొలఁదిఁ
బోవునో పోదో సతి వనిఁ బోవునేని?

ఉ. ఈ తమసానదీపరిసరైధితపక్కణవాసులౌ పౌరజల్
చేతములందు మేలొక్కనరు శీఘ్రముగాఁ దమసానదీజలం
బాతలఁ జేరినఁ జనములందఱు మేలొక్కనిరాఁగ విఘ్నసం
పాతము లేకయుండఁ జననచ్చును తాత! రథంబు కట్టవే!

చ. అనిన సుమంత్రుఁడుఁ రథమునందున యుగ్యములఁ ఘటించి రా
మునివచనంబునఁ రథము బోవఁగనిచ్చి యుదఙ్ముఖుఁబుగా
జనులఁ బ్రమత్తులఁ సలుపఁ జక్కఁగ నాపయిఁ జెల్లచాటుకై
కొని చనుదెంచి యందఱును గూడి నదీతరణంబు సేయఁగా

సీ. సాగి గిట్టలలోతుజలములౌ నొడ్డున
వెనుకాడి నీళ్లలు విరియఁజిమ్మి
తూఁగి మోకాలిలోతు జలంబులందున
ముంగాళ్ళఁ జిమ్మచుఁ జెంగలించి
వంచిన ముట్టెలపై దూఁకు కెరటాల
బుస్సలఁగొట్టుచుఁ బోవఁద్రోచి
జలసిక్తపృష్ఠదేశము లుబ్బి విగనిగ
లాడఁ గండరముల నక్కళించి

యున్నమితమూర్ధ్వసముజ్జ్వలంబు
పట్టుకుచ్చున దుమికిన వారిబిందు
లవఘళించి శిరశ్చాలనావధీన
ములను దమసను జనె నశ్వములు బిరాన

ఆ. అట్టు పౌరజలు తెలియసాగఁ దూరాన
పాటిరేవునందు దాఁటి తమస
రథముపోయినంత రామువిఁగానక
వడి నయోధ్యనుండి వచ్చు జనులు

వ. తమసాతీరమునందు రాఘవుఁడు నిద్రంబోవు నచ్చోటఁ న
బ్రముగాఁ బ్రస్థితు రాముని గలసికోనచ్చుక రఘుస్వామి దూ
రము తోఁతెంచినవారిఁ బొమ్మనఁడు చేరంబిల్చికొంచేగు నం
చమరఁ రాత్రిమొల్లయుఁ నడచి వారచ్చోటికిం జేరఁగన్ వి

ఉ. రాముఁడు లేఁడు బండి కనరాదు సుమంత్రుఁడు కానిపించఁ డు
ద్దామసతీవ్రతాసుకుటదాసము జానకి లేదు, లక్ష్మణ
స్వామి భుజావిలగ్నధనుసంబగు మూర్తియు జాడలేదు శ్రీ
రాముఁ డహహో వియత్సథరాగతిఁ గానను జేరఁబోయెనో?

కం. ఈ రథచక్రంబు లిందాకఁ జనుదెంచి
యిట్టఁ జాలునాగిపోయిన ది దేల?
యిట బండివిప్పెఁ ద్రొక్కటమైన గుఱ్ఱాల
యదుగులు కనిపించు నడచినట్లు
జోబైన యిచటి పచ్చిక తల్లేవ్రు గు
ఱ్ఱాలు మేసినవి కాబోలు నిచట
విని గిదిగో స్వామి యిచ్చోట నిద్రించె
నాకుంజవ్రురు సెజ్జ యమరియుండె

దేవి జానకి యిట్లు నిద్రింప, భర్త
తల్లితోడమోదఁ దలయిడెఁ దాను స్వామి
శిరసుమోపిర యిచ్చోటి బరువులేదు
ఎచటి కేగిరో! యింతలో నిట్లుగాఁగ

క. ఇదె యుత్తరాభిముఖముగ
గదలినవి రథం బయోధ్యఁగానీ చనెనో?
వదలిన యయోధ్యకుం బో
వ్రుమరా? శుభ మంచు నిట్లు పుచ్చిరి రథముఁ

చ. మనరథ మేమియైనయది? మావులు తేనికి వేల్పుతేఁ డొసం
గినయవి మింటిపైఁ జనెడు కృత్రిమవాహము లే వసంబునం
జనియెను స్వామి? నమ్మిపరిజం దృజియించుట యంతగుండెమె
త్తనగలసామి చేయఁడు కదా! మనపూర్వకృంతబె యిట్టిదా

సీ. ఏగుఁడు మీరెల్ల నే నయోధ్యకు నేగి
కనుగొందు జాడ బారిహ్మణుల నడిగి
విరహినై పారియోపవేశంబు చేసెద
నే నింకు మీ రింటి కేగవచ్చు

తమసానదీజలాధఃపంకమున నేను
గలసిపోదును నేను గదలిరాను
అమ్మ జానకికైన నల్లంత దయ యుండఁ
బడదో నెమ్మది బండి సముపు మనఁగ

బిడ్డలకుఁగూడఁ దమపేర్లు పెట్టుకొన్న
మనల నిటుసేయుటయు న్యాయమా ప్రభువ్రల
కంచు నల్లాడిసోయి పరిజాళి తమస
యొడ్డున బెద్దపొడుగునం దూఁగి చూచి

సీ. స్వాధ్యాయమున స్వామి వసియింపనందుర
నవి నేర్వ విప్రుఁడనైనఁ గాను
వింటికొప్పున స్వామివిభవంబు కల దందు
రే వింటిమొగమైన నెఱుఁగనైతి
సజ్జనహృదయసంచారి రాముం డంద్రు
సద్వస్తు వెట్టిదో జాడ యెఱుఁగ
నింతటి త్యాగమహిమయుండు మారాజు
త్యాగ మింతైన నభ్యాసపడము

వదలిపోయెడు సామివెంబడిఁ బథంబు
తప్పిపోవక పోయెడు దారి నెఱుఁగ
స్వార్థముగ నేడ్చి యేమిలాభం బటంచు
నావటిల్లిరి బిట్టయోధ్యాజనంబు

సీ. నేను గైకనుసుమీ కానకుఁబంపితి
రాము నడ్డంపంగరాదె మీరు
రాజును నేను మీరాముని వనికిఁ బం
పించితి నన్నుఁ జంపింపఁజూడుఁ
డేను దైత్యుఁడను మీ యేలిన రాముని
వని బాధపెట్టెద ననుఁ హరింపుఁ
డేను గైకయికోరు నే కోర్కె యాకోర్కె
నన్మదాస్యాపిధాన మాచరింపుఁ

డేను రఘురాజులెత్తిన దైన సత్య
వాక్యపాలనావ్రతమును వ్రతము వోలె
గానిపింతునె గాని రక్కసిని నేను
నన్నుఁ జంపుఁడటంచుఁ గొందఱు వచింత్రు

సీ. ఈ తమసానది యింతటిద్రోహిని
దినిని బట్టి బంధింపుఁ డంచు
ద్రోణి చక్రంబులగురు మాయముచేసె
నిది భూతధాత్రియూ నెట్టు లనుచు
నతఁడు నంతర్ధాతుం డాటకు నెడమిచ్చె
నాయెద నిది నల్పివేయుఁ డంచు
నీమాయ యిది గతయామినీదేవిది
యేమానో మఱుల రానిమ్మ టంచు
విరహసంజనితోన్మాదవిభవకృత్తులు
సాధుసాకేతపురనివాసంబువారు

సడలివెదకుచు వెదకుచు గట్టుపుట్టఁ
బట్టి యిలుదారి విడి పరిభ్రమణ సేయ

గీ. రామునిరథంబు తీవ్రధారానితాంత
గమనమున నేగునట్టి యుగ్యములతోడ
సర్వజనులలోకంబును సర్వజనుల
కోరికలు నందనట్లు దూఁకుచును బోయె

ఉ. వీలయినంతవట్టునకు వీరుఁడు రాముఁడు మంత్రితోడుతఁ
దోలుము బండి యూళ్ళపెడఁద్రొక్కుచు నంచును జెప్పెఁ బత్తనీ
జాలము వీథులఁ రథముఁ జయ్యనఁబోవఁగరాదు నెమ్మదిం
దోలిన గుంపులై ప్రజలు త్రోవ యొసంగరు దీసవాక్కులై

క. మాయూరు పాడువెట్టెద
మో యయ్యా! యడవి సేసి యుండును యిచటఁ
మాయయ్య నేమియందుము
మాయయ్యను నిట్టు లడవి మటి పట్టింపఁ ౩౬౭

శా. ఓసీ! నోసలగాజ్యలమ్మ్మా! త్రపలేదో నీకు, నిర్భాగ్యురా
లా! సీతాపతి సీమభ గయగునం చారాటపడ్డంతలే
దే! సీమాటివి, వాంఛకుఁ బురిటిలోనే సంపుకొన్టిక మహా
ప్వాసుండో రఘురామరక్తు తన కేలా పట్టు నిర్భాగ్యకుఁ

గీ. ఓయి! రఘురాను! నీ దర్శనోత్సవమ్మ్మా
దినదినమ్మ్మా సాకేతభూజనుల కట్టు
మాకు లేకున్న నేమాత్రమె మాకుఁగల ద
యోధ్యతోపాటు నీ విప్రయోగవహ్ని

సీ. అంభోధరమ్మ్మల యంకున్న నలుపులోఁ
గోమలత్వంబెల్ల గుస్తరించి
యిందీవరమ్మ్మల యందున్నవలపులో
స్వాదుతాగుణమెల్ల బాదరించి
హరినీలరత్నంబులందున్న వెలుఁగులో
నైగనిగ్యంబెల్ల మాగుదేరి
తాపించపల్ల వశ్రీ పొందు జిలుగులోఁ
జిక్కణత్వం బెల్ల మక్కళించి

మాకు మాగుండెలందున్న యాకసంబు
శారదికదీప్తులను వెదజల్లి నట్లు
లెమట సాక్షాత్కరించెడు పదనుమేను
నేటి కొక్కమాఱే జూడమేమి మేము

శా. నీవెంటం జనుదెంతు మంటకును దండ్రీ! భీతియయ్యెంగదా
నీవెంటం బడిరా దయోధ్య మఱికానీ కోసలం బింతకుఁ
నీవెంటంబడి వత్తు నన్న నెవరేనీ నవ్విపోరో! మఱిఁ
నీవాల్ల భ్యముపట్టయోధ్యకు మహానిందావృథా హేతువౌ

సీ. స్వాహావధూపతిజ్వాలాముఖంబుల
నల్లత నేతిబొట్టుందనీము
కోదండల స్తకోత్వాదిపృషత్కరంబు
నంగుళం బంత మే రదుగనీము

స్వాపతేయం బెంత సమకూరు నంతయే
చిఱుచిల్లి గవ్వంత పెరుగనీము
సర్వధురీణ ముక్కుము జావడిని విప్పి
యఱ్ఱిపైనను గాడి నానసీము

జడతపస్వులమై రఘుస్వామి నీవు
వచ్చునంతకు నిద్ది మా వ్రతము వినుము
వ్రతము నీయది నీది, మావ్రతము మాది
వ్రతము భంగించు నుని చెప్పరాదుగాదె

చ. అనుచును గోసలపతిజలు నాడెడుమాటల నాలకించుచుం
జనుచును రామచంద్రుఁడు ప్రసన్నముఖాబ్జుఁడు లోకమందు భూ
జనము లొకొళ్ళొకళ్ళపరిసంగతిచే నలవాటుపడ్డ భా
వనమునఁజేసి శోకములపాలగు నెంచుచుఁ బోవుచుండఁగా

క. కోసలములు వెనుకఁబడ్డ
బేశలసితవారి వచ్చె వేదశ్రుతి యా
శ్రీశైవాలిని శివజల
కోసలములఁ దరగలొత్తుకొంచుం జనుచున్

వ. శ్రీరామచంద్రుం డందు స్నానమాడి కోసలధాత్రికి నమస్కరించి
సెలవుగైకొని

సీ. శరదృతుస్వామి యే సంయమికడ నేర్చె
నదులకై తెలిచీరనాగరకత
కాశికాపతి వింధ్యకలితశిరోనతి
నియతిమై నేయమి నిత్యవిరహి
వడ్తు గన్నుల వెల్లిగా వగపె నింపంగాని నిన్నడ్డలే
కేడ్తు జానకిపోవ రాదనుచుఁ గానీ మాటలేకుంటినే

చ. అనిన సుమంత్రుఁ డిట్లనె ధరాధిప! రాముఁడు లక్ష్మణుండునున్
జనకజ నీపదంబులకు సల్పిన చెప్పినవౌ నమస్కృతుల్
కనుకని వేలు, తల్లులకుగాఁ బొనరించిన వొక్కలక్షఁ జె
ప్పినయవి చెప్పకుండ నొకవేయి నమస్కృతు లిచ్చె నీ కహో!

శా. ఆ విద్యానిధి సూక్తిమంజులధురావ్యాహారబాహాటలీ
లావైదగ్ధ్యము నేనటే? తలలు వేయైయున్న శేషాహియున్
భావం బింతయు బీరువోకనుకరింపఁ లేఁడు, నాస్వామి నా
దైవం బా రఘురాముఁ డన్నయవి చింతాకంత వాకుర్చెదన్ ౬౭

శా. సైకై యిట్లనె నేమి పూర్వసుకృతానీకంబొ సత్పోక్తిమా
లాకంఠాభరణుండవైన నిను నే నర్థించితిఁ దండిగా
నా కీ జన్మమునందుఁ ద్వద్విమలసన్నాళీక యుగ్మంబునం
జేకోపే పరిణత్తుల్ సహసమ్ములు రాజీవా ప్తవంశాగ్రణీ!

చ. కొడుకు వనంబు చన్న యొకకొండొకనోకముచేతఁ జిన్నత
మ్మ్నిఁడు చనుదెంచుదాఁక వగపుంబడి రాజ్యము చూడకుండ మీ
రుడుగకుఁ డా తపర్మ్నులు మహోనిషు లార్జి తసత్యవి త్తముల్
విడువుఁడు పుత్రీదుఃఖము. వివేకపథుల్ చన రా పథంబునన్

శా. తల్లిం గూర్చి యుపన్యసించె నిటులన్ ధాత్రీశుఁడున్ దుఃఖపున్
వెల్లిన్ మున్గిన నీవు నట్లె యయినన్ బృథ్వీమహాకార్య మా
పల్లోలంబగు నీకు రెండవును సేవ్యంబుల్ ధరానాథునిం
బెల్లోర్వ న్వలె నిత్య మగ్నిని హవిఃపీఠిం బొనర్పన్ వలెన్

ఉ. నీ కొడు కిట్లె వచ్చు మతి నీ చరణాంబుజసత్పణామ రే
ఖాకమనీయుఁడౌ వగచి కందకు నీవును దండి యచ్చట
శోకమునంద నా కడవిచోటులలోన శుభంబుగాదు మీ
ప్రాకటమైన యచ్చటి తపస్సుఖభావన నాకు శ్రేయమా

ఆ. అనుచు నిట్లు చెప్పు మనియె సుమిత్రితో
తల్లి! నీవు నాదు ధైర్యమెల్ల
నీవు లేకయున్న నే వనంబేగెడు
వాఁడఁగాను తల్లి వదలిపెట్టి

చ. మతియును నీకుఁ జెప్పనునె మానవనాయక! దుఃఖ మందకే!
భరతుఁడు చిన్నవాఁ డవని పాల్యము పెద్దయు బర్వ నీవు మం
తురులును వానిఁ జక్కనగుఁ దోవను బూన్పనుగావలెన్ వృథా
విరహము పేదగుండె యనిపించుకొనున్ మనుజుం డధీరుఁడై

చ. మతి మువ్వురైన తల్లులు సమానమె యాదుర యెంతచూచినన్
భరతున, కెవ్వఁడో నృపుఁడు వాఁ డఖిలంబునఁ దాసిసుమిత్రల్లు దు
గ్ధరమగు శోకభావమునఁబట్టి మరెవ్వరు కైక నేమి యం
దురొ యనరాద యామె ననుఁ దోలఁద కానన మేనె పోయితిన్

వ. మతి సౌమిత్రి యిట్లన్నాఁడయ్య మహారాజ! ౭౫

గీ. తండ్రి లేఁడును నాకును దల్లి లేదు
తమ్ములును లే రయోధ్య లే దుమ్మలికకు
నాకు సర్వమ్ము రామచంద్రుఁడొకఁడె
నాకు దైవమ్ము రామచంద్రుఁడొకఁడె

గీ. సినముగొని తల్లి రాజ్యమ్ముచేసి పెట్ట
నెంచదును నాకు వలదు రాజ్యేందిరయును
రామచంద్రసదధ్యానరమ్యమైన
చిత్తమున నన్ను వేఱ స్పృశింపఁబోదు

శా. నాపాణంబులలోని పాణమగు నన్నక దండ్రి యీ రీతిగా
నే పాణబ్ధమొ తండ్రికిక మఱిలఁ దా నీ స్వామి యూహోవసా
నపేక్షాస్పదుఁ డిట్లె పంపెఁజుమి కాంతారమ్ము నా కోపముక
దీపించై దహియించుచున్నయది నన్నే నన్నె తా నెంతయేక

ఆ. బ్రోయ్యాదాఁటి వెలిక్రి బోయెదుమంటపై
నీళ్లు చల్లినట్లు నిలమేఘు
సుందరుండు నన్ను సూత్రవేష్టనకథా
సూరి యెడవ కండెచుట్లు నాది

ఉ. తోడొనరించే దస్యులను రెండిటిఁ దొలటి దాచరింపఁడే
న్నేఁడిది చేసియుండఁడు పునీతమతిక యయుమేధవేళ స
త్రమాడభియోగ్యపుత్రజననంబగుఁ బాయసమొక్కముద్దగా
నుూఁడవభార్యకే యొసఁగిపోయియ యుండిన నింతయూనొక్కో

మ. తొలుతక నా మనసెంతయుమ్మలికతోఁ దూఁగాడునో యంతపిం
గల నా కేల నటించుఁ జల్లపడుఁగాకక బ్రాక్రుధాజ్వాల యి
ట్లలమైయుండిన నేమి యయ్యోడిదో ఱ్ఱోడాక్రూర మాసేఁత యీ
తల నేలా వచియింపఁ గోరన యయోధ్యాశోభనం బింతయుక

ఆ. ఏల కోరవలయు నా లోకలోకమో
పతిరేకకారణాలివేల
చలదిరమ్మదాభశాలీనమూ రి నిఁ
జెలఁగి యన్న విట్లు చేసినపుడు

క. అని ఝంఝు కొండగుహాలో
నన జొచ్చి వృథాభ్రమిక స్వనంబును మఱి చ
చ్చినరీతి నూరకయ యుం
డెను సౌమిత్రి పతయాళుడింబమువోలెక

ఉ. దోయిడికంట రాఘువవధూమణిమాలిక భ ర్తవంక గాం
గేయశలాక క్రొంజిగులు క్రకేవలఁ గ్రమ్మఁగఁ జూచు లోచన
వ్యాయతి నిట్లగా మఱఁదివంకను గాంచె మఱేమి చెప్పలే
దాయమ తల్లి నే నడుగనైనను లే దపు డెట్లు లుంటినో?

గీ. ఒకడు మాత్రము జ్ఞాపకమున్న దట్లు
లందుఁ గ్రొ త్తగ జలపుట్టినట్టి చెలమ
యయిన రాముని లక్ష్మణుఁ డాని నిలచి
యతఁడు పడకుండఁ బట్టుకొన్నట్లు కలదు

ఎ. అనిన రాజు హాహాకారమ్ములు సేయఁ గౌసల్య వానకాలంబు మలు
సంజవోనికన్నుల నట్లె చూడ, రాజు హారామ! హాలక్ష్మణ! హా!
జానకి! యని మంత్రిఁగాంచి

శా. ఇంకంజెప్పుమ యింకఁజెప్పుము ధరాభృల్లోకపారిస్థిన
త్యంకాలంబగు నాచరిత్రము వ్యళీకంబైన రామాటపీ
స్యంకుప్రస్థితన గమానములు మూకాన రితోష్ణాంశుమీ
నాంకుండై తెలియెల్లి లేని ప్రభువై యా సోవు వాపోవుటల్

ఆ. మంత్రి చెప్ప నంత మఱ్ఱిపా లై చ్చెను
గుహుఁడు వారు మలచుకొనిరి జడలు
వేల్పుటేఱు చాఁటి వెడలినారు ప్రయాగ
ముఖము వెట్టి జాలిమొగము వెట్టి

భా. నాకన్నుల్ జలసంభృతంబులుగఁ గన్నా నా జలాపూర్ణ నే
త్రాకారంబులు మిన్న చేకొనని దీర్ఘాకారముల్ గాఁగ బా
హాకోదండుఁడు లక్ష్మణుండు చనె ముం దాపైని భూజాత భూ
మీకన్యామణి వెన్క రాముఁడును సోమింప వసీమార్గముల్ గ

మ. అనినఁ రాజు చిరంతనుండగు సఖుండో నీవు నిన్నాళ్ళ నా
ననటఁ కొంచెము మంచిమాట వినిపింపంజేసి తేమంటి ల
క్ష్మణుఁడుఁ రాముఁడు మున్ను వెక్కఁదెసలం గాయంగ మాతల్లి మ
ధ్యను దా నేగినఁ దండ్రి లిద్దరును గోదండోగ్రనారాయణుల్

క. ఆ యిద్దఱ నడుమను జను
శ్రీ యాదోనాథప్రియకుమారి స్మరహరనేత్ర
శ్రీయుగ్మమధ్యగత శు
ద్ధాయతదృగ్రేఖ ముంద యరిగి దహింపఁ

మ. అనినఁ బ్రెగ్గడ రామభద్రశరలక్ష్యంబౌను ముల్లోక మా
తని ప్రాణాంతరదీపనక్రియగు సీతాదేవి యెందున్న నే
మని, గంగాపరతీరగాము లగు వా రట్లగఁగాఁ జూచి చూ
పునకుం దాటిన శూన్య మట్లగని యీ భూపాల! నే నేమనఁ

చ. పరమశివుండు రాముఁ డనువాచము పెట్టిన యెట్టుఁజేసి నే
సరథుఁడనౌచు నగిఁజొఱఁజాలక వేలుపుఁటుఁ బ్రాణముల్
తొరఁగనులేక ని రథము తోలుకవచ్చెద నంచు నెంచినఁ
దురగము లొక్క-ముందడుగు తూఁగవు నా కగ బ్రిద్దలైనను

వ. ఒకవేళ రాముండేమైనఁ గబురంపునేమో యిందు రెన్నాళ్ళుండు
మని గుహుండు చెప్పిన నట్లే యని యా రెన్నాళ్లలో రాముండు
భరద్వాజాశ్రమంబుఁ జేరుటయు నచటనుండి బయలుదేరి చిత్ర
కూటాభిముఖంబుగాఁ బోవుటయు యమున దాఁటుటయు గుహుని
వేఁగులనలనఁ దెలిసికొని

సీ. ఓ మహారాజ! నీయూళ్ళలో, నీళ్ళలో
జెఱువులందున నొక్క-చేపలేదు
భూలోకమఘవ! నీ నేలలోఁ బూలలోఁ
దోఁటలందున నొక్క- తేటిలేదు
పృథ్వీశ! నీరాజ్యవీథిలో వీథిలోఁ
బురములందున నొక్క- పురుగులేదు
ప్రభు! మీఁదు చను నసినాళ్ళలో బీళ్ళలోఁ
బసిమి మేసెడు నొక్క- పశువులేదు

చిన్నికోడలితోడ రామన్నవదలి
వచ్చుచున్నట్టి నాదు దౌర్భాగ్యముఖము
పరిహరించిరో! నాదు సేవకతపొంచో
బృథ్వీపతి! యెంతగాఁ బ్రీతారించినావు?

శా. స్వామీ! నీవగు కోసలంబులును నీ సాకేతమున్ వేణ్యధో
భూమిన్ రంధ్రిము గల్గి వచ్చిన జలంబున్ సర్వమున్ బీల్చుకో
నై ముందేగని పెద్దవాగువలెఁ దా సల్లంతటన్ వచ్చు న
ట్లై మాయంబయి పోయినట్లు కనరా దే దారిగాఁ జూచినన్

సీ. హవ్యకవ్యాదిపయఃపూర్ణవీథి మా
హేయి తా నీచుకపోయినట్లు
వాలినగిరి కొప్పువడి గుహాముఖముల
సుడివడి మునులిండ్లు జొనిగినట్లు
వఱదలు నిమురలోవచ్చి తీసినఁ జూడఁ
బ్రొద్దుట నసి బీడువోయినట్లు
నిలువునఁగాచి పండిన తియ్యమామిడి
భుగ్నవాత్యాలఁ బడిపోయినట్లు

లోయి రాజ! నీయూళ్ల్ల నస్సు రనుచు
దాగుకొనుచును మసకదప్పుపంక
లీన మగుచును జెదరి తూలినఫలంబు
నగునుఁ జన నీమకొంచు నే రరుగుదేర

ఉ. బిట్టగు కోపశోకముల వీథిమొగమ్మ్మును జూపకుండ నే
పట్టుల నిండ్లలో నొదుగఁ బౌరులు నిర్జనవీథులంచు నా
కట్టిన బండిరాఁ దలుపుకంతులఁ బిల్లలుచూడఁ బాపపుం
గట్టెలబండి దానిఁ గనఁగా వల దంచును దల్లు లాడఁగన్

సీ. ఉదయకాలంబుల నుర్వీసురగృహాగ్ర
ఘూణంబులన్ బలుల్ కానరాని
మధ్యాహ్న వేళల మహితాశుశుక్షణి
జ్వాలాశిఖాధూమ్య జాడలేని

సాయంసమయభైక్షచరణనివృత్తపా
రాశరిశ్రేణి మూర్ధానఁబోని
ప్రొద్దుసోయినవేళ ముఖరపిపంచీమి
లత్కామినీగీతిలవణి లేని

వినిమితోషస్సులను వటువీరకంఠ
పీవరస్వానపర్యాయవిధము లేని
యూళ్ళ పెడపెడఁబడి క్రుద్ధయుగ్యములను
నా యదపు సుంత పట్టమి నడుపుకొంచు

సీ. వడిసెలతో నొక్కవనితె మంచెల లేదు
సర్వపక్షులయథేచ్ఛమ్ము పొలము
పాలుతీసెడు నట్టివారు లే రుక్కండొధ్ను
లైన నైచికులకు నమితబాధ
తొంగిచ్చూచిన యెట్టి తోయజాక్షీముఖం బ
లైతెలసంస్కృతశిరోజాలిముంపు
చెట్టు చెట్టున మాడి చెడిన పండ్లనఁగ శా
ఖాస్థితమూకమాకలికులంబు

ఒక మహాఘోరుఁ డైంద్రజాలికుఁ డెనండొ
గవిలి మంత్రించి చన్న పురాళివోలె
నైన నీ యూళ్ళులంబడి యగుగుడెంచి
నాఁడ నీగుట్టములు ఛిన్ననధ్వములుగ

సీ. నిర్జనసాకేతనిభృతనీథుల నేఁడొ
యొకఁడు పుల్కసునక ట్లుదరి తొలఁగ
శవము తోర్వనుఁ గొంచుఁ జనగాఁ బరిహరించి
నట్లు తల్పులు మూయ నందు నందు
మఱియు నీయూరి కమర్యాద యని బండి
దిగి కళ్ళెములు చేతఁ దివిచికొంచు
ముట్లఁజను నుర్వ్వెట్ల కుమపలు
మేననెండిన నెండి మెత్తుకొనఁగ ౧౦౧

యుగయుగమ్ములు నాపాడు నొడలి నెత్తు
రుల జితించిన సేనానిరూఢభావ
మమముకొనలేక నినుఁజూడ నరుగుదెంచి
నాఁడ రఘువ్రులబానిస నడక చెడక

వ. అనిన రాజు నాలంబంబుచెడిన యింటిదూలంబువోలె విఱుచుకపడి సుమిత్రాకౌసల్యాబాహుచతుష్కాలంబంబు పొంది మఱల నేవ దేరి యిటనియె

క. ఏ యేలిక యే ప్రైగ్గడఁ
జేయింపనిదాని నేను జేయించితి నీ
చే యంతృభావదోషం
బాయెను నీయందు సేవనాఘఫలంబై

గీ. సేవకుఁ డఘంబు రాజాజ్ఞఁ జేసెనేని
నా యఘఫలంబు సేవకు నంటఁబోదు
పారలౌకికశిక్ష నీవలన లేద
యైహికంబగు దుఃఖంబు నంట దెట్లు

ఉ. నీ వరుడెంతు వంచు మఱి నీవలన్ వినిరామమూర్తి యా
తానిచనంబు లాపయిని బాణములం ద్యజియింతునంచు నీ
త్రోవన చూచుచుంటి నిఁక దోసము వెట్టకు నాదుపైని నీ
సేవకు నీఫలంబు దయచేసితి నంచును బ్రియ్యవెట్టకే

ఉ. నా సుఖమందుఁ బాలుకొనినాపును దుఃఖపుభోగ మెట్లు పోఁ
ద్రోసెను? రాముఁ గాననపుఁదోవఁబడిన్ దిగఁబెట్టి నీకుఁగా
వాసిన దేరి కే పగిది వాసెనో యేమని చెప్పు! సద్గతిం
బాసినఁ జెప్పరాని వరపాలన యెవ్వరిలూహ చెప్పుమా!

ఉ. బద్ధులు రాఘవాన్వయనృపాలురు కోసలసర్వభూప్రజా
బుద్ధి కటందు నే నడిగి పుచ్చితినే రఘురామునిఁ గానకుఁ
విద్ధమతిన్ ననుం దొలఁగఁబెట్టి రఘూత్తముఁ దెచ్చికొండు స
న్నద్ధుఁడ నేను మృత్యువదనంబును జేరఁగ శిక్ష నా కదే ౧౦౭

శా. నన్నం గైకొనిపొమ్ము రాముకడకుఁ నా తండ్రి నాకందునా?
యిన్నా ళ్ళిన్ని వసింపరియాణములు పోయెం జితక్రీటంబునం
దున్నాఁడా! వని నెట్టి కోనదరిలో నున్నారొ కన్నోకయే
యన్నా! వచ్చితి, వానిఁ గాంచుటయు నౌనా! నాకుఁ బ్రాణాలతో

క. మీ రందఱు నే నేమో
శ్రీరాముని విసరియో? యచింతామతి నం
చారోపింతురు రాముఁడు
దూరగుఁడా నాకు నెడదతో వసియించున్

ఆ. వాఁడు నాకుఁ గొడుకుకాఁడు తండ్రినిగాను
నేను వాని కింక నేల చింత
మీరు వాని పరిజలు మీరాజు రాముఁడు
మీకు మీకు నేమి మేర కలదొ?

సీ. హా రామ! హా లక్ష్మణా! హా స్నుషా! యంచు
నాభిస్థమగు శ్వాసనంబు వదలి
దశరథుం డిట్లనె దానవి కైకయా
వరగాధమును బాష్పవర్ధితంబు
నిశ్వాసనవమాననిత్యవర్ధితతరం
గమ్మును మంథరాగాహ మవని
తనయానియోగలంఘనవేలమును నైన
రామశోకకృపీటరాశి నన్ను
ముంచి వేయుటలేదు నా మొగముఁజూడు
మనుచు నున్నాదచిత్తదుఃఖాంబురాశి
మునుఁగుచుండిన భూపతి మొగము గాంచి
మంత్రి చింతాంబురాశినిమ్మగ్నుఁ డయ్యె

వ. అంతఁ గౌసల్య యిట్లనియెఁ దాత! సుమంత్ర! శ్రీ వశిష్ఠులతో పాటు నీవును నంతఃపురపరివేశయోగ్యసాధుచరణుండవు, నిస్సహి వచ్చినను దప్పులేదు, నన్ను రాముఁ డున్నయెడకుఁ దీసికొనిపొమ్ము

శా. నా తండ్రిం గవుఁగింటఁ జేర్చుకొని యెన్నాళ్లైనదో యీ! మఱి
నా తల్లిం జనకాత్మజాతఁ గని యెన్నాళ్లైనదో యీ! మఱి
నా తాతంగని లక్ష్మణుఁ మఱియు నెన్నాళ్లైనదో యీ! బలీ
చేతం బియ్యది నాది రాత్రిదినలే శీర్ణంబుకా దింతయున్

చ. కలఁగిన రాజు భర్తయునుగాఁడును భార్యనుగాను నేను బి
డ్డలకడ కేగి యుండెద నిటాలజటాలులవద్దఁ గొండలో
యలకును బోరుగాక వనియందునఁ బుత్త్రుల నెంతమంది త
ల్లులు కనలేదు నే నొకతె లోకువయైతిని గాక సృష్టిలో

శా. ఏ నిం దుండను గొంచుఁబొమ్మ వనికిఁ హేలాసరోజాతమా
లా నేతాంశులఁ గన్నబిడ్డల వనౌలావల్లరీజాలశా
లా నిదాఘతులం ద్యజించి మణిమాలాసౌధతూలాచ్ఛశ
య్యానిద్రిం గనలేను బొయ్యిసడలే నా రీతి నిద్రించుమఁ

వ. అనిన సుమంత్రుం డిట్లనియె

క. నీ కే లమ్మా శోకము
నీకొడుకును గోడలును వనీదేశమునం
దే కాజీయ పడియెద రని?
మాకన మామాట వేఱు మహిరాణ్మహిషీ!

గీ. వయసునచ్చిన కొడుకు లెవ్వారు తల్లి
నంటుకొనియుండు రది దుఃఖ మనుట లేదు
అతఁడు జేఁడైన నేమి వేఁడైన నేమి
తల్లి తనమున నది కొఱంతయును గాదు

మ. ఇఁక సీతావిషయంబునం దనినఁ దలీ! రాముతో నున్న సీ
తకు లీలాకరకర్ణత్రుటితరుద్రప్రౌఢకోదండల
స్సక పణ్యాకృతియైన సీతకుఁ బతిద్రాఘిష్ఠదోస్సీరశే
ఖకు నీ సీతకు నేమి భీతి? గతమఃఖా! పిచ్చి నీ కేటికిఁ

ఉ. ఆ రఘురామచంద్రుఁడు మహాటవి కేగిన భూమిజాత నె
వ్వారిటఁ బట్టికోగలరు భర్తకు దగ్గరనున్న సీతకుఁ
నీ రమణీయసౌధములు నీదగురాజ్యము నీవు నెల్లరుం
జేరువ నున్న యట్లె యొకసేగియు సీతకు లేదు కాననో ౧౨౦

క. యోషిన్మణి కార్తస్వర
భూషణములు లెక్క-సేయఁబోదు ప్రసవమం
జూషాకృతి పూవులతో
వేషము తీర్చికొనుఁగాక పి్రయ మాయనుకూ

చ. అరదముపోవ్రసట్టి సమయంబున నేనను లక్ష్మణుండు ని
ర్భరమగు మఃఖమానముల బాధను బొందుచుఁ బోవ నామె యా
తనువును జూచి యాసుమవితానముఁ గాంచి మతే మృగంబునో
యఁసి య దేమియం చడుగు నాత్మవిభూ మటుదిక స్పృహాళువై

చ. సుమములు వాడిపోవ్రటలు చూచితి తేపునకూ శిరీషప
త్రములును వాలుసంజలకు వాలుటఁ జూచితి నెల్లయెన జీ
వములు దివంబునన్ నడిమిభాగమునం దపియింపఁ జూచిత్రీ
నిమిసముఁ జూడలేదు ధరణీసుత యించుక కందిపోవ్రటల్

సీ. అడవిలో నడచినయప్పుడైనను దల్లి
చిటుకాళ్ళఁ బారాణి చెఱుగలేదు
కోసయెండలు తలన్ గుప్పుచున్నను నైనఁ
గోడలివదనంబు వాడలేదు
బడలికయెంత చొప్పడినఁ జెమ్మటపోసి
చిఱుతకుంకుమబొట్టు చెఱుగలేదు
వడగారి రివ్వునఁ బారదోలినను జా
యల గందపుంబూఁత యారలేదు

తల్లి డయ్యదు చిఱునవ్వువెల్లి మొగము
నందుఁ దొలఁగదు తల్లి కేమమ్మ తల్లి!
జానకీభీతి నీ కవసరములేదు
కడుపుగూర్చిన బెద రంతకంటె లేదు

క. అన్నకన్నను సౌమిత్రి యధికమైన
శ్రద్ధ నదినెపై నీఁగను వ్రాలనీక
కరశరాసనవల్లుపలనసమాన్య
తాఖిలదిశేంబుగా రక్షు నాచరించు ౧౨ :

వ. అనినఁ గౌసల్య యేడ్పుడిగి నిజమా? న న్నోదార్చుటకుఁ జెప్పి
చుంటివా? యన సుమంత్రుం డిట్లనియె

క. పోడిమి చెడి పగలోకము
జాడలయందమునఁ దెగించి చన్నానా! యీ
నాఁడున సీతావిషయం
బాడక యూడక యబద్ధ మాడఁగవలెనా?

గీ. అనినఁ గౌసల్య యోదారియును గళంబు
సన్నగా! యోయి గామయ్య! జానకమ్మ!
బిడ్డ! లక్ష్మణ! యని చిన్నిపిల్పు లొప్ప
డైన్యభావంబునం గిత తఱుఁగఁబోదు

వ. అంత నిలలోహితలోహిత జటాపాటలంబులు సంధ్యారాగంబు
లొత్తిగిల్ల నీలకంధరకంధరాశ్యామలంబులు సాంధ్యతమస్సు లావ
రించి ధృతసితచీరకాంతులందు మాత్రము చాలక యట్లాపదవర్ణ
దేహ లైన యంతఃపురస్త్రీల ముఖమండలంబులను గనిపింపసిక
గొంతు గురగురలు మాని సౌధవలభీకులాయకుహరప్రవిష్టపారా
వత దేహంబులందుఁగూడ నలుపెక్కించి యుద్యానసరోవారిఁ
బారాడు రాజహంసశిశుపక్షంబులయందు మునుకు లేఁతరంగుల
భేదంబుఁజూపి విషాదపరిదూయమానపంజరశుకీముఖపిధానంబుఁజేసి
దుఃఖరేఖానిరస్తపాదమంజీరలైన పరిచారికలందుమానంబునహించి
నట్లు రాజదుస్థితి భావనిరాజనాజనసమజ్వాలద్దీపికాపరిహారమున
రాజసౌధకోణకోణంబుల మలఁగి మలఁగి చీఁకట్లు మ్రింగుద
మనియు బ్రాణచలనభీతంబులై యోసరిల్లుచందమ్మున మసల సు
మంత్రుండు తనయింటికిం జనియె నంత కౌసల్య రాజుతో నిట్లనియె

సీ. నీ బిడ్డ లడవిలో నిభృతహంసీగరు
న్మృదుశయ్యలందు నిద్రింతు రేమొ
తపనీయశిలోపధానంబులను దలక్
మోపి సౌఖ్యమ్ము క్రిమ్మురొ యేమొ ౧౩౦

కనకకిపంచీనికాయస్వసత్వాను
గీతకావితతిం జొక్కెదరో యేమొ
పరిచారికాకృతప్రైషసూక్ష్మాంగ్య
భావసంగతి సుఖంసడెదరేమొ

జాలికాలంబమానవజిచ్ఛవులను
గృతసమాచ్ఛాదనమునఁ దగ్గితురేమొ
ముసరుకొనివచ్చు నిద్రగముంపుచేత
నడవిలోన భవద్దయాహతులు రాజ!

క. నానారసభక్ష్యసదా
నూనకృతాహారులై వినూతన కేళీ
మ్లానులు నీబిడ్డలు వ
న్యానివహసుఖంబులఁ గృతార్థులు నీచే

మ. ప్రభు! నీచేసిన యీ మహోపకృతిచేఁ బ్రహ్లాన్నులై బిడ్డ ల
క్షుభితుల్ మొమ్మ్రొలమోఁదఁ జేతు లిడి కుఁయ్యఁగాంతు రానందవ
ల్లభసుస్వప్నము లెన్నొ కాంచెదరు భల్లాకప్తసర్వావనీ
విభులై రాజ్యము సేయునట్లు సకలలోకైకసేవలం గన్నటుల్

ఈ. అక్కట! రామభద్రుఁ డొకఁ డావలఁ దాఁ జనుదెంచి యెప్పుడో
క్రక్కిన కూటి కాసపడు కైవడిఁ దమ్మునియేలు నేలఁ దా
నెక్కను సింహపీఠ మపు డేనుగుఁ దమ్ముఁడు? తమ్ముఁడన్న చో
నొక్కఁడు వాఁడుగాని దయయుండఁడు నీకృతి యెంత మేలొకో?

సీ. ఇతరమృగమ్మ్రిచే హతమైనమాంసంబు
నికిఁ కన్నొనదు కంఠీరవంబు
ఒకసారి మున్న యజ్ఞోపయుక్తము హవి
స్సును వాఁడఁ డొకసారి సోమయాజి
యన్యసంలగ్నచిత్తాంభోజయగు కాంతఁ
దాఁ బెండ్లిచూడఁ డే దాత్యశీలి
యితరకవీంద్రగ్రసితభావంబుఁ దా
నందఁడు పరమర్షియైన సుకవి

రాముఁ డరుదెంచి భరతకో ర్తాగ్రిదవనిఁ
బరసతీబలా త్కారకుష్ప్రిభు బోలె
తాను గై సేసికొనఁడు సీదై వమను
జీవితాంతంబు సుతు వనఁ్పిను యునికి

చ. పడతికిఁ గాలమంచుఁ బతి, వాగకసుంచున బిడ్డ, యిద్దఱుం
జెడినను బంధుసంతతిని జెంచును నాకును జూడ ముూటనుం
జెడిన విధాన మయ్యె నృపశేఖర! మాఖరమైన జిహ్వయే
చెడనిది నీ కృపాగుణవిశేషము శేషము నుంచె నా కిదే

మ. ఒక యే కాంతకొ! చేసికొన్నసతి ముక్తోత్కంబుగా బెండు తే
లికగాఁ జూచిన మానుగాగయిన జాలిం బొందునో యత్తగా
రికినే నక్కటికంబు కల్లుకొ జిత్తారీ! నాకు నాచిన్ననా
టికె యీ పోడుము లెల్లఁ దీరెను బరిష్వంగోషకు న్నా కహో!

శా. నాకుఁ గూఁకటియైన నేర్పడినమున్నన్ నీకు నధ్యక్షగా
జేకొన్నా రజరాజు లా శ్వశురదాక్షిణ్యస్వరూపంబులో
నాకారంబును గట్టకుండనె చెడెఁ బాణిగ్రియావిసర్గో
గాకీర్ణంబగు గుండెతోడన పరియాగాంబుపరివాహోద్గ్రిడై

ఉ. తా జనకుండు తెచ్చిన నితంబిని నేనును నాకు నట్లుగా
నే జరిగెన్ సమస్త మది యెస్పుకు నిన్ననలేదు, గత్నినీ
రాజనయోగ్యలోచనుని రాముని నా హృదయాభిరామునిఁ
రాజయి కాన కంపెడు వరంబున నంచనఁ నన్ను జేతువే

ఉ. సత్వముగల్గు కైకకును జానకు భర్తకు నాకృతాభిమే
కాత్వము నేను కోరితినె? కానలనేనియుఁ దీసికొండు నో
కస్వారమాణమద్ధృదయకంధికిఁ గట్టను గట్టు! నా మన
శ్చత్వర మగ్గిపెట్టకును శ్లాఘ్యసతి! యంజలి పట్టి వేడెదఁ

శా. ని న్నేమన్నను దప్పులేదు మతి కానీ! భార్యయై భర్తనే
మన్నిం దప్పని, బిగ్గ నేడ్చుచును శయ్యండిగ్గి కైదోయితో
గన్నుల్ కప్పుచు గంధరాబిలసఘోద్గారాశ్రురోదస్వనా
పన్నం గోసలరాజకన్య ధరణీపాలుండు కైకొంచునఁ

మ. అవునమ్మా! రఘురాముత్తల్లి నను నేమన్నన్ సరే తప్పు లే
దవురా! నీ యనకున్కి నీదు సుగుణంబయ్యెఁ హృదంభోజసం
భవసుఃఖమ్మును వేలయేం డ్లకుముచున్ బల్లెతి మాటాడ నీ
సవసుఃఖమ్మును నోర్వలే వనుట యైన న్ని గుణంబే సుమీ

శా. ఇన్నాళ్లోర్చితి వింతయోర్చుకొన లేకేసోతి వీ సంజ నా
యన్నా! దేహము నాత్మ రెండు విడిగా నైయుండె నాలోన నా
త్మ న్నిన్నంటుటయుంటి నిచ్చటను గాదా! రాముఁ డా నేన యా
సన్నుండై భవదీయగర్భగతవాసం బేల చేసెన్ సతీ!

ఉ. తీవ్రము గాఢమౌఁ బ్రణయతేజము నా జనకుండు నేకప
త్నీవ్రతుఁ డా మహాపభువు తెచ్చిన కోడల! చిన్నచూపుగా
సువ్రతురాల! నిన్ను మతి చూచితి నన్నది కామరోగగే
హవ్రణమే భవత్ప్రశమితాత్మ కగౌరవభావ మయ్యెనా?

శా. చానా! యెవ్వడునేఁ బురాబహుజనుస్సాంయాత్రికత్వంబునన్
దా నిత్యాగ్నియు నిశ్చలాత్మకుఁడు బ్రాణాయామనిష్ణుండునై
లూనాఘుండును నైనఁ బైజనువునన్ లో నేకపత్నీవ్రతుం
డౌ నా పూర్వపుజన్మలందు నియతంబై లేదు తద్ధర్మమున్

గీ. తండ్రి తెచ్చిన భార్యతోఁ తనయుఁ డైనవాఁడు
తృప్తుడై యుండు నిశ్చలధీకుఁ డతఁడు
తొల్లిటి బహుజన్మల గృహస్థుండు వాఁడు
మలచుకొనినట్టి యింద్రియములు గలాఁడు

చ. శ్వశురులయండ లేదని విచారము పొందెదు పిచ్చిదాన! నీ
శిశువయిపుట్టె లోకముల సేగిని మాన్పెడు రామచంద్రుఁ డా
శిశువును నీకుఁ గాదగిన చెట్టనినంబుల లేకపోయెనే
వశమయి పోతి మిద్దఱము వానికి నావిధికిన్ బిసాళికిన్

ఉ. ఇంటను స్వర్గలక్ష్మివగు నింతికి నీకు దొసంగు చేసితిన్
గంటికిఁ గామపుంబొరలు గ్రమ్మెను, జేయమ లేదటంచు నే
నంటిన? నీ మహాశేమగుణాపహరుండను నీదు నిందయుం
బొంకెను సర్వయోగ్యుఁడనుబొల్తుక! దానికిలేదుదుఃఖమున్ ౧౪౭

చ. పతి సతి కెన్నడైవమగు భర్త కృపాళుడో నిర్దయాత్ముడో
సతి మతి యందుఁ ద్వాదృశే ప్రసన్నతమాలిన ధర్మలోకముల్
గతిచెడిపోవు, నండగొని కాదఁకు నిన్నును బట్టి సత్పతి
వ్రత మను భావ మిచ్చటను రాఘవ లంతిపురంబులందునఁ

వ. నన్ను క్షమింపుము ప్రసన్నవ్ర కమ్మని రా జంజలిఁబూని కౌసల్యా
ప్రసాదనంబుఁజేసిన నాయిల్లాలు పతిపాదంబులు స్పృశించియా•యన
ఓమ్మున నాని యేడ్చి పతికరపరిమార్జితశిరోజయై యిట్లనియె

సీ. నీ ధర్మనిష్ఠయు నీ సత్యవాక్యాల
నవ్రతనిత్యశ్రద్ధాక్యంబు స్వామి!
యే నెఱుంగుమఁగాని యీవేళ నాబిడ్డ
యాఱునాళ్ళుల వనంబందు నునికి
యాఱుయుగంబుల ట్లాత్మలో వ్రేఁగెక్కి
యో ర్వజాలకపోతి నుర్వినాథ
శోకకోపమ్ములు చూడఁగా నొకయెత్తు
తద్వశమైన చిత్తంబునందు

ధర్మసత్యభావంబులు తలఁగిపోవు
ధైర్యము సహసాధా విశ్లథంబుఁగాంచు
శోకదాసిని నానాల్క నాకు మీఁదె
నన్నుఁ గైకోవె ధర్మసనాథ! నీపు

చ. అదయుఁడ వీవు నాదెస నటం చనినా నది మిథ్యయం చేమిం
గుదు దయలేనివాఁడ వనుకొందునె నాకడుపుక ఫలింపనాఁ
గొదమను నీవుగాని కయికొన్నవిధంబున నీ మనోఽంతరం
బొదిగిన నాదెసం గలుగు నుజ్జ్వలమా దయ బుద్ధి కందునే?

క. నేనే నీవును నీవే
నేనును నాబిడ్డ నేను నీవును వెన్నఁ
నే నన్నది నా బిడ్డకుఁ
బో నీకును నేను గాకపోవుట కాదే! ౧౫౭

వ. అని యనోన్యానాభితర్పణులగు నయ్యాలుమగలు సంగమవారి
యొకఁడొకఁడు పరివాహవేగంబునఁ బొడుచుకొని మబ్బుల వెనుకకు
లాగి సమ్మక్తినిఁ గాంచి నట్లుండ రాజు కునికినట్లు కునికి కన్నులు
తెఱచి యిట్లనియె

సీ. జాబిల్లి వెల్లులు చాళ్ళుమున్నిన మింట
దిమిరపుంజం బగుదెంచినట్లు
లానందధామ మైనట్టి నాయెడఁదలో
గాఢాంధదుఃఖరేఖలు చెలంగె
నచ్చగల్ మైఁడాలు విచ్చువేలుపునీట
దితిజసంతతి క్రమ్మఁదెంచునట్లు
లతనిపట్టాభిషేకానందపులకిత
మైన యెడంద శూన్యత భజించె

నట్లె యపవర్గలక్ష్మీ తా నరుగుదెంచు
నంచుఁ దెఱచిన గృహకవాటాంతరమున
మృత్యుదేవత చొచ్చినరీతిగాఁగ
నతివ! పొలుపఱె నా జీవితాంగణంబు

ఉ. పుణ్యమొ పాపమో మును సుఖమో మతిదుఃఖమొ మంచొ చెడ్డయో
మున్నఁబొనర్చినట్టిది పరిభుక్తిఁ గాంచినదైన కర్మముల్
వెన్నున వచ్చునే తొలఁగఁబెట్టుఁగ సంస్కృతిబద్ధమానవుం
డెన్నఁడు చాలలేఁ డనుభవేచ్ఛయె జీవికి లక్షణంబుగా

గీ. గొడ్డుటా మావి నటకితి దొడ్డిలోన
మోడుగునఁ బేర్మితో నీళ్ళు పోసినాఁడ
నీ వసంతమాసాంతము దేను ఫలము
లెట్లు లభియించు నని యేడ్చి యేమిఫలము?

ఉ. యౌవనవేళ సంతతిఫలాగమభావన చుల్కనైన యా
హావిలవేళ సంతువిషయంబున శ్రద్ధయులేని సంచల
ద్భావముచే నపత్యపరిపంథినిమిత్తకకర్మఁజేసి యీ
నా వయసప్పుడా కృతమునఁ ఫలమందుట యెందు నున్నదేగతిన్

ఉ. అప్పుడు క్రొత్త నేర్చితి శరాసనవిద్యను శబ్దవేధి నా
కప్పుడు మిన్న మన్న కన నైనదె? పుత్త్రుఁడు శబ్దవేధిగాఁ
గప్పెను నాడుకన్నులను గర్మ్మయుఁ దప్పకనచ్చె నేటికిఁ
దప్పకవచ్చుఁ గర్మ్మ నియంబగు నెప్పటి కల్ల నాటికిఁ

మ. నినుఁ బెండ్లాడను లేద యప్పటికిఁ దన్వీ! నేను నాతండ్రి న
న్ననుజేసెఁ యువరాజు వర్షబుతు సనూ్నా! మిన్న ను న్నేకమై
చనుదెంచెఁ స్తనయిత్నుమున్మరితగర్జాభర్జనాభీలమో
హనమై యాకసమ్ము వనం బలరె ధారానీతసూత్రాకృతిఁ

సీ. శంకావహాదారశంపాభరదములు
గుట్టలందున నేన్గుంపు దిగుగ
దిగివట్టి వానకాళ్ళుగ దూరగతతాళ
వృక్షములఁ వార్షుకశ్రీ వహింపఁ
బొదవెన్క నే జంతువుంబోయినను వనీ
చ్ఛన్నత శార్దూలశంకపొడమ
గిరిదరీధాతుకచ్చరమైన నదివారి
సర్వజంతువులును జప్పరింప

నెట్టిధ్వనియు స్పష్టమ్ముగా నేఁ బరింపఁ
బాచిబండలవోలెఁ గప్పలును బచ్చి
కలును మొలిచిన పల్వలంబులను బిట్టు
నుదరి మొరయుచు వీలులేకుండఁ జేయ

సీ. నిత్యసంధ్యాభ్రాంతినిబిడవనీవీథిఁ
బవలె శార్దూలముల్ బయలుదేఱి
గిరిధాతువుల నేల దొరలివచ్చిన కొండ
చిలువలవలె వ్రాదినులు వ్రవింప
నకులాయబలిభుజంబులు వృక్షశాఖాగ్ర
ముల వానలోఁ దపస్సులను నెఱిప
గాలమేఘావృతాకాశమ్మునను దిక్కు
లెలియక తరణి నిశ్చలత పొందఁ

బట్టిన మొయిళ్లు దున్నలనలెను నచ్చి
భల్లములనలె మురుబిళ్ళనలెను ద్విగద
ముల విభమ్మున నాకాశమున జరింప
నాకు మృగయాభిలాష మనంబు దగిలి

ఉ. కైవిలుపూని యంపపొదిఁగట్టి రథంబున యూవనోదయ
శ్రీవిభవంబునఁ గలవరించుచు నేర్చిన శబ్దవేధియో
గావ్యవసరంబు నింద్రియనికాయపుఁజేతను లోఁగిపోయి తీ
వోవరులైన వన్యసరయూతటినీతటవర్తి నౌచునఁ

చ. నలుదెసలం దిరుల్ బలిసినం గనుపింపద రాత్రి గడ్డుగా
బలిసెను నీరుత్రావుటకు వచ్చిన దున్న నొకండు చంపితిఁ
గళమున గుబ్బువెట్టి యదిగాని పదాహతిఁ దీరవల్లి కా
వలి సడిచేయఁ జచ్చినది బాణపథంబున గుర్తుసట్టితిఁ

మ. పసునై గుండియ యేనిఁ జెప్పుదుఁ గళాప్రాచుర్యలోభంబు పో
వదు తా నొక్కట వేఱ రావలె వధింపంగావలెఁ బిట్టున
న్నది ప్రాణంబున కాసయై పెనచియున్నఁ సజ్యకోదండదా
రదనారాచవినిర్గమాధ్వమతిధారావ్యగ్రకర్ణుండనై

ఉ. సన్ననిమూతి కుండమ వెసం జలమందున ముంచు సన్వడిం
జన్నది బిట్టు దప్పివడి సామజ మొక్కఁడు తొండ మూఁది కై
కొన్నవిధాన వారి నదిగో నిశితోజ్జ్వలబాణలక్ష్యసం
పన్నత నల్లెతాఁడు విద్రువఁ బెడకొప్పున దాఁక నేసితిఁ

క. అదివఱ కెవ్వనిఁ గఱవని
కొదమయయిన తాఁచు విసపుఁగోఱ విధానఁ
వదలఁ జనిన యంపఱ యా
మదగజ మనుకొన్న చోట మల్లచఱిపుగాఁ

చ. హితతమురాల! రామజనసీ! మదనాగవిదారిఘోరఘీం
కృతి బకు లేమి వింటి 'నిని కేసలమైన యధగ్న మీ శరా
హతి ననుఁ జంపు నెవ్వఁడో యుదాన్ముని నేనును వానికేమిచే
సితి నతఁ డెవ్వఁడో నెపుడు చేసితి నెవ్వనికైన నెగ్గుగా? ౧౬౭

చ. అపు డెటువంటి నిస్పృ డెటు లట్లులనుంటిని మృత్యుదేవతా
విపులముఖాభిముఖ్యగతి వెక్కస మాచును, దేనుకొంటి నే
నపుడు శరాభితనుగు నయ్యెడకుం జనుచుంటి నేను దా
రిపొడుగునం దదీయ ముగకీకృతసుఃఖనిహాస్యమానుడై

ఉ. 'ఆకులు దుంసలుం దినుచు నస్యనసూత్కరవాంఛ లేక ని
ర్వ్యాకులచిత్తతం బగులయందును మత్సగభావ మేని చె
ట్లాకులు పట్లులుక నసనమై మను నన్నును జంపు నేమి లా
భాకృతికోరి యా యెవడొ యక్కట నిర్దయబుద్ధి యేటికో?

ఊ. ఈ జడ లట్లకట్ట దపియించెడు నన్నును జంపి యేమి కాం
క్షొజగ మెల్ల బావ్రకొను? సాధులు మెత్తురె దీని? ధారణీ
రా జిది విన్న వాని శిరస్సును నిల్చునె? ధర్మభావచే
తోఒజుడు నేలు నేల, జటులుండిన నిర్భయవృత్తి పొయెనో

ఋ. తను వే నాటికినైన నీ శరముచేతంబోలె నా దానికై
వనరక మత్పితృమాతృపాదయుగసేవాధర్మవిచ్ఛత్తిక
లిన యీ జన్మము తోడి యీ తనువుపై లేశింతయుం గోర్క నా
చను ధర్మాశ్వము వ్రయ్య నా చను భవిష్యల్లోక మేలాటిదో?

ౠ. నన్నుం జూచుక యంఘుయ్య మనఁగా నాతల్లియు దండ్రియుక్
నన్నుం జంపినవానిచేత మృతిఁ గన్నా నన్మయు న్నాన్నయుక్
నన్నుం జేయియుఁ గాలు జీననమునొ నన్నుక నదీవారికై
చన్నుక రాని ననుక దలంచి గళితాశాజీవు లే మావురో?

ఌ. అనుచుఁ జన్నంతసేపు విన్నట్టి నాకుఁ
బొలతి! పై ప్రాణములు పైనిబోరొ ననుము
వట్టికట్టియనలె మునిసట్టిఁజేరి
చూచితిని నాఁడు నేఁడును జూచినట్లు

చ. జటముడి వీడలేదు ముఖసంగతతేజము మారలేదు లే
నిటలమునందు మాతి మవి నిల్వెను రెండవు స్వేదబిందువుల్
పటుతరబాణఘాతవినిపాతమహోస్రము పంకమిశ్రమై
వటుతనువెల్లఁ గప్పిన్నది వానినిఁ జూచితి నే సతీమణీ! ౧౭౮

చ. జటముడి నీడలేదు ముఖసంగతతేజము మారలేదు లే
నిటలమునంకు మాతని నిల్చెను రెండవ స్వేదబిందువుల్
కటకట రామభద్రుఁ డనికారుఁడు కానన మేగువేళ సం
కటపడు నవ్వటూత్తమునికైవడి సాధుజనాగ్రయాయిమై

ఉ. చూచుచు నన్ను నమ్మునికిఁగోరుఁడు నీవలె నన్నుఁ దీవనా
రాచమొగోడఁ గొట్టితివి పాణిమునందున సాధువైన నేఁ
గ్రాచితినెట్లు నిన్ను వనరాజిఁ ద్యజింపను మున్ను, నిన్ను నే
జూచినదైనలేదు వివగుండను జెప్పుము నాకుదోసమున్

క. నీ కపకృతి చేసితినా
నా కదిచెప్పు మదిచెప్పు నాకని యముగన్
వే కన్నులు దీనములై
యా కోమలనదను నేమి యంచును జెపుమా!

ఉ. ఏ మనుదున్ బెగుల్చుకొని యేనును నిక్కముగాఁగ నీవు న
న్నేమియుఁ జేయలేదనిన నెంతయు నూర్పును గొంచతండు తా
నామెయి నిద్రమేల్కని ఘటాంతరమంచున వారిఁజూచి నీ
రేమియు లేమి శైవలిని కేగి జలంబును దెచ్చిపెట్టవే!

క. అని నన్నుఁ బంపిరి తండ్రియు
జననియు ననునిదగ్గిలేపి జనుపాంధులు లే
వనులేరు ముసలివారలు
చనుదెంచితి నిటకు నీవు చంపితి నన్నున్

చ. నను నెదిరెయో మృగం బని మనంబున నెంచితివేమొ యన్న, నా
నని గజపానవిభ్రమము నందితిఁ జేసితి నిట్టిపాపమున్
జనువునఁ దీరకాని దన, జాల్మని నన్నును జూచి నీవు చం
పినయది నన్నఁగాదు విను వృద్ధుల నా యల తల్లిదండ్రులన్

మ. టవళిం జంపితిగాని నన్నెదురుచూడంజూడ నక్కబిల్వ నే
మవు నాతల్లియుఁ దండ్రి వారి తప మేలా సాగు? నీపాటికే
రవ్వలుక శోకము, దప్పి నాల్క-తడియారక మత్పితౌదుర్గం
తవిధాన్లానమనస్కు లేమగుదు రన్నా! నన్నుఁ గన్నారొకో౧౮౧

ఉ. ఇద్దఱుచీఁకు లిద్దఱును నృద్ధులు వార లొకళ్ళొకళ్ళకుఁ
దద్దయు నేమి సాయసుగుదారియు నున్నది పెద్దకొండకో
మ్మద్దరి వాఁగిల నిద్దరి కలట్టిది యేమి పొసర్చు సయ్యఁయో!
మద్దుచితంబు మత్పితృపమున్ననసువ్రత మెల్ల నాఁతపో

క. ఇక్కడికిని మా యాశ్రమ
మొక్కడు గట నెవరుచూచుచుండుదు ననుఁ నీ
వక్కడికిఁబోయి చెప్పుము
యిక్కరణిని నైన ననుఁ నెఱుఁగని పితలఁ

ఉ. నీ వయిపోయి చెప్పినను నిన్ను శపింపరు, కోప మూరు సం
భావనగాఁగఁ జెప్పుము, ప్రమాదమునచ్చున యెట్టినారికిఁ
నీవలె దుఃఖసంభృతుని నేరుఁగ త్రిట్ల, నెఱుంగ కేవియో
నీవును జేసినావు, ధనునిజ్వలనోగ్రశరంబు తీయవే!

మ. తనుమగ్నంబుల వేధ చేయుచును బాధాదుస్సహం బయ్యెడిఁ
నను రక్షింపు శరంబు లాగు మన నన్నా! నిన్ను నీకీతిగా
గొనిపోదుంజుమి వారివద్దకన, నాకుఁ నద్ది నన్నుంగద
ల్చిన నా ప్రాణముపోవు, బాణము పెకల్చిం బ్రాణమోలంబులఁ

శా. వారుఁ ననును జూతురేని మరణావస్థాగతుఁ దుఃఖపుఁ
వారాశిం బెనుఱుంఱు పుట్టిపటులా వద్దచ్ఛాసుంగొంచుఁబో,
నారాచంబును దీసివేయుననుచు న్నాకన్నలం బ్రహ్మహా
త్యారీఢాగతదుఃఖరేఖఁగని యాస్తోకోచనాభ్రాతుఁడై

వ. అప్పటికి డగ్గుత్తికపడుచున్న గొంతుతో నేను బ్రహ్మసత్యమును
గాను, శూద్రయందు వైశ్యాసత్యమును, బ్రహ్మహాననరీఢాదుఃఖమ్ము
పడవుమని బాధకుఁ దాళలేక యమ్మ్మ తానే పెట్టికిఁకొనఁబోన నే
నా శల్యం బపనయించితి సతండు నవికారుండు విచేష్టుండైన నా
నెత్తురు నడిగి

ఉ. హంస త్యజించి చన్నదగు నా చిఱువెచ్చ కళేబరంబు నా
యంసమునందు వేసికొని యాతని చెప్పిన పుంతవెంట ని
స్సంసరణుల్ సుతాగమససంగతనేత్రబిలుల్ శరీరని
ర్మాంసులునైన యామునికుమారునితండ్రిని దల్లిఁజేర్చితిఁ ౧౮౮

క. నా కాలిసన్నడిగి విని
యా కోఁచలు తండ్రి! నీవురా! మసలితి వే
లా కూలంకష రేవున
నీకై యెకురెదుమ చూచి నిలచితి మిచట్ల

క. నీ నిలుచు త్రోవ వెకుకను
రానైనం గన్నులేక రాలేము కదా
మా నాయన! నీ రిటు తె
మ్మా! నాలుక పిడుచకట్ల మిహికాస్పర్శా!

ఉ. ఇంతకు నింపుఁబెఱుఁగని యీఁతలుగొట్లుమ నుంటి వేమొ నా
సొంతలు దల్లి సొంత మతిఁబుట్లునో కొండొక చిన్నియల్క? మా
సంతస మెల్ల నీవె కద, జన్మకృతార్థత నీవ! పల్కరా
వింతయుఁ దండ్రి! నీవ యిటు లేచిన మాఁబ్రదు కేమి కావలెఁ

చ. అని కురరీవిలాపములయట్లుల బల్కిన యత్నతోగృహీ
తనిభృతవాక్యుఁడై దశరథక్షితినాథుఁడ నేను, గాను మీ
తనయుఁడ, వానకాఱు నృపదర్పణశీలము వచ్చి వేటకే
గిన మృగయావ్యధామతిని గేవలశబ్దవిభూతలోభినిఁ

ఉ. తోరము మాఱువెట్టికొని దూరమహీరుహశాఖయంబు స్రం
బేరమకేగ హ సనినిపీతమహాసరయూజలధ్వనిఁ
వారణమంచుఁ గొల్తిని భాణనిపాతము వెంట దా నభ
ర్నాగభమాణ మిద్ది యని రమ్యకుమారగళస్వనంబుగా

ఆ. అంతనొత్తు చెట్లునందున్న నే ధాత్రిఁ
గూలి యొడలు దులుపుకోనులేక
మీ కుమారుఁజేయు నాకృతక్రియా
కథన మెల్లవించుఁ గదలివచ్చి

శా. మీకుం గన్నులులేవు మీ బసులుగా మీబిడ్డ మీపాణి మా
శోకాకారము నేను జూచితి నసృక్ఫాలాకృతాపాథయా
ప్లీకుఁ ద్యక్తఘటుఁ ముఖావికృతుఁ బ్రస్విన్నాంతఫాలుఁ బిత్మృ
ప్రాకామ్యవ్రతలోపదుఃఖవచనప్రారంభరమ్యానుఁ ౧౯౫

క. నీకే యపకృతిఁ జేసితి
వాకొనుమని యడిగినాఁడు పరమపితృసప
ర్యాకోవిదాత్మ! నీవా!
నాకా! నీ కది పొసగుచు ననుఁ బెదఁ గలదే?

ఉ. లొగ్గిడి శబ్దవేధిగతలోభముఁ జెప్పితి, నింతయేడ్చి యా
యగ్గివలెఁ దహించు శర మాతల లాగు మటన్నఁ గాదు నీ
వ్రమ్గెడుఁ దల్లి తండ్రులకు మామకపాపము పాణిశేషముఁ
దగ్గరకైనఁ గొంచుఁజనెదఁ దుదిచూపునకైనఁ జేసెదఁ

మ. అనినం జంపుట బాధవెట్టుటకు మేలంచాడ నమ్మ్రొక్కితిఁ
వనిఁ గ్రొన్నెత్తురుకంఱు యెట్టసరయూవారిఁ భవత్పుత్రు గం
డితి బ్రీతుఁనఁజేసి మీరటకు రానేలేరటం చప్డు వె
చ్చసి మీతండ్రికళేబరం బిదిగొ యంసంబందు నేఁ దెచ్చితిఁ

గీ. అనుచు వారల యొడులందు నతని నుంచి
వారి వేళ్ళను గైకొని బాణపాత
మైన గాయంబునందున నంతటఁ స్పృ
శింపఁజేసితి వారు విస్పృహులుగాఁగ

క. నే నిటకు వచ్చి చెప్పుట
గానీ నా మంచితనము గాదు కుమారుం
డె నీవ్రు పోయి చెప్పుము
మా నాయనకుఁ శపింప మతి పుట్ట దనెఁ

క. మీరలు మీఁడగు దుఃఖాం
భోరాశిని మున్న యెలుకఁబోసికొనుం డే
దూరము పోవను శోకముఁ
దీరిన యాపైని నన్నుఁ దిట్టుఁ డనంగా

ఉ. ద్రమ్మాన్పడి చీఁకుదంపతులు రాయిడిఁ దాళుకొనంగలే కసూ
చొన్పితి మమ్మ్ల నారకపులోకమునందు నంచునుం
గన్పునఁగొట్టితె చెఱుకుకాండముకైవడి నీవ వచ్చి యా
నన్పుల మాటఁదెచ్చితివి నారస మీవె వెలార్చివట్లుగఁ ౨౦౨

మ. సరనాథుం డెనఁడేనిఁ దాఁ జెలిసి వానప్రస్థునిం జంపినఁ
సురనాథుండయినఁ ద్రివిష్టపపదచ్యుతాభావిలుం డౌను గా
వరమై మౌనిని జంపఁ దచ్చిరము భూపా! సప్తధా వీథిలు నీ
పరమాజ్ఞానకృతం బిదే బ్రదికిసోవంజాలి తీ నాటికిఁ

ఉ. నీయెడ నా కుమారునకె నిక్రపుజాలి జనించె నీవుగా
నాయెడ వచ్చి చెప్పఁగ మనంబున నెంచవయేని నీ శిర
స్సాయెను వేయిముక్కలు దయార్థిని వచ్చితి బిడ్డఁడెచ్చినా
వీ యెడ కేమిచేయుము సరే పొసరించితి వజ్ఞ తామతిఁ

వ. అని కుమారుని శవంబుపైఁబడి తండ్రి! పలుకవేమిర! యిప్పుడ కద
నీరు తెత్తునని పోతివి. నీవేబ్రికుకైన నుమ్మేమి చేసితివి. దూరే
త్యుండ వని సంతోషించుటకైన లేకనోయెగదర నాయన్నా!
యాపరిష్కమైన యశనిపాతంబుచేవలె నైతివి. అయ్యో! నీవు చేతి
కందిచ్చుచుండనీ కరమ్ములో మృణాలనాళంబులో తెలియఁజాలక
కన్నులులేని మేము నీ కరంబులే పట్టుకొని వానికే సంతోషించి
తిమి గదోయి. అయ్యో! తండ్రి! సూరోదయమైనదా? అగ్ని
సంధానంబుఁజేయుము, నీ యధ్వ్యయనవింపచీనాదంబు చెవులఁ దవు
లుట లేదేమి? నే డేమి పాపము వచ్చినది. అయ్యో! నీ తల్లినెట్లు
పట్టుకొందును? గొడ్డఱచిన ట్లఱచుచున్నది. అప్పుడే యమసదనాభి
ముఖంబుగ నెంతదవ్వు పోయితివి. కొంచె మాగుమోయి, మేము
కూడ వచ్చుచుంటిమి.

క. నే యమునితోడఁ జెప్పెద
మాయయ్య కిమింపు మితఁడు మాతృపితృసప
ర్యాయుక్తుఁడు నిష్పాపుఁడు
నీయెడకుం గొంచుఁబోకు నీరజతనయా!

క. నిహతుఁ డొక క్రూరకర్మ
ప్రహతుండై యుద్ధవీథి బాణహతులయై
విహరించు వీరులంబలె
విహారయోగ్యుండు స్వర్గవీథుల వితఁడుఁ

గీ. రాచజోదులు సంపర్శిహారంబులందుఁ
బిక్కచూపక నిలచి నిర్విషయమాఁ బ్రి
తాపరాసులు హత్తులయి తారు నే గ
తిం జనెద రా గతిం జను తిష్యవదన!

గీ. సగరకై బ్యులును జనమేజయుఁడు నహుషుఁ
డుసు దిలీపుఁడు నిక్ష్వాకుఁడును రఘుండు
దుందుమారుడు పుణ్యసందోహు లే గ
తింజనెద రా గతిం జను తిష్యవదన!

మధ్యాక్కర.

స్వాధ్యాయనిరతులు సర్వసాధులు క్ష్మాదానకుశలు
లధ్యేషణారమ్మ్ల లనఘు లవనిపు లాహితాగ్నులును
సాధ్యతపోవంతు లెల్ల చనకైన సాధులోకములు
నధ్యాపకులు పోవునట్టి యమృతలోకాళి నీ వేగు!

మధ్యాక్కర.

ఏకపత్నీవ్రతు లమృతు లే లోక మే లోకము త్త
మా కోటిదాత లే లోకమహితు లా మహితలోకములు
నీ కాలితోర్పివకుం దుదిని నిలుచుత నిభృతుఁడై గురుని
యాఁకలో నిలుచు శిష్యుని గతాధ్వమ్ల లగుత నీ కైన

క. అకుశలగతిం జనరు మా
మకాన్వయులు నీవునైన మాబంధువ వా
సుకృతనిభృతలోకంబుల
కకృష్ణసథచారి! చనుమఁ రా! మా తండ్రి!

చ. అని జలముఁ గ్రహించుచుఁ బ్రియాత్మజాపుణ్యజగత్ప్రమాణవ
ర్ధనమగు సంపవృత్తిఁజనఁ దాపసిబిడ్డఁడునుఁ బ్రభుక్తుఁగో
మనుకువగాఁగ మింటను విమానమునం గనిపించు తండ్రితో
ననియెను మీకుఁ బుత్త్రిఁడఁ గృతార్థుఁడనం చని దోయిలించుచుఁ

ఉ. లోలుభమైన యీ మహితలోకము లేదవ మీదయార్ద్రికే
ఖాలసమానవైభవసుఖంబున మీరును మీ మహాతపో
హేల మదాశ్రలోకములకే చనుదెండని శ్రీ విమానకో
త్తాలపథంబునం జనియెఁ దండ్రియు నంతన కొంత తేరుచుఁ

వ. కొడుకునకు మిగిలిన కర్మ సమాప్తంబుఁజేసి నన్నుఁగని యిట్లనియె, రాజా! నీవు నన్నింక వడలిపొమ్మ్ర, తెలియక చేసితి ననుకొమ్మ్ర, న న్నొక్కబాణంతో నపుత్రికునిఁజేసితివి. తెలియక చేసిన యీ కర్మ నీకు బ్రహ్మహత్యతేము. నేను నిన్ను శపించినను నీకర్మ నిన్ను శపించదు

క. నీవును నావలెనే పు
త్రావిరహశోకమున నంతమందెదు నానా
జీవుల నానాకర్మల
నావ నానాఫలంబు లంటియయుండున్

ఉ. ఇట్టులె పుత్రునింబడిన యేగెద మేగక కాలుసేయి లే
నట్టి మముం భరింపఁగలయట్టిఁ డెవం డన నేను మీకు మీ
పట్టివిధానఁ జేతు నన పల్లన నవ్వి ముసీంద్రుఁ డిట్టి నీ
యట్టిఁడు పాప మే కృతమొ యమ్మునఁదాఁకితి మత్సుతాసువున్

క. నీకర్మ బలీయంబగు
నీ కరుణాహృదయఫలము నెక్కొనిమృతియుం
గాకయ పోవదు కానీ
నీ కొడుకునియోగ మొకఁడె నీకుఁ గతంబా

వ. ఓయి! కాదు నీసైదసంకువ్ర, నీవురాజవ్ర, లోకారాధనము దీనికన్న నీకు గొప్పధర్మము, అటనీదారుకాష్ఠచితిఁ జేసిపెట్టుమన నట్లే చేసి చితికి నేనే యగిపెట్టితిని; ఆ మునికుమారులు స్వర్గారోహులైరి

ఉ. అమ్మునిదంపతుల్ తతచితాగ్నిశయాతలు నాఁడునున్ బ్రదో
షమ్మున నీపదోషమున సంస్మృతినచ్చెను నాకుఁ గగ్గపుం
జమ్మును భావసంగతివిశారద మా ఫల మూనువేళకున్
గమ్మిన దీ శ్లథాసఘనకంపము నన్నను జేత నూనవే!

ఉ. ఆ పదునాల్గువత్సరము లౌటది యేనియొ? కార్తికాచ్ఛరా
కాపరిపూర్ణచంద్రికలుకాకృతి రాముని నవ్వుమోము నే
నోపికఁ జూచుటేమొ? యదియున్నదె? యెక్కడిమాట? మానిదా
శాపము వచ్చి నాదు నసుపద్మముముంగిట నిల్చియుండఁగా ౩౦

ఉ. లోకములో నయోగ్యసథలోలుపచిత్తులనైన బుత్రులం
బోకడ పెట్టరే, నిగమమూలసుశీలుని సాధులోక త
ద్రాకృతి నల్లకల్ల్లాజిగులా నునుగన్నుల వెల్లుబిడ్డనూ
బోకడవెట్టితిక్ సకలపుణ్యసథంబులు బాహిరించితిక్

క. రాముని తల్లికి నీకును
సౌమిత్రికి జనని కల్ల చానకు మీకుక్
నా మగనితనము చచ్చిన
దా మగువకు నేను భర్త నాదానవికిక్

మ. పడతీ! యిన్నిదినాల కేను బుసిశాపం బొం డబదంబుగా
నెడఁదం గాంచితి పుత్రహీనుపుగనే మృత్యుపతిక్షిప్తుఁడై
చెడగాఁ దిట్టెను మాని, కోడలివనీసీమం పరివేశించుటం
జెడితి న్నానికిఁ బుత్రశోకమతిఁ దోచెక్ సుంత వ్యత్యాసమ్ుక్

మ. మునిశాపంబున లేక యిందియఘటాపూర్ణాలతల్ సుంత క
న్నును గన్పింపమి దేహకంప మిదియు న్నాల్గొన్న మాంద్యమ్మునా
తన్నులగ్నంబుగ నుండె నివ్వి న్మృతియుక్ దా విపరీతపక్రియా
జనితం బీదృశమై ఘటించునో మునిశబాహ్మ్యాతిక్రాంతిగా

క. నా కొడుకులు నా కోడలు
నా కాననసీమనుండి యరుదెంతురు నీ
వో కౌసల్యా! వారికి
వాకొను మీ చెప్పినట్టి వచనము లెల్లక్

శా. తాఁగౌసల్యయు విస్మృతిం గమ సుమిత్రా?! చెప్పు నీవైన నే
రేఁగుంబట్టకొ వారిసిపెట్టుకొనుడీ! శ్రీరామచంద్రుండు న
న్యాగోలోమిని బోలు జుంజుఱుతలం దానమ్మ సాకేత మా
జోగిం జెప్పుము నేను జెప్పితినటంచుం బొల్లులేకుండఁగక్

ఉ. ఓరఘురామ! నీవు మటియొక్కఁడు జన్మము గోరెదేని శ్రీ
ద్వారతిఁ జూడు కామగుణదాసునిఁ దండ్రిని నెన్నుకోకు దు
ర్వారవచోనిబద్ధు బహుభార్యనిఁ దండ్రిని నెన్నుకోకు మీ
తీరని తండ్రిమాటఁ గడతేర్చెదు శాంతము లేక యుండుమీ!

శా. తండ్రీ! రాఘవ! తల్లి! జానకి! సుమిత్రానందనా! లక్ష్మణా!
పుండ్రేక్షుసదరాసనాభతనుసంభూతమ్యతిప్రేంఖణుల్
గుండ్రగుండియ గల్గు తండ్రిసయి మీకుంబ్రేమయుం గల్గునా!
వేండ్రం బెక్కిన మీరు నాపయి గ్రుధావిష్టాత్ములా చెప్పుఁడీ!

ఉ. ఏనును నేకభార్యుఁడను నింకొకజన్మముసందుఁ దండ్రినై
దానును నాకు బిడ్డఁడయి తారసిలంగలఁడా? రఘూత్తసుం
డే నిపు డాచరించిన సుహృత్ప్రతికూలనికారనిష్కృతి
త్రాణము నాచరించుటకు దైవము నట్ల దయతోడఁ గాంచునా?

ఉ. ఏ నొక వ్యగ్రజీవిని మహేశ్వరమై చనుదేజ మిట్లె గ
ర్భానికి వచ్చి నన్ను దయఁబ్రోచును, స్వామికి నెంతచేసితిన్
దానును సిగ్గులేక మఱి తారసిలు న్నను బిడ్డఁడై కృతా
జ్ఞానిని స్వామి కైకొనుట సాపుట యుండునె దుఃఖతప్తునిన్

వ. హా రామచంద్ర! ప్రత్యుషఃపవమానసాధుసంచలితమృదునీరజాత
కందళదళాభిరామలోచన! హా! రామభద్ర! కారిక్షికసౌగంధమాసీ
స్వచ్ఛజైవాతృకావృత్తసుధామండలముఖమండల! హా! రఘువంక
నారాయణ! దోరగ్రసమవర్తిచండకోదండవినిర్గామితైక పృషత్క
విదారితానేక యాత్రుధానమండల! హా! ప్రతాపవిష్టరశ్రీవస!
త్రిస్సప్తవారకృతరాజనేలోకనిర్ధూమధామజామదగ్న్యమహాప్రతాప
గృహీతశిష్యచూడామణి! ఓయి! యోధేశ్వరేశుఁడైన జనక
రాజునియల్లుఁడ! ఓయి! రెండవబ్రహ్మయైన వశిష్ఠమునియనుంగు
బిడ! ఓయి! స్త్రీలోకచారిత్రాస్యాకృతి యయంధతమ్మ ముగ్ధాద్దుల
వచ్చి చూడకుండ నుండ లేని యమృతమూరి!

గీ. కూన! నీతండ్రి వనిపించుకొన్న భాగ్య
మిదియు నాప్రాణముల కెదురేక్కి కూల
ముద్రుజమ్మగ నున్నది ముసరుకొనియె
జీవితప్రభూణ మిన్నరుల్ చెక్కినట్లు ౩౩

గీ. అంతఁ జీకట్లు బలిసినయట్టి బలుపు
కలుపుదీయని వరిచేనుకగణి బలిసె
మలుపు తిరిగిన కాళిందిజలము లలము
కొన్న నడిపాయ విసు రొడ్డుకొట్టినట్లు

సీ. ఉరగఫూత్కారవిషోగ్నిజ్వాల
లలమి క్షీరాంభోధి యసితమైన
రాహుగ్రహోగ్రదంష్ట్రాసూలనైల్యంబు
లొలసి చంద్రజ్యోత్స్న మలినమైన
నగ్నిగృహీతసమోపగేహజ్వాల
లారగ్వధకిసాలయములు పొదువ
బ్రహ్మహత్యాసమాపతితాఘపంకంబు
బహుమహాకృతుకీ రి ఁ బొడుపటుప
నెట్టులుండునో నృపుమన స్నట్లు లుండె
నెట్టు లుండునో యిరులు పెల్లేచి రాజు
నంతిపుర మట్లు లుండె నిరులు

శా. ఆమ్రేఁ గ్రమ్మిన గాఢరాత్రమున నే ప్రాణంబు స్తభించెనో
యే ముగ్ధానలరేఖ చల్లనడెనో యే మన్న మన్నయ్యెనో
యే మింటం బరిణాహ మంబుకొని సాహిత్యమ్ము కోల్పోయెనో
యా మ్రేఁ, గ్రమ్మిన వంధకారములు రాజాంతఃపురంబంధకార

ఉ. విద్రుమ సజీవనమయి వెక్కసమై చన రాత్రి, మంకురా
బద్ధము భద్రఘోటకము పార్శ్వగవాక్షసమాగతోషడ
ద్బుద్ధనవాంశుపుంజమును ముట్టియఁ దిప్పి విభీతనేత్రమై
బుద్ధివిహీనకాంతిఁ బ్రసరించెను గన్నుల కోసలంబుఁ

శా. ప్రాచీసంగతిపింగలోజ్జ్వలకుషఃప్రారంభరేఖాప్తి
ప్రాచీనాగతభద్రజీవులు కృతిప్రారంభసాకేతసీ
ధీచైత్యాంగణసుప్తయజ్వలు పరాధీనాసువుల్ నేటికిఁ
శోచిష్కేశునకుఁ సకాలనతిదీక్షుల్ కారు నిదాఘాంతుల్ ౨౬౮

శా. సాకేంతంబున దాఁకె వారము పయిన్ స్వాధ్యాయనాదామృత
పాకాహ్వ్యంబు నుషస్సుబాలతరణిపాలేయశీతాంశుమా
లాకోణాంచలమంజుసంచలితకల్యం బల్లన వచ్చి, పూ
రేకల్ విచ్చి మనస్సుఁజొచ్చి వరనారీనూపురారావముల్

క. బారెడు ప్రొద్దెక్కియు రా
జారూఢాంతఃపురంబునందున మేలో
లే రెవ్వరు జాగన్ని
ద్రారూఢులు నెల్లరును శ్లథాంగులలోలెఁ

గీ. వట్టి యాచారదాసులు వందిమాగ
ధులును మాత్రి చిరంతనస్తోత్రములను
నెఱుప నలవాటుకొలఁదిఁ బంజరశుకాది
పక్షులును ముక్కలాడించే బలికినట్లు

వ. అంత సౌఖశాయనికులును స్త్రీ వర్షధరులును నీ వారముదినము
లల్లే యేగుదెంచిరి, పరిచారికలు స్నానార్థము జలంబును నగురు
కస్తూరికాదిద్రవ్యంబులును నీ వారముదినము లల్లే యూగక
యూయ తప్పఁ బచి యుండిరి, సర్వాభీహారికకర్పయు నైవేద్యమ్ము
కాని భోజనపాత్రివలె నిత్యమువలె నల్లే యుండె

సీ. అదియు సూర్యోదయం బైనదా యైనది
కుముదచయెండలు మేన గ్రుచ్చుకొనెను
నీ సూర్యకిరణంబు లింతింత చిన్నవి
నడిమిని విఱుగక నదపఁబచు
రక్కసచీఁకటి నిక్కిన ముండ్లివి
తుదలు తెల్లనయాఁచుఁ బొదలుగాని
యివి సూర్యకిరణమ్ములే యన వీలులే
కున్నది, యూనన నున్నదయ్యె
నైన నఖశిఖాపర్యంత మమితకంప
మానలై కామినులు ధరాజానిశయ్య
కడకు బొట్టనవేళ్ళపై నడఁచిపోయి
కనిరి దృక్తైక్ష్యమది క్రమక్రమము హెచ్చ

ఉ. ఈ గతరాత్రి పాడుకల లేమికలల్ సకలంబు వచ్చె స్వ
ప్నాగతమైన దుష్కృతము పాపిష్ఠమ యైనది యంచు లోపలన్
సాగిన భావముల్ వెలికిసాగవు నాలుకఁబట్టి కాని య
ట్లే గుఱుతింపనై చనియె లేమల మోమున సర్వవాత్తయున్

క. వెనుకకు వాల్చిన బొమ్మలొ
యన పలచిరి రాజుఁజూచి యంగన లయ్యం
గనలం గనుగొని భూపతిఁ
గనుగొని వారిఁగని రాజుఁ గని యల్లంతన్

చ. అతితరభీతిమగ్నహృదయాంతర పట్టపురాణి తైలసం
స్కృతిరహితావదాతసువికీర్ణసతాలకలన్ విలోచనా
గతిఁ దొలగంగ్రోచి సుతు కానన మేగిన దుఃఖబాష్పసం
తతికలితారుణారుణధుతంబులఁ గన్నుల నింపె బాష్పముల్

క. హేమంతపాత్రిను
ధామంబయి తెల్లుపూవు తునుకు చెడిన యు
ట్లామెయి సుమిత్ర కన్నులు
భీమచ్ఛవి పొల్చి గ్రీష్మవేశంతములై

గీ. లిప్తలో సర్వమోహావలీనిలీన
గళతలిన్నబ్ధి మెల్లను బిలము వెడలి
యే యభిజ్ఞ పాణింబుల కెక్కి-నొక్కొక్క
యెల్ల యంతఃపురంబును గొల్లుమనియె

ఉ. ఇద్ధరు రాణులున్ వసుమతీశ్వరు శీతలదేహయష్టిపైఁ
బెద్దయు నార్తిమేఁబడి నిపీతమహార్ణవదుఃఖబాష్పలై
బ్రద్దలుగాఁగనై పడిన భాండములై హృదయాంతరాంతరా
పద్ధరితాంధకారబడబాజ్వలనోద్గతధూమరేఖలై

చ. ధరణిపుఁ డున్నయట్టి గది దాఁటి విరోదననిస్వనంబు ని
ర్భరమయి సౌధసౌధమును బట్టి ధరాపతిసర్వగేహబ
ధురమయి బిట్టుతోఁచిన వినూతన మాపదవెంబడిన్ మహా
సరసిఁ బతంగసంతతులు సారెకుఁ గూసెడునట్టు లేచినన్ 3౫౦

ఉ. అంతట నుంత్రులెల్లరు ధరాధిపుగేహము లేగుదెంచి వృ
త్తాంత మెఱింగి యశ్మనిభృత్తాకృత్తులై పరతంత్రలోచనో
పాంతపరిస్రవద్విధుర బాష్పకదుష్ణజలస్రవుల్ దృశా
పాంతవిసీలిమన్ నిలచినట్టిరు నిశ్చేయస్థులై యుండగా

క. హొగడికత్తెల బెత్తపు
బగెలకుఁ నిలువఁబడియెఁ బరిచారకులుఁ
బిగ్గగొనలేని యేడుపు
లుగ్గడ పెగ్గడలయంసు నూయకొనంగఁ

వ. అంత మూర్ఛాపాయమై సర్వభావనాసంస్తంభహేతువైన
మొదటి దుఃఖతరంగమ్ము కడచినఁ గాసల్య పతి మేనిపైవ్రాలి
యిట్లని దుఃఖించె

క. నా కప్పుఁజెప్పిపోయిరి
నీ కొడుకులు నిన్ను మటి వనీభూములనుఁ
సాకేనమ్మును జేరిన
యాకడకును నేమి చెప్ప మందువు సన్నన్

శా. ఆ తీవ్రవ్రతపాలకుండగు సుతుం డయ్యాయ్యో యేతెంచి నా
చేతోదోషముఁ జెప్ప నీ మృతికి రాజీవాక్షుఁ డే మందుమో
యా తీవ్రవ్రతుఁ గాననంబునకు నీ వంపించినా మంచిదే
మీ! తప్పించితి నీమపాణి మని వాఁడేమైనఁ బల్కాడఁడే

క. ని న్నిన్నేఁడ్లకు నంటిని
నిన్న నొకటి పొల్లుమాట నీ వది మదిలో
న న్నెఱపి యింత చేసెద
వన్నది నే నేరనైతి నయ్యా! స్వామీ!

శా. చేతస్సర్వపథానుశాసకుఁడు రాజీవాక్షుఁ డా బిడ్డ తే
నీతిం జెప్పెను గాదటే కొడుకుకంటెం భర్తయే పేర్మియుఁ డం
చా తాత్పర్యము నే నెఱింగితిని రాజా! నీవు నీ రీతిఁగా
జేతోవీథిని, వాని కాననమె పొచ్చెంబయ్యె నీ కంటెనున్

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No

ఉ. ఏఁచినకైకయంకుఁ గల యెగ్గునఁ బట్టపుదేవి నంచు నీ
వే చనుదెంచినా పీటకు నక్కటఁ వచ్చినవాఁడ విచ్చటన్
దోఁచదు నీకు నింకనికి తోఁగపుఁగిన్కను నింతలోన నే
లా! చన నేమిచేసినదయా! సను నీ సతి దొక్కమాటకున్

క. ఆ కొడుకుతండ్రి వౌదువు
నా కొంచెపువగాట కింత న్యాయమె చేయన్
నీ కౌసల్య యటన్నన్
నీకుం గల గౌరవమ్ము నిండెనె? స్వామీ!

మ. అనయోకుల్ సది కైక చెప్పిన నృపుం డాలించి తా నూగకుం
దును దత్ప్రీతికి రాఁడు నా గృహము నన్నుం గాని కన్గొన్నఁ గ
న్నొనలం దోసముఁజెప్పికొంచు భయమగ్నుండై మహాశ్వాసనం
బున నాయంచున గౌరవంబు నెఱపుచ్ భూమీశుఁ డిట్లయ్యెనో!

ఉ. ఏ నిటనుండి రామజననీ! యని నన్నును బల్కరింప వే
లా నృప! కాకపోయితినటయ్యా! మఱిస్పుడు రాముతల్లి నా
కాననవాసితల్లి ని సుఖంబుగ నుంటిని పెద్దకోడలన్
నే నిటనుంటిఁ గన్నులను నెత్తి కనుంగొన దేమి ధాత్రీశా!

మ. తొలిదైవంబ! మఱెంతచేసితిని! పుత్త్రుం డన్న పుత్త్రుండు నా
వలఁ గాంతారముఁబట్టి యప్పటికినిఁ వారమ్ము కాలేదు లో
పలనే యట్లులఁజేసి తేమి కరుణాపర్యంతముల్ నీదుచేఁ
తలు వేఱొక్కనృపాలవంశమున లేదా? నీకుఁ దాత్పర్యముల్

మ. ధరణీనాయక! పెద్దభార్య యిదిగో తా దుఃఖముంబొందె శ
ర్కరిలక్షీరముగాని నోరెరచి వేకకోవె! యూరార! శ
ర్కరిలక్షీరపుగిన్నెయే పగలెనా? కౌసల్య మొంజేసె నే
దురితం బీ దురితంబు సర్వమును నీతో నిండెనా! భూమిపా!

మ. అసిధారావ్రతుఁడైన రాముఁ డిపుడేలా రాఁడు తాతా! సుమం
త్ర! సమూహ్యాశ్వలవే త్తృపారిషదతీర్థా! మాకుఁ డంద్రీ! వశి
ష్ఠ! సరే! రామనిఁగోంచుఁ దెండు సముపోఢంబై నయత్యాహితం
బు సమస్తంబును జెప్పి తెండు రఘురాముఁ వీతకాముఁ సుతుఁ

వ. అంత నసంస్కృతశిరోజాత, సితసిచయధారిణి, నిరంతస్రవదశ్రుప్లు
ఢుకవిదూషితాభరణాంగోచన, పాణిసహితవయ్యాఁ బాణిరహితఁ
బోలినయామె నిగ సనమ సభూషణ, ముఖంబునందు మాత్రము
కుంకుమంపుబొట్టుకలది కైకేయాదేవి, రాజును రాణిని డగ్గుటకు
భయపడుచున్న యామెవంకఁ దనమాపు మఱలగాఁ గాసల్య
యాకోశించి యిట్లనియె

క. ఓ యమ్మా! కైకమ్మా
నీ యాడినమాట ఫలము నెక్కొ నెఁ గంటే
మాయుఁకె! ఫితోపాటు ధ
రాయోషయుఁగూడ విధవరాలయ్యెఁ గదే!

క. నీ కోర్కి నిండినది మఱి
నీకన్నులు చల్లఁబడియె నిఖిలధరిత్రీ
శ్రీకంఠమందు వేఁలగ
నూఁకొని యూరేగవమ్మ! యో కైకమ్మా!

శా. నాకేమీ! పతితోడ నగిచితిపై నఁ మర్గెద నీవు నీ
యాకారంబును భర్తృహీన మగు సర్వాశాప్రపంచంబు న
శ్లోకశ్రీకత బావుకొండు మఱి నీతో వచ్చు నీధాత్రి, వ
ల్లీకోదండమహీజపూర్తి కొడుకేలెఁ గాననాసీకముఁ

ఆ. నీదు ననుఁగుబిడ్డ నీరజాతాక్షుని
నతని నీవు నడవి కంపినాపు
నాదు ననుఁగుభర్త మేదినీనాథుని
జాగి నేనుగాని పంపినాను

శా. నీ పుట్టింటనె యుండె నీకొడుకు తన్వీ! యెల్ల కాలంబు నీ
వా ప్రేమం బఖిలంబుఁ జూపితివి నీలాంభోదమాలాచ్ఛవి
శ్రీపాకారుఁడు రామచంద్రుపయి, నీ చిత్తంబు నీరీతి ని
శ్చేపంబై చనుడెంచెఁ జూడఁగదె నీచేఁతఁ ఫలం బెట్టిదో? ౨౭౦

ఆ. అక్కివ! నీవు చేసినట్టి జోగులమ్మెతి
మిందఅమును మఱియు నిందఅమురు
నిట నయోధ్యలోన నట మిథిలాపురిఁ
దెఱువ! నీదు కరుణ దీర్ఘ గాని

చ. జనకుఁడు నల్సపుత్రుఁడు సుసన్నగసాక్ష్మి చేయు బల్కఁగ
విని కడునెయ్యపుంగరిను వియ్యపురాలని గాక చెలెలె
చనినటు జూచు, యోగిజనసంసమరోమణి కిట్లు చేసిరి
గనుకని నిన్ను నే సవతిగాఁగొని దానవవంశజాతనై

క. నా బన్న మేమి చెప్పుకు
నా బిడ్డల మేలుజూచి నా కన్నులలో
నే బోసికొంటి నిప్పులు
నా బాములకెల్ల నిన్ను నాటం బలుకఁ

వ. అనిన బిగ్గ నేడ్చుచుఁ గై కేయిపోయి కౌసల్యాపాదంబులు స్పుకొని
మొగం బెత్తి కౌసల్యవంకఁగంచు విభురకంపమానాధరాధరయై
యక్కా-యని నేత్రంబుల గ్రమ్మిన బాష్పంబుల దృష్టిరోధంబుగాఁ
జూచిన నొక్క-ముహూర్తంబు విగ్భ్రాంతురాలై పట్టపుదేవి

ఆ. కూరుచున్న యామె కూరుచున్నయట్లుగా
నిలువు నిలువుగాఁగ నీగసించి
భ యమ్మోఁద నున్న పాణియుగ్మము నెత్తి
లేమఁగైకఁ గాగిలించుకొనియె

క. అక్కా-సెల్లెం ద్రిద్దఱు
నొక్క-రొకరు కౌగిలించి యురియుచు నున్నఁ
బిక్క-న సుమిత్రికన్నుల
పక్క-న యానంద రేఖ ప్రజ్వలితముగా

చ. ఒక నిముసంబులోన నటనున్న జనంబులబుద్ధియంము గ్రు
ప్పిక వడి యంతలోన ననిపించెను బట్టపుదేవి కైకయుఁ
సుకినలు వేలయేండ్లుగ నసుత్రజహార్దము కల్గి యెంతో మ
చ్చిక లవారలై పొమ్మపుఁ జెండక యుండిరటన్నయట్లుగా ౩౭౭

చ. ఒక నిముసంబులోన నట్టనుండిన యెల్ల జనంబు బుద్ధిలో
నకటకటా! పురాకృతసుకృతరిక్తు బసిగాక యిట్టి కై
కకు మతి యట్టి యూహ గొటుకలెకు గానన మంపు నూహ దీ
పికయను నిగ్గ యూహ యనిపించెను సాధునునోవశేంగతిన్

వ. అంత నడిమింటివై దూర్యసౌధదేహళీరవికాంతోపలతాడిత ఖురా
గ్రమ్ములు సప్తాశ్వహయులు సకిలించినట్లు వట్టియాకసంబున
నెగురుచు నెంచువెడకిన నారభోసిన నడ్డు కానరాని బంగరు
పిచ్చికలు ఝుధాగమంబు కిచకిచలాడె, సాకేతనగరీశృంగాట
కమ్ముల నిస్సిలకుల్లై యల్పపరిధానులైన జన్మములు రహస్యంబు
లాడినట్లు రాజశరీరదహనసంస్కార మేమి యని యాడుకొనగ
జొచ్చిరి, కైకేయీకౌసల్యాసమాగమనవార్తాశ్రవణసంజాతకౌతూ
హల లయిన యుత్తమస్త్రీలు సంభ్రమగోంకులబడి రాజాంతఃపు
రపశ్చాద్ద్వారంబుల నంతిపురికిం బోవుచుండిరి. ఆతపప్రతారిత
బలిభుజంబు లొండు రెండు తా మాశ్రయించిననింబవృక్షశాఖ
వడలి కూయుచు నన్యశాఖకుం బరివ్రాలె, పురంబున నగ్నులులేవు,
పసివాండ్రకుం జల్లియన్నములె లేవు, తలుపుదువ్వి నీళ్ళొసి
తిలకంబులు వెట్టి క్రొత్తపరికిణీలు కట్టి కన్నపిల్లల దినము ముస్తాబు
చేసెడుదల్లులు రాజాంతఃపురవార్తావ్యాప్రియమాణలై కూతుండ్ర
వంకన చూడలేదు

ఉ. ఉగ్రమయూఖతప్త సరయూసరయూత్తరంగగంగ వా
యుగ్రథితాంబుజాతశిఖరోన్నతపత్రము లెల్ల రాజవం
శాగ్రియసూర్యదుఃఖవిముఖాకృతిఁ జేసి జివళ్ళుమాడి వా
రిగ్రసమానబాష్పమిష కేసె సభిప్రకరాంతకృష్ణులన్

గీ. రాజులోఁ బ్రాణములు ధర్మరాజు, రాజు
నుండి తొలగింప నెంతగా నుసుకులేడో
రాజు వెలిప్రాణములను భార్యలను రాజు
నుండి తలఁగ మంత్రుల కంత యుసురు లేదు ౨౯౦

ఉ. మంత్రు లల్ల నల్ల బతిమాలి విరక్తివచస్సు లాడి సీ
మంతిను లెల్ల రక్ష దుదకు మానవనాథుని వీడిపోవఁగా
నెంతగఁజేసినన్ మదల దింతయుఁ బట్టపుదేవి మంత్రు లూ
హ్యంతరమేది నిల్పి ముద కా యమఁజేరి సుమిత్ర యిట్లనెన్

క అక్కా! యీ మోహమ్మే
యక్కజమైనది నృపాలుఁ డరుదెంచునె యీ
ఘక్కి దురపిల్ల దేహము
ముక్కిచనుట సుంత గాలిపోయినయంతన్

ఉ. మేనులనీడి జీవులు గమింపరు పున్నెపులోకముల్ మటి
మేనుల కైన సంస్కృతి శమింతురు ప్రేతములైన జీవు లా
మేనులు ధూళిమ్రగ్గుచుఁ గ్రిమిగ్రసితంబుల్లయైన నా రక్ష
స్థానము ప్రాసె జీవులకు దాని నెఱుంగవె నీవు రాణివై

చ. పలుకఁడు రాజు చూడఁడును బార్థివుఁ డించుకయైన నిన్ను నా
పలికెడుఁ జూచువాఁడు తనపదతిఁ దానుగ నేగె నల యా
పలికెడివానిపై వలపు పల్కని యీ వెడమృత్తుపైని నీ
వొలుకఁగఁజేసినన్ వెడఁగవో పయికార్యము లెట్లు సాగునో?

మ. పనితంబై చను నీదుశీలమును నీ ప్రాజ్ఞాత్వముం జూచి యే
మనలే రీ మతిమంతు లిప్పటికి సూర్యాంశుల్ వియద్వీథిమం
గున నిల్పోపక యొడిగిల్లఁబడె నీకుం గల్గు భాగంబు నీ
కనుటే లే దిఁక రాజధానిబహుధాకార్యంబు లెట్లౌనొకో?

గీ. రాజులేఁడ యిపుడు రాజుబిడ్డలు లేరు
భరతుఁ డిచ్చె తిరిగి వచ్చుదాఁక
పట్టమహిషి వీవు పాలింపకుండిన
నేమి కావలయునో యీ యయోధ్య

వ. అని తానుగూడ దుఃఖాందోళిత యగుచుఁ జెప్పిన సుమిత్రచేత
రాణి యోసరిల్ల జేయఁబడిన మంత్రులు రాజునకు సంస్కారమ్ము
చేసి తైలద్రోణికానిక్షిప్తుం గావించిన రాజు లెల్ల ద్రోణికచుట్టు జేరి

మ. తనపై పేనికి నెప్పుడో తగిలెఁ జిత్తం బంతఁ బెండ్లాడెఁ గూ
డునకుం గుడ్డకునైన రాణులము నేడో మేము కౌసల్యతో
డను దీపైతిమి భర్తృహీనతకుఁ గంటంజూడఁగా నైనఁ ద
ప్పెను భూమీశుని భర్తయంచు దురితాభీలత్వ మేపాటిదో?

ఉ. మా కడుపందుఁబుట్టని కుమారుని రామునిఁ గన్న మేము రా
జా! కడుసంతసించితి మయా! నిను భర్తదలంచి కానకుం
బోకడపైన రాఘవుని పుత్రవియోగజదుఃఖహేతువై
మాకును నేటి నీచనుట మానసముం దహియించుచుండెడిక్

ఉ. ఏ యొకనాఁటిదో వలపునెంచి నినుఁ స్మరించుకొంచు నీ
వేయిదినాల కొక్కపరి విచ్చేడు ప్రేమయెడందకోసమై
మా యెద లెల్లఁగాచుకొని మన్ననచేసిన నీవు పోయినఁ
బోయెను బొమ్మ్మ దూరమగు భూమి వెలింగెడి వెల్గుసైతమున్

శా. మాలోఁ గొందఱు నీవు కానుకలుగా మన్నించి తాక్రోత్తలో
నీలోభంబును మా మెఱుంగులును నిండెఁ బ్రాతవడ్డంతలో
నీలోగిళ్ళను మేము నందఱమునాఁ యుంటి మట్లయ్యె భూ
పాలా! మిక్కిలి మాయఁజేసితివి సౌభాగ్యం బయోగ్యంబుగన్

చ. లలితగుణుండు మా బ్రిదుకులఁ గడతేర్చునటన్న బీడు గా
నలకును బంచితీవు నయిన న్నిలుసాపక పోయి తేమికా
వలయును మేము నీ యనుఁగుభార్యయుఁ గైకొను తొల్లి భర్తచే
వెలియిడెఁ బుత్రిచేత వెలివెట్టును నేఁడు సమర్థ యన్నిటన్

మ. పసపుంగుంకుమ చెడ్డ మా మొగములఁ బాలుండు రాముండు దీ
పసమున్మేషమునోజ్ఞహాసవదనపారిభ్రమర్యాదుఁడై
యసకృన్మోహనమూరి వేరెలెడు నృపాలా! నీవు వీ పుత్రిఁడుఁ
మసలంగాఁ జన దూరదేశముల నేమైపోతి మే మిచ్చటన్

క. అని తైలద్రోణికపై
నునిచిన చేతులను బిట్టు నుస్సు రనెడు వా
రిని గని కౌసల్యాసతి
యనియెను మీ రేల దుఃఖ మందఁగ నిట్లై

ము. మును సంభోగమునందు నేఁడు కరుణఁ భూపాలసంబంధమై
చనె మీ కెట్లులో విపర్యంభ మదియుఁ సందీప్తమే నాకున్ఁ
మనుజాధీశుని మీరు నేను బ్రతికింపఁ లేము మీ రేల భీ
తినిగాంచఁ బతి యున్నయప్పు డెటులో దీపించు నట్లే సతుల్

ఉ. మీ కడుపందుఁ బుట్టఁ డని మేకొను దుఃఖము గామచంద్రుఁ డే
లా? కమలాననల్! మఱియు నాతఁడు పుట్టఁడు పుట్టినేని నీ
కాకయు లేకపోయెడిదికాదె మఱిఁ భరతుండు రామచం
ద్రాకృతి మీ రెఱిఁగెదరు తాఁ జనుదెంచిన యంతలోసలఁ

వ. సమాశ్వాసిల్లుఁ డనిన నందఱును గించిల్లజ్జావనతవదనలై భ ర్తృ
వియోగదందహ్యమాన లగుచున్న, రాజస్నేహితులందఱుఁగొడుకు
రాక యేనిదహనం బంగీకరింపమి చీఁకట్లుపడి రాత్రి సమాపించె

క. అంతఃపుర మంతఃపుర
మంతయు నిశ్శబ్ద మగుచు నపుడప్పుడు సీ
మంతినుల ముసుగు సన్నని
గొంగుల యేడుపులు ముసురుకొనుచున్న వియ్యై

క. పెకలింపఁబడిన మణిదీ
పికలై యామొదముతోడఁ బెట్టిన దివ్వెల్
మకిలిపడి కొడింగట్టిన
నొకరును గొడితీయువార లొప్పర యింటఁ

క. తగ్గికొని ప్రమిద లంచుల
నిగ్గుకొనం దివ్వె లేరు నెగసన త్రోయఁ
మొగ్గమిని బ్రమిదలోపల
నగ్గికణంబులుగ వత్తు లారెఁ జిఱుపొగై

వ. అట్లు యామినీదేవి బహుప్రయాసపడి తెల్ల వాఱిన

సీ. పరమేశ్వరస్తుతిప్రకటవాచారూఢి
నై నందినమ్మ మేలోఁకనుఁ నైన
సాకేతవాసులౌ జనము లాపొద్దిట్ల
హా! రామచంద్ర! హా! హా! నృపాల

చంద్ర! యంచును. సన్న సన్న యేడుపులతోఁ
దేలికనిద్దుగల్ మేలుకొనిరి
సరయూనదితటసాలవనీకిసా
లయనీలగుచ్ఛంబులఁ దనంతఁ

జాటుచేసికొని హరిదశ్వశిశుబింబ
ముదయపర్వతశిఖరమ్మ్ము నదలలేఁడు
వలసపోయిగో సాకేతవాసు లన్న
యట్టి వీథులఁ దరణి యల్గాడె వచ్చి

ఆ. రాజు నిన్నఁ బోయె రాముఁడు వన మేగె
భరతుఁ డింతనఱకు మఱలలేదు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంత యూసకలిగె సుంత

సీ. చేటలవలె నైన చేతులతోడ వి
ద్యున్మాలిఁ బర్జన్యుఁ దోలువాఁడు
దున్నినచాళ్ళ విత్తులు చల్లు పిడికిలి
మించుఁ బుర్వ్వలను బట్టించువాఁడు
తండ్రిని బుత్రుచేఁ దరుణిచే భర్తను
సిగ్గఱ నెదిరింపఁ జేయువాఁడు
నయథార్థతకును బట్టాభిషేకముచేసి
బుజుగణంబు నధఃకరించువాఁడు

నిష్ప్రయోజనముగ నిండోలగంబులు
తీర్చువాఁడు సిలుగుకూర్చువాఁడు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంతయూస కలిగె సుంత

సీ. తాను హింసాకృతియై నవ్యయజ్ఞ సం
స్కృతమేషనథము దూషించువాఁడు
యజ్ఞక రలచేత నాహితదక్షిణల్
చెడఁగ నపహరింపఁ జేయువాఁడు

వృత్తివిద్యలు నాట్యవిద్యలు కులకర్మ
లగుట హాస్యంబున నెగుమువాఁడు
పదుగు రొక్కటిఁగూడి పలికిన ననుమాన
పడి శిక్షఁ బరిహారపటిమవాఁడు

సతులయంచఁ గ్రొత్తస్వాతంత్ర్యములు సెప్పి
కులవివక్ష లెల్లఁ గూల్చువాఁడు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంతయాస కలిగె సుంత

సీ ఆశ్రమధర్మముల్ వ్యత్యస్తముగను వా
నప్రస్థమేగ వనంబు చెఱుము
ధనవంతులను దోచుకొను పేదవారికిఁ
గుక్షియు వెన్నంటుకొనును, బద్ధ
ఘంటలు కుంజరఘటలు విషాణులు
పాష్టిహాయనములు చనవు పత్త
నీవీథులందుఁ బండితులైన శాస్త్రస్త్రీ
ధారలు ధాతృమధ్యమున లేవు

వణిజు లెల్లరను సభాపరాధీనత
నితరదేశములకు నెగుచుమండు
తేజు తొలఁచువాఁ డరాజకత్వాకృతి
కలికిఁ గొంతయాస కలిగె సుంత

సీ. కామమ్మె దేవతాకారమ్మునఁ గొల్వఁ
జేయువాఁడు తపస్సు మాయువాఁడు
తనసేన శత్రుసంతతిచేత నోడింపఁ
జేయువాఁడు మహస్సు తోర్కియువాఁడు
వేదవేదాంగార్థవితతి నిర్మూలింపఁ
జేయువాఁడు మనీషఁ దీయువాఁడు
పోది నానాదేశతాదూషణాసేక
పరిపాకకృతవాకువాక్కువాఁడు

పూలు సత్తువులు పూతగంధంబు ల
నాగరకత యంచు సాగువాఁడు
రాజ్యభాగమున నరాజకత్వాకృతి
కలికిఁ గొంతయాస కలిగె సుంత

సీ. నదులలో నీరు వనంబున గడ్డియు
నమ్మించి భయముచేయంగలాఁడు
అమృతమాహేయా సయఃపోము మేష
గోవుల పొదుగులు కోయువాఁడు
నగ్నిహోత్రమున ధ్వజాకృతి ధూమమ్ము
నిండ్లలోఁ గనిపింపనీనివాఁడు
నిదినాది యని యెవ్వ రేనియు ననుకోను
వీలులేకుండఁ గల్పించువాఁడు

చేపలనుబోలె నొక్కరిచేత నొకరి
నుర్వీజనులను దినిపించు నుక్కలుండు
తా నరాజకత్వాకృతియైన కలిమ
హాపురుషున కయోధ్యపై నాస కలిగె

గీ. నాస్తికులును వైతండికుల్ నగ్నమతులు
ప్రభువుచేతను శాసింపఁబడక భావ
మునకుఁ గల్పింపఁబడక భూమిని జరించు
కలికి సాకేతమునయందుఁ గలిగె నాస

శా. చేతస్సర్వపథానుశాసకుఁడు ప్రాక్సృష్టిసంథామూర్తి ధా
త్రీతీర్థంకరమాళి సర్వజగతీస్థిత్యుజ్జ్వలద్భావనా
సోత్సాగరరాజు స్వామియు వశిష్ఠుం డా వశిష్ఠుండు సా
కేతంబందున యోగదండవిధుతి క్రీడాప్రచండంబుగ

క. అదలించే గలిని గలియును
మదవిహ్వలధూ రహాసమార్ద్రంగికుఁడై
పొదలంబడి పోమె స్పృహా
భిదాగదమ్ము పరిహాసవృత్త్యభినీతిన్ 303

వ. అంత మాగ్గండేయ మౌద్గల్య వామదేన కాశ్యప కాత్యాయన
గౌతమ జాబాలిప్రముఖు లెల్లరు దీర్చిన పరిషత్తున నెల్లరును జేసిన
విన్నపము లందికొని శ్రీవసిష్ఠదేవుఁడు తా నిట్లనియె

క. జనకుమృతి వచించియు రా
మునిఁ దేజాలమ యతం డమోఘవచస్కుఁ
డనృతచ్ఛాయాందూరగుఁ
డును బిత్రివాచాధురీణుఁడును గావుటచే

క. కావున భరతుని గొనిరా
నే వలయున సూర్యవంశ మీ మనరఘురా
మావృతమతిలోభముచేఁ
దానల మగుటా? మృషాపథంబున కకటా!

క. వేగులఁ బుత్తెంతము భర
తాగమనార్థం బనంగ నందఱు ఋషులుఁ
వాగంగీకృతిఁ జూపిన
శ్రీగురుదేవుం డయిన వశిష్ఠుఁ వెసఁ

వ. సిద్ధార్థుఁడు విజయుఁడు జయంతాశోకుఁడు నందనుఁ డనుచారుల
రావించి యిట్లనియె

క. మీ రిం దున్నట్లుగఁ జని
తేవలయు భరతరాజు ధృతిజవనములఁ
గూరిచినలఘురథంబుల
మీ రాకఁ బ్రతీక్ష ప్రతినిమేషము మాకుఁ

ఉ. లెస్సమొగాలఁ జింతయను లేశముతోఁ చఁగరాదు దేహపో
నిస్సరణంబునంబుసనె నిల్చినవానిని నిల్చినట్లు వ
చ్చస్సముపేతుఁ దీసికొనిర మ్మని నాదగు నాజ్ఞగాఁగ శ్రే
యస్సులు చెప్పి తేవలయు నావలితపతివాక్యవేదులై

సీ. మీ పురోహితుఁడును మీ మంత్రులును మీర
లాడుదు లెస్సగా నడిగి రంచు
నే మెఱుంగముగాని యేదియో యవసరం
బైనటి:పనియున్క యూడి రంచు
శ్రీరాఘవుని వనీసీను యూత్యయుఁగాని
పెసరబద్దంతయు వెలికిఁబోవ
నీకుఁడు జనకుని మృతిమాట జనుగనే
లేదనుకొండు ప్రహ్లాదముఖులు
నుపదలుగఁగొంచుఁ గేకయాధిపునకు భర
తునకుఁ గాశేయములును భూషణము లొస్స
నడ ననంతరితప్రయాణములఁ బోయి
రండు భరతరాజును గొనిరండు వేగ

మ. అనఁ బాథేయము గట్టికొంచుఁ జని దివ్యాశ్వంబులం దెచ్చి పూ
న్చిన శేగుల్ గొని నాల్గు మూని సెలపుంజేకొంచుఁ గాశేయభూ
షణముల్ భద్రముగల్గఁగా ముడిచు హేపాసూచిశీఘ్రప్రధా
వనవాంఛాహయసంతతిం బఱపి రావర్తస్వనన్నాసలఁ

వ. సాకేతంబునకు దూరాన ప్రవేలాడుచున్నట్లు గనిపించుచున్న పడ
మటిదిశంగల తాళ్ళకు నుదీచీదిశగాఁబోయి మాలినీనదిందాటి
హస్తినయందు గంగానదీతరణంబుఁజేసి పడమరకుమళ్ళి నురుజాంగ
లమునడుమగాఁ ద్రొక్కి పాంచాలమ్మ్లులు సాగించి కార్యవశ
ప్రుతగమనులు సరస్సులయు నదులయు సౌందర్యమ్మ్లుఁ గాంచుటకు
నాఁగక పగిసనోన్నదకయు దివ్యయు నానావిహగసేవితయు జన
నివాసతీరయునైన శరదండానది నధిగమించి యట నొడ్డున నున్న
సత్యోపయాచనము దివ్యమైన వృక్షమ్ముఁజేరి ప్రదక్షిణించి పునఃపు
నఃప్రణామమ్ము లాచరించి కులిఁజ్జాపురంబుజేరి పైని సభికాతంబు
పోయిరి

గీ. అంత నభికాత మేగి యనంతరమున
బోధిభవనంబునం దుండి పుట్టినట్టి
మహితపుణ్యాంబు వగు నిక్ష్వుమతిని దాటి
రా మహానది యొడ్డునయుంకు ఋషులు ౩౨౩

వ. అంజలిగృహీతనారిమాత్రిభక్తకులు వేదపారగు లా పరిభువులకు
దూరమునుండియే నమస్కరించుచు బాహ్లికదేశములలో నుండి
పోయి సుదామసర్వతముం జేరిరి

క. ఆ పర్వతమ్మ్ను శిఖర
వ్యాప్తహరచూడమై యధోఽక్షజపాద
శ్రీసరిణతచూడమ్మై
దీపించె శిరస్స్రవన్నదీనిర్ఝరమై

వ. చని విపాశాశాల్మలీనములను తోర్రివకంటుకొని పాంథతృషాపనో
దాగనిర్మిత బహుదీర్ఘకలును తటాకములు పల్వలములు సరస్సులు
నటవీపథంబుల సింహవ్యాఘ్రమృగద్విపంబులును దాఁటి

గీ. ముట్లెలను హయాళికి నుర్వ్వె తెట్లెలుగను
గట్టి చిద్రుపలు చిద్రుపలుగాఁగ ధరణి
భుక్తపుణ్యులయైన గీవులు వియత్తు
వదలి పడ్డు దారలట్లుగాఁ బడుచునుండ

క. గుజ్జమ్ములు దేహమ్ములు
వజ్రులగుచు స్వేదబిందుపటలియు నొండొం
డెజ్జతిరిగి యొజ్జపిడిచేఁ
గొజ్జలవలె నుర్వ్వికట్టుకొని పోవంగా

ఆ. జీను కిందనున్న సీరయుఁ దడిసి ము
ద్దయ్యె మునిగి తానమాడినట్లు
లట్లులయ్య వార లదలించి గుజ్జాలఁ
దోలుచుండి రెదలు తూలునట్లు

క. పతికార్యగతపరాధీ
నతఁ దామును దామురాక నానాదేశ
వ్యతికర మతిక్రమించుచు
జితత్వర గిరివ్రిజంబుఁ జేరి పెలుచఁ 330

గీ. రాజహిత మెంచి నృపకులరక్షణంబుఁ
దలఁచి కులపరిగ్రహసముదా త్తమతులు
విజయసిద్ధార్థనందనుల్ విమలమతులు
సాధుమతి జయంతాశోకసహితు లగుచు

చ. తలపులు కంటికాంతిసుపథంబును బొందకయే యహీడ మా
నులు చని సన్నచీఁకటులు నూల్కొ-ను వేళకుఁ గేకయాధినా
థుల నృపగేహముల్ దరిసి తోడన రాక నెఱింగఁ బంచి రు
జ్జ్వలమతులై ధరామఘనసద్మనులందునఁ జేరునట్లుగ

గీ. అప్పటికె ప్రొద్దుపోయిన దవుట వేఁగు
లుగకగొని రమ్మని వశిష్ఠు లూదిపలుకు
టను బలుకుట నిదాఘితుఁడైన భరతు
మేల్కొ-లుపలేదు సంబంధమృదుజనంబు

మ. రఘువంశాంబుధిపూర్ణచంద్రుఁడు తనిప్రాపశ్చిమానేహా మం
దఘభూయిష్ఠము స్వప్న మొండుఁగని కిప్పాత్మ్రుండు తోడ్తో స్వధా
లఘునిద్రాగతి మేల్కొ-నెఁ మఱియు మేల్కొన్నఁ గతస్వప్నపా
రిఘుఘాతంబులు మానలే దెడఁద నారించెఁ భయభ్రాంతిచేఁ

చ. కనుఁకుఁ గట్టినట్లు కలఁ గన్నడుఁ దండ్రి విశీర్ణమూర్ధజుం
డును పెనుకొండకొమ్మ్ల నడిడొంకున ప్రేలుచు గోమయప్రవా
హునఁబడి తేలి దోసిటను బూనిన గిన్నియనుండి నూనె గ్రై
కొని తెగఁదాఁపుచుఁ గనులకోసలు మూఁతనడంగ నవ్వుచున్

చ. సలఁకున బిట్టుగా వెకిలినవ్వులు నవ్వుచు నవ్వుపిండి ము
ద్దలు తినుచుంబడెం గుతకుతం దలక్రిందులుగాఁగ మున్ని న
ట్టులు మఱి సాగరాంబులు కడుంగడు నింకిన యట్టు నిండు జా
బిలి ధర జారి పడ్డటులు పెల్లగు చీఁకటి క్రమ్మినట్లులున్

ఉ. పట్టపుటేనుకొమ్మ్ల గునపంబుల బ్రద్దలుకొట్టినట్లు హో
బట్టుమెఱుంగుజ్వాలల శుభంకరుఁడై చను దక్షిణాగ్నిపై
మట్టిని జల్లినట్లు మహిమండలి నాసలు పూలు పిండెలున్
వట్టిన చోట్ల మ్రోళ్ళ కనుపట్టిన యట్టులు తల్లక్రిందులై 332

మ. పెకలింపంబడి పెద్దశైలములఁ గప్పెఁ భూమసంతాన ము
ర్వికళత్రుం డగు తండ్రి నీలవసనావిష్కారదేహుండు వా
లికఁ గారాయసపీడితాగతుఁడు నోలిఁ నీలదేహాంగనా
నికరవ్రాన్నృతుఁడై హసించుచటులఁ నిండెఁ దృశావీథిలో

క. ఎట్టని చీఁకలు తాలిచి
యెట్టనిమైపూఁత లొప్పు నృపుఁ గ్రోధముచే
నెట్టి కనుసైరల దానవి
జట్టిన లాగెను శిగోజసంగతి యెడలఁ

మ. ఖరయుగ్యంబురథంబుపైఁ జనియె నాఁగఁ దక్షీణాదిశికిఁ
నరనాథుం డిది యెల్లనుం గనియె స్వప్నంబందు యోజించినఁ
భరతుం డా కల సర్వముం దలచి బీభత్సంబుగా నా మనో
తరమం దాఁగనులేకపోయెఁ బితృజాతంబైన వృత్తాంతముఁ

ఉ. ఆరఁ బురానుభూతివిషయంబులు బుద్ధినిగూఢగాఢసం
స్కారముచేత స్వప్నములుగాఁ జనుదెంచు నటంచు నీదృశం
బారభమాణమై చనినయట్టిది వృత్తము వాంఛనీయతా
దూరము దీనికిం దొలుత తోఁచుఁ జీవుని సేకరించుటల్

ఉ. ఈ యఖిలానిలాధ్వముల నెల్లను నిండిన ప్రాణశక్తి తా
నై యొకఁ డొక్కవేళ సకలానవనంబు ధ్వనించు నెక్కడో
స్వీయము నేకదేశ మగు వృత్తము నొక్కఁడు నన్యదేశ మం
దాయెడ జీవలక్షణసమీపతఁ గల్గిన చోటులందునఁ

శా. ఈ కాలాకృతియైన జీవునకు ముందే లేదు, తా వెక్కఁ లే
దే కాలంబును నొక్కఁడై చనుట నీ వృత్తంబు మున్నైననుఁ
గాకఁ వెక్కను నైన నిక్కువముగాఁ గావచ్చు నీస్వప్న గా
ధాకల్లోలిని జీవవాహిని నిరంతారంభపర్యాహార్ద్రియుఁ

ఉ. ఏ యశుభంబు తండ్రి కగు నే మగు శ్రీరఘురామమూర్తికిఁ
శ్రీయుతుఁ డన్నగారు నొకసేగిని గాంచునె, రామచంద్రబా
హాయమితారి తండ్రి కగునా యశుభం బని, కాదయేని నీ
పాయనిదైన పాదుకల వచ్చిన యీ ఫల మేమి, చెప్పుమా! ౩౮౮

శా. ఒకొ-కక-ప్పుడు స్వప్నముల్ మనసధారోద్వేగసంకల్పితఁ
జికఁ-బట్టవు నిశ్చితార్థముల హృచ్చింతాభరాత్తోహసం
స్పృకుఁ-ల్ తండ్రికి మేలయంచుఁదలఁతుఁ శ్రీరాముఁ డాగూపయో
ముకఁ-ద్రూకృతి వాని కేల కలుగుంబోపో! యకళ్యాణముల్

చ. అని యనుకొంచునున్న సమయంబున వేగులరాక బందుగుల్
చని పచియింప స్వప్నమును జారులరాక పరస్పరాహతం
జని భరతుండు శీఘ్రముగఁ జారులసన్నిధి కేగి రాత్రి వ
చ్చినయది యింతదాఁక ననుఁ జెప్పరు మంచివివేకు లంచునుఁ

ఉ. శ్రీరఘురామచంద్రునకు సేమమె యంచన సేమమే యనఁ
ధారణినేత సేమ మఁటె తండ్రి యటన్నను సేమమే యనఁ
దోరపుటూర్పు విచ్చి భరతుం డనె నిద్దుర లేపరాదటే
వారక యింతదూరమున వచ్చిన సేమముకంటె నెక్కువా?

శా. తల్లుల్ సేమముగాఁగ నుండఁగ యయోధ్యావాసు లానందధూ
ర్వల్లీమూలము శ్రీవశిష్ఠుల తపోవర్ధిష్ణులే యన్న సం
ఫుల్లస్వాంతులు వేగులందఱును బెంపుం గాంత్రు నీ రాకచే
నెల్లఁ మేలగు శ్రీవశిష్ఠులును స్వామీ! నిన్ను వే రమ్మనిఁ

సీ. అడిగిరి నీ సేను మఖిలమంత్రులు, పురో
హిత్రులు, వశిష్ఠులు నెన్ని యేని
వస్త్రములు సగలును పంపిరి నీకును
నీ తాతగారికి నేమిధర్మ!
నిన్ను నిల్చినవాని నిల్చినయట్లుగాఁ
గొంచురమ్మనియె నెక్కువఁగ స్వామి
బ్రహ్మసూమాని మా రండసంశార్ణవ
శ్వర్భ్రేయసక్షీరసగరమూ ర్తి
కడఁగి తొందఱుకల రాజకార్య మేను
తాను జతగూడెనో చెప్పనై నలేము
వేగులము మేము నడిగిన వెక్కసంబు
విడియు జాగింతయును సహింపదు కుమార! 3౮౯

వ. అనిన భరతుండు గిఱ్ఱునఁదిరిగి వృద్ధరాజుకడకుఁ బోయి 'తాత! తాతలు వశిష్ఠుఁబు దూతలఁబుచ్చిరి. నేను మా యూరుపోయెద' ననిసఁగై కేయుండు దొహిత్రు నాలింగనంబుసేసి శిరసు మూరొక్కని పర్యాణంబు సనుకఁగ్చి మనుమనికి వేయిరుక్మనిష్కంబులుఁ బదు నాఱువేలు గుఱ్ఱంబులు విశ్వాస్యులయిన మంత్రిలను నేనులను రథములకుఁ గట్టిన వేగరులగు ఖరంబులను బసిపట్టిపోయి పొదల లోని వ్యాఘ్రంబులఁ గోఱలతో వెలికిఁదివ్వు నడుముసన్నని జాగిలంబులను గాన్కలిచ్చిన భరతుండు తాతగారియు మేనమామయు సెలవుఁగై కొని రథారోహణంబుచేసినఁ గై కేయుండు భరతునిచేయి రథ స్తంభంబు పట్టుకొనిన దానిపైఁ జేయివైచి యిట్లనియె

క. వినుఁ కన్నతల్లి కైకయి
నినుఁగనుటఁ గృతార్థురాలు నిక్కమ్ముగ నా
యన! నీ తండ్రిని నడిగితి
నని చెప్పుము వేల్పుసేన కండగునతనిక్

ఉ. వీరులు రామలక్ష్మణులు వెడ్డయుఁ దాతలు తాత లంచు నం
జేరిన వీడిపోవరు నిశీథచరాఖిలధూమకేతుల్క
వారిని నేనుగా నడిగి నానని చెప్పుము కాన్కలందుక
వారికి నున్న వయ్యవియు వారి నా యవి యంచు నియ్యవే!

వ. అని శత్రుఘ్ను రథంబునుం దరిసి బిడ్డ! ప్రోవ భద్రంబు చూచిన యే వస్తుపుఁ జూడకే భరతుఁడుక్ జింతించుకొంచుండు లోనన తా నెప్పు డెదో సమస్తమును గంటం గాంచుచుం బొమ్మునం చిన యాకాన్కల నీవి నీవు గొనుమా శీఘ్రం బయోధ్యాపురిక్

క. అన నన్నదమ్ము లిద్దఱుఁ
జనిరి జనీస పలాప్రసారణిమృదువా
సనలేఁచు పుంతత్రోవక్
గణగణరథనేమినిస్వనంబులు సెలఁగక్

వ. అట్లు ప్రాఙ్ముఖంబుగాఁ జనిన రథంబులు పూలుదండఁగ్రుచ్చినట్లున్న తరంగమ్ములచే నన్వర్థాభిధ సుదామానదిండాఁటి యేలాధాననగర

సమీపముంకు సోతిస్సు లెకురుతిరిగి వెడలెక్కి యొడ్డులు
దూరమ్ము చేసికొన్న శరదూగిది ను తరించి యుపసర్పటమ్ములు
పాకిపించి చెకుముకారాళ్ళతో నిండి సరిహావేగపరస్పరఘట్టన
జనితాగ్ని కణములచేత నంతఃశతిఘ్నికవోలె నున్న శిలావహా
వాహినిని స్మరణంబు సేసి మహాసర్వతంబులు గమించి చైత్రరథాభి
ముఖంబుగా జనియె, గంగాసరస్వత్తు లిటుసక్క స్రవించెడు
పథంబున రమ్యతాహ్లాన్నడైన రాచక్కాముకు వీరమత్స్యదేశంబు
లందు భారుండమను వనంబుం బ్రవేశించె నంత యమునానదిం
దాటి, నాయమున యసమశిలాసభంబునం గొండలోయలలోంబడి
సోవుచుం బ్రతిపదంబు బ్రసాతవేగంబున నిలువకయుండె నచట
గులింగ యను మాటుపేరున వ్యవహరింపబడుచున్న యా నదీ
నీరమ్మున దిగిన గుఱ్ఱంబులు కొన్ని చలిచేత బిగుసుకొనిపోయి
కొన్ని భూతావిష్టములవలెం బ్రకంపమానము లగుచున్న నడవి
కట్టలు తెచ్చి యగ్నిచేసి వానికి శైత్యాపనోదంబుం జేసి యందు
విడిసి వంటలుచేసికొని యారగించి తజ్జలంబులు కుంభంబుల
నేకరించుకొనిపోయిరి; అచ్చటి క్రోవ మహారణ్యసుభ్యగామి;
భరతుం డచ్చోనిమునమాగక బలంబులు తనుమకొంచు వాయు
దేవుం డాకాశమున నేగిన ట్లేగె; నమ్మహారణ్యా బతిక్రమించి
ప్రాగ్వటంబని విశ్రుతంబయిన యంశుధాననగరంబునందుం దరింప
రాని భాగీరథిందరించి పైని కుటికోష్ఠికానదిని బలములు దాటించి
ధర్మవర్ధనమైన తోరణంబుకుడిసగమునంమంబోయిజంబూప్రస్థమున
జేరె నంత వరూధ మను ముచ్చటయైన పల్లిజేరి దాని నానుకొనియున్న పూదోటయందు మఱల విడిదిచేసె నచట బయలుదేరి తూర్పుదిక్కుగాంబోయి యుజ్జిహానానదీతీర ప్రియకతూద్యానములుసేరి కడిమిపూమంజువాసనల మఱిగి మఱిలని మత్స్యాంబుల మత్తవారణంబుల ముంగుండి తీయించి యుజ్జిహానం దాటె; దారిపొడుగునం దీర్థంబులు సేవించుకొంచు నితరములైన పెక్కుకొండవాగులు దాటునెడంగొండలం బెట్టిగినగుహ్యాలచేతందరించుచు హస్తిపృష్ఠమును గుటికయు నతివర్తించి లౌహిత్యనగరంబునం

గపీవతీరణంబుసేసి యేకసాలమున స్థానమతిని వినతమున గోమ
తిని దాఁటి కళింగసగరంబున వనంబు పాల్పించి యలసిన వాజుల
నూడఁదీయక యూకాతిక్రమెల్లను బ్రియాణంబు చేసి యావనంబు
దాఁటి యమునోదయ వేళ

సీ. రిపుశతఘ్ని మహాగ్నిరీఢావిసగగ
ధూమసంపిహితమా దుగనుటు
శిల్పికృతశ్యామలాల్పమృన్నిర్మిత
క్రీడాగృహసమాజ కేతువట్లు
ఝంఝూవివిధ్రూతిసంచిన్న సగ్వస
త్రాల్పశాఖమ్ము మహాగమట్లు
మటి రాఁజి రాఁజ కర్తిమమ్ముగాఁ జల్లారె
యసితమై చను నిటుకామమట్లు

చిఱుతవెలుఁగులలో దూరసీమయందు
చలియుఁజప్పుడులేక నిశ్చలముగాఁగ
నున్న సా కేతపురిఁ జూచి యుల్లమందు
భరతునకు నల్ల కడలించు సగిది నయ్యె

సీ. అంతటిపట్టణం బందు వేఁగునలైన
సవ్వడియెంతైన దవ్వువచ్చు
ప్రాతరధ్యయనసంఘాతిరీటస్వనం
బనిలాధ్వ మెంత దవ్వైనఁబట్టు
గ్రామబహిఃప్రదేశామలకోద్యాన
ములయందు గతయామినుల శయించి
నిరతం బుషఃకాలనిర్గతన్మృద్ధరా
జన్యరథంబుల జాడలేమ

రుదకంఠసమాయాతకూక్షశోక
రావ మది యుండియుండి దూరంబునందు
నీలపిట్టలు కూసిన శ్లోగుదెంచు
సరయువున సన్నగాలులు చటుచినట్లు

ఉ. వట్టివిభూతిసండువలెఁ గాంచుర మై పొలుపేది యున్నయా
పట్టణముఁ గనుంగొనుచుఁ బారినసూనుఁడు సూత్రుఁ జూడఁ దా
నిట్టులనెన్ గనుంగొనఁగదే మనపట్టణ మెట్టులుండె దూ
రాట్టనునోజ్ఞ కాంతి కవరాము పురాసమయంబులంబలెఁ

శా. నాకై వాఁ గను బుచ్చి యప్పటికినై నఁ వత్తు నన్నట్లినా
ళ్ళా కోట్టాగ్రమునందు నిల్చి జనకుం డన్నింబు వీక్షించుచుఁ
నాకుం దోతుపు మున్ను సేనకులు మున్నా వచ్చి గ్రామాంతమున్
చా! కైనీడల కన్నలం గనరు నేఁడై యింతగా డగ్గఱన్

చ. పరిచిత మెన్నిఁ యైన తడనల్ మను నేనును దాతగారిదా
పురమునన్నుండి వచ్చుచును బోల్చుట పట్టణవీథియూనసిం
ధురతరుణీపదాంబుజనినూతననూపురఘుంటికారవం
బొరసి శకుంతరావముల నూనుట తా వినరాదు నేటికిఁ

మ. బహుజన్మల్ గని నేటి కీ రఘుపతిభ్రాతృత్వ మెప్పఁ సుఖా
వహమా జన్మము గాంచి తృప్తికను నప్పాటఁ బురా వేళలఁ
స్పృహతో నిచ్చటఁ గుందురుష్క-లఘుసంపృక్తాగురుద్రవ్యభూ
మ హతాత్తాడనధృత్పరీమళరిరంసం గందు, లే దిప్పుడుఁ

గీ. దోషరహితంబుగాఁగ నింద్రుడు జయంతు
వెడలనడచిన యప్పటివేల్పునీడు
జోడుగా నున్నది యయోధ్య చూడఁజూడఁ
దోలుమా రథంబును గశాధూర్వహాముగ

గీ. అనుచు శత్రుఘ్ను నింగల్పికొని నిమేష
మాత్రమున నయోధ్యారాజమార్గ ఘసక
వాటసామీప్యమున కేగి ద్వారమ్ములు
తెఱచి రేయోల నుండిన తీరుఁజూచి

శా. ద్వాశ్లోభాపరిహీణమై నవహరిద్రాకుంకుమాసేతభా
నిశ్లేషంబయి లంబమానసుమవేణీరంగశల్లీ యపీ
యశ్శాలీనత తోఁచి గుట్టములు ముండై యేగ నిర్వంకలఁ
దోశ్శాలుల్ భటరాజి నిల్వరు పురీదుష్ప్రచారంబుగాఁ 3౬౮

ఉ. రేసి సభంబునం బరిహరింపరు కొందఱు దీనమూరులై
మానసరదృష్టిపాతమున మన్ననజేతురు కొంద రెవ్వరో
కోసలనిల్చిమ్ము పృథుకుంబలె వంగి నమస్కరింతు రా
యాసము పొందుమాత్రు కనినంతన కొందఱు పౌరులెంతయున్

చ. కలితకవాటముల్ సుబలికల్పితగోపురము లారిసూగులు
త్పలవళిమాలికావిరహితాంబులు తోరణముల్ నవాగురూ
జ్వలతరధూపవర్జితవిషణ్ణములుర్ భుజకర్మ లేకయుర్
నలఁకువగాఁ గుటుంబిభవనంబులు తేజు తొంగి కన్పట్టఁగన్

సీ. దేవాలయంబులు దీపధూపనివర్జి
తంబులు, శిఖిరహితంబులయ్యె
యజ్ఞగోష్ఠులు, పూవులంగళ్ళు సుమదరి
ద్రంబులు, విరహితధనము లయ్యె
రత్నాసనములు, పౌరజనంబు పరిహీన
మగాదులు, విఘటితభోగమయ్యెఁ
జైత్యంబులందు, విస్వనమాధురీరేఖ
ధ్వనశకుంతంబులఁ గానరాదు

తరుణశుకశారికాదిపంజరములెల్ల
వామకొనిరి పౌరులు గృహాంతరములందుఁ
బ్రొద్దు బారెక్కి గడపల ముగ్గుకట్టి
పట్టి తీసినయట్టి పాపానఁబోరు

ఆ. వెకుక వీథులంచు వెసులుబాటుండఁడి
యచుగునీసి మఱిల నడుగుపెట్ట
నా యయోధ్య వనిసు లందఱు వెలసిపో
యిరో మనసులయంచు నిడిసిచనిరో!

శా. నిఘ్నానేకనిదారితాంతరుఁడు పూర్వాధీమహోదూరతా
నిఘ్నాతఃకరణుండు సంచలదరత్నిప్రస్థఘాతంబు హ్రా
ద్దఘ్నంబై చనుకీతి సందియము లుద్దండంబుగాఁ బోఁగ శే
ష్రుఘ్నజ్యేష్ఠుఁడు తండ్రిరాచనగరంబ్రవ్రాలెవాయుత్వర 3౬౯

క. పిలచినఁ బలికెడు దిక్కుఁ
గలుగని యా రాచనగరుఁ గని యశనిశిఖా
జ్వాలనమునఁ జూడినట్లులు
వెలవెలనగుమోముతోడ వెక్కసమగుచున్

చ. ఒరిపిడి నెట్టకేలకును నుస్సు రటంచును లేచి కాళ్ళులు
విరిగినయట్లు తల్లి గృహవీథుల దారిని బట్టిపోయెడ
గరిన జనంబునైనఁ గనఁగా నుదిపుట్టక యే విపత్తు చే
కురినదో రాజు రాజుగృహకోటిని దాటి నిగూఢుఁడౌటకున్

శా. తాఁ జని యాగతిం గనిన తల్లి గృహంబులుకూడ దీనతా
భాజనమై యొకింత తనుపట్టని సేనలలెన ముంగిటన్
రాఁజెడు శోకవహ్ని గృహరాజిఁ బ్రవేశమునంది తల్లికై
యోజన నొక్కయొక్క గది నుండినదో యని చూచి చూచుచున్

చ. తుద కొక చావడిన్ జగతితోయదసన్నిభమైన దుస్సహిన్
గదిసిన మోహముగా ధరణిఁ గాయము తూలఁగ నున్న తల్లి స
న్మదమునఁగాంచి యాసె పడమండలి శీర్షముచేర్చి నెవ్వరో
కదిసినజాడ తోఁచి మఱి కైకయి కన్నులువిప్పి చూచుచున్

సీ. హా! ధరణీశ! హాహా! దైత్యమథన సౌ
రచమాపణీతపుర స్వభాగ!
హా! కైకయీపాణి! హా! కైకయీసమా
రబ్ధ సంత్ర నిర స్తపాణి!
హా! హా! యనుచు బిట్టు నావటితల్లి యొకింత
కా దుఃఖపుంబొంగు నాఁచికొంచు
నాయనా! కబురంపినారటకోయీ నీకు
నెవరుపంపి రటన్న నే నెఱుంగ
నుఱక రమ్మనినట్లు నఁ గఱపి తెమ్మ
టంచు పంపిరికాబోలు నేల పోయెఁ
దండ్రి? యే వ్యాధివచ్చెను? దండ్రిఁజూడఁ
నై నే నోచుకోఁబోతి నంచుఁ గొడుకు 3 2 ర

చ. జనకుని దుఃఖభారవివశంబగు గుండియతోడి రామచం
ద్రుని గనకుండ నా కిచట దోచ దటంచును బిగ్గనేడ్చి లే
చిన సుతుఁగాంచి కైకయి విశీర్ణహృదంతర యౌయి యౌయి నా
యన! వినుఁజెప్ప రెవ్వరును నయ్యది నేన వచింపఁగావలెఁ

గీ. శ్రీవసిష్ఠులు సన్న శిక్షించుటకును
నీకు విజమైన వార్త నందింప లేదు
తల్లి యని యింతకుఁ మున్ను తాల్చినట్టి
యడుగు లంటినచేతులు కడిగికొమ్ము

చ. అనుచును కైకయీవదన మందునఁ దైష్ట్యము కన్నులందున
గనలును దేహమందునను గంపముఁగల్గి తసంతఁదాను గా
దనినటులఁ వచించె సకలావని నీకయి చేసిపెట్టితిఁ
గొని ధర యేలికొమ్ము తనకుం బ్రియమైనది రాచబిడ్డకుఁ

చ. ఇలపయి రాచవానికి మఱెవ్వరులేరు జఘన్యుఁడైననుఁ
బలయుతుఁడైన రాజ్యపరిపాలన వానిది రాజ్యలోభవి
హ్వలమతికాని రాచకొడు కాతఁడు రాజకుమారుఁడా! ధరా
వలయగతోగ్రలోభము ధ్రువం బగు భూష నృపాలకోటికిఁ

చ. కలిగిన రాచవానికిని ఖడ్గమువంటిది నీతి, నీతిచే
గెలిచిన గెల్పు ఖడ్గమున గెల్చిన దానికి లొచ్చుగాదు వో
ర్వీలయమహీపతీపశిఖి శ్రీప్రభుఁ డా రఘురాముఁ గత్తితో
గెలువను రాదు, నీవునయి గెల్చితి రాముని దల్లి నీతిచే

చ. అనయము రాచవానికిని నన్నలు లేరును దండ్రిలేఁడు మె
త్తనియెదతోడి రాజనుఁడు ధారణికిఁ దనకుఁ సహస్రయో
జనముల వాఁడు, బంధుజవిషాదము పుట్టినరాచబిడ్డ పు
ట్టను దగుఁ బాఁపులింటనో! కడంకను మూఁడవజాతియింటనో

చ. ఉరకయ తండ్రిపోయె నని యుమ్మలికంబున నంతగూరినఁ
దిరిగియు రాఁడు తండ్రి యగతింజని వేల్పకు నంకుచున్న యు
ర్వర నొకమాఱుగాఁ దతకరంబును జాచి గ్రహింపకుండ బి
త్రగపడి తాఁకఁబోయినను దవ్వగుఁ జేతికి నందకుండనుఁ

ఉ. కాదని తండ్రిదుఃఖమునఁ గమ్మలు వార్చెదవేని గుండెగు
శ్రీదవిషజ్జగచ్చరణశీలిని తండ్రిని నీకు నాకునుఁ
భేదము చూడు గు త్తగొను పేమమునం గననొట ధైర్యసం
పాదనచేయు మీ మొఁదపండిన పున్నెపుఁబంట మాన్యమై

శా. ఈ రాజ్యంబునుగాని నీవు కొనిన హేలాధనుశ్శ్రీకళా
పారావారుఁడు రాసుచంక్రుఁ డిసుమం బట్టించుకో, డాశ్రిత
స్ఫీరూఢాకృతి వానిపక్షమునఁ జెప్పంగల్గుఁగా రాజ్యల
క్ష్మీరమాహఁపరిక్ష్మి నీ తెగువ సంక్షీణంబుగాఁ జేయుమీ!

గీ. అనిన భరతుఁడు శ్రీరాముఁ డవనినాథు
ననుఁగు నైన జ్యేష్ఠాపత్య మాతఁ డోల
దీవిఁ బట్టించుకోఁబోవఁ డైన నేను
బోయి కనుగొందు ననఁగఁ గై కేయి నవ్వి

సీ. కొని యెందుఁబోయి కన్గొందువోయీ! ధరా
జాని నీ తండ్రి నిస్సంశయముగ
వలదని యనఁడు శ్రీపతి వసీనాసంబు
సలుపఁబోయెడు నిమేషములయందు
నన్నచో జాలు నటంచు మీ నాయన
మోమునందున బెట్టు మోముపెట్టి
చూచి చూచి నిజంబు, చూఁడిపోయినది నా
గుండియ కాలుష్యకుఠరమ నని

నన్నఁ దిట్టుటయే కాని నలిననేత్రు
రామునలు దనఁ డాయె శ్రీరామమూర్తి
వనము లేగి యీనాటికిఁ బక్షవయ్యె
బాలుఁడ! నేటి కిది కృష్ణపక్షనవమి

గీ. అనిన భరతుండు శ్రీరాముఁ డవని కేల
యేగె జనకుండు నుఱక ని న్నేల తిట్టె
ననినఁ గై కేయి యిట్లనె నట్లు లకుఁగ
ముట్టిసడివచ్చుఁ బుట్టు పూర్వోత్తరంబు

కెఱఁ

క. అది యెప్పటిమాట్లో ము
న్ను దైత్యసంస్ఫోట వేళనుఁ శ్రీపతి యొ
ప్పిద మగు తేజమ్మని బ
ల్లిదమై కౌసల్య పవ్వళించదు బరువై

ఉ. అప్పటిమాట నీ జనకుపాణిము కాఁచితి నేను రాజునుం
దెప్పిరి నన్నుఁ గోరుమనె దిట్టరి కోర్కులు రెండు కోర్కిలే
దెప్పుడు నాకుఁ గాదనిన నెప్పుడొ కొఁరెద వెండి యంటి నా
యప్పుడు నిప్పుడైనయది యీ యిరుకోర్కుల వేళపాటుగా

శా. నీపై నాకును లేనిపేమను యని నిండెఁ మంథరాదాసికిఁ
నీ పల్యంకిక దానిపల్కకి యటే నీకోస మీ కోర్కులఁ
వ్యాపింపించితి నీవు రాజగుట యెం డా దైత్యసంహారగా
థాపాండిత్యసముద్రమూర్తి చనఁ గాంతారమ్మ్ రెండై చనఁ

మ. ఒకయేడా! పదునాలుగేండ్లు మఱి నీ వుర్వీమహారాజ్యముఁ
మొకమోటం బనిలేక యేలుకొనుమీ భూపాలుఁడా దుఃఖనా
రికదంబంబులు నేల్లుకట్టి సుడులై రీణత్వముంబొందె నా
యన! శ్రీరాఘవ! లక్ష్మణా! జనకజా! యంచుం బరిభ్రాంతుఁడై

క. అన భరతుఁడు తండ్రియు ల
క్ష్మణా! జనకజా! యటంచు సంతాపం బే
లను బొంద రామచంద్రుఁడు
చన రామా యంచు వగవఁజనుగా కనినఁ

ఉ. కైకయి బిగ్గగాంచి తుడికన్నుల, ధాత్రివి నీకు నేలు ధీ
శ్రీకత కల్గు రాముఁడు వసింపని నీకు నయోధ్యలోపలఁ
కైకయి కాక జానకియుఁగైకొని లక్ష్మణుఁడుఁ వసింతురా?
యీకున నీనెలుఁ వదలి యీకని యండునటోయి భూమిపా!

క. ఆ లక్ష్మణుండు లేమియె
మేలగు శ్రీరామునంత మేలు కలఁడు వాఁ
డాలీఢచాపల స్తక
మాలాజ్వాలాశరాళి మన్నించునటే! 3-3

ఉ. చక్కఁగ సీతకుఁ భృతియొసంగను నక్కఁటిలేకు లక్ష్మణుం
డొక్కఁడునుండియుండి యెదిరెదో పరోక్షయుఁబునుజేయు నన్న భీ
యక్కఁటి లేదు కోసలములన్నియు జన్నియపాలుగాఁగ బై
జిక్కనివిూఁగడల్ కలఁక చెందని వన్నియు నాకగింపుమా!

మ. విరతంబుఁ బనుఁబెంచి నానలఁ సంతృప్తిం గనఁ లేదు మం
థర నీవె ధరనాఁకొంగులు మఱెంతఁ బటినఁ బంచెరిఁ
దిరుగంజల్లఁగ నీ విహాగముగు ధాత్రీదూఁసర్వంత సా
గరశీతానిలధూతమందవిచలత్కారాలకామోఘమై

మ. అన దిగ్భ్రాంతిని బొంది నిల్చి భరతుం డా మాట లాలించుచుఁ
దన లోగుండియ స్పందనం బఱిన నంతఁ మాట జిహ్వాగ్రిమం
దున యత్నంబునఁ దెచ్చికోలుగ ననెఁ దోణీపరిస్పర్ధిలో
చనుఁడై గొఁతుకలోన నుండవలె శుష్కంబై పెగల్పంబడఁ

ఉ. వేరిమి నిన్నఁ దల్లియని పిల్చిన యింతటి గాలిమూట నా
పేరున నేలకట్టితివి పెద్దయు రాముఁడు పత్రిమైనచోఁ
దోరము నేను నీనె యగుదుఁ విడియూ కగునంత ధూర్వహా
త్వారభమాణమై చనెడు నంతటి చిక్కన లేదు నా యెడఁ

క. నే నెఱుఁగలేన యైతివి
మానసమందొక్క డడియు నుటి యడిగాన
న్నీ నీవు చెప్పవైఖరి
నానంబట్టను ద్వదీయమగు వాక్రీతిఁ

మ. నను నిందించెదొ సంతసంపడెదవో నామేలు నేకీతి కో
రినడౌచుండెను నీ యెడంద రఘుమూర్తిఁ రామచంద్రుఁ నిజం
బునకుఁ గాననుఁబంపు నంత పగ యీ బున్వంబు నీ కెట్లు తోఁ
చెను శ్రీరాముఁడు సీదు లోచనపురస్కృత్యాసమద్దీప్తమై

ఉ. పుట్టిననాటనుండి ననుఁ బొందదు నీదగు పేమ యీరకే
యట్టిసఁ విచిత్రముగ నున్నది, యైనను నీవు నా కహో
పట్టముగట్టి తిప్పటికిఁ బట్టుసకుం జనుదెంచెఁ దల్లి లో
గుట్టగు పేమ, యైన నిదిగో ధరయేటి కహో త్రిదండికిఁ రం౦

క. నిను దూయరాకు కతిం
జనవి వగుట దూసికొంకుఁ జండతగాసిఁ
నను నేన రాజ్యాఁ
ఘనపరివే తగను నన్నఁ గల్పఁమటకుఁ

డా. మాటలఁబట్టి నీవు రఘువుఁషము గానకుఁ బంపుఁగోర్కి- గుఁ
జాటున లేనిదానివలె నాడెము మంథర వచ్చి పెద్ద ని
న్నాటి బలాత్కృతిఁబఱచి 'ఊఁ' యనిపించిన యట్లు చెప్పె వీ
మాటలు నమ్మ 'రెన్నగును మంచితనం బభినీతిఁ గల్గునే?

శా. అస్వర్గ్యంబు నశిష్టపారిషవయోగ్యం బీదురూహాంబు స
గ్వస్వాసోషణ మెట్లు నీకుఁగలిగెఁ రామున్ డసూదాన్యవీ
ధీస్వాద్వీమయమూర్తి స్త్రీహృదయమే దివ్యం బనూహ్యంబు నూ
హాస్వీరంబు త్రిమూఁగలుం డెలియలే రన్నంత గాధంబు నై.

క మన కాయుష్యము మజీయుఁ
మన కారోగ్యంబు గాగ మన్నించితిగా
ని నిరుపమానశుచాదీ
ననుఁ గౌసల్యను దలంచినావే చెపుమా!

శా. నేనే రాముఁడ నాయనే భరతుఁడుఁ నీవే రఘూత్తముఁ గ
న్నా నం చెంచుము నేనుబోవలయుఁ గాంతారంబు నెల్లుండునో
నీ నానాపథగామిచూ మనసు పండెంగాని యాలోచనా
హీనత్వం బది యెంతమష్టఫలమే నీముంగిటం దివ్వెడుఁ

మ. అనిసం గైకయి యిట్లనెఁ దగుమరా! యన్నా! మ టీ వేగి కా
నన మేమాదుపు రానుచందురిడనిఁ బ్రిధ్నాంశుతేజోవిసూ
తననారాయణమూర్తి శాసితసమ ససాగ్రి నీ వేగు టా
తనికా నేసుట యెంకఁడా? భయసముద్రింబచ్చె నీమాటలుఁ

గ. అనిన భరతుఁడు నీ మాటయట్లు లున్న
దిన్నికంతులు గోసితి నిఁఖఁగ నిత
బాధ నా కంతికోసినస్పటి విధాన
నన్నయట్లుల మటీ రామునందు పేగిమ

శా. ఇందాలస్యము సేయరాదు మఱి నే నిందున్నచో నెల్లగా
గందుంబలెఁ దగ నీ నాసయును భాగస్వామినిం జేసి నీ
చందప్రక్రియ, నేనుగాఁగ జని కౌసల్యాగృహంబుల్ వసుం
బొందంజాలవ నీకు వంతఁ తలంపుల్ నాగఁ బార్థించెదన్

క. నీ కడుపున నే బుట్టితి
వాకొనరా దొక్కమాట పాపిష్ఠులనున్
వాకొన వచ్చునటంచును
గా కా మార్గంబు నాకుఁగా నేల ధరన్

శా. ఏ పాపంబును నీవు జేసిరివో యీ యీ సర్వనిష్కారముల్
నా పాలంబడె నేను నీకడుపునం జన్మించు దోసంబుచే
శ్రీ పద్మాక్షుఁడయైన రాఘవుని నే సేవించెదన్ బోయి వాం
ఛాపుష్పింబలె నన్ను శ్రీసతి తలంచన్ రాద యేనాటికిన్

మ. ఒకమార్గంబున జూడ నీదగు దురుద్యోగంబు నా మేలుకో
రక కోరెంజుమి సర్వకోసలధరారాజ్యంబు పాలించు స్వా
మికి నాభక్తిభరంబు లోఁ జెడినె కామింగాక యీ నేలకే
లిక వీవే యని స్వామిఁ బెచ్చెదన యోలిం భక్తి దీపింపఁగన్

శా. నీలోఁబల్కుటకూడఁ బాపముగ నిండెన్ నా మనోవీథి న
య్యో! తల్లింబడి యిట్టులున్కికి సమస్తోపాస్యులౌ దేవతల్
నా తాత్పర్యమునెంచి నాయెడ క్షమానాందీకరుల్ గావుతన్
జేతంబెల్లను బెద్దతల్లి సగపుం జింతింప సంప్రుష్టమౌ

గీ. నేను రఘురాముసంతి ధన్విని నిజంబ
కాను నే నేమి యెన్నఁడుఁ గాదు నేను
వనికిఁజను టన్న నీ కెంతో బాధయయ్యె
నే! మహాధన్వి! పోవలనేమి చెపుము

చ. తనకొడుకన్న తీపి యని దానికిఁ గోసలభూమినాథుకూఁ
తునకును లేదొ పంచడపుగోకను స్నిగ్ధవికైనముండుఁ బో
మును శతమన్యుఁ డొక్కపరి భూగతుఁడై చనుచుండ గోరువె
చ్చనివగు బాష్పముల్ తనువుచాటిన దాఁ దలయెత్తిచూచుచున్

గీ. కనె నదుముపంచి తలవాంచి కదలరాని
తోకకుచ్చగ బాలేంకుశూన్యహములఁ
గనుల నీర్గార్చుచున్నట్టి కామధేను
నంత మఖపుణ్య తల్లి! యే మన్మ! యనిన

చ. సురభి వచించె నో మనునిపూదన! సర్వజగంబుఁ బెండ్లికిన్
గరిసెనమైన యీ సురభికాపుప్రకాశ మటొండులేదో దు
ర్భగమగు నీ త్రిలోకపరిపాలకమంత్రిన నౌను గాము నా
జనుగదు నిర్దయఁ మనుజసంతతి చేయుపు యట్లు చూడఁగా.

సీ. రెండుజాముల యెండ నుండిపోవ్రమనుండో
గాడి విప్పుడు పాటుకాసతాడు
జతబక్క-యెద్దులు సంతరాచి బీరాన
నాగేలు కానేఁ సాగదీయు
నతితిపుఁడై కాడి యొకపిడి చాలక
ముసుకొం చీఁగంఁ ముడిచేయుఁ
బొడిచెను నురిసినపుండైన పృష్ఠభా
గమ్మునఁ బెనుములుగట్టితోడ
నామబిడ్డలకైన యింతటికి పాటు
జూచి నాకంటినీళ్లులు సోరుతనులుగఁ
బాఱ నేమందు ననేఁగాదే; పట్టరాన
తల్లి శోకంబు బిడ్డల త్రెమ్చుఁజూచి

గీ. తల్లి వేలుపుగిడ్డిసంతాన మసరి
మితము యేకైకదేశసమ్మితము పుత్రి
దుఃఖ మాగను గాకున్నఁ దోన మేవ
పుత్రిదుఃఖమ్ము కే సల్య పూను నెట్లు

శా. ఇన్నా ళ్ళాయమ రామచంద్రనిగళా హేయమన్యథాఖిన్నయై
యున్నంజూచెడి దిక్కు-లేదు చని నే నోదార్చెదన్ దల్లి నా
యన్నం డెచ్చెద వానికిం బ్రతిగ నేనై పోయెదం గాననం
బొన్నన్ దద్విరహంబు నేఁజని పరిభుం డేతేరు నల్లంతకున్ రం

మ. అనినం గైకయి కాంతికన్నుల సుత్రుం బాలింబముక్కాచ్చవిం
జనఁగా లోచనకాంతిఁజూచి మహీరాజ్యంబందు వైరాగ్య మేఁ
చిన నీకుం బదిలంబ రాముఁడు వనీసీనుఁ నివాసంబు కొం
గునఁదానై ముడికట్టి ముల్లెవలె నీకుఁ వచ్చునా? చూచెదఁ

ఉ. తెచ్చెదవేని నామనసు దెప్పఁగమైనది సంతసంబునం
దచ్చెరువొప్పఁ జూచెదను యాతనిఁ బొమ్మనఁ దీక్షదృష్టియై
పచ్చివిసంబు వెట్టితికొ ప్రాణము మళ్ళ నియట్లు నింతగా
మచ్చరమేల పూనితివి మామకసోదరభావమున్వ్యర్థఁ

గీ. నువ్వుగింజంత ప్రాణము నూత్రిలోనఁ
బడినఁ బగ్గము మెడఁ జుట్టువడిన నగి
సోకినను బోవు నింతటి సూడుకొనెడు
రక్కసతనంబునకు మేలురాశి చావు

శా. పోపో! నీకును వేయిదండములు నా పుత్రత్వముఁ బ్రేతవీ
ధీపర్యంతము నన్నుఁదోలినది సాధీయుఁ రఘూత్తంసు వ
న్వ్యాపర్యంతము యాశ్రయించెద నటం చాకైకయీ పుత్త్రుఁడు
ర్వీపర్యంతము పోవు వేగగమనవ్రీడావిధూతిం జనెఁ

మ. చని కౌసల్యగృహంబు ముంగిట మనస్వినాసమేత్తుండు ని
ల్చె నిమేషం బొక లిప్తలో నెద సెకల్చెఁ సంక శంఖానదా
తనివేశంబగు నాయెడందఁ గొని పాదవ్వందనం దుంచెఁ
నను మన్నించద యేల తల్లి యని వెంటఁ లోనికింబోయినఁ

శా. శ్రీరాముఁ మును గర్భవీచికను చాల్చెఁ నేఁడు హృద్వీచికఁ
శ్రీరాముం ధరియించెనా వెలుఁగుతోఁచెఁ మోమునందుంబయుఁ
పారావారతరంగ రేఖవలె శోభం గన్న కౌసల్య దే
జోరీణాస్యను గాంచి పాదసవిధక్రోణిప్రణామంబుగఁ

శా. భూమిం బిల్లుగఁ జాపకల్లుగఁ బడెంబో నారికేరంబునా
వ్యోమైడూకము నూడిపడ్డదనఁ దా నుద్యగ్న కౌసల్య భీ
ర్హ్రీమూఢాత్మునిఁ జూచి నీ వెవఁవో యీ లెమ్మలెమ్మన్నఁ ద
ల్లీ! నీబిడ్డఁడ నేమిచేసితిని తల్లీ! యట్లు గుర్తి పకఁ

గీ. అనిన భరతుని గొంతులోనన వెలుంగు
రామచంద్రుని గొంతుజీరను నెఱింగి
నాయనా! వచ్చితినటంచు! నా యనుంగ
లెమ్మనుచును సుతుఁ గౌఁగిలించె రాణి

చ. తొడసయిఁజేర్చి తా నలక దువ్వి మొగమ్ము స్పృశించి కన్నులుం
గడలుకొనంగఁ బేర్మిఁ జిబుకంబును బూనుచు మోముజూచి యె
ప్పుడు చనుదెంచినా విచటఁ బుట్టిన వన్ని యెఱింగినావె త
క్కిడనలె నయ్యె విచ్చటను కిందును మీదునుగాఁగ నన్నియున్

క. మీ తాతగారు సేనుమె
నీతిచెడిన రఘుప్రలిండ్లనెకొ్కనువార్తల్
మీ తాతలిండ్లఁ దెలిసెనె
చేతోరీఢావిధావిశేషము లకటా!

వ. అనిన భరతుండు

శా. తల్లీ! తాతలు శ్రీసశిష్ఠులును వార్తల్ దాఁచియే పంపి రీ
యెల్లన్నాకును వారికిం దెలియరా దిచ్చోటి యీ రద్ది యో
తల్లీ! నే నిటవచ్చి యీ సకలవార్తాపూలదేవీగృహం
బుల్లాసంబునఁ బోయి వచ్చితిని దుఃఖోద్ధారిబాష్పచ్ఛటల్

మ. అనఁ గౌసల్య యదేలరా యనుఁగ! రాజ్యంబెల్లఁ బాలింపఁ జె
కును సీతల్లి నృపాలనీతిధిషణాకాంక్షాసపర్యక్రియల్
జనెఁబో రాముఁడు వేఱుమాట యది యీ సంపాదింపమా సర్వధా
రణి నిక్షేపముగాఁగ నేలుకొన వే రా! దుఃఖమే లయ్యెనా

గీ. భరతునకు నీళ్లు గిఱ్ఱునఁదిరిగి కనుల
దొలుతఁ గౌసల్యతొడదిగి దోయిలించి
యమ్మ! న న్ననవలసినయట్టిమాట
యీ యిది? యెఱికింతే భేద మెంతయ్యె నీకు

శా. ఇన్నా ళ్ళింతయు మత్సరంపడను దల్లీ! రామునింగూర్చి నే
డెన్నంబడ్డ విధాన నీ కడుపునం దేనైన జన్మించియే
యున్న న్న న్నిటువంటిమాట యనెదో యో చెల్ల! కౌసల్యబి
డ్డ న్నే నంచునె వచ్చు నోటికి వరిష్ఠం బౌచు నా కెప్పుడున్ ౪౩౮

వ. అని పరిక్ర నిలంబడియున్న సునిత్రింగాంచి

గీ. రాఘువాంతఃపురావలిరధికభాన
పాలనీ! యిట్లు లన్పింపనలెనె నీవు
కూడనుండి తలి కి బిడకూడఁ జేసు
వెట్టు కాలమ్మె మిక్రిలి బెట్టిదంబు

శా. ఏ దొయిక్రింతయు వీఁ డెఱుంగకయె తా వింతైన దవ్వేగునా
యీ యోపాకృతమష్టనీతిసభనుం చీ రీతి మీరే మదిం
బాయంబెట్టర యేని యెవ్వరియెడం బాయక మఱీనింద స్వా
ధ్యాయంబై చను నేల సంచియ మయోధ్యాసర్వవార్ధంబులన్

గీ. ఇంచుఁ బాచికపుల్ల ంత యెఱుంగనట్టి
భరతునింగూర్చి సందేహపడెదువారి
కెఱుంగనె నేను రాము లోకేను నెటు
చూతునో వానియందు నా సూటి యేమొ!

మధ్యాక్కలు.

ఎవఁ డార్యుఁడగు రాముఁ డడవి కేగునో యెఱుంగునో వాఁడు
తనిలిశాస్త్రిగబుద్ధి తన్ను బొందని జోగి వాఁడు
నవసూత్రికను గోవు బాదనాళంబునం దన్ని విహాతుఁ
డవువాఁ డసాధుకృతి సుకృతా తలోకాళికిఁ గాక
సేవకుచే కుష్టకర్మఁ జేయించి చెడునట్టి వాఁడు
భూవిభుఁ బితనలె జనముఁబోవ నా భూమీశు ద్రోహ
భావంబునం బూమనాఁడు పడయు నే పాపంబుఁ బడయు
నే వాఁడు శ్రీరాముఁ డడవి కేగునో యెఱుంగునో వాఁడు
క్రొవ్వి తాఁ బర్మలు గొంమ తోణివత్తుఁడుగాక క
విన్నటిలుఁజేయు ధారణీపతి నెగడు నే త్రోవ
నెవ్వఁడు శ్రీరాముఁ డడవి కేగుట యెఱుఁగునో వాఁడు
త్రవ్వకోఁగలవాఁడు వాఁడు తత్పాపరాశి యంతయును
బున్నమా యజ్ఞదక్షిణలు మునులు చెప్పుట కడ్డిడ
మున్నెష్టగా నాడువాఁడు యుద్ధమధ్యోర్వి నధర్మ
మెన్నమిఁజేసెడువాఁడు నొగియూఁబు రొలసి యట్లగున
యెవ్వఁడు శ్రీస్వామి యడవి కేఁగుట యెఱుఁగునో వాఁడు రక్ష

క. నే నెఱిఁగి రామచంద్రుఁడు
కానకుఁ బోవుటకు నైనఁగాని వికుంఠా
నూననవదివ్యదర్శన
మానందధు నంత శక్తి)వా నా కకటా!

క. నే నెఱిఁగి రామచంద్రుఁడు
కానకు నేగుటకు నేను గ్రత్వర్థపయ
స్సానను గురూపదేశ
స్థానభ్రంశంబు వొందఁ దల్లీ! యింతఁ

ఆ. కాల నాపు తగులఁ గాల్గాడ గురువును
జెలిమియందు దోహచింతసేయ
నమ్మి యాడుమాట నడిపింప వీధిని
నెఱిఁగి నేను రాముఁ డెట్లు చనును

గీ. అయ్యో తల్లీ! కృతఘ్నుని నన్నయ ట్ల
కర్త నన్నట్లు త్యక్తాత్మఁ గలుషశీలు
నన్నయట్లుగ నంటివి యట్టివారి
యెఱుక రాముండు కానకు నేగుఁగాని

చ. అనయము దారపుత్రులు క్షుధాతురులై విలపింప మృష్టభో
జనుఁడగువాఁడు తుల్యకులసంపన మూలి యాలుతెచ్చి సం
తునఁ గులకర్మసుంజెడిన దుష్టుఁడు వారలు రామచంద్రునిఁ
వనికిని బంపునూహగలవారలు తేఁతఁ గలిసిచారకుల్

ఉ. శ్రీపతి కానకుఁ జనుఁ జెఱింగిన యాతఁడు యోగ్యగేహినీ
వ్యాప్తజీవితాభ్యమునయంబున సంచ్యుతుఁడై యసత్యరే
ఖాసహాయుఁడై నడుమ నాయువు త్రుంచుక పోవువాఁడు వాఁ
డై పసివాఁడ యంగసలయందున గొంతులు నుల్మి చంపెడుఁ

గీ. అని తనయదోషమతి నపన్యాసగతి స
రోషమతిఁ జెప్పి కౌసల్య రూక్షశోక
భావసాగరవేలాశుభంకరుండు
భరతుఁ డానన్దైన్యవిభాసికాఁగ

రగ

క. కౌసల్యా కుప్పగూలి శి
శో! సంతాపంబు పొందకోయా! నేనున్
నీ సముదాయమనోభా
వాసమసౌభాగ్య మెఱుగనైతినో యేమో!

ఉ. బిడ్డను నిన్ను నేనమగ బెట్టిదమా కుమియింపుమంచు నే
ర్పడ్డ విచిత్రసంఘటన పాత్రుక భావరుచీనికృష్టనై
యెడ్డ చలించి యాడితినో యే మొయటంచును దోయిలించి చూ
పడ్డముగాడ భాగ్యరుచు మైమతికొన్వకురా! కుమారకా!

మ. నుడి మీ నాయసతోడ వేల్పులు సంసారంబు నేజేసి నే
నెఱుగంబోనకు మీరు రాఘవులు తండ్రీ! యెట్టివారో వృథా
తెఱవల్ కిసవచో ఒనుకూలమలినేతివ్యాకుల ల్గాని నా
నిఱుపేదైన మనస్సు పాటుచెడే దండ్రీ! శోకసంఘట్టనన్

ఉ. ఉగ్రిమయూఖమండలగతోజ్జ్వలతేజుడు శాంతిమూర్తి నీ
యగ్రజుడిట్లై కాననములందున బట్టిన గుండియన్ సెలై
వ్యగ్రితకన్న దుఃఖమున నాగక యంటినయా దయాపయో
ముగ్రమణీయసాధుతరమూర్తుల రాఘవులం దలంపకే

క. అన భరతుండును చిక్కుబి
తున నాయను దోయిలించి దోసిలి విడుదీ
సిన చేతులు చేతులలో
నన యుండగ దైన్యవిగ్రితనయనుం డయినన్

గీ. దగ్గరకుదీసి కౌసల్య బిగ్గ కౌగి
లింప భరతుండు గంధఫలీదశాభ
మైన కౌసల్యా చేతులు నద్ది కనుల
నట సుమిత్రా పాదంబులయుంకు మొక్కి

వ. కాంచుకేయుం బిలచి సర్వామాత్యులకు వార్త పుచ్చి మొగ లం
గొలువుతీర్చి సభామధ్యమున నిట్లనియె కం

క. నే నూరలేన యన్నయుఁ
గానలకుం జరుగుట్రాఁది కలిగెను ధరణీ
శానుఁడు జ్యేష్ఠాపత్యకు
చానిర్గతపాణిఁగ్రహ్య సంకిష్టమతిన్

శా. నామం దల్లి యటుంమఁ జెప్పుఁబుమఁ గాంతామిష్టపరాభ్యుతో
ధాకూటస్థుని గాఁగ నక్ జనము లాడఁ వమ్ము నట్లాఁడి నా
శోకోపశ్చబ్ధసామిధేను లయి నుచ్ఛ్వాతనంగంబు జ్వా
లాకుండంబుగఁ జేసినక్ బ్రికుకు మేలా నాకు యోజింపుఁడీ!

క. మీ రంద ప్రొజ్ఞోఁగినదియే
ధారణిపతి నన్ను నామెఁడగ్గఁ నుంచం
గోరకయ కాద తాత్రు
యూయిన ననుఁ బెరుగనిచ్చె నోగి నిన్నాళ్ళున్

చ. నిరతము నామె కే నెవరో నిక్కము నాకును నామె యెవ్వరో
జరిగిన దిట్లు నేటికిని జంత ఘటించెను, సర్వధాత్రి మా
యివపురి మధ్యఁ బొందిక గచించిన కైవడి నూహసేయ నా
శిరసున నోరుపెట్టికొని చెప్పిన సైనను విశ్వసింతురే

ఉ. బాహిరవోయె నీ భరతుభావ నుటంచును నెవ్వరైన సం
దేహపడంగ నేల సమితిజ్వాలనోగ్రశిఖాభనుఁష్క వై
దేహునియల్లువానిఁ గొనితెత్రుఁ మీకయి యిత్రు నాశ్రమ
వ్యూహము విత్తు నామె కుటిలోహాలు సర్వము నిత్తు నెల్లెడన్

క. నే నడవి కేగు కొడుకును
దా నయి రఘురామమూర్తి భారణి నేలఁ
గానైన కొడుకుఁ జేసెద
భూనాయమనుద్దభాగ్య భోగులఁ వగలన్

శా. తా నిర్మించిన మట్టిసౌధము తానంత నేల నుట్లన్నుగా
నైనఁ జూచి దివాంధమై యచిమఁగా కాయన్మ్మ యాయమ్మ యో
తైనఁ భగ్నమనోగథాకృతిని దానై చన్న నా దుఃఖలే
శానం బట్టుమ నా యభాగ్యకృతదోషప్రాప్తనిందాచ్ఛటన్ రఁ

చ. ఎనరికొ శోకమొక్కడుగ నెప్పుడొ వచ్చిన వచ్చు నిందయుఁ
దప్పులు నవొక్కడే సరిఁతంబుగ నెందును నొక్కసారిగా
గదిసెను నన్ను దేనికయి కంకుదు జ్యేష్ఠుని కానపోకకా?
యవనిపతిప్రమాథమునకా? జననీకృతకశ్చరానికా?

శా. స్వాధ్యాయావిహితప్రచారణములు బ్రహ్మణ్యమై సత్క్రియ
విధ్యగ్నిక్రియఁ బ్రత్యవాయసుము కావిఁ యూయజూకుండు తా
నధ్యాత్మాధ్వమునందు విమ్యతుడునై యంతం బరివాట్టు సా
న్నిధ్యం బందర యంత కుఃఖనిబిడాగ్నిజ్వాలికామాలకుఁ

క. అటులైన భరతుఁ గనుగొని
నిటాలఘటితైకయోగనిభృతాగ్ని మహా
నటలీలాకృతి శాంత
స్ఫుటతేజము శ్రీనగిష్ఠనుని యిట్లనియెఁ

ఉ. చాలును సర్వజంతుసహజం బగు దుఃఖము పట్టిపోకు ము
ద్వేలశుచాప్రతీకారణము వెస్పరమైనను దండ్రి పుణ్యలో
కాలికి నేఁగు కర్మ మొలి నాచరణీయము తైలకుంభముఁ
వ్రేలెడు తండ్రి! నీ వనుసరింపుము సద్యఃపతీకార్యముఁ

ప. అనిన మహాత్ము లెల్లరు నానీతతైలద్రోణికాపనీతరాజకళేబరు
లయిన భరతుండు నానారత్నపరిష్కృతు భూమిశయానుఁ దండ్రిం
గాంచి

గీ. ఒక్కపెట్టున నఱచి యో యుర్వినాథ!
నేను భరతుండ నరుదెంచినాను దండ్రి!
యెంతదయ లేవు కానన మేగె నన్న
యని గతించితి నా హేతు వంది కాదు

ఉ. తాఁ బెడతల్లి నొంచిన విషంబున నీవును నెంచినావొ యీ
జీబులుకొన్న సంఘటనచేసిన చేఁత లనూహ్యమయ్యెఁ దం
డ్రీ! బధిరుంబలెఁ నిలిచె దేటికిఁ బూర్వపుఁబేమ పోయె నే
నే బయకారి కాన యిది యెంతయు నిక్కము నమ్మవే ప్రభూ!

క. నిన్నడిగినా నటంచును
మన్ననగాఁ జెప్పి మనియె మా తాత! యిదిఁ
విన్నావో! యాయన మా
టన్న నీ గౌరవంబు లవి యేమయ్యెఁ

శా. పాపం బేమనవచ్చుఁ దండ్రి మరణావస్థాగతుండైనచో
నా పైఁ బెచ్చునఁ దూలుచేఁ బులసినిఁ జెన్నఁ గళంబంపు ని
ట్లే పోయంగను నేమి కర్మఫలమో యే నైన లేనే ధరా
నేపథ్యాభినవాభిరాముఁడును లేనేలేఁడు శ్రీరాముఁడున్

మ. మహనీయంబులు ప్రాణగుప్తములు పేర్మిస్థానముల్ రెండు నా
కిహహా! యొక్కఁడు పోయి కాననములం దల్లాడు నీ యొండు నీ
విహలోకంబును దాఁటిపోయితివి తండ్రీ! వజ్రఖేయోగ్రదు
గ్గ్రహమా దుర్గము శత్రుసైనికుల ఖడ్గవ్యత్యయం బైనటుల్

క. వచ్చెదను దండ్రి యొడిలో
మచ్చిక నిమురీతు నంచు మది నెంచిన నా
హెచ్చరిక తలఁపులన్నియు
ముచ్చిరఁబోయినవి యడవిమూలల యందున్

మ. ఒకనాఁ డా రఘురామమూర్తి ననుఁ బ్రేమోద్గారినేత్రాంశుసే
చకుఁడై యిట్లనెఁ దమ్ముఁడా! ధగణిరాజ్యం బెల్ల నీవేలు మూ
రక నే నుందును నామమాత్రముగ సౌరా! నీవు సాకేతకా
తుకమై పోతివి తాతగారి గృహమందున్ నిత్యవాసంబుగన్

ఉ. తమ్ములమీఁద నా దొరకుఁ దాగొన నచ్చపుఁబేర్మితోడి వా
క్యమ్ముల నిట్లు పట్టుపని యర్థ మెటుంగఁగలేన యైతి నన్
గ్రమ్మినయట్టి మందమతిగాని యథార్థనచక్షు వాని వా
క్యమ్ముల కాభిముఖ్యముగ నై చనుదెంచు మహార్థసంతతుల్

చ. అని విలపించు రాజసుతు నంత వశిష్ఠులు చూచి యోయి నా
యన! గతమెల్ల యర్థమును నందున ఖిన్నులుకారు పండితుల్
కనుగొను పేర్మికర్మవిముఖంబుగ నుండెన యిన్ని నాళ్ళు నీ
వనలశిఖాపరీతసుకృతాధ్వము చేయుము తండ్రిగారికిన్

వ. అనిన భరతుండును శత్రుఘ్నుండును చీరకొంగులఁ గన్నీళ్లొత్తుచుఁ
కొంచు స్నాతులై వచ్చి ఋత్విక్పురోహితాచార్యకృతానేక కర్మ
కలాపంబుల విచ్ఛిన్నాగ్నిహోత్రశాంతులును యాయజూకుఁడైన
రాజు నంత్యకర్మకు విహితంబు లైన యనేకక్లిష్టకర్మలును గాంచి
రాజకళేబరంబు శిబికారూఢంబు చేసిన

క సవినాళుగ లోలోనన
నుదుముకొనిన శోకరావ మది పొంగి వియత్
సదమెల్ల నంటిపురమున
సదవడలయ్యెఁ వికల్పమై హృదయంబున్

ఆ. ఇన్నాళ్ళుగాఁ దలకు న్నూనె రాయక
సన్నచిట్టిన శిరోజముల తుదలు
మొగములపై వాల ముంజేతులం దోయి
లించి మోమున నావరించు హస్త
యుగ్మంబులఁ రాజు నువిదలు మూఁడువం
దలయేఁబదుండ్రు విహ్వలత బిట్టు
రోదింప భరతుండు స్రుక్కి వారికిఁ దోయి
లించి యేఁ వ్వులు నివారించి సట్టి
మహిపిని సుమిత్రకుం బతీమూలి యోర్చి
వేలు లక్షలుగాఁగను వెంటవచ్చి
పౌరసంతతిగా నంతఁజేరె సరయు
వునకు నుత్తరైకభూమియందు

గీ. చనిన భూసురాశేషహవిస్సంస్కార నిత్య
కర్మ లైనట్టినాళ్ళు నక్కట! యయోధ్య
యీసుము నుల్లసించి చల్లిన యెడలఁ దాఁచు
కదలికంబోలె దుఃఖనిష్కంపమయ్యె

చ. ఇటీయుము నిత్యకర్మ ఘటియించి దినంబును నన్నదమ్ములి
దఱు జరుదేఁగ నిండ్లకు విచారితమానస యే లతాంగియో
తెఱవి నిశాలరోదనము దెప్పరమై చన నిల్చి యున్న యి
దఱు నిరువన్న యట్లె నిరతస్తితిబాష్పదృ ంతులై చన

చ. నవయుచు నట్లనే పదిదినంబులు చేసి దశాహకర్మ శా
స్త్రవిధిగ సల్పి యంత కృతశౌచుఁడు సల్పెను శ్రాద్ధకర్మలన్
నవమణులున్ ధనంబులు ననంతములై చను నాలనుండలున్
గొనఁగొనియిచ్చె బ్రాహ్మ ణులకున్ మృదునాసనముల్ మహార్ఘ ముల్

గీ. అంతఁ బదుమూఁడవ దినంబునందు సంచ
యనము సేయుచు భరతుండు నమితదుఃఖ
వేగతాడితుఁడై చితాభిద్ధభస్మ
మూలమునఁ బడి బూదియఁ బూసికొంచు ౭౯౩

ఉ. ఆవురుమంచుఁ దండ్రి! యిదియా పొనరించితి నన్న రామచం
ద్రావృతదుఃఖవేగ విగతాసువవై వెలివెట్టినావు న
న్నావల నేమిచేసితివయా! జగదీశ్వరిఁ బెద్దతల్లి నో
హో విభు! పక్షపాత మిది యొప్పునె జ్యేష్ఠకుమారునం దిటుల్

శా. పోనేలో నిక నే నయోధ్యకు వసీభూములో మత్తిల్లె చనం
గానా నాకును నవ్వి పోయెదరుగా కా మూఁక సాకేతదే
శానేకాకృతు లేమిచేసితి వయా యన్నన్న నా గుండెలో
నానాధారము కత్తిచొన్పితి దురంతక్లేశసంబాధిగా

క. జో న నయ్యా! తండ్రి
యే నెలయుం దిరుగకుండ నేనో నాకై
నానాభక్ష్యస్నిగ్ధలు భూ
పానిధు లంపెదవు తాతసదనంబులకున్

క. ఆ యంతపోను యేఁటికి
పోయిన దే నింక బ్రతుకఁబోవను దండ్రీ!
వే యగ్నిలోనఁ జొచ్చెద
మాయురే నా యంతిగాగ్ని మండించదయేఁ

మ. హితువత్సల్యతనుంత ధైర్య మది నా హృద్వ్యధి మున్నుండె ధా
త్రిమహేశానుఁడు నాకు తండ్రి కలఁ డెంతే నంచు నా యెల్లధై
ర్యము నయ్యయ్యో శ్మశానభస్మ మయి నా యం దింతగా భీతి స
ర్వము దుర్భేద్యత నాక్రమించినది యయ్యా! యింక నేమౌదునో?

మ. తొలుటిల్ వారిన గుండెతో నగుచు శత్రుఘ్నుండు నాయన్న డ
గ్గలి తా వెక్కుచు నన్న నాకొని సుఃఖభ్రాంతవై శ్వానరం
బెటియింపక మదిదెల్లనుం గుములుగా నెంతేని మంత్రుల్ వృథా
పటియల్ వారకుఁ డంచు సోదరులఁ జెప్పంజొచ్చి యోదార్చుచున్

చ. మఱి యిది బాగుగాఁ గలకు మాసననాథునిఁగూర్చి యిట్లుగా
నఱిసిన రాజు నన్ని సమయాజులసంగతి యెట్లు గల్గు పె
ల్లుఁ-జినయెడంద తోఁడి దనుకూలసురాలయనీతిగాదు క్రీ
డెఱువగుఁ బ్రేతకర్మ మతితేకువ సేయక తండ్రిగారికిన్

మ. అని శత్రుఘ్నుని సన్నగారి విడదీయ్య శోకపుంబొంగు త
న్నగి నాయాద్య ఋమాత్యసంభృతులు సాకేతంబు నంతఃపురం
బును జేరంజని రాజునస్థులు సురాంబుల్ సేరునం చూహ సే
సెను గైకేయిసుతుండునుం దుర్మతగతాసీనుండు నల్లంతలో

శా. శత్రుఘ్నుండు రథంబుఁ జేరఁజని నిశ్వాసంబులంబుచ్చి యా
గోత్రావగ్రహ మేల మాన్పరు ధనుష్కోటీనిరాఘాటచా
రిత్రుల్ శ్రీరఘురామలక్ష్మణులు వారీబద్ధమత్తేభులై
ధాత్రీశానుని సత్యవాక్యవశతాతంత్రంబు పాలించిరో

ఉ. ఆరయ నిట్లు చెప్పి సమయంబున బండి మొగంబువెట్టు ప్రా
గ్ద్వారమునంకుఁ గుబ్జయును గానఁగనయ్యె సమస్తభూషణాం
భోరుహాక్షస్రజమునసభాసిశిరీషసమార్ద్రచందనో
దారవిలేపసుఖసవిభ్రాంతసుకాకకమూర్తి యంతటన్

ఉ. కుట్టిన గత్నకుల్ కలుగు గుడ్డలు చుట్టిన మద్దిమొద్దునాఁ
జెట్టుమొదల్ ధరిత్రిఁ బడఁజేయఁగఁ గట్టిన త్రాళ్ళమోలికం
బెట్టిన మేఖలల్ గలిగి పెద్దయుఁ జూచెకి వారికన్నతే
లు గయట్టి వచ్చె నొడ లాఁచుచు మంథర పెద్దకోలునా

క. సీ! పాడుముండ వచ్చెవ
వా! పాపపుశేషుసుక్షీ! యని ప్రతిహారుల్
దీపి సి వెండిబెత్త
లాపస్మ్యాలంబు దాని నదుముమఁ దోడ్తో

చ. రఘువుల వంగసంబునను రాలిన దియ్యది తోఁకచుక్క యి
ద్ది ఘృతము కైక యాశిఖమతిఁ మతిత్రోవల గుంటనక్క యీ
యఘుమతి దీనిమోము జ్వలితాగ్నిని మాడినపెంకుముక్క తా
మఘు జనియించి పుబ్బఁబడి మాడును దీనితలంపు లన్నియుఁ

క. మా యంతిపురము పట్టిన
దీ యెనుఁబోతైన చీడ యీ ధాత్రిని కై
కేయింబడినచ్చిన నాఁ
డే యెఱుఁగుదు మేదో కొంప కెత్తు నటంచున్

మ. అనుకొన్నంతయుఁ జేసె బట్టుకొనుఁడా యంచున్ మహోజ్జ్వల
ధనముం గైకొని దానిఁగట్టి మతిసుపంబైన కోసాగ్ని యె
ల్లను గుబ్జాగతదర్శనంబునను జ్వాలల్ రేగ శత్రుఘ్నుఁ డుం
డిన యచ్చోటికి నప్పగించిరి వరాటీబద్ధునుఁ మంథరఁ

క. ప్రభు! సర్వాపకర్మ
పరిభవం బిది దీనిచేత రాఘవు లిట్లై
రభయత్రఁ జరించునే దుం
దుభివలె నై దీని గ్రుడ్లు తోడఁగవలయున్

మ. అన శత్రుఘ్నుఁడు శోకకర్షితుఁడు నేత్రాంతంబు తీక్ష్ణంబుగా
వన మేగెఁ బ్రభు వైన స్వామి పితి దుర్వారుండు నిట్లయ్యె శా
కిని నంతఃపురిఁగొంచు రండిదె పతంగిఁ యోగ్యశిక్షోపథం
బునకుం దెచ్చెద నంచుఁబోయెను జనంబుల్ మంథరంగొంచురా

క. అరదము తోలింపకయే
భరతుఁడు నిలఁబడియెఁ గుబ్జ బహుశోదనదు
ర్ధరవారుకడర్దుఁని
ష్ఠురరవమున నింటఁ బెద్దగద్ది యొనర్చెన్

శా. ఆ గగ్గోలున కెల్ల గుంపులుగనై యంతఃపురీసర్వకాం
తాగుచ్ఛంబులు చేరఁ గేకయపురీతఃప్రాప్తకుబ్జాసఖుల్
వేగక్లిన్నముఖాంతలై యటిచుమున్ విక్రాంతితో వచ్చి యీ
యాగం బెంతయు బాగుగాఁగలద కట్టా! కుబ్జ యె ట్లయ్యెనో!

కి. పాము చుట్టుకొన్న సడగయుఁ బగయటన్న
పామెత్తగ నుండె నేడు కుబ్జావధంబు
తోపు మా యెల్లరియు మృగయానధంబు
నంచు నానావిధంబుల నాడుచుండ

శా. తా శత్రుఘ్నుఁడు రక్తనేత్రములఁ గాంతాపాళి వీక్షింప నా
క్రోశం బొప్పఁగ వారు మాకు గపిలేరో యెవ్వ రీ కోటలో
రాశీభూతకృపాత్మ కోసలసుతాపాలంబముం గాంతు మం
చాశంసుల్ చని రంతఁ గోసనివసుండై తాను శత్రుఘ్నుఁడున్

ఉ. యంథర జూటుసటంకొని తోస్థలి నీడ్చుచుఁ బోవ్రచుండఁగా
మంథర కాళ్ళఁజేతులను మట్టసి యందిన సన్వసస్తుల్
బంధురరీతిఁ దోయుచును బగ్గమువాడుగఁ జేయుచుం జనున
సింధురసత్వ దారి విరఁజిమ్మిన ముక్కలుగాఁగ నన్నియున

మ. సగ లెల్ల నుసికాఁగ చీర చిరుగఁ నదంబుగా దేహముఁ
సిగలో వెండుక లూడిరాఁ బరిగతస్వేదంబు తోన్మ యెల్లఁ దీ
వ్రుగనై కాలువ కట్ల నీడ్వఁబడి నుర్వుల్ గ్రక్కునా దాసి బి
ట్లుగఁ గై కేయిపురోధరిత్రిఁబడ నెట్లుంబొంది నిశ్చేష్టగాఁ

చ. పెరికిన వాలుచేతఁగొని పెల్లగిలంబడు నీసు తెట్లుగా
భరతునితమ్ముఁ డిట్లనియె బమ్మెరవోయెద వేల చూడు నీ
మురితపుటల్లికఁ మొనటఁ దోఁచిన దాగపుటుండ గొంతుక
తెగ యిడెదఁ నుఁడుముగఁ దె మ్మెనరో కనుగొందు నిచ్చటన్

గీ. పాలు తాగివెదవా? లేక పసిబిత్తు
లం దినెదవా యటన్న శాంతిం దగి స్రుతి
దానికిఁ దలూచు రాముఁడఁ గాను నేను
సాఁగ రామాజ్ఞ గట్టు లక్ష్మణుఁడఁ గాను

చ. భరతుఁడఁగాను శిసహాజబంధుగశాంతిసమేతుఁడఁ బిముఁ
దరిగెదఁ గతివాదర నుదారమనస్సకలాధ్వ రామునిం
దిరిగి యయోధ్యవీథులకుఁ దెమ్ము; సుఖంబుగఁ గూరుచుండి యు
ర్వర సకలంబు భోజసపరంపర చేయఁగ నెంచుచుంటివో శం౦

క. తిన్నని క్రక్కించెద మ
ప్పన్నిన్నును గుబ్జ నేను సాక్షాద్యముఁడఁ
న న్నెఱుంగరు మగకపు ద్రాఁ
చున్నీ మీ యూహ లెల్ల జూడింతుఁజుమీ

వ. అంత శత్రుఘ్నుం డేగుటయు నంతఃపురగతదాసీజనంబు గొల్లు
మనుటయుఁ గైకేయీసరిచారికలు కౌసల్యాగృహాభిముఖంబుగఁ
బరుగెత్తుటయుఁ గాంచి భరతుండు రథంబు డిగి శత్రుఘ్నుని
వెదకుచుంబోయి కైకేయిని నిందించుచు మంథరం జంపఁబోవు
తమ్ముని వారించి యిట్లనియె

ఆ. ఓయీ! దాసిని జంపు టెంతపని? కాదో తల్లి నిం జంపెదో
యే యే దుర్గుణముల్ కలట్టిరియె కానీ! తల్లియే యూఁగదా
చేయంజాలక యూరకుంటినఁట రాజీవాక్షుఁడో రామచం
ద్రాయత్తంబగు భావ మేర్పడుచు భద్రా! చూడుమీ యింతకున్

క. కొనగోటి మీఁది పని రా
మున కియ్యది తలఁచుకొన్న మొగిఁ దూష్ణింభా
వనిభృతుఁడై చన నాగతి
వనీభరిత్రి కే తపఃప్రభాకృతమతియో!

క. ఈ మర్కటిచెలు లందఱు
ప్రేమించుకొనంగఁ జనిరి పట్టుమహిషికై
యా మాత యేమి యనునో
ప్రేమించెడుఁ దల్లి శత్రువితర్తుల నైనన్

క. రా పోద మని ప్రహర్షన
వ్యాపృతహస్తుండు భరతుఁ డతనిం గొంచున్
వే సోమె గమనరేఖా
వ్యాపితకోపాగ్ని పథమునంబు వెలుంగన్

క. చని తండ్రియస్థికలు కై
కొని పటుసంగమసుపర్వకూలాంచలయం
దున నునిచి యథావిధిగాఁ
జనుదెంచె నయోధ్యకు మలుసంజవెలుఁగులన్ ౫౦౭

క. అయ్యో! సాకేతమునం
దొయ్యనఁ గుబ్జాపరాభవోల్బణవార్తల్
ముయ్యేఁటులు గావించును
దియ్యపడిరి జనులును గసితీరిన యట్లై

శా. భూమీనాథుని కీకసంబులు వియత్పాతాంబులం జేరెనో
యో మో! వేలుపువీట దుంకుభిరవం బేపార నానాప్సరో
గ్రామానేకవిమాత్మనాట్యసుపరీక్షాసత్ప్రభాధ్యక్షుఁడై
భూమీనాథుఁడు పొల్చెఁ గోసలము లూహ్యంబుచ్చె నొక్కింతగా

క. అంతంత నెలయుఁ గడచెను
వంత కరుగగా నయోధ్య పౌరులు నిద్రా
శాంతింగని రా నాటికి
శాంతమతియు భరతునందుఁ జను ప్రత్యయమై

ఖండాంతము

గీ. ఇద్ది మునిశాపఖండ మాహితసమస్త
జంతుతతికర్మపరిపాకసార్వభౌమ!
సత్కవి నకృ ముక్తాలస్వామి శోణిత
నేత వీవెల్ల చైతన్యనిభృతకళకు

చ. తెలిసిన మూఢులంచు జగతింగలరే కద వారిలోన ను
జ్జ్వలతరుఁడేను జంతుతతి జన్మలు భ్రాంతులు చాప లన్నియుం
దెలిసియు బిట్టుచీఁకటుల తెన్నున బొవ్వెలు కట్టుమండె నీ
వెలుతురులోనికిం గొనుచువెళ్ళవె మాశిశకాంకరోచిషా!

శి పా లి

తృప్తశైలదుహితృప్రియా! ధీ
సుప్తసంవిదతిగుదతత్వా
దీప్తతే జసనదీక్రియా! ని
ర్లిప్తభావవినలీకృతత్వా!

★

పా ఠా ఖ ం డ ము

—

క. శ్రీవిశ్వేశ్వర! దుఃఖిత
భావసముద్ధతవిరాగ భావైకతనూ!
కైవల్యావిష్కటితజనూ!
నివారశ్లక్ష్ణశోకనిభృతస్థితతనూ!

సీ. పాద్మిశామృతసరోవారి మునిగ వేల్పు
లేను కొమ్మ్లలు పైకి నెత్తె సనంగ
మాతరపింగళుల్ మా గండ పారిపా
ర్శ్వాగులు బెత్తాబులు పట్టి రనంగ
నిరులంబైకొను నిభాకరుసేన యరచం
ద్రవ్యాహామును దీర్చి నడచు ననంగ
దుదిదాకఁ బండిన పాదరేయి గేదంగి
పూ ప్రక్కరేకలు పొడిచె ననంగ
నుదలిచను సూర్యనారాయణోల్బణముగ
చరమయామినీ మంటపస్తంభ మిట్లె
రెండుగాఁ జీలె నన నుషోరేఖ లొక్క
రెండు లవలీలతాగ్రిమశ్రీ సహించె

సీ. తూరుపుఁ బెండ్లికూఁతుకు వల్లెవాటు దీ
ర్చిన మధుపర్కంబు చెంగు లనంగ
చేతికిఁ బై జేర్చుచేయిగాఁ బాకాంత
బుజము లూనిన కరాంబుజము లనంగ
క్ష్మాణసుందేహరత్నోదంష్ట్ర లూర్ధ్వపి
సారఘ్నిగాఁ బికి సాగె ననంగ
గనులబంధుచ్ఛవి కామధేనువిషాణ
యుగ మంధకారంబు నూఁటు సనంగ

భ్రాజ పటర పతంగాది భాస్కరులయు
బారిషదులును గూర్చున్న పంక్తిచిత్ర
మన నుషోరేఖ లొక్కరేం డాకసమున
సభయహస్తంబు లెత్తిన యట్లు పొలిచె

సీ. ఆగ్నేయ కౌబేర మగు దిశల్ హత్తిన
మేఘనాహాను పాలిమేరగీత
లబ్జినీరూపావనప్రారంభసముపా త్త
మోహనహ్రీప్రేమముగ్ధరేఖ
లాదిత్యయుగ్యమూర్ధాగ్రభాగోచ్చల
త్సితచామరప్రభాచ్ఛన్నవీథి
లలయ కత్యంతీనుడగు సూర్యదేవుని
తీక్ష్ణకనీనికాదీ ప్తికుల్య
లనఁగ నుదయాచలాగ్రనిర్యద్ధిరేఖ
లాకసము మూఁడు భాగమ్ము లైన యట్లు
చీల్చి పొలసను లట్లు వేంచేసె మింటఁ
బ్రిభువప్రమార్గంబునను సుషుపఅచు నట్లు

చ. మనసులనుండి మెల్ల ననుమానము సర్వము జాఱిపోయి మో
హనచరణుండుగా భరతుఁ డన్ననుఁ నిష్టముకల్గి పోరు లా
తని ధరణీంద్రుఁ డాటకు నెవల్ మలయించుమఁ రాజవాక్యసా
లనమునుగూడ కారణబలంబుగ నల్గి మనస్కరించుమఁ

ఉ. అంతట రాజకర్తలును నా పమునాల్గసనాఁటి ప్రొద్దుటఁ
బంతున నాభిషేచనిక వస్తువులం గొని రాజకార్యసా
ధాంతనిమగ్న వెసఁ భరతు నంమన భక్తివినమ్రు లౌచుఁ దా
మంతట సంతటఁ ద్రుతకృతాంజలు లిట్లనఁజొచ్చి రుమ్మడిఁ

శా. మా కెల్లం బరికాఁడుగా దశరథక్ష్మాజాని భూమీప్రజా
నేకం బన్న మదద్విపంబు నడపెఁ నిత్యంబు సేనానియై
మా కాల్బంటుల వేల్పుసేననువలెఁ మన్నించె నా స్వామి దు
ర్వీకంబై చను దైవకృత్యమునఁ జేరెఁ స్వర్గలోకంబులఁ

ఉ. ఆ నరపాలమౌళి సుకృతా తమనోధృతి సత్యపాలనా
నూనవిధాపరిక్రముఁ డనుప్లవుఁ డీ సకలప్రజాలికిఁ
వానిని గోలుపోయితిమి పార్థినలోకనియంత దత్తమా
ధానము నీ ధరానహనధర్మము శర్మదమార్గమర్మమై ౮

చ. ఒక నెలనాళ్ళుగా సకల మర్వి యరాజక మై విశిష్ఠమా
సికి బరువయ్యె మంత్రులును నెవ్వడిఁ బట్టనులేరు నీవు మా
మకము నభీప్సితంబు మతి మన్నన చేయుము మీరు రాఘవుల్
సకలధరావలాహకనిసర్గ దివస్పతిమూర్తు లెంతయున్

సీ. ఆ తండ్రిపైఁ బ్రేమ యేతాదృశంబు నీ
యందున్నగతి వేఱొకందు లేద
యా యన్నపై భక్తి నీయందు నెగడిన
రీతి యన్యమనోజ్ఞనీతి కాద
యా ధర్మవైఖరి సాధువై నీగుండె
హ తిసయది యచ్చక్రొత్తఁగణితి
యా రాఘవుల నీతి సారధారావాహి
నీరూపముంగట్టె నీమ నెడఁద

రమ్మ దయసేయుమయ్య! ధరాపరిజాలి
పడవవలె రేపునంగట్టఁబడియె రమ్మ
నీవు చుక్కాఁనిఁబూనుము నిఖిలమంత్రి
జన మరిత్రంబులై పోతమును నడుపఁగ

సీ. తాతతండ్రులనాటిధాత్రి నీ చెప్పిన
యట్లుగా మసలు రవ్వంత బెసఁగ
దిక్కొల్వోకులకుఁ గృత మెప్పుడో యప్పటి
నుండి మచ్చికపడ్డ యుర్వి చెక్క
కిటకిటలాడి పోవ్రుటయయ్యె గడీయకు
మున్నె శ్రీరాఘవభూమిపాల
పరిషన్మహామంటపంబు; లేవయ్య య
గుంధతీప్రాణేశరూపితావ

నీమహాపాలక! దశరథక్ష్మామహేశ
తేజమా! పూతజలములు తెచ్చి సిద్ధ
ఘటము లుంచిరి చితిశిఖండిలోక
మయగుడెమ్మ మందప్రచారాభిగమన!

క. అన భరతుఁడు భక్తిఁ బ్రీతి
ప్రణుతించి కై మోడ్చి యాభిషేచనికద్రవ్య
వ్యనికాయంబునకును ని
ట్లనె మీ రెల్లరును రాఘునాన్వయభక్తుల్

మ. అవు రాజ్యం బఖిలంబు రాముని ష్ఠైశ్వర్యపత్య మా స్వామి యీ
యనసీరాజ్యము దొంగిలింపు మని నట్లయ్యెఁ భనదాజ్ఞలే
నవి నా కంతటి శక్తి చాలదు పరిశంసావాక్యవైయర్థ్యకే
తవమూ రిఁ నను తేనిఁబట్టినటు సోత్సాం బేల పట్టఁ వలెఁ

క. నే దాఁచలేదు వని నే
బోదును రాముండు రాజ్యముం బొందు నటుం
చీదారి నాది పనునా
లీదినములు దీని నెవ్వ రెఱుఁగరు వించుఁ

ఉ. పట్టిన యాభిషేచనికభాండము లన్నియు బండ్లమీఁదికిం
గట్టుఁడు సోయి రాఘున్రని గై కొనిన త్త మయోధ్యయంతయుం
గట్టుకపోవలెఁ జనియుఁగాఁ జనె నెంతటి దవ్వు రాఘువుం
డట్టులె రాఁగుగాఁగ సకలాధ్వము నంతటిదవ్వు రావలెఁ

ఉ. సర్వపదాతిసైన్యమును సర్వహయాళి యనేకసంబులుఁ
సర్వకులుఁ నిథంబులును సర్వ మయోధ్యఁ గలట్టి సర్వముల్
భూర్వసహ మౌచుఁ బోయి ననతోయదగర్భమృదుచ్ఛటాస్ఫుటా
ఖ్వతినూమనోజ్ఞుఁ బత్రిఁగై కొని తెత్తము యజ్ఞసహ్నానాఁ

సీ. నా యాజ్ఞగాఁ జని యాయెల్ల మీరు భూ
మిపర్దేశ్యుల దీప్రసూత్ర
కర్మశోవికులను ఖనకుల యంత్రకు
లను యంత్రశోవిదులను స్థపతులఁ
గర్మాంతికుల నర్థకర్శేణి వృక్షత
క్షకులను గూపకారకులఁ వంశే
కర్మకారుల సుధాకారుల గొనిరండు
దండయాత్రకుఁ బోవుదారియందు

జతనపఱిచినయట్లుల జనుచుగాదె
యీ మహోజమెల్లను నేగునేని
యనిన నా రాజకట్టలుదయ్యత్క-రాజ
యుగమోవాకుల్లె కన్నులూడిపడఁగ

క. నీ వొక్కఁడవును బ్రజా
భావమహాసాగరంబు పట్టినలోఁతుల్
భావంబున నెఱిఁగిన మే
ధావంతుఁడ వందు సన్మదంబునఁ బలుకన్

చ. భరతుఁడు నన్వి యీదృశము భావము లోపలనుంచి ధారుణీ
వరుఁడవు గమ్మటంచు ననుఁ బల్కితి రీ వెడమాట పొందు నాఁ
విరవిరఁబోయి వారు రఘునీరుఁడు చెప్పినయట్లు యాత్రకున్
దెరువును దీర్చు శిల్పకుల దేశములం జని యాజ్ఞ పెట్టినన్

ఉ. తొమ్మిది వేల యేనుఁగులతోడి చమూగమనాభియోగ్యన
గ్మమ్మునుగాఁగ శిల్పులు ముదంబున వెంటనె చేయఁజొచ్చి గే
హమ్ములు కూపముల్ నదులయందున వంతెనలున్ ఘటించి మా
ర్గమ్మున నెల్లనుం జదునుగా ఘటియించిరి సేనపోకకున్

గీ. అంత మఱునాఁడు సౌఖశాయనవసంయుఁగు
డెంచి భరతుని నిట్లు స్తుతించినాము
కోటమెగసాల కొడిమె నుదుష్టమైన
భేరికాశంఖరావముల్ బోరుకొనఁగ

సీ. మీ రాఘవుల మహోదాత్తశౌర్యచ్ఛట
జిష్ణుని రాజ్యలక్ష్మీపతాక
తనువుగా నిద్రపట్టినదా మహాప్రభూ!
లలితసుఖస్వప్నములును గనిర!
మీ ధరానాథుల మేలియూహలు సురా
రామకామగవీ ధురావహాములు
ప్రభు ! నిద్ర—యన్నంత భరతుండు మేల్కాని
యీ యప్రశస్తకార్యేచ్ఛ మానుఁ

డేసు రాజుగాను మాసుడు పొండంచు
వారి బంపె శంఖభేరుల
మధురవాద్యములును మాస్పించి నే రాజు
గాన యంచు నింటిలోని కేగ

వ. అంత శత్రుఘ్నుం డన్నగారినిపాదం బెఱింగి యూయుగ జూడఁ
బోయిన సతనిం గాంచుచు భరతుం డిట్లనియె

క. మాచితినా! మనపోరుల
రాపరికపునీతి నన్ను రాజుం జేయం
జూచెదరు రామచంద్రుని
పాదుకలం బట్టుకొనుచు మాటుగపడినవి యెపుడున్

ఉ. తా నొకవేళ డిల్లి యనుదాపత నిట్లుల గోరెఁ గోరినన్
నేనుగ రాజు నేము నని నెవ్వడి నెంచెడి పేరు రాఘువా
స్థానపు భానముల్ తెలియుజాగ గసంబడ దేను వచ్చెదం
గాని సభాస్థలంబు మునుగాఁ జను నీవు సటంచుఁ బంపుచున్

మ. వడి సామాన్యపురాజపుత్రకుని నేపథ్యంబు నైరించి గా
రుడరత్నప్రభమైన రాజసరిసుత్రోష్ణీశగస్నింహపీ
ఠి డొసంగె చన వెరొడ్చి సాగ్నిగతపీఠం దాను గూర్చుండి కా
సెడు కన్నెత్తి సభన్ విలోచనపథాసంతాస్రసంబాధియై

ఉ. అంతట రాజధర్మవిదుఁడైన వశిష్ఠుఁడు వచ్చి రాసుతున్
జెంతనుజేరి దూతలను జీరి నచించెఁ బ్రధానులైన వా
రెంతయు రాగ యింతవఱ కేగి వచింపు డటంచుఁ బంపె వా
రంతన వేగవచ్చిరి పురాంతరసర్వనృపాలకోత్తమున్

గీ. బ్రాహ్మణోత్తముల్ క్షత్రియుల్ వైశ్యులును స
మాత్యులును గణపల్లభుల్ మఱియు వచ్చి
కూరుచుండిన సభ సన్నకోరకములు
తొడుగు జాజిపొదంబోలెఁ దోరమయ్యె

ఉ. అంత వశిష్ఠమౌని కరమంచున బూవ్వులతోడి పళ్లెరం
బెంతయు నాదరంబున నహించి వచించెను గైకయీసుతున్
వింతలు పుట్టె నైన బృథివీభరమున్ మోయు శక్తి గు
ద్దాంతము మీరు రాఘవులు తాత! నహింప నలంతు లీధరన్

చ. దశరథరాజు సీతిత్రసృతస్థవిమండు వశిష్ఠమౌని ధీ
వశుడయి యేలె వేల్పులకు బట్టిన సీయము మాన్పె భూపజా
నిశితవిమర్శ కందని మనీషి జనెగ్గద బూర్వరాఘవుల్
విశదముగాగ జన్మసవిం జనె లేఖయుగా దొలంగకన్

సీ. తెలియ రాజర్షి మండలిమాళివై దూర్వ
మణి, సమస్తాధ్యాత్మమహితభావ
చర్చావినిష్కృష్టసారసం దాన
నిభృతమంజూషిక, నిత్యయోగి,
జనకుని యల్లువాడని జానకీభ గ
యని చెప్పఁబడు రామఁ డడవి కేగె
నాతని తరువాత ననవద్యయోగ్య
తాలక్ష్మి నీయందుఁదక్క లేదు
ప్రాకటగుణుండు నిన్ను నంగీకరించి
చనియె రాముండు నీతాద్రి సత్యవాక్య
పాలనము రామునకు నెట్లో భరతుఁకుచు
నట్లె, యద్దాన నీవు రాజగుము వత్స!

ఉ. ఓలిన మౌని యిట్లనుచునంపగ గైకయిపుత్రకన్నులా
గాలువలయ్యె బాష్పములు కంపితసుస్వరుఁ డాచు నిట్లనెన్
మేలు విదేహరాజపతిది మేటిని శ్రీజనకర్షి యల్లునా
డేపిక దీని కే నెవఁడ? నిశ్చలు నన్నఁ బరాభవింపఁగన్

క. కై కేయి యేమి యడిగెనో?
భూకాంతుఁ డేమి యొసఁగిపోయెనో? దానన్
నా కేమిపని? పయో
దాకారుఁడు రామభద్రుఁ డడవి యొఱుఁగుమనేన్

సీ. ఆకాశేజలదమాలాకోమలాకార
నీకాశేతమకాంతి నాకు లేద
యడిగిన యప్పుడ యీకసంబున మొయిల్
నిండించి యిచ్చు బిందించుటకును
సాకాగధర్మమేథా కేవలాకర
కాకేక్షరాకాంతి నాకు లేదు
నిషధర్మార్థనిష్ఠాసాగముల నెల
నిభృతసూక్ష్మముల నందించుటకును

జ్ఞానసాగరమూర్తిని నేను గాను
భూసుజాభావనడుల నిముడ్చుకొనంగ
సర్వపరిషత్తునకు సహాసంబు మోద్ప
చేయి, రామరాజ్యంబు నాచేత గాదు

చ. తనకును జేతకానిది నృథా తలపైకిని నెత్తికొంచుం దో
డన ఘటియించు నించుకబెడంద కెడందకు లోగి మీరు మీ
రని మిముం గాళ్ళుంుం గడుపుంుంమనం బూనంగ నేల నాకు ధా
రణి వల దేనుగాని రఘురామునకుం బడసన్మదాసుండక

ఉ. ఈ పకునేనునా శ్లాభినయించితినం చముం దలంపనారో యే
మో! పృథినీజనంబు పిియమొందంగ నాయెడ రాముం డన్నగా
రా పయి, నేను దమ్ముండ నటంచను నూహాయె లేదు నాకుం దా
నో పరముందు రాముండని; యొక్కడ జీవుండ నంచు నెంచెదక

ఉ. అంతయు నట్లులుంచి యిదియెట్లను జూడుండు నేనుగాని యే
మంతటి నీచమానవుండనా! సకలాగము వేది వేదవే
దాంతవిశారదుండు చరితాఖిలధర్మసహుండు రాము (శ్రీ)
కాంతకుం గాంతయైన సమకూరిన దంచును నూహ చేయంగక

క. నా తల్లి యెట్టి దైనను
జేతంబున నాచుతండ్రి సేనించినదే
నా తండ్రిబోలి పుట్టితి
చేతమ్ము సమస్తధర్మసేవానిధియై

మ. ఇవిగో చేతులు దోయిలింతు వనిఁ దా నె చ్చోట నున్నాఁడు రా
ఘవుఁ డాస్వామిసదాంబుజాగ్రణముగాఁ గైకొంము నన్నీ ధరా
ధవుఁడా రామని బంపు నన్నఁ బరిషత్సవ్రజల్ మేలుమే
లవు నన్నట్టి ప్రగల్భవాక్యములు నర్థాభోదగగ్గం జనెఁ

క. అవునోయి! బిడ! యిక్కి-లి
యవునోయి యటుంచు మృద్ధ లాడుచు నట్టి
సవివదానందకదుష్ణాం
బువులై యద్దావచోనిముగ్ధులు కాఁగ

చ. మఱిల వదించె నిట్లు రఘురాముఁడు గాసిలరుఁడి యాగిక్రి
దివుఁగఁ దెత్తు నాసనియు దెప్పగమైవను నేను గాసిలం
దిరిగాద రామతోడ గుఱుతించఁడో నన్నును లక్ష్మణుం బలెఁ
బొరిపొరి మాగఁకోధకులఁ బుచ్చితి నింతయునుంచె యందఱిఁ

శా. సర్వాయోధ్యయుఁ బోవుచున్నది దివ్యశ్రీతివ్రమై నాయెదఁ
బర్వెఁ శ్రీరఘురాముసూహా పితృతఃపాత్రంబు దుఃఖంబునుం
బర్వేందూజ్వలవక్త్రి నన్నఁ గనిసం భాయిఁ మఱొక్కఁటుఁ బో
దర్వాచీనమునుండు నన్నఁ గన కేలా నిల్చి నాపాణముల్

క. ఓ యయ్య సుమంత్రా! మతి
సాయంపసు మింత సర్వసాకేతమునం
దీయాత్రి తెలియఁజేయును
యీ యుషసున బయలుదేరుటే వే చన మా!

చ. అనిన సభాసకుల్ మగిడి రందఱు నిండ్లకుఁ దా సుమంత్రుఁడుం
జని భరతానుశాసనము చాటిన నింత మొగంబులై జనుల్
కనుకని నేను జెప్పితిని గాదటె కైకయిబిడ్డ రామచం
ద్రునిఁ గొనితెచ్చునం చనుచుఁ దూలిరి పట్టరాని మోదమై

వ. అంతఁ బ్రియాణసన్నాహమైన యా యూరున వీరపత్నులఁ భర్తృ
కవిచఖడంబులకుఁ బులికాపుపెట్టుము, సారథులు పాథేయంబులు
మూటగట్టుకొంచు ప్రాహ్ణ మలగ్నకుండంబులంకుఁ బదినములకు
బిడుకలుపెట్టి యుషూకతోఁ బూదితోఁ గస్థిము జనంబులెల్లఁ బదె
నాళ్ళ ప్రియాణంబునకు వలసిన యుడుపులు భద్రంబు చేయుమ

నెందుఁజూచినఁ దా మాయ తపదుచుఁ గాళ్ళకుఁ జేతుల కడ్డమ్ము
పచ్చెదు బాలబాలికలఁ గోపించి యోడార్చువారు తమ కది
యందీయలే దిది యందీయలేదని భార్యలను గేకలువేసి బుజ్జగించు
వారు నొకపస్తుప్ర దీయఁబోయి మఱియొకండుఁ గొనువారునై

చ. నిముసమునులో నయోధ్యయు వసీగమనంబున సిద్ధమయ్యె ను
తమహాయయు కమైన యరదంబులు వేలను వేలు పట్లతే
దమరనరూధినీచయమునట్లుల మిన్నున వైజయంతికా
విమలనవచ్ఛటల్ విరిసె వెన్నుల నీనిన యిట్లునప్పమై

ఉ. అంతిపురంబులో భరతుఁ డందఱి రమ్మనె నొక్కరొక్కరున్
సంతస మెంతో లో నిముడఁజాలక యూరక మాటలాడుచున్
వంతులుపోయి సిద్ధపడు వైఖరి నెన్నరికంచె మున్నగా
జింతితనస్తుజాలములు చేర్చుచు ముంగిట నిల్చుచుండఁగా

చ. నుతీయును వేగపెట్టుచు సుమంత్రుని తెచ్చినబండి నెక్కఁగా
భరతుఁడుఁ దమ్ముఁడున్ వెనుక బండిని దల్లులు ముగ్గు రెక్కి రా
దరమున శ్రీవశిష్ఠులు రథంబును భార్గ్యమునందుఁ జోఁపగా
జరిగె రథాళి వెంటఁబడి సైన్యము వచ్చె మహార్ణవాభమై

గీ. ఆ కదలిపోవు సైన్యంబునందు లక్ష
గుర్తిములు పదివేల యేన్గులును రథము
లశ్వదియువే లయోధ్యలో నచటఁ బెట్ట
మిగులనట్లుగ జనమెల్ల పెగిలి నచ్చె

వ. బ్రాహ్మణక్షత్రియవైశ్యులు సగసాలులు కుమ్మరులు సాలెవాండ్రు
కత్తులు సేయువారు ముచ్చెవాండ్రు అంపపుకోఁతవాండ్రురోచకులు
వేధకులు దంతకారులు సున్నపుఁ బనివాండ్రు గంధద్రవ్యంబు
లమ్మువాండ్రు సువర్ణకారులు కంబళ్ళునేయువారు సంవాహకులు
వెజ్జులు చాకలును కుట్టుపనివాండ్రు పల్లీజీవనులు గొల్లవాండు
నాట్యస్మృతిచేత జీవించువారు పల్లెవాండు నెడ్లబండ్లమీఁదను
రథమ్ములమీఁదను నెక్కి యయోధ్య యయోధ్యయంతయు భర
తుని వెంబడించిన సందఱును మందమందపయాణంబుల శృంగిబేర
పురసమీపగంగానదిం దరిసిరి శం

చ. భరతుఁడు మంత్రిలంగని విభావరి యిచ్చటఁ బుత్ర మందఁగా
గరిసెన మందినారు నడకన్ మన సైన్యములెల్ల గంగకి
దరితటి మాకమించి సమతన్ శిబిరంబులు తీర్పఁజేయుఁడా
దరమున రేపు దాఁటువ ముదారసుపర్వజగత్తరంగిణిన్

క. ఇటఁ దండి కార్ధ్వదైహిక
పటుకర్మలు సేయుదుము సుపర్వాంభోని
ష్కుటతరణయత్నమునఁ జూ
చుట తగు మీరెల్లరును నుషోవేళబడిన్

చ. అని శిబిరంబు లేర్పఱిచి యామినికిన్ విడియంగ సాగరం
బునఁ బెనునేలఁ గ్రమ్మికొని యశ్వగజాదుల రావఘోరమై
చనిన చమూవిడంబనము సర్వముఁజూచి నిషాదరాజు లో
నన నొక సందియం బొదవినన్ దన పెద్దగడలందుఁ జూచుచున్

శా. డుయ్యంబట్టిన మెట్టి కాంచసపుఁ జెట్టుం డెక్కమై యాకసం
బయ్యారే! భరతుండు కానలయు సైన్యం బింత యేలయ్యె నా
యయ్యన్ రాముని జాలదా? వనికిఁ దానంపించెఁబో యింతన
డయ్యం జేయఁగ దండయాత్రఁ బడిరాఁడా! చూత మా సర్వముల్

ఉ. కైకొని తల్లి నా ప్రభునిఁ గాననవీధికిమాత్రిఁ బంపె నిం
దాఁకను మూరలేఁడును బృందాకుప్ర తా నరుదెంచి రాఘునిం
జేకొనవచ్చెనేమొ గుహుఁ చిత్ర మెఱుంగఁడు గంగవాటి కా
దా కమలాతు రాఘుప్రునిఁ దా స్పృశియింపగలండు దండియై

ఉ. ఈతఁడు గంగదాఁటుటయు నేఁ గనుగొందును గాని ముష్క ద
చ్చేత మెఱింగిరావలయుఁ జెట్టతలంపున వచ్చెనేనియున్
నీతసమస్తసేనకు ధునింబడిఁ బెల్లుద నీసాటిపాఁతరల్
గోతులు త్రివ్వకుండ, నను కూలత వచ్చెనయేని మంచిదే

క. అటునిటుఁ బది యోజనముల
తటముల గల పడవలెల్లఁ దండంబులుగా
నిటుచేర్చి పగులఁగొట్టుఁడు
విటతాటంబుగను నేను బెట్టినయాజ్ఞన్

చ. అచట సుమంత్రుఁడాదిగలయట్టిమనుఁ మనవైపువార లే
నచటికిఁ బోయికాని సకలాగ్నివినిర్ణయ మాచరింపతే
నచట నొకింత వేఱువిధమైనను వార్తను బుత్తులిప్పలో
సచటను మీర లెల్లపను నే నచియించియట్లు సేయుఁడీ

క. శూలంబుల పటుతరకర
వాలంబుల విషవిలిప్తబాణంబుల గం
గాలోలాంబుల సర్వా
గ్వేలము చేరంగరాద వెస నొక్కఁడునుఁ

వ. సర్వశేబరకిరాతపుళిందవ్యాధమృగయులుబకసైన్యంబు తెల్లవారు
వఱకు నిచ్చట నుండవలయునని యాజ్ఞాపించి భరతుఁడు కుపాయ
నంబుగా నిప్పపూపుఁ జారపస్థి మత్స్యమాంసంబులు నేను
దంతంబులును గైకొని యొంటిపడవమీఁదఁబోయి యాత్రలి
యొడ్డున దిగి కైవగ్గులతో మీరుగొందు పడవ నీయొడ్డననుండ
నీకుఁడు, న్యగ్రోధ మనకూలమైన నేన యాకుకత్తు ననివారిని
బంపించి

క. ఏమోయి దాశరాజా!
రాముఁ డే నోర్చిన నటవిరాజ్యముఁ జేరెఁ
మేమును జనెడము సుము ను
ద్దామాంబుప్రను గంగ దాటించవలెఁ

చ. ఎఱిఁగినవార లిట్లు మొగమెంతయు విస్మగ నాడుచుండ డ
గఁబిన గుహూహనంబు బిగికాంతులు తగ్గక తెచ్చికోలు న
వ్యనుమగ చూచునాజ్ఞ యని యాడుచుఁదాను సుమంత్రుఁడెంచుచే
కుఁబు నని వానినిఁ వేదకికొంచును జేరె నృపాలదేశముఁ

శా. తత్రత్యుండను సుమంత్రుఁడుఁ గుహునిచెంతఁ రాక వీక్షించుచుఁ
మిత్రిత్వంబున నీవటయ్య సఖుఁడా మేలయ్యె రా! రా! వనీ
యాత్రాకారణమునినా గ లేమయిన నీ కాపోఁద బాధిప్పించెనా?
యత్రత్యుండో రఘూద్వహుం డెటిఁగినావా! తెల్పు మేలయ్యెడుఁ

చ. అన గుహుఁడా రఘూద్వహుని యందున వా క్రకు నింతసేనతోఁ
జనెదరు మీరు మీ రేఱుఁగఁజాలరో బద్ధజటానిటాలురా
మునిఁ గన నింతసేనయును బోవలెనా! నలనేని నేను జె
ప్పుమ నలెనా? భయపడియ పల్కుదురే జనులైన వా క్రలఁ

డా నాపిని నుంతి చిన్నగవునఁ భరతుంగన వచ్చినావు నా
భూవిభుతమ్మునిం గనఁగఁబోదువు రమ్మన దాశరాజు చిం
తానశుఁడై ధరాపతికిఁ దమ్ముఁడొ! తా నెవఁడా ధరేశుఁడా
భూవిభుఁడేమొ కానలకుఁ బోయెన; యీయన వేనితమ్ముఁడో?

చ. మఱియును నాగకుండనె సుమంత్రుఁడు మోనికిఁబోయి కాంచుమం
భరతుని దాశరా జిటకు నచ్చెను లోనికిఁదెత్తునా యనం
భరతుఁడు తానుగా వెలికి వచ్చి గుహుంగని యోయిరాసుచం
ద్రరసితబుద్ధి! నీకొఱకె! రా! మఱి రమ్మిటఁ గూరుచుండుమీ

మ. అన నాసీనత గాంచుచుం గుహుఁడు తా నర్పించి యాయాయుపా
యనముల్ రాజ్ర నీవు నీసకల నిండై యుండఁగా వచ్చు నీ
నిజాతంబఖిలంబు కాయలును కుంసల్ మాంసముల్ మత్స్యముల్
గొనితెత్తుక భుజియింపుఁడీ యనని మీకుఁ సొంతయిల్లేసుడీ

గీ. రేయి యిందుఁగడపి రేపు పొనవచ్చును
మీ సమస్తచమువు మేలొ? యన్న
భరతుఁ డనియె నింతపాటి సైన్యంబున
కెట్లు నీవ్ర సుఖము నేర్వరింతు?

శా. నే నెల్లప్పుడు తాతగారి గృహమందే యున్కి నీతోడిమై
త్రినిశ్రేణిక కట్లఁ దండ్రియును భ్రాతృజ్యేష్ఠుఁడుఁ నీకు నెం
తే నేస్తంబులు నిన్ను నమ్మికొని కాదే వచ్చితిఁ వేల్పువాఁ
డైనం దాఁటఁగ నన్న దాశపతి యట్లా మంచిదే! యో ప్రభూ!

క. నా యాతిథ్యముగొని యీ
రేయి యిచటనుండుఁ డద్ది రేపటికథ కా
దా యన్న భరతుఁ డట్లే
నీ యాజ్ఞానరీతిలోన నేస్తము లేదే! ౭౦

చ. అనిన సుమంత్రుఁడు గుహుని కయ్యెను సంది యమొంమురామభ
ద్రునిఁగన నింతసేనయును దోకొని పోవలెనా యటుం చడే
మనసును విప్పి పల్కఁడన మంతి మొగంబును జూచి కైకయీ
తనయుఁడు తాత! యెల్లరియెడల్ తొలి నిట్టులెయాఁట యేలొకో?

ఆ. అమ్మనమొదలు గుహునియందాఁక భరతుని
నెఱిఁగికూడ నేలో యెఱుఁగలేరు
సగ్వజనుల హృదయసారసంబులు రాజ్య
వాంఛమోఁది బలము పట్టికొనియె

క. మది భగ్నయు కమ్మెసను
మదిలో రాజ్యానుగతసమంచితమహిమం
బది మహిమ మున్న భావము
పొదల్ వెలకట్టుమందు)పో! యీ కొలఁతల్

ఉ. లాగదు నన్నలంతియొ వలంతియొ రాజపుటన్న భావ ము
ద్వేగములేమ నాయెడఁదఁ బృథ్వినహింమటయన్న రాజ్యలో
భాగతికిఁ మనస్సునను ద్వారము లేదు మఱేమిసేతు మే
ధాగుణవైన రామునిపదాబ్జమె యుండిన యీ మనస్సులో

వ. అని గుహుని వంకఁ దిరిగి

ఉ. నన్నను వేఁడుగాఁ దలఁచినఁ నుది నింమక లేము కోసముఁ
నిన్న గుఱించి, యిచ్చటను నిల్చిన నెచ్చటఁ జూచినఁ నదే
యున్నయటన్న నింత ప్రియమాటకు నిక్కము నామలోన నే
నున్నది నేనకానయితినోయి తలించితి మీ మనస్సులఁ

క. ఆ యేలిక దెచ్చుటకై
పోయెద నీ సేనతోడఁబో! నీవును రా!
నాయెడఁగోపలి భక్తిక
టా! యీననమందుఁ దోచదా! యది నాకుఁ

చ. అవ్రనవు రాచవారి మొగమందునఁ గోపము ప్రేమ భక్తిము
న్నవ్ర నెదలోనిభావములు నాటవు రేఖలటన్న దాశరా
జవినయమయ్యెనంచు బిడియంపడి నిక్కము సామి! సామి! ప
డవ్రసుమి నీకుఁ బోలిక నెడందలు మాయవి కచ్చరంబులై

శా. నీ వన్నట్లుగ వగాకు రాజ్యములు లేనేలేవు నా రాజ్యపుం
భావంబంచున బెద్దయూసకల దస్సా! త్రెంచుకోలేక యా
భావంబుంబడి వమ్ము మూహలబడిం బర్యాప్తమా గుండె తం
డ్రి వై దేహిమనోహరుంబడి వనం బేలా చనక జెప్పుమా!

ఉ. ఆయన యెండయుండినను నంద వసింతు నటంచు బోవరా
దా! యిట దాశరాజ్య మొక యల్పము నా కధికప్రియంబుగా
నాయె నటన్న దా భరతుఁ డాతనిఁ గాఁగిటఁబూని రూక్షచిం
తాయుత! నిన్న నే నెఱుఁగనాయెను బండినబుద్ధిశాలినిఁ

చ. అనిన సుమంత్రుఁ డోయి గుహుఁడా! యదియేటికబద్ధమాడ? రా
మునిబడిసోక యెప్పుఁడు పరిభుండని నేను వచింప మానినా
వన; గుహుఁ డూరకే కనుల బాష్పములం గురియుంగఁ గైకయీ
తనయుఁడుకూడ దుఃఖచలితంబగు గుండియచేత డస్సినఁ

క. నాయేలిక! యేడునకే
నియెడఁ బొరపాటుసడితి నే నిదె యిపుడే
పోయి సమస్తము తీర్చెద
నా యాతిథ్యంబును బ్రతినకు నని గుహుఁడుఁ

ఉ. లాతిగ గంగడొడ్డున నిలంబడి కూసెను గాంత యెండు సం
కేతము దానిలోఁగలదొ గెబ్బ నాతలియొడ్డునం బ్రతీ
క్షాతరలాక్షులైన గుహజట్లు సమస్తము సర్వఖాద్యముల్
పోతము లెల్లనింపికొని మోదమునం జనుదెంచి రీతులఁ

ఉ. ఆ గుహుఁ డాచరించిన మహాదరవైఖరి యానుకూల్యకే
ళీగణనంబుగాఁ జమువు గట్టిగ రాముఁడు వచ్చునన్న యూ
హాగతి వానియిచ్చిన పదార్థములం బరితృప్తి పొంది ని
ద్రాగతులైరి దాశపతి తా భరతుంగని యేగె నింటికిఁ

చ. శ్రుతికటువైన యే వికృతరోదనమో స్వనమో శిశుఃపుటం
బతికిన గుండె కొట్టుకొని యంగము కంపము పొందఁ గైకయీ
సుతునకుఁ బాపపుం బలుకు చొచ్చినచోఁ జెవియందు బిట్టు దుఃఖ
ఖితుఁడగు రేయియెల్ల నుడికెఁ గుహుఁడందిన సంశయానకుఁ బగిఁ

సీ. కిరీందుగానుండి పైకిని దూసిసోఫ్పుచో
నెకురు రాపిడి గఱుకెక్కి-నవియు
నీకొలనవలె వచ్చి యొకయుగా వాడుచో
మొనలయుగాను మొక్కి-పోయినవియు
నలగాలి కూడగు నాకంములఁ దనుగుచో
నిసుదెసలకు మొలుఁగెక్కి-నవియు
నడమ్ముగా వచ్చి యాకుల నులయుచో
నిఁబుఁటుల నునుపెక్కి-నవియు
లి లి
నైన తన లేత కిరణము లంబుజాప్త
డింగుదీతగుసత మ్ము లెగిచికొంచు
దన మహాకాశదీ ఘమూత్రాస)యత్న
మునను సరిచూచుకొన్నట్టి సొలుపు తాల్చి

వ. అంత గుహాంతరు నింగుదీపాదపసమూల శ్రీరామాయణప్రదేశం
బులు భరతశత్రుఘ్నులకును దదంబాత)యమునకును జూపించుచు

మ. ఇవి నాతండ్రిపదాంకముల్ నిగమసాహిత్యాధ్వఘుట్టంబు లీ
య్యవి వైదేహిమనోంబుజాంగజుని సంధ్యానందనార్చాకృతి
పరిణంబై చనుచోటు లిచ్చటనె నిందంబొమ్మె నాస్వామి రా
ఘవవంశాగ్ర వవీచిశారదికరాకావారిజాతారియున్

క. ఆ రేయికిఁ దండ్రి పయఃపారాయణ మాచరించి పండుకొనెఁ నే
వారతి సౌమిత్రి పదాం
భోరుహసంవాహనంబు సొలుపుగఁ దీర్చెఁ

సీ. తల్లికిఁ దనచేయి తలగడ పరిభవై న
తనకును దలగడ తల్లి వఱ్ఱు
పుట్టు నిద్రించి రా యయ్యాయు సమ్మ యు
ప్పటికి వారి సుషుప్తిభంగభీరు
లము నేను మంత్రియు లక్ష్మణుండును దూర
భూమి కేగి రహస్యములుగ బిట్టు
గుసగుసలుగ వాదుకొంచుంటి మారాత్రి
వార లెల్లరు నిరాహారులుగనె

లక్ష్మణుండు మాలో మాట్లలాడుచుండి
యే యధిజ్యకోదండంబు డెల్లయెడల
వేయికన్నుల గనుచుండె విభులు నిద్ర
పోవునెడ సన్న సన్నాహి పుట్టసేక

క. ఆ తమ్ముని దగు సరిగ
తో తెక్కు మ్మది చతుర్దశమ్ములు నేండ్లు
గ్రీతమతి రెప్పవాల్చెడు
రీతిం గనరాద రక్షు రేపుగ నుండెన్

శా. నేనంటిం ప్రభు! నిద్రపోగదవె యెంతే నైతి పూనాళ్ళుగా
నే నుంటింగద సంకానవదరీపురంధ్రమారజ్జుడన్
బ్రాణంబందును బ్రాణమైన ప్రభు నిదాగ్రీక్షుం బాలింతు నీ
వైనం జిక్కెడునీళ్ళు పుచ్చుకొనవైతం చూడ సౌమిత్రియున్

శా. నాకా నిద్దురవచ్చు? నన్న వదినెల్ నా సాగ్రమం దేహముల్
సాకేతంబునం బచ్చమేడలను సంచల్ కేళిగా రాల్చుతె
క్కిక్కల్ మెత్తగ నేకినట్టి పయపండే సుక్కసౌ మేనులం
బాకాకామ్య మ్మలి నిట్లు నేల నిరుపింప జూచుచుం జూచుచున్

క. అని మఱియు నిట్లులనె నా
కు నన్న మైనను రుచింపకున్నది యిచిగా
కను నింటినదం దల్లులు
జనకుండును నేమియైరో చన దూహింపన్

ఉ. వదని నేలవీడ బరువా తనకేమియు ఒట్టనట్లుగా
నిద్దుగపోవునంట సతి నెవ్వడి నా పెనుశోకమంతయున్
ముద్దగ వచ్చుచున్ దనదు మూగమునందునం గూరుచున్నదం
చెద్దెసనైనయం దనకు నించువ కూరుకు పట్లకుండంగన్

మ. సయిదోడుందనమందుమో! భరతుండున్ శత్రుఘ్నుండున్ నేను న
న్నయు నెట్లుందుమొ యట్లులుందురు దురంతంబైన యీ హేత్రసం
చయ మే మైతికి నెట్టిభంగము ఘటించంజూచునో యీ వ్యథా
వ్యయమై నాయెద యొక్కతోపచనదం చూడెన్ లలాటోష్ణతిన్

శా. ఆ సౌమిత్రికి వచ్చుకోపము సముద్యోగంభ స్వరంగాభ మూ
యాసంబై వని యెంతభీకరము పో టూలంత సౌమ్యంబు వ
న్యాసీమంబడి చన్న యన్నయెడ జింతారేఖ తోఁపరే
ఖాసామగ్రి బిగించిపట్టినదిపో! కక్కా-న కక్కొంబుగా

శా. ఆ కోపంబును శోకమున్ బయి పరివాహంబై నసుఁ లోపలఁ
గై కేయీసుతునందుఁబ్రీత్యయము రేఖాస్ఫూర్తి దీపిఁ చేఁబో
నాకుంజూడ సనస్యతీనవిధాన లక్ష్మణాన్వస్థై
ర్యాకల్పాత్ముండఁగాని లేనిదెయెడఁ బోనా నేను స్వామింబడిఁ

చ. గుహుకథనంబు వింఁగ మనుకోసలయందున నల్ల పాప లా
గ్రహముగ ఘూర్ణితుండయినఁ గైకయిపుత్రుఁడునుఁ శుచాత్వరా
నిహతులు తల్లులుఁ నిలువనేరక పుత్రునిఁజేరి తేవ్వఁగా
దహతహసొంది రప్పుడు గతప్రభ పట్టపురాణి యిట్లనెఁ

మ. నినుఁ జూచెట్లుక వెళ్ళబుచ్చెదను దండ్రి! కాల మా బిడ్డలుఁ
నుఁ దారఁ వెలిపెట్ట భాగ్యమిది యన్నా నాకు లేకుండఁ జే
యనుబోకే! నిను నొక్క వాఁడిపలుకే నాడంగ నానాఁడు నే
డును నాగుండియ చాని నొవ్వువిడకుండుం గన్నులఁ విప్పురా!

ఉ అమ్మోయిఁ చానుగా దశరథావనినాథుఁడు పోయెఁదండ్రిఁ నీ
ప్రేమ్మోన ప్రేమకుఁ నెలవు కాననమేగెను నీదునన్న నా
సమ్మోహనుండుసఁ మిగులుచందుర్రిడ పుంటినయా యయోధ్య రా
జ్యమ్మోన కింక నొక్క-ప్రళయంబును దేనువె కన్ను విప్పుమా!

క. మీ నల్లరన్నదమ్ములు
మా నాయన! నాకు నొక్కమాటియాట నిజం
బైనను గనువిప్పుముర!
ప్రాణంబులు నాపుఁగూడఁ బోటుం దప్పెఁ

గీ. అంత భరతుండు స్పృహాదేవి యమ్మ యేదో
పైత్యపుఁ నెమ్మగా వచ్చె భయము లేద
టంచుఁ గాసల్య మెఱనున్న హా స్తములను
సడలఁజేయుచుఁ జూచి నిపాదరాజు

శా. ఓయీ! నేస్తను! లక్ష్మణుండు నెద న న్మూహించి యూరీతిగా
బ్రేయోభావము కల్గియుంటను మతిశ్రీ లేదు నాయుగ్రసే
తాయోపాపరిచర్య సాధువగు చి త్తంబైన సౌమిత్రికిక్
నాయండట్టి మృదూహ కల్గినదటన్నక లేద యాశ్చర్యమూ

క ఆ లక్ష్మణుండు నాకును
వేలగు జన్మలకు నప్పువెల్చెదు గుహుండా!
యేలా నాబవువు తనకి
పోలిక దలకెత్తికొంచు మోయుచునుండెక్

వ. పదమా! యిన్నిదినాలు నాకు బదువుంబట్టించి నూగంబుసం
దని మోయించిన సాసమూర్చి యది నేనై యెత్తికొంచుక, ద్రయీ
విదుడా రాముండు లేని ప్రొద్దుటను దదస్త్రోత్తాంతముజెప్పి మీ
యెనకుక వించును గత్తులంబొడిచినట్లే శిక్ష గావించెదక

చ. అనులగుణుండు దాశపతి యంతట నాయెద నున్నయట్టి బ
ల్లెములను బుచ్చి నీయెడదద గ్లేశముపెట్టుసుటంచువంచు జి
తము నిలుపంగరాక కనుదమ్మ్రలు గాల్వాలుకట్ట నేస్వగా
నమృతుని దాశరాజు నట సందడు దేర్చిరి సాంత్వనోక్తులక

క. ఏమున్నది యాపైనను
స్వామియు దెమ్మనియె మట్టిపాలను దెచ్చెక
సౌమిత్రి తలలు నట్లలు
తామయి కట్టించుకొనిరి తత్తీ గములక

వ. ఈ నాచేతులు నటుకును
నేనే దాటించితిని మహాశానజటా
స్థానభ్రిశ్వదాహాని
కానంగనే దాక నారి గాంచితిం బోనక ౧౧౧

క. మీ గురుతగుశోకమహా
సాగరమునఁ దరగసాటిఁ జన్నటి యిపు డీ
నాగుండియ, రాముని ప
త్యాగనునాశాతటంబునం దాఁకినచ్చె

మ. అనగ్గ కేయిసుతుండు నోయి గుహుఁడా! యాలక్ష్మణుండట్లో నీ
వును నగ్గితివి రామచంద్రకటకంబున్నాగ మా రామచం
ద్రునకుం బూర్వులు భూచినారసుమి మ్రొక్క మీరు; నేనింక రా
మునిదా నేలుద మొంగిలింపమియె భోభో! నాగుణంబయ్యెడిన్

ఉ. అక్క-అలేని యాయపని నంబ ఘటింపఁగఁ జూచె నాకు నా
కక్క-టయైన రాముకృపయందున వంచన జేసెఁ దండ్రి నే
నక్కడఁ దాతగేహముల యంగడి నమ్మ్నిదుబోతి మీరు మీ
రిక్కడ నాదు భాగమగు ని పరిచర్యను సొమ్ముచేసికోఁ

మ. అని శ్రీసీతారాముల శయ్యాభూతస్థలంబుల యొనకుఁజేరి తల్లులం
బిలిచి యిట్లనియె.

మ. ఇవి నా తండ్రిపదాంకముల్ నిగమసాహితాభ్యుత్థ్వష్టబు లి
య్యవి వైదేహిమనోంబుజాంగజులు సంధ్యావందనార్చాకృతి
ప్రవణంబై చనుచోటు లిచ్చటనె నిద్రంబోయె నాతండ్రి రా
ఘవసంశోభనవీచిశారదికరాకావారిజాతారియున్

క. ఆరేయికిఁ దండ్రి పయః
పారాయణ మాచరించి పండుకొనెఁ జే
పోకతి భరతుండు సదా
భోరుహసంవాహనంబు సొలుపుగఁ దీర్చెన్

మ. అరుచుండం గనులందునం జలములై యంబాత్రియం బోయి నా
యన! శ్రీరాముని పాదమొత్తితివి పైనాతండు నిద్రించె నీ
వును సీతాఘురాములున్ వనములంబోనైరి నీ సేవన
చ్చెను మీయన్న మనోంతరంబునఁ గటాక్షింపంగదే మమ్మ్నిలన్

మ. అని శత్రుఘ్నునిగాంచి యోయి శిశువా! యీయన్న కైపూని తో
డ్కొనిరా! పోదము గుండె యిందుఁ జెడిపోకుండఁ జనంగా నగు
గొనిరమ్మన్న నతండునుం భరతునిం గోదండలీలం బుజం
బునఁ గైకొంచును రాగదయ్య శిబిరంబుం బోదమం చేఁగఁగన్

ఉ. ఆ పవ లెల్లనుఁ భరతుఁ డంబుజ నేత్రుని కాననాంతయా
తాపతియాళుమానసధురాసవ మందుచుఁ బెద్దతల్లి చిం
తాపరిదీనయాచనమునఁ గవి వాలిన వేళ రాఘునా
లాపముఖుండుగా మెతుకులం దిని నాలుగు తల్లి పెల్లుగా

గీ. కంచమందునఁ జేతులు కడిగినంత
తలి మెడసును జేతు లావేల నముస
వేసి దుఃఖించె మెడపైని వేసినట్టి
చేయి కౌసల్యమెడయందు శీతలముగ

ఉ. భరతుఁడు సంబరంపడిన వచ్చిన యట్టి యయోధ్య యెల్ల సం
బరపడు, లేబరంపడిన నచ్చిన యట్టి యయోధ్య యెల్ల లే
బరపడు, నా పనల్ మటి విభావరి తద్భగతానఁతోధి బం
ధురమతి కింకుమోదునయి తూలిరి యేతముతోఁకిక్కినట్లుగఁ

వ. అంత నొక యేకాంతం బగసి కైకేయి భరతునితో నిట్లనియె

ఆ. సనమధర్మతక్కపటువు రామునిబుద్ధి
లెక్కసేయఁబోవఁ డొక్కఁడింత
భావమందుఁ గష్టసడునంచు నీ విట్లు
లైనయెడల నతని దేనెలేవు

ఉ. అన్నిటి కన్న చెప్పి విను నంపున యింటికి నీవునఁ వ్యథా
ఖిన్నమనస్కుఁడై యతని కేనుఁవాదముముందు నిల్వలే
నన్నయటన్న బుద్ధి హృదయంబున దాఁచు మతండు రాజు నీ
వన్నను రాజుగావు మటియక్కటి లేకును నీకు రాజ్యముఁ

క. ఆ బిగువున నుండినచో
ధీబంధురుఁ డతఁడు కొంత దిగినచ్చును మే
ధాబంహిష్ఠుఁడు రాముఁడు
పాఁబలుకులవాఁడ నంత పటువై నిలుచుఁ

క. దిగఁద్రొక్కఁ నింతదుఃఖము
నెగచి మదీయాఘసర్వనిష్కృతి సలుపఁ
దగుదు నని యన్నమాటల
మొగమై నిల్వుము యెడందఁ బోకుము వ్యయమై

గీ. ఉన్న వాఁ డున్న యట్లుగఁ గన్నవిప్పి
భరతుఁ డల్లఁ గాంచి యంబా! యదేమొ
దాఁచియే చెప్పితివి సముద్రంబులోఁ తు
లెలియరాదు కదా! మాటతీరునంచు

క. నీ చెప్పినట్లుచేసెద
ధీచాతురి మఱల నీవు తెప్పింతువొ వ
న్యాచారణు శ్రీరాముని
నీచాతురి కాదె యడవి కేగించినదిక్

గీ. తాను గౌసల్య సచ్చెఁబులోన మఱల
భరతుఁ డాననగతకుఃఖభావరేఖ
విడిలియుండినఁ గౌసల్య యెడఁదలోన
సంతసంపడి చనె నా పరిసక్తి తేక

శా. ధారాతాండవశూకటిపరిసృత సంధ్యాదేవి రాగిల్లెఁ ద
ద్ధారారాగము నిగ్గరాపగపయిఁ దారాడె గంగాంబయిఁ
నీరంబుఁ విడలించె నెంతయు సపత్నీమత్సరత్వంబునఁ
దీరంబందలి తమ్మిమోడ్పులబడిఁ ధిక్కారముంజూపుచుఁ

శా. ఆరేయెల్లను గైకయీతనయుఁ డూహాపోహమార్గంబులఁ
ధారాభోవనగాఁగ రాముని యయోధ్యానీతికిఁ భావనుం
దేరీతిఁ మది చిక్కఁబట్టవలెనో యేరీతి వాకోఁనునా
కారంభంబులఁ దీర్చగావలయునో యాలోచనం జేయుచుఁ

గీ. అంత మఱునాటి ప్రొద్దున నరుగుదెంచి
గుహుఁడు భరతునిఁగని పిల్చికొని నృపాల!
వచ్చి మీయొడ్డునందు నావలును నైదు
పంగలవి సిద్ధముగనుండె బయలుదేరు!

క. మీ యన్నదమ్ము లిద్దఱు
మీ యంబాత్రయము నాదు మేలిపడవపైఁ
బోయెదరు స్వస్తికాభిధ
నాయోడ శుభంబు మీకు నాణియ మగుతఁ

వ. అనిన స్కంధావారం బంతయు సన్నద్ధంబై యెడ్లతలతాళ్ళు
పడవలకుఁ గట్టి చేతఁబుచ్చుకొని కూర్చున్నవారు నాలతోఁకలు

పుచ్చుకొని యేటఁబడినవారు రథంబులును బండ్లును పోలుల క్రింది
వఱకుఁ బడవలపై నెక్కించి తెడ్డువేయువారు నెంతవఱకు నీటి
లోనికి దిగని గుఱ్ఱంబుల నదలించి స్వారిగా దించి దిగిన తరువాత
నవతలించి తోడనిచ్చుచుఁ బోవువారుఁ బడవలలోఁ నలల తాఁకిడి
కూరిగినవేళ గగ్గోలుసఁపువారు గొన్నిపడవ లొడ్డిగిలి మునుగఁగా
ధీవరులచేత రక్షింపఁబడువారు నై

శా. ఆసైన్యా బ్ధిజలంబు గంగఁజనగా నంబుప్రవాహంబు నా
యాసంబై యెదురెక్కి పైతటములం దంతఁ బ్రవాహంబులై
కోసల్ గాఁగను నోడయోడ నడుమఁ గుల్యాప్రసారంబు నై
లాసన్నంబగు నిగ్ధ రాంబువుల వేగాభీలమై యేగఁగఁ

ఉ. కర్దమమైన శైవలినికాండములం బడి డయ్యుచుఁ బలీ
వర్దము లెల్ల బుస్సలుగ నచ్చుఁ గొన్నియుఁ గొత్తయెద్దు నై
రార్ద్రితముల్ తొలంగఁబడి యంతన నానకిందికిఁ
గుగ్గనముల్ మలంగఁబడి తొందరపెట్టెను సూతసంతతిఁ

శా. ఆజానేయములుఁ ధరిత్రిని ఖురవ్యాకృష్టిగా మన్నటో
తేఁప బెంతయు నీఁపుగోఁ జెదర భ్రాంతింబొంది నాసాపుటీ
కూజానిర్గతవాయుధూతజలశీకస్సాంతదూరంబుగా
రాజిల్లెం దల లెత్తి జూల్విదుచుచుఁ గాక్షముల్ ముద్దలై

ఉ. బదువఁ జేరు జంతుప్రులు నుగ్గుత మేను లహూ విముల్చుచో
దొడ్డ చలిం బ్రకంపమునఁ దూలుమఁ గన్నులు ప్రస్తికాయలై
యడ్డముగాఁగఁ బాన్వ్యములయందఁగఁ జూచుచుఁ గొన్ని భీతి యే
ర్పడ్డ విధాన దూసికొని పాఱెఁ బడఁ దలతాల్భ్య గిట్టులఁ

ఉ. ఏన్గులు నీటఁజొచ్చి జలమెత్తి కరంబుల జల్లులాడుచుఁ
మున్గుచుఁ దేలుచుఁ జలసమూహము ఘూర్ణతరంగపుష్టమై
మునల నావ లొడిగిలపోవఁగ మానిసు లంబుమజ్జనం
గన్నన ముక్కులఁ డ్రిచి కంపము పొందఁగ నూపిరాడకఁ

ఉ. వగావటివాం డ్రిదల్చుచును మత్తగజంబులఁ దీరదేశముల్
సొవఁగఁ జేయ నొడుశకుఁ బుచ్చిన యేన్గులు కొన్ని నీటికిఁ
బోవఁగనెంచ నంకుశపుఁ బోటుల వాని మలంచికొంచు నే
దో వెడబాసగాఁ దుదకుఁ దూరముగాఁ గొని నిల్వఁబెట్టఁగా ధరం

సీ. సూడ ముచ్చటయైన యోడ, ముంగల నంచ
మోమైన యోడ, నిమ్ములేను నంచి
గంటలు మువ్వలు గలగలలాడెను
నోడ, నుసంబళ్ళ నొప్పినోడ
గుహునోడపైన దాను గూర్చున్న భరతుండు
గంగదాటెడు సేన గాంచి కాంచి
బహుజంత్రనృలయు స్వభానంబు పరికించి
జనుల నేరుపు చూచి చక్కనెత్తిగి

మున్ను దేవాసురులు త్రిమ్మకొన్నకడలి
కూడ నింతటి శ్రమపడి యోడదనుచు
వేల్పు టేటిని తమియాస వినతిపెట్టి
యట్లె కన్నిసుగా గంగ కిట్టు లనియె

శా. మాసాలక్ష దయకల్గునే యమున యా మా చెల్లెలిక్ నీవు చె
ట్టాసట్టాలుగ బోవునంత దయ పుట్టక్ నీకు మాయంచు ద
ల్లి సవ్నాతుని గామచంక్రి గొనిరాలేనా! కనీసంబు త
చ్ఛ్రీపాదాయుగమైన మోసెదం గటాక్షింపంగదే! వాహినీ!

గీ. అనిన గౌసల్య భరతుండు వనమునంపె
యుండిపొమ్మనోయం చెద నుమ్మలికము
పొంచె గైకేయి భరతుని ముసరు దుఃఖ
మెట్లిగిలెనంచు సంతసంబొందె నెడంద

వ. అంత వాహమ్ములు యొడ ఖ్యానిచ్చి పదాతులను జేనులుగట్టి బండ్ల
కట్టి సన్నసంభారమ్ములు నెత్తి సైన్యంబు సన్నియాణంబునకు సిద్ధ
పమనఱుపు రాజనంశేము గుహు నావయండే యొడుననుండి యంత
రథంబు లెక్కి బయలుదేరి

చ. తనరగ వత్సదేశములు దాటి మహాటవితో వబట్టి పో
యిన బృతనావిరావముగ నింత ప్రయాగపుసంగమస్థానం
బును వినరాద సేనయును బోయి వికర్తనబింబ మద్ది క్రుం
కె నసెము వేళకుక జనిరి కేసల భూమిపరీతదేశముక ంతగి

గీ. మని భరద్వాజమునిఁ యాశ్రీమం బటుంచు
నెఱిఁగి కోర్కిసెడు దూరాన నెల్ల సేన
నుండ నియమించి శ్రీనశిష్ఠుండు భరతుఁ
డల సుమంత్రుఁడు నాశ్రీమ మ్మరిగినాఁడు

గీ. వ్యక్త మఖిలంబు బీజ మైనట్టి దొకఁడు
నొక్క డవ్యక్త సకలనుహోవిధాత
శ్రీనశిష్ఠభరద్వాజ లాన్మృతాద
రామృతాక్షులు మృడుకంపితాంగు లగుచు

శా. ఓయీ! గాలవ! యోయిశాశ్వ్యసు యిదో! యోగ్యాంబుపుల్ దవ్వలుఁ
వే యిండీ! పరమర్షి లోకసవిత్రీం డేతెంచె నర్ఘ్యంబు తెం
డీ! యీశానుఁడె వచ్చె నాశ్రీమము మీరెల్లఁ మహారి ంగనఁ
గా యోగ్యావసరంబు వేచికొనుఁడీ! కంజే వశిష్ఠుల్ సుడీ

శా. ఈ ధాత్రీస్థలి రాజవంశములు లేవెన్నెన్ని యీ స్వామి తా
సాధిష్ఠంబుగనై పురోధసుఁడు భాస్వద్వంశపుణ్యంబుచే
సేధిపించునుగాక యే వికృతి లే దీస్వామి కానందచి
ద్బోధిదీపము నిడవారని మహాదీపంబు తా నొచుకుఁ

ఆ. నిధివదర్ఘ్యపాద్యవిభవంబు నెఱిపి మో
నైనవాఁడు భరతుఁడంచు నెఱిఁగి
వడి ననామయంబు నడుగఁగా భరతుఁడు
మానిఁ యడుగుఁజేర్చి మస్తకంబు

శా. స్వామీ! మీకృపచేత మీతపసుచే సర్వంబు భద్రంబగుఁ
మీమేధ్యాగ్నులు శిష్యనృక్షమృగముల్ మేలేకదా యన్న ము
దామునొందె ముని యిట్లు వచ్చితివి నీ ధాత్రీసతీపాలనం
బేమిం జేసితి రాముఁడైన వనమం దేగెఁ గదా! భూమిపా

ము. అడవింబట్టెను రామభద్రుఁడు సమస్తాశాంతమో నేల కీ
వొడయండైతివి నీకుఁదక్కువటు యేలోవచ్చి తీలాగు కా
ల్నడ నీ సేనను దాఁచి వచ్చితివో కాంతారస్థుఁడైనట్టి రా
ముఁడు నీపైఁ జనుదెంచునా యతనిపైఁ బోవంగ నీవీగతిఁ గాశి

మ. మఱి నిష్కంటక మంతసేయవలెనో తా మ్నాయెల్ల, రాముండు చే
కుఱునా! నీకును దల్లి నీతి సులభక్రోడంబు సాకేతము
బెఱికాటంబుగఁ జేసికోక చనునై పెల్చేర్చి పెంపోరునా
కుఱుమల్లబగు ని బలంబునను నా కోదండ వేదండునిఁ

శా. దిక్కాలంబులు పట్లకుండఁజనె భ్రాతృజ్యేష్ఠుఁ డా యన్నచే
ముక్కాలంబును నంటిపెట్టికొని వేసోవంగఁగాఁ జేసెంతు తా
జిక్కంబోవఁడు నీకుఁజిక్కిన నసాహో చిక్కించుకోలేవు వా
డొక్కం డీ సకలంబునకొ పృతన వేర్వేలో వ్రేలిగోరో సుమీ

ఉ. బిక్కపెముగంబు పెట్టెదవు వేరిచి రామునిపైకి దండుసో
పక్కట మంచిబిడ్డవన యౌకువు మీ రఘువంశగౌరవం
బెక్కడ? నీచభావ మది యెక్కడ? రామునిరాజ్యపీఠమం
దెక్కగఁజేయఁ గొంచుఁజన నేగెదు నేను వెఱుంగుదుంజుమీ

మ. మిగులంగుండియ గాడిసోయితికదా పూయింట నీదంటయో
నగడుంబుట్టిన నీవు సాత్వికుఁడ వేలా సేయు దా రీతి నీ
సిగలోఁ బూవ్రుగ నెంతు రాఘవుని దాసీనాక్షరోధంబు ని
మ్మెగచెఁ రామునిఁ దెత్తువా యతఁడు నిందే నిల్వకుండంజనెఁ

గీ. అని భరద్వాజమౌని యిట్లాడుచుండఁ
గీ రిలోకంబులం బెల్లగిల్లఁబఱిచె
భరతు పుణ్యంబు కార్కొనప్రౌఢచంద్ర
కాంతిఁ బెళ్లలు పెళ్ళుగాఁగఁ దిరిగి

వ. అని మఱల భరద్వాజుఁ డిట్లనియె

శా. ఆ దూరంబున నేలయుంచితివి సైన్యంబెల్ల నే కొంచురా!
నీ దామోదరమూర్తి యన్న పయినఁ నీ కున్న సౌహార్దమ
ర్యాదాభావముచేత నిమెడ నా కత్యాదరంబయ్యె నీ
యాదాన్యంబున కెల్ల మోగ్యముగ నే నాతిథ్య మిత్తుంజుమీ

క. ఈ బడుగుబాసఁ డింతటి
యీ బాధుగసైన్యమునకు నే మాతిథ్యం
బీ బహుసంతానం బను
కోఁబోకుము సైన్యమెల్లఁగొనిరావయ్యా! ౧౬౧

సి. కుశేలతా రాశి మీకుఁ బ్రబోధసుందు నను
న్నాఁడే మఱియు నాయనకు నిగంత
నిర్వాతచిద్దీపనిభ్భశుభాకృతిని నా
నందంబు కదలని నవ్యకళిక
మా కట్టుకాదు మా మా దీపితానండ
ములు తరంగానేకపుష్పములను
నఖిలలోకైకబ్రహ్మానందపరిధి మీ
యన్నయం దింతటి దైన నీకు
నెదకుఁ బరితృప్తి కల్గెనా కేను మింత
సైన్యమును దెమ్ము మాఁరాజుఁ జనదటంచు
నా భరద్వాజుఁ డగ్నిగృహంబుఁ జేరి
కలితనియతి స్వాహావషట్కారసరణి

గీ. సర్వతంత్రస్వతంత్రుఁ డా జటియుఁ బనిచె
విశ్వకర్మను ద్వష్టను వివిధలోక
పాలురను నదీనదముల బహుళకిన్న
రులను గంధర్వులను దేవతలను బ్రీతి

శా. సారాంగీ! చనుదేవె! రంభ మఱి విశ్వాచీ! హిమా! మిత్రకే
శీ! రోచిర్మతి! నాగదంతిక! ఘృతాచీ! హేమ! యో తుంబురా
రా! రా! వీణియఁ గొంచుఱమ్ము సుధాధారావీథి! విశ్వావసూ
హాహాళంబు! హహూహులులఁ గొనిరండీ యోహరిఁ సాహరిఁ

శా. రా! రా! సాదరమేనురావలితధారాసారమ్మై రేయకే
ర్మిరాసారమురావలీకలితనాకీ! యిత్తుమాశ్వీనసో
దారా! సారససార సాదరమసూరోదారా! సుధారావరీ
హారా! హీరపరీతసీరమ్మృకుబంధారూఢగౌరాంభసా!

శా. శారాకారమనోహరా! హరితురాసాల్లోకఫేరాస్సనో
వారా! సౌరవిరించిలోకయువతీవారా! బిరానఁ గృపా
వారాసుల్ చనుదెండు! సోము! యిదిగో భక్ష్యాలి భోజ్యాలి చ
ఱ్ఱూరవ్యంబులు కొంచుఱమ్ము మదిరల్ చోష్యాలి లేహ్యాలియున్

క. కోరిక చెల్లా! క్రొక్కొని
రారా క్రొంబూలతోడి సరిజములు దారా!
కోరికలావా! క్రొక్కొని
రారా! రసనామృతము సురాపేయంబుల్

శా. తానై దేవపురోధసుండగు భరద్వాజుండు శీఘ్రాస్వర
పాణింబైచన నిత్యసిద్ధముగు యంతాహూతి వెట్టుం బ్రివా
హానల వే జనుదెంచి రొక్కొకరు మూగాకారరోచిశ్ఛటా
సానందాకృతి మానియుంజలిపుటస్వాదీకృతాశేచ్ఛవిల్

చ. నలయధరాధరోదరకుమానసవిహారకుటీరవార మా
వలితముగాగ జల్లనయి నచ్చెదుపాసుమాభిషేకమం
జులములు కొమ్మొయిళ్ళు తలసూపె మనోహరగీతికారవం
బుల నరుదెంచి రచ్చరలు మోహనమోహనదేహనల్లరుల్

శా. పాణింబందున బట్టుకొన్న మధుధారాదీనగాంధారగీ
తినిస్వానపరంపరాసరిచయాంధీభూతచేతఃప్రవా
హానీతేంద్రియసంచయాకులితదేహావిగ్నధీపారవ
శ్యానన్ వచ్చెను దూఁగుచున్ భరతుసైన్యం బాశ్రమాస్థానికిన్

సీ. విదానుడల మేర సౌదామినుల సార
మా వెన్నెలలఫుర మందమూగ
జమునుగా నగు నేల శాద్వలంబులు నీల
వైదూర్యమణిజాలవలన మేల
మారేకు మొదలైన మహిజాతములు సూన
ఫలసమృద్ధి యనూనభరము నూన
నామట్లుగా బొరి యమరవాహినివారి
కనువిందొసఁగఁ దేరి కాంతు లూరి

సర్వతోభద్రములు గజశాల లశ్వ
శాలలును సభాసౌధముల్ శారవర్ణ
యుతము హరిచాపసన్నిభం బుర్వినాథ
భవసమును గన్నులకు సర్వవైభవముగ ౧౬౦

చ. పరవశమైన మేనులను వచ్చి చమూసకలంబు దేవతా
సరసున మున్కలాడి పనుసంతతి నీటనుదోలి కడ్డి పై
న్నరదము లన్నియుం గడిగి యంతట భోజనశాల లేగి బం
ధురగతి సూదకుల్ నుమగుదోవతు లీయఁగ వే ధరించుచున్

సీ. చిన్నారితొడియల పస్నిగుప్రావుల
ననుపైన సన్నయన్నంబుతోడి
క్రొక్కాఱుతోఁటల దక్కోలు వన్నెల
పలువైన వగు వ్యంజనములతోడి
నాసాబిలంబుల మోసాల కెదు రెక్కి
చను గుబాళింపు చోష్యములతోడి
బంగారుఱంగుల పొంగారు తావుల
సర్వవిధాల భక్ష్యములతోడి
రసన యొఱ్ఱిగఁ బచ్చిళ్లపసలతోడి
కూడు మీఁగడ పెరుగులతోడి పాత్ర
పార్శ్వములను గంధాగురుప్రకటదివ్య
ధూపములతోడి క్రొత్తవిందులను గుడిచి

ఉ. ముత్తెపు భస్మముక్త దమలప్రుం గవటాకులు బాజికాయ జా
పత్తిరి యేలకుల్ నవనవల్ చికిసిలును బచ్చకప్పురం
బుత్తమమైన కస్తురియు నొప్పగు కుంకుమపూవు సూచిపు
చ్చాత్తములైన చల్లమిరియాలు లవంగము లాదివస్తువుల్

వ. పొగలూ నెత్తెకు దేవతావిషయతాంబూలంబు సేవించి క్రొ
జిగురుల్ వెన్నెలసత్తులైన యువతుల్ శృంగారలీలారసా
నుగహేలాపరిచర్య గంధముల మేనుల్ పూయఁ గ్రీగన్నిపి
తిగ జవ్వాదియు నత్తరుల్ పునఁగు లందీయం గటాక్షించుచున్

ఉ. తీయని యూహాలక బయలుదేరి సభాభవనంబుఁజేరి గాం
గేయమయూచ్ఛ్రాంబు లగు కేవల పీఠముల న్నిసుణులై
పోయగ మొప్పు నున్నయెడఁ జొక్కులపై నను జొక్కతెచ్చు గీ
లీయుగపత్త్రవిష్టు గుఱుతించిరి కైకయిపుత్రు నంతటన్ ౧౭౫

సీ. తోరణంబెంచు మంతుర్లు మందవాయుసం
చాలితోరణమాలలట్లు
మున్నరుదెంచు ధీప్లుతులు పెగ్గడికాండ్లు
మేలిరాచిల్క తేజీలవోలె
గేవల నరుదెంచు పూవుఁబోడుల వార
ము సజీవతూణీరములవిధాన
వెన్నున నరుదెంచు వివిధసేవకులు వ
సంతర్తుపుష్పసంచయమురీతి

సంతమందికి భిన్నఁ డైసట్టి తన్ను
దాను వెలిసిన పుష్పకోదండుఁ డట్లు
నడుమఁ జనుదెంచె భరతుండు నంత సభికు
లట్టె లేచి నిల్వంగ బద్ధాంజలు లయి

శా. అచ్చోనుండిన సింహపీఠికి నమోవ్యాపారమార్యదగాఁ
బొచ్చెంబైచను పాంతపీఠమున హేహేరాథుండు కూర్చుండఁగా
నుచ్చైర్నాకసుఖాభిషేకజయవ్యూహోత్కులకామగధుల్
ముచ్చంబల్కరి చేతికట్టలుతుదల్ మున్వాల్ దువాళింపఁగన్

సీ. ఒకఁ జాత్రెపుబొమ్మదో యనఁ జనుదెంచి
విశ్వాచి పన్నిరు విరియఁజిమ్మి
బూపుష్పనియకాల్వపోలిక పుంజిక
కలవచ్చి పూలతేకులను బూసె
నాకమల్లికాశాఖనా నాగవల్లీదళం
బుల చిల్క లందిచ్చె లలి ఘృతాచి
మలయదీపవమానకులాల్యకృతి
వింజామరలు వీఁచె విప్రభోగ

యస్సనోనార మంగవిన్యాసభాస
మానసానానామనోవినోదానతాన
నా శ్రచిత్రాంతరానంద మవఘుళింప
సేవఁ జేసిరి రాఘుపశ్రేష్ఠునకును

సీ. నిది పాలమున్నీటి మొదలిలేఁగెరటంబు
తో లిచూలుకాఁబోలు తొంగివచ్చు
నిది వేలుపుల జన్మ మొదవ్రతో నోడవిన
కవల కాఁబోలు లక్ష్మణము నెఱపు
నిది కోరుకులచేఁ నుదిరికొమ్మకును సై
దోఁడుగాఁ గాబోలు డూఁగియాడు
నిది యొక్క జడదారి పదునెన మొదజారు
కోర్కికాబోలు పెకుకవలుచూపు

నన భరతశాస్త్రసర్వరహస్య మిట్లె
పఱిచినట్లుల నచ్చుగపడఁతులెల్ల
భరతు ముందున నాట్యసంపదలు చూపి
తెరలి రానందమున నెడల్ తేలిపోవ

సీ. అల వికుంఠమ్మ్ము మహానందధామ మ్మ్ము
చంద్రచంద్రికలును జయవిజయులు
సనకసనందాది సర్వర్షి సంఘమ్ము
శాంతకామోదకీసహితమైన
యొక దివ్యదేజోమహోవారిరాశిలోఁ
గళకెళల్గా మహాఁకళిక యొకఁడు
వెలునడి వై కుంఠపీఠినిగతిమహా
స్సర్వలోకములను జారిజారి

యొక్క యాషాఢమేఘమ్ము నో అపుతోడి
తాపసియుఁ జాపియైనట్టి యాపుకట్టి
నట్టి తేజోవతరణకథాంశ మొక్క
యప్సరోరత్నమాలిక యభినయించె

శా. అంతం దా నొక యప్సరోజగదుదారాంభోజపత్రాక్షి దృ
క్ర్రాంతమ్ముల్ తెలిడాలుగా మలచి గ్రీవక పాంచజన్యంబు వృ
త్తాంతం బొక్కటి యెత్తి భక్తిధవళంబైనట్లు సూచించె హా
స్తాంతప్రక్రియ భీసదం బభినయాశ్చర్యంబు దీపింపఁగన్

ఉ. ఆరని తమ్మిరేక యొకయచ్చెర తా గనకాంగిదొట్టి సం
చారముచేసి జాతు లుసజాత్రులు కోమలతీవతీవగాం
ధారనిపాదముల్ రుసభ ధైవతముల్ పచరించి పాణిపుం
దూరపుమోతు చెల్మలుమ దోడిన తేనియగాగ పాడినన్

ఉ. తుంబురువాని వీణపయి దూలని సామవిభక్తి సుస్వరా
లంబనసద్వదైవతముల్ మదబంభరనాదసాధురూ
పంబులు కట్టతీగపయి బట్టిన వేళ్ళిమ్ములు సట్టకుండ దూ
రంబుగబట్టి సన్నపి స్వరంబుల నాకస మెల్ల వింపగా

శా. ఆరాన్మోహనమోహనస్వనిధానామోదమై దేనగాం
ధారగ్రామవివాదిమూర్ఛనము చేతస్సామగంబులం
దారూఢింజని విండగాగ బనవశత్వంబై శరీరాళి ని
ద్రారూఢిం గని రెచ్చటంగలగో తా రచ్చోటనే యెల్లరున్

క. భరతుడు శత్రుఘ్నుండును
సరిగి తమకు నైన యుటజమందున బ్రిహ్మ
ర్షి రచిత దివ్యతిథ్య
స్ఫురితజగన్నాథు రామమూర్తిం గంచున్

సీ. అప్సరోగీత రాగార్ద్రిత రొయిక యొట్టి
మంచు రేగురిసినమాద్రిగాగ
గతరాత్రి వంటయిల్లాడిపోయియ్యాలంోని
పొనుగటి గ్రమ్మ్ల విస్పష్టకలు గాగ
రే నపునఃపాళినృత్యవేళాసక్తి
మాణిక్యకాంతులు మలసె ననగ
నల భరద్వాజుని యాతిథ్యభావని
వావేళ మలుసంజ వటిలు ననగ

నెచటకో పాయి యప్పుడ యేగుచెంచి
యచటి కాననవృక్షంబు లచ్చెరువుగ
జూడక జవురుల తల లెత్తి చూచు ననగ
వాలి తొలిసంజ యెట్టిదనాలు విరిసె

వ. అంతనయోధ్య యంతయు మేల్కాని యొకఁ డిదియేమి యీ నృపు
మూలంబు తలుగడగా నికురించితి నని, యొకఁడు బాపురే! యీ
శౌద్వలంబున నికుగపొయితి నే పురుగైన ముట్టుకొన్నది కాదని
పలుమంది లేచి యొడళ్ళు దులుపుకొనువారును గొందఱు
మజ్ఞారే! విశ్వాచి! సెబాసు! ఘృతాచి! యను ప్రశంసా
వాక్యంబుల లేచి వట్టియడవిగాంచి దిగ్భ్రాంతి పడువారు గొందరు
రాత్రి యేమి భుజించితినో యింతనటి కరుగ లేదని నేలపై ననే మసలు
వారును గొందఱు గతయామినీసమనుభూతసౌఖ్యలీలాస్మరణవశం
వదచిత్తులై నే నిచటు కదల ననువారును మరికొంద అన్యత
ప్రియులును నై యుండ భగత్రుంచు లేచి మునిఁ జేగఁజని నను
స్కరించి నిలచిన భరద్వాజుండు.

క. నా తీర్చిన యాతిథ్య
ప్రీతులె నీ సేనయెల్లఁ బ్రియమైనదె నీ
కా తీరు చెప్పుమన్నను
జ్యోతోభక్తిప్రణీతసేవాంజలియై

చ. భరతుఁడు స్వామి నీమహిమ భ్రాంతుఁడు మాదృశుఁడా వచింపుటల్
సులను నబ్బురంపడుచుఁ జూత్రురో నీవృతి సర్వసేవయుఁ
మరులును గొంచు నీ యుటజమండలియందె నివాసముండు మం
దురు రఘురామువర్శనము ప్రోవనె పట్టరు కృష్టచేతసుల్

గా. నాకుఁ రాముని ప్రోవఁ జూపఁగదె యన్నఁ మాని మీఱిట్టులే
నాకప్రోతసై సవ్యపుందటము వెంటఁ యోజనం బరముఁ
వే కాంతారముఁ బట్టిపోం డచటఁ గన్పించుఁ లతాగేహపు
ప్రాకారంబయి చిత్రకూటగిరి రామావాసతీర్థం బదిఁ

క. ఈ రేయికూడ నుండియ
పోరాదా యనఁగ దవ్వుపోవల స్వామీ!
శ్రీరాముం డేమనునో
తీరిక లేదెడఁద నేమి తెల్పుము నవినఁ

చ. సరిసరి పొమ్మ్ల పొన్మ్ని పరిసాద మెసఁగెను మౌని యంతలోఁ
దిరిగి పరియాణ మాఁట విని దెప్పరమై చనుగుండెలోని మే
గిదములు మాని పాదముల క్రైనకు నచ్చిరి రాణు లంత ము
ప్పారు నరుదెంచి మానిసదపూజనతత్పరు లౌచు నిల్చినఁ

శా. లజ్జాసంగతచిత్తుఁడై మెుగము వాల్పఁ గైకయీపుత్రుఁ డు
ద్యజ్జాలీసుమహాసుఁడై మని కుమారా! యెవ్వరెవ్వారు నీ
రుబ్బం జేయఁగలేన చెప్పుమనఁ దా నొక్కింత గాసల్యకుఁ
బజ్జ న్నిల్చి వచించె నాభరతుఁడుఁ మాసేంద్రుఁ గేలోగ్గుచుఁ

సీ. తాటకాపాణిపాతాళనాగస్వామి
కైకయీపాణిరక్షోపతాక
యల సుబాహుపాణిహరణోగ్రనారాచి
మారీచగతకుణారిరంసి
శైవకోదండల స్తకభావసంచేత్త
హరిశేరాసగ్రహణా తశక్తి
క్షత్రియధన్మరక్షోవిలాసత్యాగి
తరుణవానప్రస్థధన్మరాగి

యేని యెందుకుఁజేయునో యేది యేల
చేయఁడో యెఱుంగరాని దురేయచరణుఁ
డా ప్రభుప్రకన్నతల్లి యీయమ్మ సత్య
వాక్కు దశరథభూపాలు పట్టమహిషి

చ. తనకొడుకల్లు లయ్యడవిదారిని బట్టిన నేమ నచ్చిన
ట్టి నిముసము బడిన్నుఁ గడిందిగ వాఁడుగఁ జూచు రామచం
ద్రునకును నాకు భేదమని తోఁచదు తల్లి యెడందలోన సౌ
మనసము చిత్త మింతటి యమాయకురాలగు తల్లి యుండునే?

వ. అని కౌసల్యాదేవిం గారగిలించుకొని యామె కొడుకు మూర్ధా
ప్రాణంబు చేయుగా నతఁడు సుమిత్రాపాదాంభోజంబులయంసు
పవాస్కరించి యిట్లనియె

మ. ఒకకౌసల్యకుఁ దోడుగా నగుటయందో సర్వసాకేతబం
ధుకదంబాకృతిగాఁగనై నుటయందో యన్నకు న్నాకు నా
త్తుక నెయ్యం బిడు పుత్రులం గటయందో పేరు సాన్నత్యమా
నకలంకాత్మ సుమిత్ర యీ రాజసవి క్షీరాంభోధిగంభీరయున్

గీ. అని వచించి కైకేయి ముఖాబ్జ మంకుఁ
జూచి చూపును మఱలించి చూడకుండ
మాటలాడక యుండిన మాని నన్ని
యీమె నీ చెప్పకయ నాకు నెఱుఁగనయ్యె

సీ. అమరసాహాయ్యార్థ మరిగినయెడ దశ
రథభూమిపాలు సారథియుఁ దాను
తొల్లినీతిసంక్లిశ్యమానాగ్నముల వేళ
మహిపాలుని రహస్యమంత్రి తాను
శ్రీరఘురాముని చిత్రప్రకృతి
ధృతిహేతునూత్నగాధిబుసి తాను
సర్వదైవతబుసిసంతానకాగ్న్యసం
భూతశ్రీసంధానకర్త్రి తాను

తనను బెంచిన బుణము తీర్పను హృదంత
రాంతరప్రాణమగు బిడ్డ సడని కంటె
మంథరాప్రాగ్గనము పొంకు మగున కైక
యీమె నీకు గౌరవనీయురాలు కాదె

చ. జనని విసంబు పెట్టినను సర్వధరిత్రియుఁ గాదయుండఁ జే
సినను లతాంగితో నెడమిచేసిన నైనను నీకు నక్కతం
బున సీలుగుల్ సహస్రములు పుట్టిన నైనను బూజ్యరాలు నీ
తను వొసఁగెన్ఁ జుమీ జనని దానికి నేమి యొసంగి యిత్తువో

గీ. ఖిన్నపడకోయి సర్వమ్ము కేనలముగ
భద్రతావారిరాశిగా బరణమింపు
నఖిలము ప్రయాణసన్నద్ధమయ్యెఁ బోలు
పోయిరండు రామువిదయ పుట్టుగాక

వ. అన భరతాదులు ముందు సాగిపోఁగాఁ గైకేయి వెనుకాడి ముని పాదంబులకు నమస్కరించి చీరకొంగు కన్నుల కడ్డనిడి వెక్కిన మహర్షి

క. ఓయమ్మ! యెంకు కవగ్గా
యీయేమపు నీవు కోరి తెచి యని నీవై
చేయుట కాదే దైనత
లాయెడ నీయెడద నట్టు లాడిరిగాకఁ

క. సకలము కర్మానేనము
సకలము నియ తత్ఫలంబు చానా! యిది యే
రికిఁ జెలియఁ బోన నవ్వా
రికి మాత్రిము నికృతి విపరీతార్థ మగుఁ

ఆ. కర్మ చిట్టకములు కానరనివారి
కీ వొకర్గ వేసి యీశ్వరుండు
దుష్టకర్మయుక్తుఁడు లోఁచును లోకము
నజ్ఞతకును మాయయనుఁ బెల్లు

క. దేవతలును, మానవులును,
దేవత లీ కృతికి నిన్నుఁ దెలతురు మనుజుల్
నీవిధములు నించింతురు
నీ వెయ్యది కోరె వింను నీవే కనుమీ!

వ. అని యోదార్చిన నామెయుఁబోయి పుత్రులం గలసికొన్న

శా. సైన్యంబెల్ల విదేహరాజతనయాసంసక్తచిత్తుండు రా
జన్యానేకపయూథనాయకుఁడు మోచాద్రిప్రసూనాభిరా
మన్యస్త్రాగ్రసనోజ్ఞనాసుడు సుధామందస్మితవంతీమనో
ధన్యుండౌ రఘురాముదగ్ననసముత్సాహంబునం బోవఁగన్

క. ఆ యేనులు గుఱ్ఱంబులు
శ్రీయుక్తుఁడగు రామచంద్రుచిత్తము గలవో
పోయెఁ బమునాళ్ళనడకయు
నాయెడ బదినిమిసములకు నంచించుగతిన్ ౨౯౦

మ. కెలనంగల్గిన తీన లొడ్డిగిలు, మూకీభూతముల్ ఘూకముల్
సొలపుంగన్నుల జూచుచుం బరిహరించుక మార్గముక, గీతముల్
తెలుపుక మాగ్గము మృగ్యుడైన పతి యీతెన్నెగె నిట్లిమ్ల రా
వలెనంచుక సుగుమారానకలనాస్రమ్లాన వంచాకృతుల్

క. పసిలేళ్ళ కంటికోసలఁ
బిసళ్ళయిన మందమందభీతిచలచ్ఛి్క
వెసనుఱుకు వెనుకఁజూచును
గొన పచ్చిక కొఱుకు నాకుకొసల్ రాఁచుక

మ. అతివేగంబున నేగు నేనుఁగులపై హరాదాలక్రిందక సమా
దృతి బంధించిన మెత్తనైన పఱుపుల్ దేగంగఁ ద్దేహసం
గతముల్ కీకసముల్ నిషణ్ణులకు సంఘట్టంబుగాఁ దీవ్రచా
లితడోలాగతినయ్యెఁ బట్టుకొనునోలిక గట్టుతాళ్ళందున

క. గుఱ్ఱములు నెంతదవ్వున
జిఱ్ఱిన వెస లాగివేయుఁ జిత్తములంచున
వఱ్ఱియిన రామభక్తిని
గుఱ్ఱములకు ముందు దూసికొందము జనముల్

క. వైదేహీపరిచర్యా
పాదితసౌముఖ్యమైన పటురాజు చమూ
సాదిజనస్వేదజల
క్షోదముగాఁ బంచె శిశిరశుద్ధానిలముల్

మ. శివచూడాసితవీధినాగరకతాసీమంతరేఖాసవం
తి విలాసాంబుతుషారసంహతులఁ దోతెంచెక సురారామపుం
జివ్వుల్ పూవులతోడిదా చెలిమి వాసింపంగ సాకేతమా
నవధీభావనకాంతి లేమొగము పాంతంబెల్ల దీపింపగా

క. మదకేకిసమదకేకా
నదద్దరీమధురఘూర్ణనస్వనరేఖా
విదితమహాటీమనోధ్రమ
కొదమేరనె యల్లె చిత్రకూటము నచ్చెక

గీ. అంత భరతుండు శ్రీవశిష్ఠాసనంబుఁ
గాంచి యిట్లనె నో తాతగారు! చూడ్కు
డల భరద్వాజముని చెప్పినట్టి గుర్తు
లెల్ల సరిసోవ్రచుండెడు సిద్ధులాన

సీ. రవితేరి నడిమి గుఱ్ఱపు మెడవన్నె నీ
పాంతమ్ము పచ్చిక రంగు మాఱె
గిరిగహ్వరాభిముఖీకేకపంక్తి
స్వానమంద్రధ్వని సాగుదెంచెఁ
గానచ్చ మాల్యవతీవియత్పరిణాహ
మా దూరమునఁ బక్షులాడు చోటు
గిరిధాతుమండలీ కిర్మీరితంబైన
కొమ్మగు నిదె చిత్రకూట మనఁగ

దరులు మృగములు నూత్ననూత్నముగఁ దోఁచు
ధాత్రి పొసఁగల్య మేమి చిత్రమ్ముగలదో
యధికసౌందర్యవిజ్ఞాత యన్నగారు
నిచట నిలుచుట కానిచో నేలఁ గలుగు?

మ. అని శత్రుఘ్నునిఁగాంచి యిట్లనె రిపుఘ్నా! నీవు మాయన్నఁ జూ
డను సాకేతజగత్పతిఁ మనము చూడంగల్గు నట్టీ చమూ
జనమున్ బుచ్చును కాననాంతరజటిస్థానంబు లీ మూఁక చూ
చిన గగ్గోలగు నప్రసన్నుఁడగునో శ్రీరాముఁ డాహేతువై

మ. సకలేశుండగుఁ గాసలేయుని కృపాసర్వస్వసంపాదనా
ధికయత్నమ్మునఁగాక సేన ననవీధిం దాను బాదంబు నె
త్తక పాదం బిడరాదు తల్లి యగు సీతా శ్రీవిహారస్థలం
బకటా! పావనతీర్థ మీ గిరిసమీపారణ్య మర్చ్యంబగున్

ఉ. చూచితివా! మృగీవితతి చూపులవైఖరి రామశాంతిరే
ఖాచణముల్ విదేహసుతకాననవాసవిభుగ్నచిత్తరే
ఖాచణముల్ చమూవితతిఁ గన్గొని పాఱవు లేఱ్ఱు లక్ష్మణా
సాచితచాపనక్షణకృతాధికధైర్యపయోధిగుప్తముల్ ౨౧౧

ఉ. పాతమునందుఁబట్టికొని బ్రిథ్నగుణం బటి మాలిమా గజా
నీతగళస్థశృంఖలల నెట్లగ బిట్లుగ ఘీంకృతిప్రణీ
తాతిమహోగ్రస్లవమహాబులు వన్యగజాళి, యే స్వ్రమా
కీతిగొ మాలిమై యపసరించెకుఁ బట్టపు దీనునాగతిక

సీ. తుండమ్ము లెత్తి యుగ్రబృంహితములతో
నిక్కుచంతనుఁబు పెండెములుగాఁగ
వివృతాస్యములతోడి విపినగజాళి మో
మును నీరుతోడెడి మోటబావు
లట్లుగా మెలచిన యల్పపుచ్ఛములుగా
నడచుఁగకాణమండపము లట్లు
పథమెల్ల మనవెంటఁబడి వచ్చుచున్నవి
పత్తనీసంసర్గభయములేక
వట్టియంబారితోఁబోవు నట్టి పట్టి
పేనువెంబడి వచ్చు నీయేనులెల్ల
బహుళశుభదాయిగా మనవచ్చుపనికి
సూచనము చేయుచున్నవిసూ! రిపుఘ్న!

న. అనిన శత్రుఘ్నుండు సేనయెల్ల నొకయెడ నడవిలోని విడీబయ
లున విడియించి యాశ్రిమభద్రంబుగా నాసపెట్టి చుట్టుకైన వేగ
రులఁ గొందఱు శ్రీరామచంద్రుని విడిదలకు గనుగొన నియమించిన
నం దొకరుండు నొకచోఁ బసినుంచుకారు వేఁగునఁ దామరాకుల
కొలనుమీఁదవలె నొకచెట్లగుమ్మపై హోమధూమేతరంబయిన
పొగకట్టుఁబోల్చిచూచి శత్రుఘ్నున కెఱిఁగించిన

క. భరతుఁడు విని సవనాగ్నిం
బరువడి పొగరేఖకట్టు వంటిల్లుపొగే
విరిసి పొగకట్టు గట్టును
బెరకన గోధూళి మంచునేళంబోలెక్

ఉ. పచ్చనిచెల్ల యీయడవి వాడిన కొమ్మ్లయు లేకు లక్ష్మణుం
డెచ్చట నెండువంటచెఱ కేగతిఁదెచ్చును బ్రొయ్యమంగకక
విచ్చలు ధారణీతనయ నెవ్వగఁగూరునో మానులెల్ల రీ
వచ్చిన కీడు దూరపుశుభంబుగఁ జెప్పెద రేమిన్యాయమో ౨౨౬

వ. అని యావేగరిం బుచ్చి సుయజ్ఞు బిలిపించి యిట్లనియె

ఉ. అన్నకు నీకుఁ బ్రాణసుగదయ్య! నిజంబుగ నాకుఁ బ్రాణమా
నన్న ననుఁ సమాసముగ నాదృతిభాజనుఁ జేయగావలెఁ
సన్నయొకండు పుట్టినది జానకిదేవి మహానసంపుఁ
మోన్నతిఁ జూచి వచ్చె నొకఁ డూర్జితభూవిజపండచూడముఁ

క. నే మంచుగానె పోయిన
నే మగునో! నీవు పోయి యీసన్న నిజం
బో! మనవాం ద్రుంచుండిరో
యేమో కనిరమ్ము రాముఁ డెటుండకయుండఁ

ఉ. రామునితోడ నాకుముడి రాముఁ డదెయోధ్యకు రాఁడు నేను రా
నీ మునిపల్లి లోనె వసియింతును నీవరు లోస్పరోనిచో
రాముఁడు లేఁడు లంకుఁ గలిసిరావో! నసిఁ తును నానితోడ నా
మోమును దేహముఁ మునులపోలికఁ జెందెనకాదె యింతకుఁ

సీ. ఈ నెలనాళ్లుగా నేకభుక్తంబులు
తనువుబిట్టుగఁ గృశించినది మాడు
తైలమ్ములేదు నిత్యస్నానములు తల
పెనుపుగా జడలు కట్టినది మాసు
అన్న రాకున్న నేమున్నది యీపాటు
గా వనిలో నుండిపోనవచ్చు
నందుకు సిద్ధమై యరుగుదెంచితి నుటీ
యిన్న కానంగ రాకున్న నింత

కంటెఁ దక్కువస్థితి యెట్లు గావలయును
శ్రీభగదాజ్ఞమునిరాజు చెప్పె రాముఁ
డిచట నిలుకక్రి యని నీవ యేగి కనుము
యన్న లేకున్న నుండు నీ వరిగి తేని

వ. అనిన సుయజ్ఞుండు నవ్వి సరి యీచిత్రకూటమున లేకున్నను మీ
యన్నను నీకు జూపింపఁజాలినేని నా కేమిచ్చెద వన భరతుండు
నీవన్నకిచ్చు చనవు నా కిచ్చుచుంటివి నేను నీకేమి యీఁగలుగును

నవిన సుయజ్ఞుండు పోయి యా పొగకట్టుతెలకట్టుగల కాపుగుల
పట్టువకేగి విసుగ్గాచి నిశ్చయించి తిరిగి వచ్చి భరతునితో నిట్లు
చెప్పె

క. నీ మనసులోని తీవ్రత
సామాన్యమ్మునకుం దెచ్చి జనకదుహిత్రనే
త్రామృతవర్తిని దవ్వులు
తామయి తపసగికొంపకే దగరి కొగుఁ

గీ. అనిన భరతుండు లేచి సుయజ్ఞాగ్రగణ్యు
లించికొని నీవ యన్న యేలినసఖుండ
వన్నతోడగూడి నీవు మాటాడినావో
మా వదినెగారునుం గనంబడెనో నీకు?

చ. అన ద్విజుఁ డెంత వైదికుఁడ నైనను నన్నకుఁ గానిపించికొం
దునె ననుఁ ద్రోసిరాజనిగదోయి వనంబుల కేగుఁచెంచె నా
కు నతనిమీఁద మిక్కుటము కోపము నాపలు కాదరింప డం
చును మును నీవు కన్నకుమ చూచాచెవ నాసయిఁ గోప మాఁగఁగా

ఉ. ఇప్పుడె కానిపించికొని యేమనుకొండకొ నే నెఱుంగ నీ
కొప్పుకు పైని నేఁగనుటయుఁ మునుముంకుగ నన్నఁ గన్నలం
గప్పిన సూచిదృష్టియునుగా భరతుం డనె సుప్తి తో
చొప్పున వారలొక్కరును జూడకయుండఁగఁ జెప్పవే యసఱ

సీ. అప్పుడు జానకి తాల్చినట్టి యాచీరయే
చెట్టుకొమ్మకు నాఁగట్టియుండె
కోటిసింహాసనకూటచామరము సౌ
మిత్రి దింకొక చెట్టుసూఁదాల్పేలు
పాణిగ్రహణవేళ వెదేహదత్తపా
దూవణిచ్చని తోఁచె దూనమునకు
నన్యదుర్లభపిడేహాత్మజారచితసం
గతకంగవల్లులు కానవచ్చె

మట్టిమిడిసేను నిర్మించి మాసమైన
గడవలేకును గోడల కిడిసయట్టి
యండలండలుగా బచ్చి యూనలేద
కనగ నిం కేమి గుర్తులు గావలయును?

వ. అనిన భరతుండు

ఆ. తల్లి ముగ్గుపట్టి దగ్గరనుండి నీ
కేమిగురు చేలమి యెంతొగోతో!
యందుకనియె యన్న కంతటినేస్తమ్ము
నీ వనంగ శ్రీమనీషశేఖరుఁడి!

క. రాముని గనగొని పచ్చి
నే మిత్తు నటంటి కపిల నిత్తు నొకండు క్ల
పానుగధునిన్మృకుపయఃశ్రీమాధని జాముజాము చేఁపెడుదానిక

వ. అయోధ్యకుఁ బోయినంతన నీ యూహ్ర నీకుఁ దోలిపెల్లెడి నన సుయ
జ్ఞుండు నేత్రోన్మీలనంబుగా నేమియేమి కపిల నిత్తునా! సాక్షాత్ర్శీ
రామచంద్రుఁ నే యిచ్చితి వన నిద్దుఱుఁ బరిష్వంగ వేగధుతిపరస్పర
యజ్ఞోపనీతములు పెనఁగొనఁ గడిపిన చెక్కి- ళ్ళానుకొనిరి

గీ. అంత భరతుండు గుహువా ర నంపి యతఁడు
రాగఁ దనపక్క- గూర్చుండరానుఁ బనిచి
శ్రీనశిష్యులతో దయచేయుఁ డనుచుఁ
బంపి యా ముని రా గౌరవంబు నెఱపి

శా. తాతా! శ్రీరఘురామచంద్రుని సమాశ్వస్తంబు దేశంబు పా
స్పీతంబయ్యె సుయజ్ఞుఁ డేగి కనివచ్చెఁ రాముఁగాంచఁ సప
ర్యాతాత్పర్యములోడఁబోనలయుఁ గదా! ల్లుఁ ముప్పారఁ
నాతోఁదేవలె మీరు ముంగరిగెదఁ నాళీకజన్మాత్మజా!

చ. అని గుహునిం గనుంగొనుచు నయ్యా! సుమిత్రమ! నీవుగాని రా
మునిఁ గనవచ్చినావుగద పో! మునుముందుగ నిన్ను ముందుఁ జూ
చిన రఘురాముక్లిన్నమగుచి త్తము కొంతపరిసన్నమౌన నే
నును బయిఁగాంచ నా తలపునుఁ సమకూడెడుత్రోవ యేర్పడుఁ

చ. డుడిగినదా నయోధ్యయును నుర్విసుతాసతి కొక్కసారి క
న్పడ ధరణీకుమారి యెడబ్రచ్చుకోయేమొ హతాత్సహాయురా
గడు మును సీఫ్రు గన్పడిన గంగనుజేరి యనంతరంబు చూ
ప్పడిన యయోధ్యగా నెడఁద భ్రమత కల్గుఁ గ్రమాత్తభావమై

వ. అని గుహునిఁ బంపించి శ్రీరఘుష్ఠులు తెల్లులలో వచ్చిన తరువాతఁ
తాత మేము ముంచుఁ బోయెదము. నీవు వెనుకగండని తాను
శత్రుఘ్నుఁడు సుయజ్ఞుఁడు సుమంత్రుఁడును బయలుదేరి గుహుని
యెడము చూచికొనిపోవుచు

సీ. తరులబోదెల వెక్క- దాఁగి నవ్వుచుమంజూచు
ఋషిబాలకుల స్పృహోత్కృతులు గంచు
పల్లకీబొంగులవలెనైన దీర్ఘదం
తమ్ములు గల దంతితతులఁ గంచు
పరిచితి లేని నేపథ్యమ్ము గల తమ్మిఁ
గని లేళ్లుపొందిన కలఁత గంచు
తన మేను గని మేఘుతాత్పర్యమున రాచి
కొనిపోవు నెనుళ్ళుల తరుకుఁ గంచు

వెనుకనుండి సుయజ్ఞుఁడు నిషిసవమాగ
మిట్టు లల్లని యుసదేశ మిచ్చుచుండఁ
మును సుమంత్రునిబోసీక మురుకు రాగ
నడమచుంబోయె భరతుఁడు కడిందిశ్రద్ధ

ఆ. నయవేది కొంత యేగిన
బయలున నదియే యటంచుఁ బలికె సుయజ్ఞుం
డయయో! తుద కిదియా శ్రీ
మయూఁడగు రాఘవుని యిల్లు మతీయం చలిఁకెఁ

చ. నలువుర మొక్కటేకడుపునం జనియించిన నీతియైన యీ
విలయము పుట్టఁబోదు రఘువీరులకుల్ రఘురామమూర్తికిఁ
దెలి సికతాసవర్ణమయి తెచ్చిన చిక్కని రాఘవాన్వయో
జ్జ్వలతరకీర్తికిఁ నలుపుచార ఘటిల్లదు కైకబుద్ధిగా

శా. ఆలాగేలుఁగ వట్లు! యీ భరతు పుణ్యాశ్వప్రచారంబు ని
పాఁలుఁగ్నం బగు గీతలేకును బురాసంపాదితా నేక పు
ణ్యాలిం జేసితి నేమొ యొక్కయఘసంధానంబు తొప్పుణ్యస
ర్వాశీర్ధంబగునట్టి దుగ్రియ యొకం డజ్జత్వ నారాన్నిధిన్.

చ. చొకుఁగ రామచంద్రనఘసూదన పన్న కుటీరవైఖరిన్
జికఁగని భక్తితోడఁ బరిశీలనచేయుట రామచంద్రుఁ నీ
పటికి లోన దుఃఖమును బట్టుట రెండును నైక కాలికం
బొకఁ మనోవిచిత్రచలనోగ్రతచే భరతుండు నూఁగుచున్

ఉ. ఈదృశమైన భారము సహింపుచుఁ గైకసుతుండు రామబ
ద్రావరదృష్టి యూఁచుఁ బురతస్థితవృక్షపథంబుగాక పా
ర్శ్వాదులఁ జూపులేక చన నల్లన వచ్చె విదేహకన్యకా
స్వాదురసావతారు రఘుసత్తము పన్న కుటీర దేశమున్

గీ. అల సుయజ్ఞుండు చెప్పినయట్లి గుణుత్రు
లమకగానైనయట్లి పుణ్యాశ్రమంబు
కనులయెదుటను వచ్చి సాక్షాత్కరించె
దీర్ఘశిశిర నిశాంతసాగ్నిహ్రి యట్లు

మ. మణులుం భూషలు పట్టునల్వలు త్యజింపం జాలిచాలంకు శ్రీ
జనకక్ష్మాపతిన తపాదుకఁ దృజించఁ దివ్యాభ్రాంశున
ల్లసనీరాజన కప్తసాదయుగ హేలాసేవనాపూరినిన్
గనులఁ బా నది కొట్టవచ్చెఁ దొలుతఁ గైకేయిగర్భానకున్

చ. కృతపుణ్యశేఖరం బయిన కేవలదోషముచేతఁ బాపకల్
నతినుతి సగ్గశాలకును లోనికిఁ గైకొనిపోఁడొ యేమొ పా
లితవనజాతభూతతతి క్లేశము పొందమునవచ్చు భక్తసం
తతికి కొసంగనో పరిథమదగ్న మాయెడ నుంచుఁ బాదుకల్

చ. భరతుని గుండెలోన నలపాదుకలం గనినంతలో రమే
శ్వరుఁగననేగుతీవ్రితయు సన్నగిలెఁ సుఖలేశమయ్యె లో
నరయగ రామచంద్రుఁడన నగ్రజభావము కూడియుండు వి
స్ఫురిత ముపానహంబునను శుద్ధము భక్తియొతోఁచుచుండెఁగా

సీ. పరిభూరూపకల్పనాప్రథమ సద్యఃస్ఫుర
త్ఫాలాబ్జయుగకసత్పరమభూష
వైకుంఠమంగళద్వారకేహళీద త్త
మఖిలత్రాణము దీపాంకురంబు
సనకసనందాదిసకలదేవరి ద త్త ల
తాంతమోహనతావిధాన
మంచితకుంకుమహరిద్రచందనా
లేపకిర్ణరితాశిషవర్ణ
మంబుజోదరు పాదపర్యంతలంబ
మానవనమాలికాధోనిధానసూన
పరమమిత్రమ్ము మాస్వామిపాదుకమ్ము
మా యెడల సుప్రసన్నమై మసలుఁగాక

సీ. కమలామహాదేవి కాలినుంజీరము
హేయస్వానంబుల కెమరుకోలు
బృందారకానేకవినమచ్ఛిరోమణి
నోటీరముల శరణోపనూ ర్తి
వై దేహపతిగేహపరిణయోత్సనసమా
రంభణోత్సాహపర్యాప్తిరేఖ
మహిసుతాపణిహేమమయచీరకృతపరి
మార్జనాభోగసామ్రాజ్యశాలి
స్వామి యంగుష్ఠపాద్మ్వసంప్రాపితకిణ
కలితతీక్ష్ణభక్తిప్రభాఘనతపస్వి
పరమవైకుంఠవాసి యుపానహమ్ము
నకట! మన్మనోదారిద్ర్య మణఁచుఁగాక

సీ. ప్రభుపదాంకదరచక్రప్రభాముద్రిత
శిల్పరేఖాపకసీము యగుచు
వైకుంఠమకతోపలసౌధధారణీ
ప్రతిబింబబింబభావంబు నగుచు

శంకుశేఖరమణిచ్ఛవిమిపాదిపృదాకు
పరిస్పృష్టశ్రీసతిస్పర్ధి యగుచు
తొన్నసతీసభుపాదసంస్పర్శశృంగార
రసభూతిభావసమాశ్లి సగుచుం

గేశవస్వామిముకి సంకేతభూత
కుంజవాటీసుమద్వారకోణపాల
నామణివ్యాజనేత్రతీక్షణబు సయిన
పాదుకామూరి నా పాణిపదము నగుత

మ. భరతుం డిగతిం బాదుకా సవపగత్వం బేచుం జి తంబుతో
హరివజాయిభకామధేసుపరిసేవ్యపోషకల్పాగభా
స్వసునిం గాంచెను రామచంద్రు వనవాసక్లేశసంక్లిస్తని
ష్ణుకరేఖాపరిభిన్నగండతలపాండుస్వన్నవర్ణాననుఁ

ఉ. పాయని దుఃఖభారవినిపాటితచి తము విచ్చినట్లు ల
న్నా యని వచ్చె నా భరతునాస్యము వెల్వడి యొక్క కేక వై
తేయభటాగ్రపాణిగతతీవ్రకశాపరిత పస్తనాకమా
హాయి విలంబమానరసనేరితముం బొనరించినట్లుగ

మ. తల డబ్బాటుగ రామచంద్రపదపద్మం బంచునం గొట్టుకో
నిల సాష్టాంగముగాఁబడెఁ గనుల నిచ్చెన్నె రఘుస్వామి వి
హ్వలపాదంబులు జొత్తుసేపలుగ హైమాసారపర్యాప్తమై
కలగంబారిన జంటతమ్ములవలెఁ గాష్ఠీలకాశీతముల్

చ. భరతుఁడు వచ్చెనంచుఁ దన పాదతలంబుల వ్రాలె నంచు నా
భరతునిరాక లక్ష్మణుఁడు పలుకఁటయుఁ గుహురాకచేత వి
